సాహిత్య

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-10-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 254, పేజీలు : 10+6 వెల : 6.50


ఆంగ్‌శాన్ సూకీకి 25 యేళ్లు జైలు పొడిగింపు

నడిరోడ్డుపై కాలిన బస్సు 21 మంది సజీవ దహనం

5లో

## వచ్చే జనవరి-ఫిబ్రవరికి అన్ని స్కూళ్లలో ఇంటర్నెట్



- పేద, సామాన్య,మధ్య తరగతి విద్యార్థులకు ఖరీదైన విద్యను అందిస్తున్నాం: సిఎం జగన్
- విద్యా, ఆరోగ్యం, వ్యవసాయరంగాల్లో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు
- ఎటువంటి వక్రీకరణలను పట్టించుకోం, మా బాటలో లక్ష్యాల వైపు అడుగులు వేస్తాం
- ప్రతి మండలంలో 17 నుంచి నాన్ అకడమిక్ అధికారి నియామకం

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యా, ఆరోగ్యం, వ్యవసాయరంగాల్లో తమ ప్రభుత్వ మూడేళ్ళ పాలనలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఎన్నడులేని రీతిలో ఈ మూడు రంగాలపై డబ్బు ఖర్చుచేసామన్నారు. ప్రభుత్వం తలెత్తుకుని గర్వంగా చెప్పుకునేట్లుగా ఈ మూడు రంగాల్లో పనులు చేసామన్నారు. విద్యారంగంలో కార్పొరేట్‌రంగంలో లేని సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు, పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ఖరీదైన విద్యను అభ్యసించేందుకు వీలు కల్పించామన్నారు. దురదృష్టవశాత్తు విపక్షాలు, కొన్ని ప్రసార, ప్రచురణ మాధ్యమాలు తమ ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను చదవలేక మానేస్తున్నారంటూ వక్రీకరణ చేస్తున్నారన్నారు. ఇలాంటి వక్రీకరణ చేయడం వెనుక ఉద్దేశం ఏంటన్నారు. మంచి మాటలు చెప్పి. పిల్లల భవిష్యత్తుకు నైతిక స్థైర్యాన్నివ్వాలన్నారు. అయినప్పటికి వారు బాధ్యతయుతంగా వ్యవహరించకుండా వక్రీకరిస్తున్నారంటే ఆశ్చర్యం వేస్తోందన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కొంటూ తమ లక్ష్యాల వైపుకు ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ పాఠశాల విద్యపై సమీక్షను నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాలను అనుసరించి గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈ సమావేశంలో అధికారులు ≫2

# 'అనంత'కు భారీగా వరద నష్టం

## మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షం

## నిండుకుండలా చెరువులు

## ఆక్రమణలకు గురైన నడిమివంక



నీటిలో కొట్టుకపోతున్న సిమెంట్ ట్యాంకర్

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా అంటేనే కరువులకు ప్రసిద్ధి. ఎప్పుడూ వర్షాభావంతో విలవిలలాడుతుండేది. ఈ ఏడాది అందుకు విరుద్ధం, వద్దుబాబోయ్ వర్షాలు అనే రీతిలో వర్షాలు పడుతున్నాయి. అనంతపురం జిల్లాలో ఎక్కడ చూసినా చెరువులు నిండుకుండలా తయారయ్యాయి. ఏ చెరువు ఎప్పుడు తెగుతుందో అన్న భయం చెరువులోతట్టు ప్రాంతాల్లో వున్న ప్రజల్లో ఆందోళన నెలకొంది. ముఖ్యంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల అనంతపురం నగరం శివారు ప్రాంతాలు జలమయమయ్యాయి. పట్టణ నడిబొడ్డున వున్న 4,5,6 రోడ్లలోకి నీరు వచ్చాయంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా గురువారం రాత్రి జిల్లాలో భారీవర్షాలు కురిశాయి. అనంతపురంలో 152 మిల్లీ మీటర్లు, బుక్కరాయముద్రం 120, రాయదుర్గం 136, పెద్దపప్పూరు 116, గుత్తి 98, యాడికి 83, పుట్లూరు 85, డి.హీరేహాల్ 65, విడపనకల్లు 58, ఉరవకొండ 56, బొమ్మనహాల్ 50 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఈ విధంగా ఎక్కడ చూసినా మంచి వర్షాలు పడ్డాయి. ఈ వర్షాల ప్రభావం అనంతపురం నగరానికి సమస్యగా తయారైంది. ఇందులో భాగంగా బుక్కరాయసముద్రం వద్ద అనంతపురం చెరువు ప్రవాహం ఎక్కువై ఓ సిమెంట్‌ట్యాంకర్ నీటి ప్రవాహంలో కొట్టుకపోయింది. ఈ సంఘటనలో డ్రైవర్‌ను ప్రాణాలతో పోలీసులు రక్షించారు. ప్రధానంగా పట్టణ నడిబొడ్డున వున్న నడిమివంక నిలువునా ఆక్రమణకు గురైంది. నడిమి వంక పెద్దస్థాయివంకలావుంది. 6వరోడ్డు ప్రాంతంలో 120 మీటర్లు వెడల్పు వుండేది. ఎగువభాగాన, ≫2

## తక్షణ సాయం రెండు వేలు: సిఎం

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** అనంతపురంలో భారీవర్షాల కారణంగా ముంపు సమస్యను ఎదుర్కొంటున్న బాధితులందరిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. వారందరికి పునరావాసం కల్పించడంతో పాటుగా బాధిత కుటుంబాలోక్కింటికి తక్షణ సాయంగా రూ.రెండువేల చొప్పున అందించాలని ఆదేశించారు. అనంత పురంలో కురిసిన భారీ వర్షాలు, అనంతర పరిస్థితులపై సిఎం జగన్మోహనరెడ్డి తన వ్యక్తిగత కార్యాలయంలో అధికారులతో అత్యవరస సమావేశాన్ని నిర్వహించారు. అక్కడి కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతోను ≫2

## నేటినుంచి విజయవాడలో సిపిఐ జాతీయ మహాసభలు

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఈ నెల 14 నుంచి 18వ తేది వరకు సిపిఐ జాతీయ మహాసభలు జరగనున్నాయి. 47 ఏళ్ల విరామం తరువాత విజయవాడ నగరం వేదికగా ఈ సభలు జరుగుతున్నాయి. సభల ప్రారంభ రోజైన శుక్రవారం విజయవాడ నగరంలో ఎర్రదండు కవాతు, భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలు జరుగుతాయి. దేశం నలుమూలలనుంచి ఈ సభకు భారీగా కార్యకర్తలు హాజరు కానున్నారు. 15వ తేది నుంచి 18వ తేది వరకు ప్రతినిధుల సభలు జరుగుతాయి, ఈ సందర్భంగా అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రీయ పరిణామాలపైన, పార్టీ భవిష్యత్తు వ్యవహార సరళిపైన చర్చిస్తారు. పార్టీ నూతన కార్యవర్గ ఎన్నిక కుడా జరుగుతాయి. ఈ సభల గురించి మాజీ ఎంఎల్ఎ, సీపీ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ నిరుపేదలు, బడుగు బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పని చేస్తోందన్నారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం తమ పార్టీ 97 ఏళ్లుగా అహర్నిశలు శ్రమిస్తోందన్నారు. విజయవాడలో 1961లో తొలి సారిగా సిపిఐ ఆరవ మహాసభలు, ఆ తరువాత 1975లో 10వ మహాసభలు జరిగాయన్నారు. సుదీర్ఘ విరామం అనంతరం విజయవాడలో తిరిగి 24వ జాతీయ మహాసభలు జరుగుతున్నాయన్నారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిణామాల నేపథ్యంలో జరుగుతున్న ఈసభలకు అత్యంతప్రాధాన్యత సంతరించుకుందన్నారు. 12 దేశాల నుంచి కమ్యూనిస్టు నాయకులు, వామపక్ష పార్టీలనేతలు, విపక్షాల నాయకులు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు.

**భవసారూప్యపార్టీలు ఏకం కావాలి: సిపిఐ నారాయణ**

కాంగ్రెస్, బిజెపిలకు వ్యతిరేకంగా రాజకీయ ప్రత్యామ్నయం ఏర్పాటుకు భావసారూప్యం కలిగిన పార్టీలన్ని ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ వ్యాఖ్యానించారు. ప్రాంతీయ పార్టీలో బలమైన



శక్తిగా ఉన్న పార్టీ వైకాంగ్రెస్ అన్నారు. అంతటి గట్టిగా ఉన్న పార్టీ భారతీయ జనతాపార్టీకి ఎందుకు సహకిస్తున్నారనే విషయం అర్థం కావట్లేదన్నారు. కేంద్రం ఆడించినట్లు ఎపి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. విజయవాడలో శుక్రవారం నుంచి సిపిఐ 24వ జాతీయ మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ స్థాయిలో బిజెపికి ప్రత్యామ్నయ శక్తులను ఏకం ≫2

## 'గర్జన' సక్సెస్ చేయండి: వైవి సుబ్బారెడ్డి

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబరు 13, ప్రభాత వార్త :** విశాఖ పాలనా రాజధానిగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారు. ఆ నిర్ణయం కార్యరూపం దాల్చవలసిన అవసరం ఎంతైనా ఉందని ఉమ్మడి విశాఖ జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి అన్నారు. ఈనెల 15వ తేదీన విశాఖలో నిర్వహించ నున్న విశాఖ గర్జన కార్యక్రమం సన్నాహక సమావేశం మద్దిలపాలెం వైఎస్సార్సీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే అధికార వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారని, దీనికి ప్రతిపక్ష పార్టీ అడుగడుగునా అడ్డు పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో వికేంద్రీకరణ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రాష్ట్ర ≫2


## విద్య, వైద్యంలో ఎపి విధానం భేష్

### బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్



బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్‌తో మాట్లాడుతున్న మంత్రి విడదల రజని

**సచివాలయం, అక్టోబరు13, ప్రభాతవార్త:** విద్య, వైద్య రంగాల అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు అద్భుతంగా ఉన్నాయని బ్రిటీష్ డెప్యూటీ హై కమిషనర్ హెచ్ఇ గారెత్ విన్ ఓవెన్ తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినితో బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గురువవారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూకే-భారత్ మధ్య విద్యార్థుల పరస్పర మార్పిడి విధానం అమలులోఉందని, ఈ విధానంతో భారతీయవిద్యార్థులకు ఎంతోమేలు జరుగుతుందని వివరించారు. ముఖ్యంగా వైద్య విద్యలో అత్యాధునిక విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై భారతీయ విద్యార్థులకు కావాల్సినంత పట్టు లభిస్తుందని తెలిపారు. ఎపి వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో 104, 108 కాల్ సెంటర్లను సందర్శించానని, అద్భుతంగా పనిచేస్తున్నాయని ఇలాంటి వ్యవస్థలను యూకేలోనూ నెలకోల్పేలా చూస్తామని తెలిపారు. కొత్తగా 17 మెడికల్ కాలేజీలు ఎపిలో నిర్మిస్తుండడం ప్రశంసనీయమన్నారు. యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్) యాక్షన్ ≫2



ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడుతున్న డిఎస్‌పి శ్రీనివాసులు, తదితరులు



నడిమివంక ఉధృతంగా పారుతున్న దృశ్యం

# భారీగా వరద నష్టం

>> దిగువభాగాన 20 మీటర్లు కూడా లేదంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. పెరిగిపోతున్న నగర జనాభాకు తగ్గట్లు పాలకులు ఇళ్లపట్టాలు ఇవ్వకపోవడం వల్ల నడిమివంకను ఎగువభాగం, దిగువభాగాన్ని పేదలు ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ విధంగా నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు కూడా ఇచ్చారు. 6వరోడ్డు వద్ద 120 మీటర్లు వెడల్పు వున్న నడిమివంక రుద్రంపేట వద్ద 20 మీటర్లు కూడా లేదంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. నడిమివంక పైభాగం నుండి కింద భాగం వరకు ఆక్రమణలు తొలగించాల్సిన అవసరం ఎంతైనావుంది. ఆక్రమణలు తొలగించి నిరాశ్రయులకు జగనన్న కాలనీల్లో ఇళ్లపట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా వుంది. భారీ వర్షాలవల్ల నడిమివంక ఆక్రమణకు గురికావడం వల్ల ఎన్నో కాలనీలు నీట మునిగాయి. ముఖ్యంగా రుద్రంపేట, చంద్రబాబు కాలనీ, వికలాంగులకాలనీ, ఆదర్శనగర్, జాకీర్‌కొట్టాల్, సుందరయ్యకాలనీ, 5వ రోడ్డు, 6వరోడ్డు, రజకకాలనీ, రంగస్వామినగర్, మహదేవకాలనీ, శ్రీశ్రీనగర్, ప్రశాంతినగర్, తదితర కాలనీలు నీట మునిగాయి. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గురువారం దగ్గరుండి రుద్రంపేట వద్ద వున్న మరువవంక ఆక్రమణలను తొలగించాల్సి వచ్చింది. రుద్రంపేట పైభాగంలో ఆలుమూరు చెరువు, కాట్నేకాలువచెరువు, కక్కలపల్లిచెరువు నిండుకుండలా వున్నాయి. ఆ చెరువులు తెగితే భవిష్యత్తులో పెద్ద ప్రమాదం అనంతపురం శివారు కాలనీలకు నష్టం జరిగే అవకాశం వుంది. గతంలో ఎప్పుడూలేని విధంగా అనంతపురం శివారు కాలనీల్లో పడవలు, రబ్బర్‌ట్యూబులపై వెళ్లి బాధితులను పిలుచుకుని రావడం, ఆహారం పొట్లాలు పంపిణీ చేయడం లాంటివి చేస్తున్నారు. ఈ వరద నష్టాన్ని దృష్టిలో వుంచుకుని నడిమివంక, మరువవంక ఆక్రమణలు తొలగించే విషయంలో తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# 'గర్జన' సక్సెస్ చేయండి

>> విభజన సమయంలో ఏర్పాటు చేసిన శివరామకృష్ణన్ కమిషన్ రాష్ట్ర తర్వాత సర్వతోముఖాభివృద్ధికి అధికార వికేంద్రీకరణ అవసరమని పేర్కొన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం అమరావతినే రాజధానిగా నిర్ణయించిందని సుబ్బారెడ్డి అన్నారు. అమరావతి కొంతమందికి మాత్రమే ఉపయోగపడుతుందని దాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునేందుకు అనువుగా మార్చుకున్నారని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి అమరావతి వాసులు ఎందుకు అడ్డుకుంటున్నారని సుబ్బారెడ్డి ప్రశ్నించారు. అమరావతి ప్రాంత అభివృద్ధికి ఉత్తరాంధ్ర ప్రజలు అడ్డుకోవడం లేదు కదా అని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర పౌరుడిగా ప్రతి ఒక్కరూ విశాఖ గర్జనకు స్పందించాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. 15వ తేదీ ఉదయం 9 గంటలకు ఎల్ఐసి కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు హాజరుకావాలని అక్కడి నుంచి పార్క్ హోటల్ వద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు పాదయాత్ర సాగుతుందని మార్గమద్యంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆయా ప్రాంత ఇన్‌చార్జి చర్యలు తీసుకుంటారని సుబ్బారెడ్డి తెలిపారు. మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాదయాత్రగా వస్తున్న అమరావతివాసులు ఉత్తరాంధ్రప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. విశాఖను ఎందుకు రాజధాని చేయాలనే విషయాన్ని పాదయాత్ర చేస్తున్న వారికి తెలిసేలా విశాఖ గర్జన ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు, పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్‌రాజ్, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాజీ మంత్రి బాలరాజు, ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్‌బాబు, తిప్పల గురుమూర్తి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్ఏ రెహమాన్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడారి ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:13/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 574683
2nd Prize Rs.7000/- 06934
3rd Prize Rs.3500/-
02949 13824 14775 25176 33574
45528 92754 92881 94494 97737
4th Prize Rs.200/-
0439 1002 1287 1921 2105 2390 3110
5141 5864 6523
5th Prize Rs.100/-
0492 2500 2601 5357 6331 6858 7391
8216 8548 9182
6th Prize Rs.50/-
0023 1177 2491 3798 4753 6426 8510
0079 1227 2731 3809 4813 6521 8543
0223 1340 2791 4060 4938 6594 8907
0467 1350 2819 4141 5010 6637 9205
0504 1358 2897 4178 5155 6777 9354
0556 1439 3025 4239 5473 7013 9485
0590 1832 3083 4253 5497 7420 9717
0803 1901 3142 4257 5640 7560 9731
0901 2150 3203 4290 5670 7582 9742
0946 2193 3209 4365 6028 7747 9984
1012 2285 3343 4406 6093 7872
1042 2299 3389 4408 6213 8132
1085 2347 3601 4599 6246 8152
1144 2377 3626 4600 6248 8272
1173 2430 3738 4686 6371 8501

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 338467
2nd Prize Rs.7000/- 10346
3rd Prize Rs.3500/-
06446 20509 44876 47452 53520
70006 74447 88263 95890 99780
4th Prize Rs.200/-
1599 2100 3994 4099 4104 5511 6144
7260 8158 9244
5th Prize Rs.100/-
1456 2282 2890 3392 7297 7412 7597
8123 8198 9873
6th Prize Rs.50/-
0030 2599 4162 5683 6682 7915 9375
0090 2676 4244 5815 6686 8116 9540
0172 2810 4560 5851 6700 8276 9550
0334 3001 4686 5972 6752 8311 9626
0414 3095 4761 6044 6866 8415 9638
0850 3230 4799 6058 6916 8549 9687
1208 3254 4801 6065 7181 8777 9700
1469 3261 4865 6098 7213 8782 9845
1590 3413 4969 6104 7322 8855 9881
1743 3484 4974 6274 7343 8919 9996
2225 3507 5061 6309 7467 9151
2271 3728 5106 6348 7473 9153
2420 3731 5393 6373 7646 9184
2483 3824 5539 6589 7783 9249
2572 3912 5619 6655 7871 9328

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:13/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 162159
2nd Prize Rs.7000/- 58398
3rd Prize Rs.3500/-
01926 07995 13071 36776 37880
46970 54136 73152 81361 85134
4th Prize Rs.200/-
1827 3958 4001 4204 4859 5444 6271
6610 6694 7366
5th Prize Rs.100/-
0013 0916 1782 5765 6659 7939 8640
8711 9043 9329
6th Prize Rs.50/-
0012 2231 3925 4798 6515 7618 8952
0274 2425 4047 4986 6558 7621 9079
0416 2597 4049 5016 6583 7814 9220
0598 2743 4177 5034 6629 7897 9234
0717 3015 4181 5076 6660 7984 9544
0938 3064 4225 5287 6749 8054 9675
1002 3343 4249 5346 6818 8246 9738
1111 3357 4326 5347 6820 8381 9808
1178 3405 4460 5470 7042 8626 9859
1550 3630 4619 5489 7166 8644 9980
1669 3634 4623 5599 7227 8658
1753 3717 4666 5659 7255 8787
1829 3787 4669 5764 7299 8824
1889 3817 4721 5841 7469 8869
1987 3849 4763 6448 7551 8910

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 917234
2nd Prize Rs.7000/- 49992
3rd Prize Rs.3500/-
09000 16831 38827 46977 49439
68141 73307 73923 74220 86733
4th Prize Rs.200/-
0045 0567 0704 1045 1529 3288 3433
3709 4432 4542
5th Prize Rs.100/-
0816 3019 3345 5088 6087 6810 7026
7673 7881 8183
6th Prize Rs.50/-
0144 1400 3212 4603 5618 7946 8946
0255 1432 3304 4618 5724 7954 8977
0281 1526 3460 4683 5735 8179 9056
0305 1951 3542 4685 5782 8201 9129
0396 2069 3634 4791 6086 8261 9161
0422 2280 3691 4793 6497 8353 9172
0470 2419 3708 5073 6648 8373 9315
0540 2486 3876 5084 6843 8390 9320
0618 2503 3899 5097 6868 8417 9352
0819 2578 3940 5181 7168 8446 9557
0895 2794 4092 5213 7196 8672
1040 2800 4159 5339 7233 8781
1200 3136 4212 5397 7590 8824
1249 3146 4570 5404 7671 8892
1304 3149 4596 5469 7942 8911

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:13/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 456482
2nd Prize Rs.7000/- 23008
3rd Prize Rs.3500/-
00934 38654 39766 52602 58708
65762 82141 84756 84766 98737
4th Prize Rs.200/-
0578 1709 1794 2746 4141 6932 7065
7274 8228 8357
5th Prize Rs.100/-
0705 1713 2411 4582 5514 5929 6342
8119 8311 8518
6th Prize Rs.50/-
0000 1724 3166 4825 6144 7446 8706
0372 1733 3466 4838 6206 7669 8847
0460 1905 3729 4941 6208 7835 8881
0568 2036 3831 4957 6216 7855 8999
0612 2131 4038 5163 6346 8058 9311
0681 2377 4070 5211 6408 8075 9356
0713 2529 4107 5261 6651 8081 9395
0878 2676 4159 5396 6680 8212 9407
0891 2706 4229 5751 6923 8233 9590
0977 2774 4278 5863 7107 8387 9691
1274 2897 4387 5892 7191 8447
1363 2966 4435 5970 7193 8449
1529 2969 4533 5990 7237 8556
1555 2977 4635 6033 7287 8643
1641 3071 4715 6072 7398 8690

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 265741
2nd Prize Rs.7000/- 06407
3rd Prize Rs.3500/-
02323 13694 14427 19345 30777
51583 55671 68401 68690 89532
4th Prize Rs.200/-
0272 0386 1128 3503 3525 4431 4610
7998 8937 9467
5th Prize Rs.100/-
0519 0830 1071 1263 1778 2761 3038
3464 7562 8147
6th Prize Rs.50/-
0067 1881 3272 4328 5651 6547 8059
0319 1930 3275 4410 5662 6583 8514
0416 1970 3339 4589 5678 6703 8517
0509 1995 3365 4614 5705 6788 8542
0513 2072 3459 4693 5708 7024 9146
0607 2131 3500 4784 5714 7252 9165
0670 2285 3517 4837 5757 7405 9569
0874 2429 3519 4895 5917 7418 9725
1137 2453 3638 4921 5931 7434 9771
1175 2541 3640 5020 5936 7486 9844
1544 2591 3643 5075 6128 7607
1554 2707 3763 5148 6223 7757
1648 2818 3908 5295 6277 7819
1871 2900 3974 5416 6279 7938
1875 3198 4126 5494 6459 7988

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:13/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 678419
2nd Prize Rs.7000/- 17220
3rd Prize Rs.3500/-
03202 16887 29441 40506 59112
65432 69592 76686 83897 94436
4th Prize Rs.200/-
0285 1872 2078 2842 3148 4760 5746
6050 8582 9270
5th Prize Rs.100/-
0602 2704 3439 3756 4182 5106 5217
6581 7076 9153
6th Prize Rs.50/-
0271 1539 3280 4457 5992 7446 8987
0316 1789 3313 4473 6171 7611 9083
0488 1950 3519 4486 6207 7655 9106
0617 2005 3605 4560 6279 7968 9250
0654 2154 3772 4625 6413 8020 9279
0686 2179 3794 4740 6692 8078 9322
0714 2286 3908 4864 6757 8094 9630
0751 2302 3956 4879 6915 8213 9641
0762 2554 4181 5313 6917 8381 9757
0963 2677 4237 5485 6976 8435 9932
1016 2702 4267 5589 7065 8617
1246 2794 4299 5650 7139 8767
1248 2815 4364 5661 7144 8823
1390 3020 4437 5860 7217 8916
1452 3205 4439 5955 7230 8929

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 659617
2nd Prize Rs.7000/- 74613
3rd Prize Rs.3500/-
37793 41079 41806 53222 59195
61742 69569 70394 82317 90119
4th Prize Rs.200/-
0450 3081 3474 5828 7134 7487 7588
7940 8078 8812
5th Prize Rs.100/-
0031 2356 2966 3379 4772 4986 5238
6373 8654 9278
6th Prize Rs.50/-
0072 2044 3521 5540 7095 8512 9260
0098 2116 3720 6039 7117 8570 9284
0354 2123 3800 6083 7130 8753 9426
0415 2216 3843 6097 7234 8755 9488
0451 2335 4243 6167 7369 8864 9589
0531 2353 4447 6210 7388 8867 9728
0534 2446 4540 6270 7483 8902 9766
0837 2450 4828 6281 7531 8907 9813
0977 2490 4829 6347 7755 8942 9888
1032 2870 5082 6612 7814 8988 9890
1203 2882 5152 6665 7870 9035
1490 3009 5204 6746 8045 9084
1525 3106 5353 6767 8085 9143
1827 3140 5355 6939 8251 9179
1856 3243 5406 7069 8406 9224

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:13/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 536832
2nd Prize Rs.7000/- 26105
3rd Prize Rs.3500/-
04766 08637 15536 27841 28562
29206 40756 45443 77265 89846
4th Prize Rs.200/-
0407 1114 2312 2781 4054 5746 5748
6082 8369 8588
5th Prize Rs.100/-
0600 1641 2489 3741 4227 4955 7122
7768 7870 9384
6th Prize Rs.50/-
0126 1592 2806 4009 5213 7076 8939
0207 1639 2833 4036 5301 7191 9013
0271 1848 3073 4143 5456 7337 9500
0340 1865 3085 4158 5700 7374 9506
0447 1868 3113 4209 5818 7881 9574
0463 1937 3254 4248 5849 8227 9576
0500 1979 3297 4260 5957 8334 9766
0780 2079 3382 4314 6002 8468 9782
1094 2096 3548 4316 6284 8500 9847
1331 2265 3618 4949 6397 8535 9960
1415 2314 3776 5007 6460 8673
1433 2496 3801 5054 6687 8680
1501 2516 3835 5116 6939 8757
1546 2629 3852 5126 6981 8791
1555 2754 3979 5160 7068 8875

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 132918
2nd Prize Rs.7000/- 47520
3rd Prize Rs.3500/-
17032 19156 21402 23675 51068
54306 55155 68437 98000 99093
4th Prize Rs.200/-
0418 2796 3758 3759 4469 4645 5199
5249 5275 6593
5th Prize Rs.100/-
2769 4944 5883 7626 8843 8972 9019
9049 9533 9848
6th Prize Rs.50/-
0042 1476 3022 4311 5540 7672 9020
0127 1748 3030 4362 5856 7679 9043
0442 1867 3204 4390 6159 7743 9193
0541 2117 3311 4404 6181 7749 9323
0607 2150 3419 4504 6360 7780 9351
0696 2153 3458 4629 6372 8093 9466
0728 2216 3463 4698 6427 8153 9469
0854 2424 3505 4747 6515 8218 9508
0912 2516 3729 4849 6609 8330 9510
1129 2568 3761 4936 6738 8409 9608
1141 2578 3827 5040 6879 8508
1235 2745 3860 5211 7051 8614
1239 2879 3889 5267 7063 8805
1419 2947 4078 5341 7415 8830
1427 2990 4294 5442 7598 8986

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:13/10/22

SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 929413
2nd Prize Rs.7000/- 75488
3rd Prize Rs.3500/-
18414 29220 31107 31922 42505
53836 64606 75710 86516 97149
4th Prize Rs.200/-
0240 0641 1039 1124 3589 3787 4045
5105 6206 6413
5th Prize Rs.100/-
1113 1461 2851 4034 4103 5237 6426
6647 7588 9288
6th Prize Rs.50/-
0042 1301 3170 4944 5903 7416 8604
0049 1555 3370 4968 6031 7418 8637
0126 1582 3404 4969 6124 7431 8652
0429 1647 3602 4994 6141 7532 8659
0635 1648 3652 5122 6144 7551 8734
0675 1703 3931 5190 6162 7595 8803
0703 1854 4070 5410 6309 7635 8983
0817 1883 4124 5607 6433 7997 9037
0909 2136 4139 5635 6602 8030 9167
1016 2374 4225 5693 6951 8114 9678
1023 2736 4358 5701 6969 8317
1062 2741 4366 5798 7206 8399
1092 2898 4603 5799 7232 8408
1110 2922 4809 5852 7264 8488
1150 3149 4831 5872 7276 8517

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 863105
2nd Prize Rs.7000/- 52123
3rd Prize Rs.3500/-
17559 28274 39323 41218 52373
63866 74379 74871 85755 96542
4th Prize Rs.200/-
0153 0915 2987 2996 3255 3820 4996
5812 6702 7064
5th Prize Rs.100/-
0022 0209 0914 2926 6590 6842 7926
8363 8684 9570
6th Prize Rs.50/-
0239 1792 3384 4368 6147 7753 9069
0276 1862 3390 4582 6165 7831 9185
0362 2087 3429 4661 6301 7951 9325
0374 2198 3468 4682 6333 8040 9387
0736 2427 3590 4685 6352 8086 9460
0953 2523 3612 4772 6457 8091 9577
1239 2771 3669 5076 6560 8122 9606
1406 2780 3948 5157 6643 8221 9660
1418 2898 3995 5221 6662 8294 9725
1432 2907 4043 5348 6782 8394 9882
1557 3061 4149 5859 7138 8529
1645 3067 4171 5869 7337 8749
1742 3263 4268 5898 7453 8783
1750 3267 4294 6059 7502 8924
1769 3376 4362 6145 7625 8986

# తక్షణ సాయం రెండు వేలు

>> వర్చువల్ విధానంలో సీఎం జగన్ మాటా ్లడారు. అనుహ్యంగా భారీ వర్షాలకు అనంతపురం జిల్లాలో వరదలు రావడంతో నిర్వాసితులైన వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అధికారులు వెంటనే బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక చేయూ తతో పాటుగా నిత్యావసర సరుకులు అందజేయా లన్నారు. బియ్యంతో పాటుగా పామాయిల్, కంది పప్పు. బంగాళాదుంపలు, ఉల్లిపాయాలు, వంటకు అవసరమైన వస్తువులన్నింటిని అందించాలన్నారు. ఈ వస్తువులు ప్రతి బాధిత కుటుంబానికి కచ్చి తంగా అందజేయాలని స్పష్టం చేసారు. వరా ్షలు తగ్గుముఖం పట్టిన తరువాత ఆస్తి, పంట నష్టంపై అంచనాలు తయారుచేసి నిర్ణీత సమయంలో వారికి పరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.

# మహాసభలు

>> చేసే అంశంపై జాతీయ సమావేశాల్లో కీలకంగా చర్చిస్తామన్నారు. భారతీయ జనతాపార్టీ ని వ్యతిరేకించేందుకు ఎవరు ముందు కొచ్చినా మేము సహకరిస్తామన్నారు. కేంద్ర విధానమైన, వ్యవసాయ మోటార్లకు విద్యుత్తు మీటర్లను బిగించాలనే నిర్ణయాన్నిఎందుకు అమలు చేయడ మని ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే వ్యవసాయ మోటార్లకు బిగించడం లేదన్నారు. విశాఖలో అధికార పార్టీ నేతలే పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. విశాఖలో అధికారపార్టీ ఎంపీ భూములు ఎలా అక్రమించుకుంటున్నారో విజయ సాయిరెడ్డి చెప్పారన్నారు. దేశంలో మంచి సిఎంగా పేరు తెచ్చుకుంటున్న జగన్ తమ పార్టీ నేతల భూకబ్జాలపై సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహిస్తు న్నామన్నారు.




గురువారం గవర్నర్ బిశ్వభూషణ్‌తో భేటీ అయిన సిఎం జగన్

# గవర్నర్‌తో సిఎం జగన్ భేటీ

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, భారతీరెడ్డి దంపతులు గురువారం సాయంత్రం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. తాడేపల్లి నుంచి విజయవాడ రాజ్‌భవన్‌కు సతీసమేతంగా చేరుకున్న సిఎం జగన్‌కు రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాశ్ స్వాగతం పలికారు. వారిని గవర్నర్ హరిచందన్, ఆయన సతీమణి సుప్రవ హరిచందన్‌లు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ దంపతులు, గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ దంపతులను ఘనంగా సత్కరించారు. వారికి వృక్ష జ్ఞాపికతో పాటుగా శ్రీవెంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు. సిఎం దంపతులను గవర్నర్ దంపతులు సముచిత రీతిన సత్కరించారు. అనంతరం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అర్ధ గంటకు భేటీ పైగా అయ్యారు. పలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, పురోగతిపైన, సమకాలీన రాజకీయ అంశాలపైన ఇరువురు చర్చించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలులోకి తీసుకుని రానున్న కొన్ని పథకాల గురించి, తాజా రాజకీయ పరిణామాల పైన సిఎం జగన్ గవర్నర్ వద్ద ప్రస్తావించినట్లు సమాచారం.

అయితే వీరి ఇరువురి భేటీలో చోటు చేసుకున్న అంశాల గురించి అధికారికంగా ఎటువంటి సమాచారం వెలవడలేదు. రాజ్‌భవన్‌లో సిఎం జగన్‌ను స్వాగతించిన వారిలో ఆయన కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్, సాధారణ పరిపాలన శాఖ రాజకీయ కార్యదర్శి ముత్యాల రాజు, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఉప కమీషనర్ విశాల్ గున్ని, నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్య రెడ్డి తదితరులున్నారు.

# సిఎం జగన్‌ను కలిసిన క్రిబ్‌కో చైర్మన్



**విజయవాడ, అక్టోబరు13, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను క్రిబ్‌కో చైర్మన్ డాక్టర్ చంద్రపాల్ సింగ్ యాదవ్ కలిసారు. ఈ ఏడాది డిసెంబర్‌లో నెల్లూరు జిల్లా సర్వేపల్లిలో క్రిబ్‌కో బయో ఇథనాల్ ప్లాంట్ శంఖుస్థాపనకు సిఎంను ఆహ్వానించారు. రూ.300 కోట్లతో మొదటి దశ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎపిలో పెట్టుబడులు అవకాశాలపై వీరుద్దరు చర్చించారు. దీనితోపాటు డిఏపీ కాంప్లెక్స్ ఎరువుల తయారీకి సంబంధించిన ప్రాజెక్ట్ ఏర్పాటుపై కూడ సిఎం జగన్‌తో క్రిబ్‌కో చైర్మన్ ప్రస్తావించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ ఎలాంటి సహకారాలందించడానికైనా సిద్ధంగా ఉన్నామని సీఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామికంగా అనుసరిస్తున్న పారదర్శక విధానాలను సిఎం జగప్ ఈ సందర్భంగా క్రిబ్‌కో చైర్మన్ డాక్టర్ చంద్రపాల్ సింగ్ యాదవ్ వివరించారు. సుశిక్షుతులైన మానవ వనరులు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సమావేశంలో క్రిబ్‌కో వైస్ చైర్మన్ వల్లభనేని సుధాకర్ చౌదరి, క్రిబ్‌కో ఎండీ రాజన్ చౌదరి, మార్కెటింగ్ డైరెక్టర్ ఏఎస్ఆర్ ప్రసాద్, సిఎంవో అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్నెట్

>> ఆయనకు వివరించారు. పాఠశాలల మెరుగైన నిర్వహణ కోసం మండల విద్యాశాఖాధికారితో పాటుగా మరో అధికారిని పెడుతున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. సెర్ప్‌లో పనిచేస్తున్న ఏపీఎంలను నాన్ అకడమిక్ వ్యవహారాలను పర్యవేక్షించడానికి నియమిస్తున్నామని అధికారులు వ్యాఖ్యానించారు. ఈ విధానం ఈ నెల 17 నుంచి అమలులోకి వస్తోందన్నారు. నాడు, నేడుకోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.1120కోట్లు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం పాఠశాలలు తెరిచే నాటికి విద్యాకానుకలను అందించేందుకు కచ్చితమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఈ సందర్భంగా సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ జరుగుతుందని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. పాఠశాలల నిర్వహణపై క్రమం తప్పకుండా సచివాలయ ఉద్యోగుల నుంచి నివేదికలను తెప్పించుకోవాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల్లో లోటుపాట్లు ఉండ కూడదన్నారు. ఎక్కడా నివేదికలు ముక్తసరిగా ఉండకూడదన్నారు. కచ్చితమైన సమాచారం నివేదికల్లో ఉంటే, మనం తీసుకుని వస్తున్న మార్పులపై మరిన్ని ఫలితాలను సాధించవచ్చునన్నారు. క్రమ తప్పకుండా నివేదికలు వస్తున్నట్లు అధికారులకు సీఎం జగన్‌కు తెలిపారు. అందుకు అనుగుణంగా స్పందిస్తున్నామన్నారు. అది మంచి అంశమని సీఎం జగన్ వ్యాఖ్యానిస్తూ సరిగ్గా పనితీరులేని పాఠశాలల నిర్వహకులపై అలసత్వం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇచ్చే స్కీం విజయవంతంగా అమలు చేయాలన్నారు. మొత్తంగా ఈ విధానంలో మనం టీచర్లతో కలిపి 5,18,740 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు ఇవ్వాలనుకున్నామన్నారు. ఎంత వరకు ఇందులో పురోగతి ఉందని అధికారులను ప్రశ్నించారు. ఈ ప్రక్రియలో ట్యాబ్‌ల రాకడ మొదలైందని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. ఇప్పటి వరకు లక్షన్నరకుపైగా ట్యాబ్‌లు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ట్యాబ్‌లు వచ్చాక కంటెంట్‌ను లోడ్ చేసే కార్యక్రమం వెంటనే ప్రారంభం కావాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు. ట్యాబ్‌లను ముందుగా టీచర్లకు పంపిణీ చేసి, అందులో కంటెంట్‌పై వారికి అవగాహన కల్పిస్తామన్నారు. అంతే కాకుండా బైజూస్ ఇ- కంటెంట్‌ను నాలుగవ తరగతి నుంచి 10వ తరగతి వరకు అందిస్తామని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. ట్యాబ్‌లు పొందిన వారు కాకుండా ఈ తరగతులకు చెందిన మిగిలిన విద్యార్థులు కుడా కంటెంట్‌ను అందుబాటులోకి తీసుకుని రావడానికి ఏర్పాట్లు చేసామన్నారు. తమ ఇంట్లో సొంత ఫోన్లలోఈ- కంటెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. దీంతో పాటుగా పాఠ్యపుస్తకాల్లోను ఈ కంటెంట్ ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. 1వ తరగతి నుంచి 6వ తరగతి విద్యార్థులకు మీడియం సైజు, ఆపై తరగతుల విద్యార్థులకు పెద్ద బ్యాగులు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నాణ్యతను పెంచేందుకు కేంద్రప్రభుత్వ సంస్థను థర్డ్ పార్టీగా పెడతామన్న అధికారులకు సీఎం జగన్ అనుమతినిచ్చారు.

షూ సైజులను ముందుగానే తీసుకుని తదనుగుణంగా వాటిని తెప్పించాలన్నారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో కచ్చితంగా సార్టెక్స్ బియ్యం కచ్చితంగా పంపిణీ చేయాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. కోడి గుడ్లు పాడైపోకుండా ఉండేందుకు వీలుగా మంచి విధానాలను పాటించాలన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతలో లోపం ఉండకూడదన్నారు. విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, పాఠశాల విద్యాశాఖ ఎస్‌సీఎస బుడితి రాజశేఖర్, కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ ఎంవి శేషగిరిబాబు, ఎస్ఎస్ఏ డైరెక్టర్ బి శ్రీనివాసులు, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ బి.ప్రతాపరెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఎపి విధానం భేష్

>> ప్లాన్‌పై నవంబర్ 25, 26 తేదీల్లో ఏపీ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరగబోతున్న కాన్ఫరెన్సులో తాముకూడా భాగమవుతామని తెలిపారు.

**జగనన్న పాలనలో నూతన అధ్యాయం**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని మాట్లాడుతూ అతి త్వరలో తాము ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయబోతున్నట్టు తెలిపారు.

ఈ విధానానికి సంబంధించిన వివరాలను డిప్యూటీ హై కమిష నర్‌కు వివరించారు. ఆశ్చర్యపోయిన హై కమిషనర్ యూకేలోనూ జనరల్ ప్రాక్టీషనర్స్ సర్వీసెస్ పేరుతో ఇలాంటి విధానాన్నే అమలు చేస్తున్నామని, ఇప్పుడు ఏపీలో అమలు చేయబోతున్న విధానానికి తమవంతు సహకారం అందిస్తామన్నారు.

రాష్ట్రంలో వైద్య ఆరోగ్యరంగం బలోపేతానికి సిఎం జగన్ ఏకంగా రూ.16 వేల కోట్లకుపైగా నిధులు ఖర్చు చేస్తు న్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంద్వారా కార్పోరేట్ వైద్యాన్ని పేద లకు పూర్తి ఉచితంగా తమ ప్రభుత్వం అందజేస్తోం దన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక కార్య దర్శి జీఎస్ నవీన్‌కుమార్, ఎపివివిపి కమిషనర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**14-10-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తె చిత్త
పంచమి తె.03-20; రోహిణి రా.08-40
వర్జ్యం మ.12-05 ల 01-47
తిరిగి వర్జ్యం రా.02-46 ల 04-30
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రత్యర్థులను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**వృషభం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. విద్యార్థులకు శుభయోగం.

**మిథునం:** ఉద్యోగులకు స్థాన చలనం. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** సంతానాభివృద్ధి బాగుంటుంది. బ్యాంకు రుణాలు మంజూరు.

**సింహం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**కన్య:** ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది. వ్యాపారులకు పోటీ పెరుగుతుంది.

**తుల:** క్రయ-విక్రయాలు సామాన్యం. పెట్టుబడులు లాభిస్తాయి. గృహ యోగం.

**వృశ్చికం:** వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు. సాహస నిర్ణయాలు అమలు.


**ధనుస్సు:** అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి. విలువైన వస్తువులు లభిస్తాయి.

**మకరం:** విలువైన బహుమతులు లభిస్తాయి. వృత్తి వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. అనుకోని ఖర్చులు ఉంటాయి.

**మీనం:** వ్యాపారులకు పోటీ అధికం. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 62.84 కోట్లు
మరణాలు-65.66 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 2780
మరణాలు - 6

**తెలంగాణలో**
తాజా కేసులు- 84
మృతులు -0

14-10Pg3exHMNWJQEP:Layout 1 10/14/22 12:08 AM Page 1





## బివిఆర్‌ను అభినందించిన సిఎం జగన్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అమలులోనూ, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన రెడ్డి ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటి రీజనల్ కోఆర్డినేటర్ బీవీఆర్.చౌదరికి సూచించారు. గురువారం సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో బివిఆర్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. బివిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు సిఎం జగన్ స్వీట్ తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్సీ ఆవిర్భావం నుంచి బివిఆర్ ఎంతో సేవలందించారని సిఎం జగన్ బివిఆర్‌ను అభినందించారు.

## ములాయం కుటుంబ సభ్యులను పరామర్శించిన యనమల



**మంగళగిరి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మృతిపట్ల టిడిపి సీనియర్ నేత,పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు విచారం వ్యక్తంచేశారు.ములాయం స్వగ్రామమైన ఉత్తరప్రదేశ్‌లోని ఇటావా జిల్లా సాయిఫాయి వెళ్లిన యనమల ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ములాయం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ములాయం కుమార్డు అఖిలేష్‌యాదవ్ తో మాట్లాడి ధైర్యం చెప్పారు.ములాయం మరణంతో దేశం ఒక దార్శనికుడిని, గొప్ప రాజకీయ నేతను కోల్పోయిందన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన సాధించిన విజయాలు అసాధారణమైనవని, తన జీవితకాలం పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసమే ములాయం పనిచేశారని ఈ సందర్భంగా యనమల గుర్తుచేసుకున్నారు.



## స్విమ్స్ ట్రస్ట్ పథకాలకు రూ.కోటి విరాళం

### విదేశీ భక్తుల విశ్వాసం

**తిరుమల,అక్టోబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో పలు రకాల పథకాలకు వినియోగించుకునేందుకు వీలుగా యుఎస్ఎలో స్థిరపడిన భక్తులు కోటిరూపాయలు విరాళం ఇచ్చారు. గురువారం ఉదయం దేగా వినోద్ కుమార్, దేగా రాధికారెడ్డిలు ఈ కోటి రూపాయలు విరాళాల డిడిలను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. దాతలను ఈ సందర్భంగా అభినందించారు.

## ఎ కొండూరు మండలంలో కేశినేని శివనాధ్ పర్యటన

**ఎ కొండూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఐసిఎంఆర్ రిసెర్చ్ సెంటర్ ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరులో ఏర్పాటు చేయాలని ఐసిఎంఆర్ బృందంచే నియోజకవర్గంలో పర్యటించాలని చంద్రబాబు నాయుడు కోరిన పిమ్మట తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలోని కిడ్నీ బాధితుల సహాయార్ధం ఈ నెల 14న శుక్రవారం ఉదయం పర్యటించి బాధితులను పరామర్శించి సేవలందిస్తారని కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేశినేని శివనాధ్ (చిన్ని) మండలంలోని 21మంది డయాలసిస్ రోగులను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందచేసి, అనంతరం 190మంది కిడ్నీ బాధితులకు 3 నెలలకు సరిపడ మందులు 15 రోజులలోపు అందచేసే విధంగా కార్యాచరణ తయారు చేస్తున్నట్లు కార్యాలయ వర్గం తెలిపారు. మండలంలోని రామచంద్రాపురం,చీమలపాడు, కృష్ణారావుపాలెం, దీప్లానగర, చైతన్యనగర్, రేపూడి తండా, కుమ్మరికుంట్ల తండా, గొల్లమండల, కంభంపాడు, గోపాలపురం, పోలిశెట్టిపాడు, కోడూరు, అట్లప్రగడ, మత్రియా తండా గ్రామాల్లో శుక్రవారం ఉదయం పర్యటిస్తారని కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేశినేని శివనాధ్ (చిన్ని) గురువారం స్థానిక విలేకరులకు చరవాణి ద్వారా తెలిపారు.

# స్వామి సేవకు రాజకీయ 'సిఫార్సు'!

## అంగప్రదక్షిణ టోకెన్లకు స్థానికుల తిప్పలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** "దేవుడు వరమిచ్చినా పూజారి అనుగ్రహం ఉండాలి" కదా అనే చందంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత అంగప్రదక్షణచేయడానికి టిటిడి అధికారులు ఆచరిస్తున్న విధానంతో స్థానిక భక్తుల తిప్పలు తప్పడంలేదు. గతంలో కొండపై పిఏసి 1 వద్ద కౌంటర్లలో గంటలతరబడి నిరీక్షించి ఆఫ్‌లైన్‌లో ఉచితంగా అందుకునే ఈ టోకెన్లను ఆన్ లైన్ చేయడంతో స్థానికంగా ఉంటున్న ప్రియభక్తులు ఇక్కట్లు పడుతున్నారు.అనాదికాలం నుంచి తరతరాలుగా తిరుమల,తిరుపతి స్థానికులు వెంకన్న భక్తులు వారంలో శనివారంరోజు తెల్లవారు జామున అంగప్రదక్షణ చేయడం భక్తితో ఆచరిస్తున్నారు. కొందరు భక్తులు రెండు మూడుదశాబ్ధాలుగా శనివారం రోజు తిరుమల ఆలయంలో అంగప్రదక్షిణ కొనసాగిస్తూ తమ ఇలవేల్పు వడ్డీకాసుల వెంకన్న మొక్కులు తీర్చుకుంటుడటం పరిపాటిగా వస్తోంది. అయితే తిరుమలేశుని అంగప్రదక్షిణ టోకెన్లను కూడా టిటిడి అధికారులు తమ ఇష్టానుసారం ఆఫ్‌లైన్‌లో జారీచేసే వాటిని కూడా నాలుగైదు నెలలుగా ఆన్‌లైన్‌లో కేటాయించారు. రోజుకు (శుక్రవారం అంగప్రదక్షిణలేదు)750 మంది భక్తులకు అవకాశంకల్పిస్తోంది. ఈ టోకెన్లను ఆయా నెలకు సంబంధించి వారం,పదిరోజుల ముందు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఈ టోకెన్లను చాలావరకు తిరుమల,తిరుపతిలో నివాసముంటున్న స్థానికులు పొందలేకపోతున్నారు. రోజువారీగా ఆన్‌లైన్‌లో విడుదలచేసిన అంగప్ర దక్షిణ టోకెన్లను పొందిన భక్తులు కూడా చాలావరకు బయటి ప్రాంతాలనుంచి ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకోవడం లేదనేది టిటిడి వర్గాల సమాచారం. ఆ టోకెన్లు వృధాగానే పోతున్నాయి. ఆన్‌లైన్‌లో ఉచిత టోకెన్లు పొంది కొండకు వచ్చిన భక్తులను మాత్రం తిరుమలలోని స్వామివారి పవిత్ర పుష్కరిణిలో పుణ్యస్నానం ఆచరించిన భక్తులను తడిబట్టలతో తెల్లవారుజామున 1.30గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ క్యూలైన్లల్లో ఆలయంలోనికి అనుమతినిస్తారు.

ఈ భక్తులు కంపార్టుమెంట్లలో వేచివుంటే శ్రీనివాసుడికి తెల్లవారుజామున 2.30గంటలకు జరిగే సుప్రభాత సేవసమయంలో ఆలయంలోనికి అనుమతించి బంగారువాకిలి సమీపంలోనుంచి అంగప్రదక్షిణ చేయిస్తారు. భక్తులు ఇదీఎంతో పుణ్యప్రదంగా భావిస్తారు. అయితే టిటిడి అధికారులు తీసుకున్న నిర్ణయంతో జీవితాంతం ప్రతి శనివారం తప్పకుండా అంగప్రదక్షణ చేయాల్సిన స్థానిక భక్తులు గత నాలుగునెలలుగా టోకెన్లు అందుకోలేక తంటాలుపడుతున్నారు. అంతేగాక అధికారపార్టీ నేతల పేరుచెప్పుకుని కొందరు చేతివాటం చూపుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

**ఆపదమొక్కులవాడికి అంగప్రదక్షిణ ఇష్టం!:**

కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్నకు తన ప్రియభక్తులు సమర్పించే నిలువుదోపిడీలు, తలనీలాలు, అంగప్రదక్షిణ చేయడం, కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకునే భక్తులంటే మహాప్రీతి అని పురాణాల్లో గాథ.అంతటి విశిష్టత ఉన్న అంగప్రదక్షిణ చేయడానికి ఎన్నోఏళ్ల నుంచి స్థానికులు శుక్రవారం రోజు మధ్యాహ్నం నుంచి గతంలో తిరుమలలో పడిగాపులు కాసి టోకెన్లను అందుకునేవారు. ఇప్పుడు ఆన్‌లైన్ చేయడంతో వందలాది మంది స్థానిక భక్తులు తొలిరోజుల్లోనే నిరసన తెలిపారు. దీంతో స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు, టిటిడి అధికారులు స్థానికులకు ఆఫ్‌లైన్‌లో 250 టోకెన్లు జారీచేస్తామని హామీ ఇచ్చారు. గత నాలుగునెలలుగా తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయం వద్ద జారీచేస్తూ వచ్చిన ఈ టోకెన్లను ఏకంగా రెండువారాలుగా స్థానికులకు తికమకపెట్టిస్తున్నారు. ఓ దశలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కూడా ఆన్‌లైన్‌లో మిగిలిన టోకెన్లను శనివారం ఉదయానికి అంగప్రదక్షణకు సంబంధించి స్థానికులకు జారీచేస్తామని ప్రకటించారు. అయితే ఇదీ అధికారికంగా ఆచరణ కావడంలేదని స్థానిక శ్రీవారి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా టిటిడి అధికారులు, పాలకమండలిలో స్థానికంగా ఉన్న ముగ్గురు సభ్యులు జోక్యం చేసుకుని స్థానిక భక్తులు భక్తిభావంతో, స్వామివారిపై విశ్వాసంతో అంగప్రదక్షిణ ప్రశాంతంగా చేసుకునే అవకాశం కల్పించాలని శ్రీవారి భక్తులు కోరుతున్నారు.

## తిరుపతిలోని పాతహుజూర్ ఆఫీసు భవనాలు చారిత్రకంగా పరిగణింపు

### 'వార్త' కథనంపై స్పందించిన టిటిడి

**తిరుమల,అక్టోబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** దాదాపు వందేళ్ళకుపైగా చరిత్ర ఉన్న ఆధ్యాత్మికనగరం తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానాల పూర్వపు పరిపాలన భవనం(హుజూర్ ఆఫీసు)చారిత్రక కట్టడాలుగా పరిగణించేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఈ భవనాలను ఆధునీకరించి సంగీత నృత్య కళాశాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధిచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. ఈ పాత హుజూర్‌ఆఫీసులో స్వామివారి బంగారు ఆభరణాల తయారీ, బంగారు తాపడం వంటి (జ్యువలరీ విభాగం)పనులు చేపడుతున్నారు. ఇక్కడ విలువైన బంగారు,వస్తువులు ఉన్నాయి.ఎంతో పురాతన భవనం కావడంతో కూలిపోకముందే బాగుచేయాలని రెండు నెలల క్రిందట 'వార్త' దినపత్రిక కథనం ప్రచురించింది. ఈ కథనంపై తాజాగా టిటిడి అధికారులు ముందుకు కదిలారు. పురాతన హుజూర్ ఆఫీసు భవనాలను పరిరక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు గురువారం ఉదయం టిటిడి జెఇఒ సదాభార్గవి, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేషశైలేంద్ర, డిఇఒ గోవిందరాజన్, విద్యుత్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఎఇఒ మునిరత్నం, సంగీత నృత్యకళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌తో కలసి ఆమె పురాతన భవనాలను పరిశీలించారు. వందేళ్ళకుపైగా చరిత్ర ఉన్న కట్టడాలను ,భవనాలను చారిత్రకంగా పరిగణించాలని సూచించారు.

## ప్రతి ఒక్కరికి జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మిస్తాం: మంత్రి ఉషాశ్రీచరణ్



వరదముంపు ప్రాంత ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీచరణ్

**అనంతపురం, అక్టోబరు 13 ప్రభాతవార్త బ్యూరో :** అధైర్యపడకండి మీకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా వుంటుందని, జగనన్న కాలనీల్లో ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మిస్తామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖామంత్రి ఉషాశ్రీచరణ్ బాధితులకు భరోసా కల్పించారు. అనంతపురం జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండలం సుందరయ్యకాలనీలో నీట మునిగిన ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యలను మంత్రి పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తక్షణసహాయంగా బాధిత కుటుంబాలకు ప్రకటించిన ఒక్కొక్క కుటుంబానికి 2 వేల రూపాయల చొప్పున కాలనీవాసులకు పంపిణీ చేశారు. అనంతరం దుప్పట్లు అందచేసి వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

**ఉచిత బోరును ప్రారంభించిన మంత్రి ఉషాశ్రీచరణ్**

అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు గ్రామంలో తోపుదుర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద రైతులకు ఉచితంగా వేస్తున్న బోరును గురువారం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖామంత్రి ఉషాశ్రీచరణ్ ప్రారంభించారు. ముందుగా మంత్రి పూజలు నిర్వహించి టెంకాయ కొట్టి బోరును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉంటాం.. అధైర్య పడొద్దు

### జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



సహాయక శిబిరంలోని వారితో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో :** వరద ప్రభావం ఎదుర్కొంటున్న ప్రాంతాల ప్రజలకు జిల్లా అధికార యంత్రాంగం అండగా వుంటుందని అనంతపురం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మూడవ రోడ్డులోని జిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సహాయక శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. శిబిరంలో వున్న వారికి కనీస వసతులు ఏర్పాటు చేశామన్నారు. సమయానికి భోజనం, చిన్నపిల్లలకు పాలు, శిబిరంలో వైద్యసేవలు అందించేందుకు డాక్టర్లు, పరిశుభ్రంగా వుంచేందుకు పారిశుద్ధ్య కార్మికులను అందుబాటులో వుంచామన్నారు. జిఆర్ ఫంక్షన్‌హాల్‌లోని సహాయక శిబిరం పరిశీలన అనంతరం నడిమి కాలువ మీదుగా సుందరయ్య కాలనీని సందర్శించారు. సుందరయ్యకాలనీలో అప్పటికే సహాయక చర్యల్లో పాల్గొన్న మంత్రి ఉషాశ్రీచరణ్‌తో రానున్న రోజుల్లో కార్యాచరణపై చర్చించారు. నీటి ప్రవాహం తగ్గిన తరువాత ప్రభుత్వం ప్రకటించిన తక్షణ సాయం 2 వేల రూపాయలను ప్రతి ఒక్క బాధిత కుటుంబానికి అందిస్తామన్నారు. 17వతేదీ వరకు వర్షసూచనవున్నందున కాలనీవాసులకు సియోన్‌పురం ప్రాథమిక పాఠశాలలో భోజన వసతి ఏర్పాటు కొనసాగిస్తామన్నారు. అంతకుముందు నడిమి కాలువ వద్ద మాజీ మంత్రి పరిటాల సునీతతో మాట్లాడి బాధితులకు అండగా వుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ కమీషనర్ భాగ్యలక్ష్మి, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా ఫలితాలను పెంచేందుకు పటిష్ట చర్యలు

### పదవ తరగతి, ఇంటర్‌కు ప్రణాళికలు సిద్ధం


### తరగతి గదిలో పాఠాలు విన్న మంత్రి మేరుగు నాగార్జున



విద్యార్థులతో పాటు తరగతిగదిలో కూర్చోని పాఠాలు వింటున్న మంత్రి మేరుగు

**బి.మఠం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఎస్సీ గురుకులాల్లో పదో తరగతి, ఇంటర్ పరీక్షలలో మరింత మెరుగైన ఫలితాలను పెంపొందేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామని, దీనికోసం ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నామని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. విద్యార్థులతో పాటు ఆయన తరగతి గదిలో కూర్చోని పదవ తరగతి పాఠాలను విన్నారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి మేరుగు నాగార్జున గురువారం బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతతూ, ప్రస్తుతం ఎస్సీ గురుకులాలకు చెందిన విద్యార్థులు పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి ఫలితాలనే సాధిస్తున్నారని చెప్పారు. అయితే ఈ ఫలితాలతో సంతృప్తి చెందకుండా వంద శాతం ఫలితాలను సాధించాలన్న లక్ష్యంతో ప్రణాళికలను రూపొందించి వాటిని పటిష్టంగా అమలు చేస్తున్నామని చెప్పారు.

టీచర్లు పాఠ్యాంశ ప్రణాళిక ప్రకారంగానే విద్యార్థులకు పాఠాలను బోధించాలని, ఏడాదిలో పూర్తిచేయాల్సిన సిలబస్‌ను రెండు, మూడు నెలల్లో పూర్తి చేయకూడదని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసామనివెల్లడించారు. విద్యార్థులకు వారాంతపు పరీక్షలను నిర్వహించి వాటిలో విద్యార్థులు సాధించిన ఫలితాల మేరకు తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేకంగా తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగానే ఆయన పదవ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న పాఠశాలను తరగతి గదిలో విద్యార్థులతో పాటుగా కూర్చోని ఆలకించారు. కాగా ఇటీవల ఇదే ఆశ్రమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులను వారి తల్లిదండ్రుల వెంట మినహా ఒంటరిగా బయటికి పంపించకూడదని ప్రిన్సిపల్ చెన్నయ్యకు ఆదేశించారు. విద్యార్థులు పెన్నులు, పెన్సిళ్ల కోసం సమీపంలోని దుకాణాలకు వెళ్తున్నారని తెలియడంతో అక్కడికి కూడ విద్యార్థులను పింపించకూడదనికోరారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారికి తగిన సహాయం చేస్తామని మంత్రి నాగార్జున హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఓ సుకన్య తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న విసి రాజశేఖర్

# గవర్నర్‌తో ఎఎన్‌యు విసి భేటీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు13, ప్రభాతవార్త:** వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ గురువారం రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ బిశ్వభూషణ్ హరిచందన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీసి రాజశేఖర్ గవర్నర్‌ను జ్ఞాపిక, శాలువతో సత్కరించారు. ఏఎన్‌యుకు వైస్-ఛాన్సలర్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, విశ్వవిద్యాలయాన్ని ఉన్నతమైన స్థితిలో ఉంచేందుకు పాటుపడతానని ఈ సందర్భంగా గవర్నర్‌కు తెలియజేశారు. అనంతరం విశ్వవిద్యాలయం సాధించిన ర్యాంకులు, రికార్డులు, అవార్డులు, సర్టిఫికెట్ల వివరాలను, భవిష్యత్ కార్యచరణ, ముందున్న లక్ష్యాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. విసి రాజశేఖర్‌కు గవర్నర్ హరిచందన్ శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు.

**విద్యాశాఖా మంత్రి బొత్స సత్యన్నారాయణతో భేటి**

వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ గురువారం రాష్ట్ర విద్యాశాఖా మంత్రిబొత్స సత్యన్నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. వీసిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న కార్య క్రమాలను, విద్యావిషయక అంశాలను మంత్రి దృష్టికి వీసి తీసుకెళ్ళారు. విశ్వవిద్యాలయం సర్వతోముఖాభివృద్ధికి మీవంతు సహకారం అందించాలని విసికోరారు. ఈ సందర్భంలో మంత్రి వీసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రంలో జిసిసి అభివృద్ధికి రవాణా కీలకం

### జిసిసి రాష్ట్ర రవాణాధికారి డియస్ నాయుడు

**రాజవొమ్మంగి, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జిసిసి అభివృద్ధికి రవాణాయే కీలకమని జిసిసి రాష్ట్ర రవాణాధికారి డి.యస్.నాయుడు అన్నారు. గురువారం అల్లూరి జిల్లాలో రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ పరిధిలో వినియోగించే వాహన తనిఖీల పరిశీలన నిమిత్తం ఆయన వచ్చారు. ఈసందర్భంగా డి.యస్.నాయుడు ప్రభాతవార్తతో మాట్లాడుతూ 36 సం.లపాటు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా యస్.కోట, మద్దిలపాలెంల్లో పనిచేసానన్నారు. రాష్ట్రంలో జిసిసి సంస్థ ఆద్వర్యంలో 9 డివిజన్ ఆఫీసులు, 26 బ్రాంచల్లో వినియోగించే లారీలు, టాటా 207 వాహనాలు, ఐసర్, బోలోరా, కార్లు, టూవీలర్స్ కలిపి 79 వాహనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. ఈవాహనాల మరమ్మత్తులను గుర్తైతే వాటిని తిరిగి వినియోగంలోకి తేవడానికి రూ.10 వేలు ఖర్చు దాటిన వాటిని స్వయంగా పరిశీలించిన పిదప వాటికి మరమ్మత్తులు చేయడం జరుగుతుందని అన్నారు. జిసిసి ఆద్వర్యంలో రాష్ట్రంలో 14 హెచ్.పి.సి.యల్ రిటైల్ పెట్రోల్ బంకు ఉన్నాయన్నారు.

రంపచోడవరం, అడ్డతీగలల్లో ఐ.ఓ.సి రిటైల్ పెట్రోల్ బంకు మార్పు జరుగుతుందన్నారు. జెడ్డంగిలో పెట్రోల్ బంకు నిర్మాణస్థలాన్ని పరిశీలించారు. రాజవొమ్మంగి, అడ్డతీగల బ్రాంచ్‌లు, రంపచోడవరం డివిజన్ ఆఫీసు పరిధిలో వాహనాలను చూసారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ గౌరమ్మ,జూనియర్ అసిస్టెంట్ జె.శ్రీనివాస్, టైపిస్ట్ వీరభద్రరావు పాల్గొన్నారు.

## మిడ్ లెవల్ హెల్త్ సూపర్ వైజర్ పోస్టుల భర్తీ ప్రక్రియపై హైకోర్టు డివిజన్ బెంచి స్టే

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 1681 మిడ్ లెవల్ హెల్త్ సూపర్ వైజర్ పోస్టులు (ఎంఎల్‌హెచ్‌పీ) భర్తీ ప్రక్రియపై హైకోర్టు డివిజన్ బెంచి స్టే విధించింది.సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. డాక్టర్ వైఎస్ఆర్ గ్రామీణ ఆరోగ్య క్లినిక్‌లు, వెల్‌నెస్ సెంటర్లో 1681 ఎంఎల్‌హెచ్‌పీ పోస్టుల నియామకానికి ఈ ఏడాది ఆగస్టు9న ప్రజా ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ మిషన్ డైరెక్టర్ నోటిఫికేషన్ ఇచ్చింది.నిబంధనలకు విరుద్ధంగా ఈ నోటిఫికేషన్ ఇచ్చారంటూ ఆయుర్వేదం వైద్యులు పి.అనిల్‌కుమార్, శివకృష్ణ ఎపి హైకోర్టు ఆశ్రయించారు. సింగిల్ బెంచి కోర్టు దీనిపై విచారణ చేపట్టింది. అయితే నియామక ప్రక్రియలో ముందుకు వెళ్లడానికి ప్రభుత్వానికి వీలు కల్పించింది.దీంతో పిటిషనర్లు హైకోర్టు డివిజన్ బెంచిని ఆశ్రయించారు. మన పొరుగు రాష్ట్రం తెలంగాణాతో సహా ఇతర రాష్ట్రాల్లో ఈ పోస్టుల్లో ఆయుష్ పరిధిలోని వైద్యవిద్యార్హతల గల వైద్యులను ఎంఎల్‌హెచ్‌పీగా నియమిస్తున్నారని డివిజన్ బెంచికి పిటిషనర్లు వివరించారు.ఏపీలో మాత్రం ఇందుకు భిన్నంగా ఆయుష్ డాక్టర్ల పేర్లను పరిశీలన చేయకుండా, ఇంటర్వ్యూలు చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో ఈ పోస్టుల భర్తీకి కేవలం బిఎస్సీ(నర్సింగ్)ను విద్యార్హతను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం ఏమిటనీ ఫిటిషనర్ తరపు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వాదించారు.ఇప్పటికి భర్తీ ప్రక్రియను కొనసాగనివ్వాలని ప్రభుత్వం తరపు న్యాయవాది హైకోర్టును కోరారు.వచ్చే ఎంపికల్లో వారి పేర్లు పరిశీలనలోకి తీసుకుంటామని తెలిపారు.ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత హైకోర్టు డివిజన్ బెంచి మార్గదర్శక సూత్రాలకు భిన్నంగా ఎలా వ్యవహరిస్తారని ప్రశ్నించింది.ఎంఎల్‌హెచ్‌పీ పోస్టుల భర్తీ ప్రక్రియపై స్టే విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** రహదారులు, నౌకాయానం, పౌరవిమానయానం, పర్యాటక, సాంస్కృతిక పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి గురువారం ఢిల్లీలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ట్వీట్ చేస్తూ ఆయా రంగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి సరైన పరిష్కార మార్గాలను కేంద్ర ప్రభుత్వానికి సూచించి అవి అమలయ్యే విధంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కలియుగదైవం శ్రీవెంకటేశ్వరుని ఆశీస్సులు పొంది పదవీ బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. గతంలో కామర్స్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా విజయసాయిరెడ్డి విశేష సేవలందించారు. వాణిజ్య రంగానికి సంబంధించి పలు జాతీయ అంతర్జాతీయ అంశాలను పరిశోధించి కేంద్ర ప్రభుత్వానికి విలువైన సూచనలు అందించి పార్లమెంటరీ కమిటీలస్థాయికి మరింతవన్నె తెచ్చారు. ఈసందర్భంగా తనపై నమ్మకంతో ఎంతగానో ప్రోత్సహించి ఈపదవి వరించడానికి కారణమైన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్టు ఆయన పేర్కొన్నారు.

## రాయలసీమ విశ్వవిద్యాలయానికి హైకోర్టులో ఊరట

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీలకు పెద్ద ఊరటను ఇచ్చింది.ట్యూషన్ ఫీజు రీఎంబర్స్‌మెంట్ విషయంపై ఈ విశ్వవిద్యాలయంలో 2019-20కి సంబంధించి బకాయిలు చెల్లింపులు జరగలేదనే పిటిషన్‌ను గురువారం ఏపీ హైకోర్టు విచారించింది.విద్యార్థులకు రీఎంబర్స్‌మెంట్ ఇస్తామన్న నేపథ్యంలో ఆ దిశలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సివుందని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. సాంకేతిక కారణాలు చూపి స్కాలర్‌షిప్‌ను నిలిపివేయడం సరైన చర్య కాదన్నారు.


ఎన్ ఎఫ్ ఎల్ NFL

**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

జోనల్ కార్యాలయం: 3-6-666, బార్సెల్ ఛాంబర్స్, వీధినెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం. ఫోన్ నెం.040-29701389. మొబైల్: 8885002445.

**నిర్వహణ మరియు రవాణా కాంట్రాక్టర్ల నియామకం కోసం టెండరు ఆహ్వాన ప్రకటన (ఇ-టెండరు)**

M/s నేషనల్ ఫర్టిలైజర్స్ కార్పొరేషన్, పేరొందిన CPSU, NFL కోసం దిగువ తెలుపబడిన రేక్ పాయింట్ల వద్ద రెగ్యులర్ ప్రాతిపదికన 2 సం॥ల కాలానికిగాను నిర్వహణ మరియు రవాణా కాంట్రాక్టర్ల నియామకం జరపాలని ఆశిస్తున్నది. ప్రతీ రేక్ పాయింట్ టెండరు వివరాలను వెబ్‌సైట్:www.nationalfertilizers.com and http://etenders.gov.in/eprocure/app వద్ద వీక్షించి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

| రాష్ట్రం | రేక్‌పాయింట్ | చివరి తేదీ |
|---|---|---|
| తెలంగాణ | ఖమ్మం, వరంగల్ | 05.11.2022 |
| ఆంధ్రప్రదేశ్ | వడుగుపాడు, చీరాల | 05.11.2022 |
| ఆంధ్రప్రదేశ్ | ఒంగోలు, చిత్తూరు, విజయనగరం,శ్రీకాకుళంరోడ్ | 14.11.2022 |

ఇ-టెండరు మాత్రమే అంగీకరింపబడతాయి. ఒకవేళ, టెండరునకు సవరణ/చేర్పుగానీ ఉన్న పక్షంలో అట్టిది వెబ్‌సైట్లలో తెలుపబడతాయి.

జోనల్ మేనేజరు

14-10Pg4 :Layout 1 10/14/22 12:09 AM Page 1



వార్త

దూరతీరాలు చేర్చేందుకు
పుస్తకాన్ని మించిన నౌకలేదు.

-డికిన్సన్

# ధరల మంటలు!

సన్నాయినొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. అదుపుఆజ్ఞ లేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదేపదే ప్రకటనలు, హెచ్చరికలు చేస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాటమాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళనలు వ్యక్తం చేసి, రోడ్లపైకి వచ్చి, ఉద్యమాలు చేపడుతున్న పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారు. ఇటీవల పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్‌లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఒక్కరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడంలేదు. ఈ ధరలు కొండెక్కడానికి కారకులు ఎవరో? కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో ? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కుటుంబాలు కొట్టుమిట్టాడుతున్నాయి. మరొకపక్క గతంలో ఎన్నడూలేని విధంగా ద్రవ్యోల్బణం పరిస్థితి ఆందోళనకరంగాఉన్నట్టు ఆర్థికనిపుణులే వ్యక్తం చేస్తున్నారు. రీటైల్ ద్రవ్యోల్బణం వరుసగా తొమ్మిదో నెల రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియాకు కేంద్రం నిర్దేశిస్తున్న ఆరుశాతం వద్ద కట్టడి పరిధి దాటిపోయింది. ఆగస్టులో ఏడు శాతం ఉంటే, సెప్టెంబరులో 7.4శాతానికి పెరిగింది. గత యేడాది సెప్టెంబరులో రీటైల్ ద్రవ్యోల్బణం 4.35 శాతంమాత్రమే. ఆగస్టులో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ వృద్ధిలేకపోగా దాదాపు 0.8 శాతానికి తగ్గిపోయింది. పారిశ్రామిక ఉత్పత్తి గత ఒకటిన్నర సంవత్సరాల్లో ఎన్నడూలేనంతగా తీవ్ర పతనానికి క్షీణించింది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, చైనాలో కరవు పరిస్థితులు దీనికితోడు అనాలోచిత నిర్ణయాలు ఈ పరిస్థితికి కారణమనే ఆరోపణలను తోసిపుచ్చలేం. పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల ధరలు అకాశాన్ని అంటడంతోనే వాటి ప్రభావం అన్నిరంగాలతోపాటు వ్యవసాయరంగంపై తీవ్రంగా పడింది. దీంతో వ్యవసాయరంగంలో పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. గిట్టుబాటు ధరరాక అన్నదాతలే అల్లాడిపోతున్నారు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు విపరీతంగా తగ్గి, వారి వద్ద నుంచిప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇదేదో ఇప్పటికిప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఈ విషయాలన్నీ పాలకులకు తెలియందికాదు. కొందరు దళారులు, కమిషన్‌ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దళారుల దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి ఇటు వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలక పాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు, ఇటు రైతులు, వినియోగదారులకు భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. అందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజా స్వామ్యం అంటూ వేదికలెక్కి అరిచే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో ఇదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులు అధికారంలో ఉన్న పార్టీనేతల బంధుమిత్రులనో, లేక తమ తోకాలుగానో, బాకాలుగానో ఉన్న రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నియమించుకున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచే తిరస్కరించబడిన వారు, ఎన్నికల్లో పోటీ చేసే సత్తా లేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపికైన పాలక మండళ్ల ఉనికి నామమాత్రమేకాదు దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయి. దీంతో రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరమైతే ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. ఈ భాగోతం అంతా బహిరంగంగా జరుగుతున్నా కోట్లాది మంది రైతులు, ప్రజలు అల్లాడుతున్నా పాలకులు ప్రకటనలు, హెచ్చరికలు, సమీక్షలు, సమావేశాలతో కాలం గడుపుతున్నారే తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. ప్రైవేట్ సంస్థలు పెంచితే ఏదో అనుకోవచ్చు. అయినా వారి మీద చర్యలు తీసుకుంటామని పాలకులు హెచ్చరిస్తూనే ఉంటారు. కానీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వఆధీనంలో నడుస్తున్న రైల్వేలు, మరి కొన్నిసంస్థలు ఛార్జీలు భారంగా పండగ సీజన్‌లో మరింత పెంచి సొమ్ముచేసుకోవడం ఎంతవరకు సమంజసం? రైల్వే శాఖ పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ఫ్లాట్‌ఫారం టిక్కెట్టుధర ఏస్థాయిలో పెంచారో వేరే చెప్పక్కర్లేదు. ఇది ప్రజల అవసరాలతో వ్యాపారం చేయడం కాదా? మేము చేస్తే తప్పేంటని దళారుల ప్రశ్నలకు జవాబులు లేవేమోననే చెప్పొచ్చు. అదుపులేకుండా పెరిగిపోతున్న ఈధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. రెక్కాడితేకానీ డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు, పరిమిత ఆదాయవర్గాల పరిస్థితి అయోమయంగా తయారైంది. ఇతర మార్గాల్లో ఆదాయం ఉంటే తప్ప సంసారం నడపలేని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి.

తను చేసే ప్రతి పనికి పదిమంది నుంచి ప్రశంసలు అందుకోవాలని ఆరాటపడటమే మనిషి యొక్క గొప్ప బలహీనత.



విలియం జేమ్స్

పరిస్థితులు మానవుడి ఆధీనంలో ఉండవు. అయితే అతడి ప్రవర్తన మాత్రం అతడి ఆధీనంలోనే ఉంటుంది.



బెంజమిన్ డిజ్రాయలి

# ప్రజావాక్కు



## అధికారులేం చేయగలరు?

గడపగడపకు కార్యక్రమంలో ఆయాగ్రామాల్లో ప్రజలు సమస్యలపై నిలదీస్తుంటే నేతలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిధులు కేటాయించకుండా, బిల్లులు చెల్లించకుండా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తే సమస్య పరిష్కారం అవుతుందా? మంత్రులు రాష్ట్ర సచివాలయానికి రావడం మానేశారు. ఇక పాలన అంతా బటన్ నొక్కుడుతోనే సరిపోతుంది. మూడు సంవత్సరాలపాటు గ్రామాలవైపు తొంగిచూడకుండా, ఇప్పుడు అధికారులపై వీరంగం వేస్తే వారు మాత్రమే ఏమి చేయగలరు? నేతలు వివిధ శాఖలు చెల్లించవలసిన బకాయిలకు చెల్లింపు జరిగేలా చూస్తే అధికారులు పనులు చేయించగలరు. ప్రభుత్వం ప్రాధాన్యతలను విస్మరించడంతో ఉద్యోగులకు పనిలేకుండాపోయింది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## బస్టాండ్లలో సమస్యల తిష్ట

నిత్యం లక్షలాది మంది ప్రయాణికులను చేరవేస్తూ కోట్లాది రూపాయలను ఆర్జిస్తున్న ఆర్టీసీ ప్రయాణికులు వేచి ఉండేబస్టాండ్లలో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతుందనే విమర్శలువినిపిస్తున్నాయి. తాగునీరు, మొదలు వినోదంవరకు అన్నీసమస్యలే. దాహం తీర్చుకునేందుకు శుద్ధజలం అందుబాటులో ఉండడం లేదు. ఉక్కపోతకు ఉపశమనం పొందేందుకు ఏర్పాటు చేసిన ఫ్యాన్లు, వినోదం కోసంఏర్పాటుచేసిన టీవీలు, భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీకెమెరాలు అలంకారప్రాయంగానే దర్శనమిస్తున్నాయి. రాత్రిసమయాలలో విద్యుత్ దీపాల నిర్వహణ సరిగా ఉండట్లేదు. పారిశుధ్యం, టాయిలెట్స్ నిర్వహణ అంతంత మాత్రమే. దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. బస్టాండ్ ఆవరణలోని దుకాణాలలో వస్తువులు కొనాలంటే అధిక ధరలు చెల్లించాల్సివస్తుంది. ఆర్టీసీ ఉన్నతాధికారులు సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కొందరు ఎక్కడపడితే అక్కడ చెత్తను వేస్తూ పరిసరాలను పాడు చేస్తున్నారు. ఇలా చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయడం వల్ల అక్కడ దోమలు, ఈగలు చేరి వాటివల్ల ప్రజలు అనారోగ్యపాలవుతున్నారు. పర్యావరణం కలుషితం అవుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు ఇంటి ముందుకు వచ్చే చెత్త బండిలోనే చెత్తను వేయాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.

## దిశ చట్టం కాలేదు?

పట్టపగలు నడిరోడ్డుపై యువతిని దారుణంగా హత్య చేస్తే ముఖ్యమంత్రి పోలీసులను దిశచట్టం కింద చర్యలు తీసుకోమని ఆదేశించారు. 2019లో అనేక లోపాలతో దిశ బిల్లు ఆమోదం కోసం కేంద్రానికి పంపితే వారు లోపాలు సవరించి పంపమని తిప్పి పంపారు. ఆ పైన బిల్లు చట్టంగా రూపొందడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపలేదు. ఆబిల్లు ఇంతవరకు చట్టంగా రూపొంద లేదు. ఇలా మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నా నిందితులకు శిక్షపడిన దాఖలాలు లేవు. ఇంకా చెప్పాలంటే కేసులను నీరుగార్చడానికి పోలీసులపై రాజకీయ ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## న్యాయం నాలుగు కాలాలు బతకాలి

న్యాయాన్యాయాలను తూచిచెప్పే న్యాయస్థానంలో చట్టం అందరికీ చుట్టంకావాలి. ఐటీయాక్టులోని సెక్షన్ 66ఏను 2015లోనే సుప్రీంకోర్టు కొట్టివేసి ఏడేళ్లు అవుతున్నా దేశంలోని చాలా ప్రాంతాల్లో పోలీసులు ఇదే సెక్షన్ ఆధారంగా కేసులు నమోదు చేస్తున్నారని యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సిజెఐ జస్టిస్ యూయూలలిత్, జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, జస్టిస్ అజయ్ రస్తోగీల నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపడుతూ ఇటీవల చట్టంలో రద్దుచేసినసెక్షన్ల ఆధారంగా కేసులుఎలానమోదు చేస్తారని, నిలదీయడమే కాక రద్దు చేసిన సెక్షన్ల ఆధారంగా కేసులు పెడుతున్న వైనంపై అన్ని రాష్ట్రాలకు సమాచారం చేరవేయాలని, రద్దు చేసిన సెక్షన్‌పై ఇకపై ఎలాంటి కేసులు నమోదు కాకుండా ఉత్తర్వులు జారీ చేయాలని కూడా కేంద్రానికి సుప్రీంకోర్టు సూచించడంశుభపరిణామం. దీనివలన న్యాయవ్యవస్థపై సామాన్యునికి సైతం విశ్వాసం పెరుగుతుంది.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

## అధికారం ఒక్కరిదేనా!

పాలన బాగోలేకపోయినా పాలకులుతమను ఎన్నితిప్పలు పెడుతున్నా తెలుగురాష్ట్రాల ప్రజలు వీరికే జేజేలు పలుకుతున్నారు. ఏ ఎన్నికలు జరుగుతున్నా వీరినే గెలిపిస్తున్నారు. అది కూడా ఏకపక్షంగా. గుజరాత్, హిమాచల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోను ఇలానే జరుగుతోంది. ఆయా రాష్ట్రాలలోని బిజెపి ప్రభుత్వాలు ఎన్ని తప్పులు చేస్తున్నా ప్రజలు క్షమిస్తున్నారు. పాలకులుగా మళ్లీ వారినే ఎన్నుకుంటున్నారు. ప్రజలు ఆలోచాన విధానంలో మార్పురావాలి. పాలించే అవకాశం అందరికి ఇవ్వాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

# ఆహార భద్రతలో నిల్వలను అరికట్టాలి

**సార్వజనీన ఆహార భద్రతకు కేంద్ర రాష్ట్రాలు కృషి చేయాలి. పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేయకుండా బయోమెట్రిక్ క్రాప్స్ టెక్నాలజీని మరింత సమర్థవంతంగా వినియోగించాలి. అక్రమ బియ్యం, సరఫరాదారులపై పిడి కేసులు పెట్టాలి. రేషన్ డీలర్ల కమిషన్ పెంచాలి. ఆహార సబ్సిడీకి బదులు డిబిటిఎల్ ప్రత్యక్ష నగదు బదలీ ప్రయత్నం మరింత ఆకలి మరణాలకు కారణం కావచ్చు. ఎందుకంటే చట్టం అమలైన నాడు ప్రపంచ ఆకలి సూచిలో 55వ స్థానంలో ఉన్న భారత్ 2021లో 116 దేశాలలో 101వస్థానంలో ఉంది.**



తండ ప్రభాకర్

మానవుని ప్రాథమిక కనీస అవసరాలలో ముఖ్యమైనది ఆహారం. ఆకలి దప్పులతో అలమటించేవానికి అభివృద్ధి లెక్కలు చెవికెక్కవు. ఏ దేశ అభివృద్ధి అయినా ఆ దేశ మానవాభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది. నాణ్యమైన మానవ వనరులతోనే ఎక్కువ మానవాభివృద్ధి జరిగి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. నాణ్యమైన ఆహారం, నీరు ఆరోగ్య సమాజ నిర్మాణంలో కీలక పాత్ర వహిస్తాయి. స్వాతంత్ర్య అమృతోత్సవాల వేళ నేడు దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు మూడుపూటల భోజనం చేసేలా చేయడం పెనుసవాలే. 2013 జాతీయ ఆహార భద్రతా చట్టం ఈ సవాలును సుసాధ్యం చేస్తూ దేశంలో ఎక్కడా ఆకలికేకలు వినిపించకుండా చేస్తూ రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును ప్రతి భారతీయుడు పొందేలా చేస్తుంది. స్వాభావికంగా వ్యవసాయ ప్రధాన దేశమైన భారత్ వలసపాలన వల్ల 1943లో తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంది. ప్రపంచ యుద్ధాల ప్రభావం, బ్రిటిషు వారు వ్యవసాయ, నీటిపారుదల రంగాల పట్ల వహించిన నిర్లక్ష్యం, కరవులు, కృత్రిమ కొరత, నల్లబజారు వ్యాపారం తదితర కారణాలతో 40 లక్షల మంది బెంగాల్, ఇతర ఉత్తరఈశాన్య రాష్ట్రాలలో అసువులు బాసారు. స్వరాజ్యం సిద్ధించాక బహుళార్థ సాధక పథకాల నిర్మాణం జరిగి ఆహారోత్పత్తి పెరిగినప్పటికీ కరవు కాటకాలు, ఆహార సరఫరా గొలుసు వైఫల్యాలు, దిగుమతులపై ఆధారపడే పరిస్థితులు ప్రజల ఆకలి కేకలకు కారణమయ్యాయి. 2010 నాటికి దేశంలోని ఎఫ్‌సిఐ గోడౌన్లలో పుష్కలమైన ధాన్యాలున్నా అనేక రాష్ట్రాలలో ఆహారం కొరత వల్ల మరణాలు, ముక్కిపోయిన ధాన్యాన్ని సముద్రం పాలు చేసిన ఉదంతాలు సుప్రీం దృష్టినాకర్షించాయి. ఆహార ధాన్యాల ఉత్పత్తి, సరఫరాను మెరుగుపరిచి ఆహార భద్రత ప్రతి ఒక్కరికి పార్లమెంటు ఆమోదించిన జాతీయ ఆహార భద్రత చట్టం అమలులోకి వచ్చింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో మొదటిది ఆకలి నివారణ కావడం. ఐ.రా.స యునిసెఫ్, డబ్ల్యుహెచ్ఒ, ఎఫ్ఎఒల సూచనలు, సుప్రీంకోర్టు ఆదేశాలు దేశవ్యాప్తంగా ప్రజల నుండి వచ్చిన సూచనలతో ఈ చట్టాన్ని నాటి యుపిఎ ప్రభుత్వం పటిష్టంగా రూపొందించింది. రాజ్యాంగంలోని 21వ నిబంధన 39వ నిబంధనల ప్రకారం ఆహారం ప్రధానాంశంగా 13చాప్టర్లు, 45 సెక్షన్లు, 4 షెడ్యూల్డులో చట్ట రూపకల్పన జరిగింది. 1వ షెడ్యూల్‌లో లబ్ధిదారుల నిర్వచనం, 2వ షెడ్యూల్‌లో వారికందించవలసిన ఆహారం, కెలరీలు, 3వ షెడ్యూల్‌లో చట్టం అమలులో పాల్గొనే విభాగాలు, 4వ షెడ్యూల్‌లో విధివిధానాలు ఉన్నాయి. దేశంలో ఎక్కడా ఆకలి మరణాలు ఉండకూడదనే ఉదాత్త ఆశయంతో ప్రవేశపెట్టిన ఈ చట్టం గ్రామీణ భారతంలో 75శాతం మందికి, పట్టణ ప్రాంతాల్లో 50 శాతం మందికి ఆహార ధాన్యాలనందిస్తున్నది. మన తెలంగాణలో 61 శాతం మందికి అనగా రెండు కోట్ల ఎనభై లక్షల మందికి ఆహార భద్రతను సమకూరుస్తున్నది. కేంద్రం, రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ చట్టం అమలుపథకాలలో పిడిఎస్ ప్రధానమైనది. జాతీయ ప్రజాపంపిణీ వ్యవస్థగా చెప్పే ఈ కార్యక్రమంకింద కేంద్రం ఆహార భద్రతకార్డులు, అంత్యోదయ కార్డులు, రాష్ట్రకార్డుల ద్వారా బియ్యం, ఇతర నిత్యావసరాలను సరఫరా చేస్తున్నాయి. కేంద్రం ఐదు కేజీలు మూడు రూపాయల చొప్పున ఇస్తుండగా రాష్ట్రం అదనంగా ఒక కేజీ కలిపి ఆరుకేజీలు రూపాయికి కిలోలాగా ప్రజలకు అందేలా చేస్తుంది. ఇందులో కేంద్రం 32 రూపాయలకు కిలోకి సేకరించి 29కిరాష్ట్రాలకు ఇవ్వగా, మిగిలిన మూడు రూపాయలలో ఒకరూపాయి లబ్ధిదారుడు ఇస్తుండగా రెండు రూపాయలు రాష్ట్రం భరిస్తున్నది. కేంద్రం సేకరణ ఎఫ్‌సిఐ ద్వారా, రాష్ట్రం సరఫరా బాధ్యతలను పంచుకున్నాయి. ప్రతి సంవత్సరం కేంద్రం 1,30,000 కోట్ల రూపాయలు సబ్సిడీలో ఈ ఆహార ధాన్యాలను పిడిఎస్ ద్వారా సమకూరుస్తుండగా, రాష్ట్రాలలో విస్తరించిన రేషన్ దుకాణాల ద్వారా బయోమెట్రిక్



క్రాప్స్ సాంకేతికత ద్వారా అవినీతిరహితంగా అందించేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది. దేశంలోని 25 కోట్లమంది పాఠశాల పిల్లలకు, తెలంగాణలోని 26 లక్షల మంది బాలలకు ఎమ్‌డిఎమ్ మధ్యాహ్నభోజనం అందించడం, ఐసిడిఎస్ అంగన్‌వాడీ కేంద్రాలద్వారా 0-3సంవత్సరాల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం అందించే బృహత్ కార్యక్రమం ఈ ఆహారభద్రత చట్టం -2013ద్వారా దేశంలో అమలువుతుంది. పేదరికం, పౌష్టికాహారం లేకపోవడం, గిడసబారిపోవటం, వృధా, చదువులో ధారణలేకపోవడం, గైర్హాజరు, రక్తహీనత, తదితర సమస్యల నివారణ లక్ష్యంలో ఈఎమ్‌డిఎమ్ కార్యక్రమం అమలవుతుంది. స్త్రీ సాధికారతను పెంచేలా గ్రామీణ దళితమహిళలు, ఒంటరి వితంతు మహిళలకు ఉపాధి కల్పించేలా వారితోనే వండించి, వేడి, నాణ్యమైన వైవిధ్యమైన మోనూను అందించడం జరుగుతుంది. కులవివక్ష నిర్మూలన లక్ష్యం కూడా ఇందులో ఉంది. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో పేద, మధ్యతరగతి స్త్రీలలో సహజ ప్రసవాలను ప్రోత్సహించడం, హిస్టరెక్టమాలను తగ్గించడం, ఆసుపత్రి ఖర్చులనుండి ప్రజలను కాపాడటం, సురక్షిత ప్రసవాలు తదితర లక్ష్యంతోఇస్తున్న కెసిఆర్ కిట్‌లు ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పొందుకొల్పాయి. 2013 ఆహార భద్రతచట్టం పేదలకు ఆహార భద్రతతోపాటు దేశ ప్రజలందరికి ఆకలి సమస్య లేకుండా చేస్తున్నది. ఈచట్టం అమలుకు విస్తృత వ్యవస్థ ఏర్పాటు జరిగింది. చట్టంలోని సెక్షన్-4,5 లబ్ధిదారుల హక్కులు బాధ్యతలను వివరిస్తున్నాయి. లబ్ధిదారులు ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎ కార్డు, అంత్యోదయకార్డుల కోసం ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవచ్చు. రాకపోతే డిజిఆర్‌ఒ, ఎమ్‌ఆర్‌ఒ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్‌ను నేరుగా సంప్రదించవచ్చు. పిడిఎస్ ద్వారాగాని, ఎమ్‌డిఎమ్, ఐసిడిఎస్, కెసిఆర్‌కిట్ తదితర పథకాల ద్వారా తాను తగిన లబ్ధిపొందలేదని భావించినప్పుడు, తగిన కెలరీల పౌష్టికాహారం తనకు అందడం లేదని భావించినప్పుడు లబ్ధిదారులు న్యాయస్థానాలను సంప్రదించవచ్చు. సెక్షన్-8 ప్రకారం లబ్ధిదారులు తమకు జరిగిన నష్టానికి తగిన అలవెన్స్ పొందవచ్చు. సెక్షన్ 14 ప్రకారం చట్టం అమలులో ఎదురయ్యే సమస్యలను నివారించడానికి ఒక అంతర్గత సమస్య నివారణ వ్యవస్థ ఉంటుంది. సెక్షన్-29 ప్రకారం గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు విజిలెన్స్ కమిటీలను నియమించడం జరిగింది. సెక్షన్-15 ప్రకారం డిజిఆర్‌ఓ జిల్లాస్థాయి పిడిఎస్ తదితర సమస్యలను పరిష్కరించాలి. మండలస్థాయిలో ఎమ్‌ఆర్‌ఒ, ఎమ్‌డిఒలు నోడల్ అధికారులుగా చట్టం అమలునుపర్యవేక్షించాలి. విద్యాశాఖలో ఎమ్‌డిఎమ్‌ను ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, ఎమ్‌ఇఒ, డిఇఒలు పర్యవేక్షించాలి. చట్టం ఆశయం మంచిదే అయినా అమలులో పిడిఎస్‌ను సంస్కరించాల్సి ఉంది. ఒకదేశం- ఒకే కార్డు వలస కూలీలకు, ఉపాధికోసం పట్టణాలకు వెళ్లేవారికి ఉపయోగపడుతున్నా, తెలంగాణలో ఒక కోటి 91లక్షలమందికే కేంద్రం సబ్సిడీ ఇస్తుండగా 86 లక్షల మందికి రాష్ట్రమే ఇవ్వాల్సి వస్తున్నది. ఇది ఫెడరల్ స్ఫూర్తికి దెబ్బగా చెప్పాలి. సార్వజనీన ఆహార భద్రతకు కేంద్ర రాష్ట్రాలు కృషి చేయాలి. పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేయకుండా బయోమెట్రిక్ క్రాప్స్ టెక్నాలజీని మరింత సమర్థవంతంగా వినియోగించాలి. అక్రమ బియ్యం, సరఫరాదారులపై పిడి కేసులు పెట్టాలి. రేషన్ డీలర్ల కమిషన్ పెంచాలి. ఆహార సబ్సిడీకి బదులు డిబిటిఎల్ ప్రత్యక్ష నగదు బదలీ ప్రయత్నం మరింత ఆకలి మరణాలకు కారణం కావచ్చు. ఎందుకంటే చట్టం అమలైన నాడు ప్రపంచ ఆకలి సూచిలో 55వ స్థానంలో ఉన్న భారత్ 2021లో 116 దేశాలలో 101వస్థానంలో ఉంది. నేడు దేశంలో 22 శాతం మందిరోజుకు 160 రూపాయల కంటే తక్కువ ఆర్జిస్తున్నారు. 2022 ఆగస్టులో 7.7 శాతం గ్రామీణ నిరుద్యోగం, 9.4 శాతం పట్టణ నిరుద్యోగం నమోదైంది. ఆహార భద్రతపై మరిన్ని పరిశోధనలను ప్రోత్సహించాలి. ఎమ్‌డిఎమ్‌లో నాణ్యతను పెంచాలి. ఉదయం అల్పాహారం అందించాలి. గ్రామాలలో 2400 కెలరీలు, పట్టణాలలో 2100 కెలరీలు ఇచ్చే కనీసఆహారధాన్యాలు అందేలా, ప్రజలు ఆహారంగా తీసుకునేలా పర్యవేక్షించాలి. ప్రజలు ఆహారాన్ని కొనుగోలు చేసేలా, సమతుల ఆహార బాస్కెట్ కలిగి ఉండేలా ఆహార ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయాలి. బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించాలి. పిడిఎస్ ద్వారా ఇచ్చే సరుకుల సంఖ్యను పెంచాలి. ప్రతినియోజకవర్గంలో ఒక సామూహిక వంటశాలలు, వృద్ధులకు ఆహార కేంద్రాలను నెలకొల్పాలి. పిడిఎస్ సరఫరా, నిల్వలో వృధాను అరికట్టాలి. అనర్హులకు బిపిఎల్, ఎన్ఎఫ్ఎస్ఎ కార్డులు అందకుండా కఠిన నిబంధనలు చేర్చాలి. ●

# రష్యా ప్రతీకార చర్య అమానుషం!

కనుమ ఎల్లారెడ్డి

అందరూ ఊహించినట్లుగా రష్యా, ఉక్రెయిన్‌పై ప్రతీకార చర్యకు దిగింది. దీనితో యుద్ధం ఇంకా పెచ్చరిల్లే ప్రమాదం ఉంది. ఉక్రెయిన్‌లోని జపొర్జియాలో రష్యా విధ్వంసం సృష్టించింది. ఆ దాడికి అక్కడి పౌరులు బెంబేలెత్తారు. దీనికి కారణం రష్యాలో కీలకమైన రైలు వంతెనపై ఉక్రెయిన్ దాడి చేసిందనే రష్యా అనుమానం. దానితోరష్యా క్షిపణులతో దాడి చేసింది. ఈ దాడిలో ఉక్రెయిన్‌లోని జపొర్జియాలో అనేకమంది నిరాశ్రయులయ్యారు. ఇందులో పసిపిల్లలు ఉండటం బాధాకరం. అర్ధరాత్రి వేళ రష్యాదాడి చేయడం తీవ్ర అమానుష చర్యగా ఉక్రెయిన్ పేర్కొంది. రష్యా తన పాపాన్ని ఇంకా విడనాడినట్లు కనిపించడం లేదు అని ఉక్రెయిన్‌పేర్కొంది. ఉక్రెయిన్ నాశనానికే రష్యా కట్టుబడి ఉన్నట్లు ఉంది. ఇలా పరస్పర దాడులతో ఇరువురికి ఏమి లాభం వస్తుందో అర్థం కాని ప్రశ్న. దాడులు, ప్రతిదాడులు చేసుకుంటూపోతే పౌరభద్రత ఎక్కడ ఉంటుంది? ఇప్పటికే రష్యాదాడిలో ఉక్రెయిన్ దెబ్బతిన్నా వెనక్కి తగ్గకపోవటం గమనార్హం. ఉక్రెయిన్, కూడా రష్యాను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నా రైలు వంతెన కూలడం రష్యాకు ఆగ్రహం కలిగించింది. ఇక్కడ రష్యా సంయమనం పాటించి ఉంటే బాగుండేది. ఊహించినట్లుగా ప్రతీకార చర్యకు దిగి తన బలం ఏమిటో నిరూపించుకున్నట్లయింది. రష్యా ఆరు క్షిపణులతో దాడి చేసింది. అపార పౌరనష్టం సంభవించింది. దీనికి ప్రతీగా ఉక్రెయిన్ ఏమైనా ప్రతీకారచర్యలకు దిగవచ్చు. ఇప్పటి వరకు దాడి, ప్రతిదాడులలో ఎవరు పెద్దగా లాభపడింది లేదు. ఆయా దేశాలలోని పౌరులు రష్యా, ఉక్రె యిన్ దేశాధినేతలను ఈసడించుకుంటున్నారు. సువిశాల విశ్వంలో ఎవరూ తమ



సమస్యని పరిష్కరించలేరా! దాడులు ఇలాగే కొనసాగవలసిందేనా! అని పౌరులు ఆవేదనతో ఉన్నారు. ఇక కొత్త సంవత్సరం రావడానికి రెండు నెలలకుపైగా సమయం ఉంది. ఈ లోగా యుద్ధం సమాప్తి అవుతే మేలు. నూతన సంవత్సరంలో రెండు దేశాలు కలిసిపోతాయని, కలసిపోవాలని అందుకు రెండు దేశాలు చొరవ చూపాలని ప్రజల అభిప్రాయంగా ఉంది. యుద్ధం ఆపడానికి ఏదేశం ముందుకు వస్తుందో కానీ, రెండు దేశాలు దాడులు చేయకుండా ఉంటే బాగుంటుంది. కొద్ది రోజులపాటు అటు రష్యా, ఇటు ఉక్రెయిన్ దాడులకు చరమగీతం పాడితే యుద్ధం ఆగిపోవచ్చు. ఎక్కడ దాడులు జరిగిన యుద్ధం సమాప్తి కాదు. శాంతి, శాంతి అని చెప్పుకునే ఐక్యరాజ్యసమితి కూడా ఈయుద్ధానికి ఓ పరిష్కారం కనుగొనలేకపోవడం దురదృష్టకరం. ఇక ఐక్యరాజ్య సమితి ఏమి చేస్తున్నట్లు? ఐక్యరాజ్యసమితికి ఇప్పుడు కావాల్సినంత పనిఉంది. ఉట్టిగా వివిధ సమావేశాలలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి గుటెర్రస్ పాల్గొని సుస్థిర అభివృద్ధి, శాంతి అని మాటలు వల్లెవేస్తే చాలదు. అందుకు చర్యలు చేపట్టాలి. లేకపోతే ఐక్యరాజ్యసమితికి గుర్తింపు, విలువ ఉండదు. ఈ దిశలో ఐక్యరాజ్యసమితి బలమైన ప్రణాళిక రూపొందించుకోవాల్సి ఉంది. మరోసారి ఐక్యరాజ్యసమితి కృషి చేయాలి. ఇక ఇరు దేశాలు పరస్పర దాడులు, ప్రతిదాడులు చేయకుండా మౌనంగా ఉంటే యుద్ధం సమాప్తిగానే భావించవచ్చు. ఇక అప్పుడు రెండు దేశాలు తమ దేశ పునర్నిర్మాణానికి తగిన ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలి. రష్యా ప్రతీకారదాడులు ఆపు తుందని, ఆదిశలో ఉక్రెయిన్ కూడా దాడులు చేయదని రెండూ కూడా సమన్వయంతో ఉంటాయని, ఉండాలని ఆశిద్దాం. ●

# ప్రాణాలు తీస్తున్న నాసిరకం ఔషధాలు!



మేకిరి దామోదర్

మనుషులకు జబ్బు చేస్తే వైద్యుని దగ్గరకి వెళ్లి ఔషధాలు వాడి ప్రాణం కాపాడుకోవడం పరిపాటిగా జరుగుతుంది. ఆధునిక వైద్యశాస్త్రం ఎంతో అభివృద్ధి చెందింది. మనుషుల ఆయుప్రమాణం పెంచుకున్నాం. కానీ ఈ మధ్య కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా ఆధునిక వైద్యశాస్త్రం అభివృద్ధి చూస్తుంటే? వ్యాధులను నివారించే మందులే వికటించి ప్రాణాలు తీస్తున్న సంఘటనలు పెరిగిపోతున్నాయి. దీనికి కారణం ఔషధాలు తయారు చేసే ఫార్మా కంపెనీలా, నియంత్రణ చేసే నియంత్రణ అధికారులా, ఆరోగ్యాన్ని పరిరక్షించే వైద్యులా, వీటన్నింటిని నియంత్రణ చేసే ప్రభుత్వాలా! ఏదిఏమైనా ప్రజల ప్రాణానికి బాధ్యత ఎవరువహిస్తారు? పై అధికారులందరూ వారివారి విధులను చిత్తశుద్ధితో ఎలాంటి ప్రలోభలకు లోనుకాకుండా అన్ని సంస్థలు సమన్వయంతో పనిచేసి ఇకనుండైనా మనుషులకు ప్రాణభయం తొలగించి భరోసా, బాధ్యత నివ్వాల్సి ఉంది. ప్రపంచంలోనే ఎక్కడ లేనంత వైద్య ఖర్చులు సామాన్య, మధ్యతరగతి వారికి పెనుభారంగా మారుతుంది. దీనికి తోడు మనదేశంలో వైద్యచికిత్సకయ్యే ఖర్చులో మూడోవంతు సొంతంగా జనమే భరిస్తున్నారు. ఇదిలా ఉంటే మరోవైపు ప్రభుత్వాలు ఔషధాల నాణ్యత తనిఖీల్లోనిర్లక్ష్యం తోడవడంతో ఫార్మా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇలా 2014-16లో వచ్చిన 'జాతీయ ఔషధ సర్వే' ప్రకారం మనదేశంలో 3.16 శాతం, తెలంగాణలో 2.91 శాతం ఔషధాలు నాసిరకం అని తేలింది. అలాగే సర్కారు వైద్యంలో 12.57 శాతం ఔషధాలలో నాణ్యత ప్రమాణాలు కొరవడినట్లు తేలింది. అంతేకాదు ఈ సర్వే కొన్ని స్పష్టమైన సిఫారసులు చేసింది. ఔషధాల కొనుగోలుకు ముందే ఉత్పత్తి సంస్థల్లో నాణ్యత ప్రమాణాలపై తనిఖీలు చేయాలని సూచించింది. ఔషధాలను ఎప్పటికప్పుడు జాతీయ గుర్తింపు పొందిన ప్రయోగశాలలో పరీక్షించాలంది. ఫార్మాసిస్టులకు ఔషధాలు నిల్వ చేయడంలో శిక్షణ ఇప్పించాలని సూచించింది. అన్నింటికంటే అతి ప్రధానమైన కార్యక్రమం ఔషధాల నాణ్యత ప్రమాణాల తనిఖీ వ్యవస్థను పటిష్టం చేయాలని స్పష్టం చేసింది. దేశం, రాష్ట్రాలలోని ఔషధ ఉత్పత్తి సంస్థలకు, ఔషధ దుకాణాల సంఖ్యకు అనుగుణంగా ఔషధ నియంత్రణ అధికారులను (డ్రగ్ ఇన్స్పెక్టర్లను) నియమించాలి. ఆ వైపుగా కేంద్ర, రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖలు నియామకాలు చేపట్టాలి. నేడు మన రాష్ట్రం నుండే విదేశాలకు ఔషధాల ఎగుమతులు, ముడిసరుకులు ఉత్పత్తి చేసే సంస్థలు



ఉన్నాయి. ఔషధ నియంత్రణ అధికారులు ఉత్పత్తిలో మరోవైపు విక్రయాల్లో నియంత్రణ, నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించాల్సి ఉన్నది. వీరి నియామకాలను తగినంత చేపట్టాలి. గతంలోని అధికారులు ఏళ్లతరబడి ఒకేచోట ఉద్యోగం చేస్తూ ఫార్మా సంస్థలకు, ఔషధాధికారులకు సంబంధాలు బలపడి ముడుపులు తీసుకుంటూ తనిఖీలు తూతూమంత్రంగా చేస్తున్నట్లు తెలుస్తుంది. అందుకోసం వీరికి మూడేళ్లకో మారు బదలీలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా నకిలీ ఉత్పత్తి వాడకం పెరిగిపోయి ప్రజారోగ్యాన్ని కాపాడవలసిన ఔషధాలే మనుషుల ప్రాణాలు తీస్తున్నాయి. స్వార్థం, నిర్లక్ష్యం, వెరిసి మనదేశ ప్రతిష్టకు భంగం కలుగుతుంది. ఈ మధ్య మనదేశంలోని హర్యానా రాష్ట్రంలోని సోనెపట్ కేంద్రంగా మైడన్ ఫార్మా సంస్థ ఉత్పత్తి చేసిన నాలుగు సిరప్ల కారణంగానే సెప్టెంబర్‌లో 66 మంది చిన్నారులు మృతి చెందారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఈ విషాదం ఆఫ్రికా దేశంలోని గాంబియాలో సంభవించింది. చనిపోయిన చిన్నారుల్లో కిడ్నీలు దెబ్బతినడానికి ఇవే కారణమని తెలిసింది. ప్రోమోథామేజైన్ ఓరల్ సొల్యూషన్, కోఫెక్స్మాలిన్ బేబి కాఫ్ సిరప్, మాకోఫ్ బేబీ కాఫ్ సిరప్, మ్యాగ్రిఫ్ఎన్ కోల్డ్ సిరపులు వాడినట్లు తేలింది. ఈ మందుల వినియోగం, సరఫరాను తక్షణమే నిలిపివేయాలని ప్రపంచ దేశాలకు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆదేశాలు జారీ చేసింది. ఈ జలుబు, దగ్గు సిరప్‌లను వాడొద్దంటూ గాంబియా ప్రభుత్వం ఇంటింటా ప్రచారం చేస్తుంది. ఈ సిరప్‌లను ప్రయోగశాలల్లో పరీక్షించగా ప్రమాదకరస్థాయిలో డైతీలిన్ గ్లైకాల్, ఇతిలిన్ గ్లైకాల్ ఉన్నట్టు తేలింది. దీని తయారీ సంస్థ మైడేన్ ఫార్మా సిటికల్స్ సంస్థ ఇంకా స్పందించలేదని తెలుస్తుంది. దీనిపై భారత డ్రగ్స్ కంట్రోలర్ జనలర్ ఆఫ్ ఇండియాను ప్రపంచ ఆరోగ్యసంస్థ అప్రమత్తం చేసింది. హర్యానా రాష్ట్రంలో మైడేన్ ఫార్మాస్టికల్స్ తయారు చేసిన దగ్గు, జలుబు సిరప్‌లు ఎగుమతి కోసం మాత్రమే అనుమతి పొందాయని, వాటిని భారత్‌లో విక్రయించడానికి, మార్కెటింగ్ చేయడానికి వీలులేదని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తెలిపారు. ఈ ఔషధాలను కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్స్ లేబరేటరీ పరీక్షించాల్సి ఉందని తెలిపారు. ఇలా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపంతో పర్యవేక్షణ, ఔషధ నియంత్రణ లోపంతో ప్రపంచదేశాల ముందు మన దేశం అప్రతిష్టపాలయింది. అభంశుభం తెలియని 66 మంది చిన్నారుల మృతికి ప్రభుత్వాలు, నియంత్రణాధికారులు, ఫార్మా సంస్థలు కారణం కాదా! ఖడ్గంతో పెన్సిల్ చెక్కుకోలేం. బ్లేడుతో కూరగాయలను కోసుకోలేం. గుండుసూదితో సుత్తిని కొట్టలేం. ఇలా దేనికి పనికి వచ్చే వస్తువుల్ని అంతే పద్ధతిగా దానికి మాత్రమే వాడుతాం. కాని మనకు ప్రాణంపోయగల, ఏ కొద్ది పాటి తేడా వచ్చినా ప్రాణాలు తీయగల ఔషధాల్ని తయారు చేయడంలో ఫార్మాకంపెనీలు, ఔషధ నాణ్యత నియంత్రణ అధికారులు, అనుమతులు ఇచ్చే ప్రభుత్వాలు ఇంత నిర్లక్ష్యంగా, ఉదాసీనంగా వ్యవహరించడం భావ్యమా! ఇది ప్రపంచంలో ఎక్కడో జరిగినా భారత్‌లోనే ఔషధాలు తయారు చేయడం జరిగింది. కావున మనం బాధ్యతను విస్మరించరాదు. విలువకట్టలేనిది విశ్వంలో ఏదైనా ఉన్నదంటే అది ప్రాణం ఒక్కటే. అత్యంత ప్రధానమైన ప్రాణాన్నికాపాడవలసిన వారే స్వార్థంతోనో, నిర్లక్ష్యంతోనో కాటేస్తుంటే ఈ సమాజం ఏమైపోవాలి? ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

14-10Pg5:Layout 1 10/14/22 12:39 AM Page 1



## ఆర్టెమిస్ 1 ప్రయోగానికి మూడోసారి ముహూర్తం!



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ప్రపంచమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న ఆర్టెమిస్ 1 ప్రయోగానికి ముచ్చటగా మూడోసారి షెడ్యూల్ ఖరారైంది. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రయోగం ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. మూడో ప్రయత్నంగా నవంబరు 14న ఈ రాకెట్‌ను ప్రయోగించేందుకు నాసా సిద్ధమైంది. ఇటీవల ఫ్లోరిడాలో హరికేన్ సంభవించడంతో ఈ రాకెట్‌ను లాంచ్‌ప్యాడ్ నుంచి హాంగర్‌కు తరలించారు. అక్కడ ఇంజనీర్లు తనిఖీలు పూర్తయిన అనంతరం ఈ కొత్త తేదీని ఖరారు చేసినట్లు నాసా ఓ బ్లాగ్‌లో వెల్లడించింది. గతవారం జరిపిన పరిశీలనలు, తనిఖీల అనంతరం రాకెట్, వ్యోమనౌకను లాంచ్‌ప్యాడ్‌కు తరలించేందుకు ఇంకొంత పనే మిగిలి ఉందని ఇంజినీర్లు ధృవీకరించారు అని నాసా తెలిపింది. నవంబరు 4 నాటికి రాకెట్‌ను తిరిగి లాంచ్ ప్యాడ్ వద్దకు తీసుకురానున్నారు. నవంబరు 14న 69 నిమిషాల లాంచ్ విండోలో నాసా ఈ ప్రయోగం చేపట్టనుంది. ఒకవేళ ఆ రోజున కుదరని పక్షంలో బ్యాకప్ తేదీని కూడా సిద్ధం చేసుకున్నారు. నవంబరు 16 లేదా 19న మరో లాంచ్ విండోలో ప్రయోగం చేపట్టేందుకు అవకాశాలున్నాయని నాసా తెలిపింది. చంద్రుడిపైకి మనిషిని పంపే ప్రాజెక్టులో భాగమే ఆర్టెమిస్ 1. నాసా చేపడుతోన్న ఈ యాత్రలో శక్తిమంతమైన రాకెట్‌తో సహా వ్యోమనౌకలను నింగిలోకి పంపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆగస్టు 29న ఫ్లోరిడాలోని కెనెడీ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లాల్సి ఉండగా చివరి గంటలో ఇంధన లీకేజీలో సమస్య తలెత్తడంతో ప్రయోగాన్ని నిలిపివేశారు. ఆ తర్వాత సెప్టెంబరు 3న మరోసారి షెడ్యూల్ చేయగా అప్పుడు కూడా ఇంధన లీకేజీ సమస్య వచ్చింది. దీంతో వాహకనౌకకు ఇంజనీర్లు మరమ్మతులు చేస్తున్నారు. తొలుత లాంచ్‌ప్యాడ్‌పైనే ఉంచి మరమ్మతులు చేయగా ఇటీవల హరికేన్ కారణంగా హ్యాంగర్ వద్దకు తీసుకొచ్చారు. చంద్రుడిపై శాశ్వత నివాసానికి పునాదులు వేసే ప్రయత్నాల్లో భాగంగా నాసా ఈ ప్రయోగాన్ని చేపడుతోంది. అయితే ప్రస్తుతం మాత్రం అందులో ఉన్న ఓరియన్ క్యాప్సూల్ మానవరహితంగానే చంద్రుడి కక్ష్యలోకి వెళ్లి రానుంది. 2024లో ఆర్టెమిస్ 2, 2025లో ఆర్టెమిస్ 3 ప్రయోగాలను నాసా చేపట్టనుంది.

## హిజాబ్ వివాదంపై సుప్రీం భిన్న స్వరాలు!



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** కర్ణాటకలో హిజాబ్ బ్యాన్ వివాదంపై సుప్రీంకోర్టులో భిన్న తీర్పులు వెలువడ్డాయి. ఈ అంశంపై గతంలో సుదీర్ఘంగా విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. తాజాగా దానిపై ద్విసభ్య ధర్మాసనంలోని న్యాయమూర్తులు వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ భిన్న తీర్పులు వెలువరించారు. వివాదంపై కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ హేమంత్ గుప్తా సమర్థించగా విద్యార్థుల చదువులకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జస్టిస్ సుధాంశు ధులియా అభిప్రాయపడ్డారు. దీంతో తుది తీర్పు కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనానికి ఈ కేసును సిఫార్సు చేస్తున్నట్లు జస్టిస్ హేమంత్ గుప్తా వెల్లడించారు. విద్యాసంస్థల్లో హిజాబ్ వస్త్రధారణపై కొద్దినెలల క్రితం కర్ణాటకలో పెద్ద ఎత్తున ఉద్రిక్తతలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. పలు జిల్లాల్లో హిజాబ్‌కు మద్దతుగా, వ్యతిరేకంగా నిరసనలు కొనసాగాయి. ఇదే సమయంలో హిజాబ్ వస్త్రధారణకు అనుమతి ఇవ్వాలంటూ పలువురు విద్యార్థినులు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం హిజాబ్ ధరించడం మతపరంగా తప్పనిసరి కాదంటూ తుది తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే.

## ఉగ్రవాదుల్ని పట్టించిన సైనిక జాగిలం మృతి



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** అనంతనాగ్ జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదుల్ని సైన్యానికి పట్టించిన 'జూమ్' ఇకలేదు. ఉగ్రదాడిలో రెండు తూటాలు తగలడంతో సైనిక ఆసుపత్రిలో చేర్పించి శస్త్రచికిత్స చేయగా చికిత్స పొందుతూ గురువారం ప్రాణాలు విడిచింది. సైనిక జాగిలం జూమ్ అడ్వాన్స్‌డ్ ఫీల్డ్ వెటర్నరీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సైన్యం వెల్లడించింది. ఈ రోజు ఉదయం బాగానే స్పందించిందని అకస్మాత్తుగా ఎగ ఊపిరి రావడంతో కుప్పకూలిపోయిందని తెలిపారు. మాతృదేశాన్ని రక్షించుకొనే క్రమంలో తమ ప్రాణాలు మీదకు వచ్చినా వెనకడుగు వేయని సైనికుల మాదిరిగానే వారి శిక్షణలో ఆరితేరిన జూమ్ ముష్కరుల్ని పట్టించడంలో తన నిబద్ధతను చాటుకుంది. జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా తంగపావా ప్రాంతంలో ఇద్దరు లష్కరే తొయిబా ఉగ్రవాదులు నక్కినట్లు సమాచారం అందడంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. ముష్కరులను గుర్తించే పనిని అధికారులు జూమ్ అనే జాగిలానికి అప్పగించారు. దీంతో అది ఉగ్రవాదులను గుర్తించి, వారిపై దాడి చేసింది. ఈ క్రమంలో రెండు తూటాలు శరీరంలోంచి దూసుకెళ్లినా అది తన పోరాటాన్ని ఆపలేదు. ఇంతలో భద్రతా దళాలు అక్కడికి చేరుకుని, ఉగ్రవాదులను హతమార్చాయి. ఈ ఘటనలో జూమ్‌తో పాటు ఇద్దరు సైనికులు కూడా గాయపడ్డారు. ఉగ్రవాదులను గుర్తించి మట్టుబెట్టడంలో జూమ్ ప్రదర్శించిన తెగువకు ప్రశంసలు వెల్లువెత్తాయి. కఠినమైన సైనిక శిక్షణ పొందిన ఈ జాగిలం గతంలోనూ అనేక ఆపరేషన్లలో ఎంతో నిబద్ధతను ప్రదర్శించింది.

## నడిరోడ్డుపై కాలిపోయిన వరద బాధితుల బస్సు



**21 మంది సజీవ దహనం**

**ఇస్లామాబాద్, అక్టోబరు 13:** పాకిస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. నడిరోడ్డుపై ఓ బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 21 మంది సజీవ దహనమయ్యారు. మరికొందరికి గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సింధ్ ప్రావిన్స్‌లోని జంషోర్ జిల్లా నూరియాబాద్ సమీపంలో ఎం9 మోటార్ వేపై బుధవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఏసి బస్సులో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని స్థానిక అధికారులు వెల్లడించారు. మృతులంతా వరద బాధితులని, కరాచీ నుంచి తమ స్వగ్రామానికి వెళ్తుండగా, వారు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురయిందని తెలిపారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం ఆగస్టు నెలలో పాకిస్థాన్‌ను వరదలు ముంచెత్తడంతో వరద బాధితులను కరాచీలోని పునరావాస కేంద్రాలకు తరలించారు. ప్రస్తుతం పరిస్థితులు కొంత చక్కబడడంతో వారంతా తిరిగి స్వగ్రామాలకు వెళ్తున్నారు. ఈక్రమంలో సింధ్ ప్రావిన్స్ ఖైర్‌పూర్‌నాథన్ షా ప్రాంతానికి చెందిన 45 మంది ఏసి బస్సులో తమ ఇళ్లకు బయలుదేరారు. అయితే బస్సు నూరియాబాద్ సమీపానికి చేరుకోగానే, ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే బస్సు మొత్తం వ్యాపించాయి. అందులో ఉన్న వారంతా ప్రాణాలు దక్కించుకునేందుకు ప్రయత్నించారు. ఏసి బస్సు కావడం, కిటికీలన్నీ మూసి ఉండడంతో చాలా మంది ప్రయాణికులు బయటకు వెళ్లలేకపోయారు. మంటల్లో కాలిపోయి కొందరు, దట్టమైన పొగతో ఊపిరాడక మరికొందరు మరణించారు. కొంతమంది మాత్రం అతి కష్టం మీద బస్సు మెయిన్ డోర్ నుంచి బయటకు వచ్చారు. స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మంటలు చెలరేగిన నిమిషాల వ్యవధిలోనే బస్సంతా కాలిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులు కూడా వారికి సాయం చేశారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. దాదాపు 20 మంది ప్రయాణికులు బస్సులోనే మరణించారు. వారి మృతదేహాలను బయటకు తీశారు. గాయపడ్డ వారిని జంషోర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పారు. ఈ ఘటనతో మృతుల స్వగ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బ్రిటన్ పార్లమెంట్‌నుద్దేశిస్తూ 'రోబో' ప్రసంగం

## ఊహాశక్తితో కళను సృష్టించగలనన్న రోబో ఐడా

**లండన్, అక్టోబర్ 13:** ఆధునిక యుగంలో అద్భుతాలు జరుగుతున్నాయి. కృత్రిమ మేధస్సుతో మనుషులు చేసే పనులను కూడా రోబోల(హ్యూమానాయిడ్ రోబోట్స్) ద్వారా చేయిస్తున్నారు. తాజాగా బ్రిటన్ పార్లమెంట్‌లో(హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో) ఓ రోబో ప్రసంగించి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఓ రోబో పార్లమెంట్‌లో ప్రసంగించడం ఇదే మొదటిసారి. 2019లో ఐడాన్ మెల్లర్ రూపొందించిన ఈ రోబోను బ్రిటన్ గణిత శాస్త్రవేత్త అడా లవ్‌లేస్ పేరిట్ ఐడ్హా గా పిలుస్తున్నారు. ఇప్పటికే అమెరికాకు చెందిన బోస్టన్ డైనమిక్స్ రూపొందించిన రోబో కుక్క, హాంకాంగ్‌కు చెందిన హ్యాన్సన్ రోబోటిక్స్ అభివృద్ధి చేసిన సోఫియా ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం కూడా కల్పించింది. తాజాగా ఐడా ఆ జాబితాలో చేరింది. తాను జీవిని కాదు..కానీ, కళను ఉత్పత్తి చేయగల సామర్థ్యం తనకు ఉంది అంటూ బ్రిటన్ పార్లమెంట్‌నుద్దేశించి ఆ రోబో ప్రసంగించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. 'మీకు ఉన్న ఆలోచనాశక్తి వేరు. అయితే, నాకు కూడా ఊహాశక్తి ఉంది. ఆ ఊహల నుంచి కళను సృష్టించగలను. మీకున్నట్లు నాకు ఆత్మాశ్రయ అనుభవాలు లేవు' అంటూ తనకున్న పరిమితులతోపాటు మానవుల వలె తాను చేయగల పనులను ఆ రోబో వివరించింది. సాంకేతికత, కృత్రిమ మేథ వల్ల మానవుల సృజనాత్మకతపై దాడి జరగనున్నదా..? అనే అంశంపై కమ్యూనికేషన్స్, డిజిటల్ కమిటీ సభ్యులనుద్దేశిస్తూ ఐడా ఎక్కువగా మాట్లాడింది. ఐడా..ప్రపంచంలోనే మొదటి 'అల్ట్రా రియలిస్టిక్ ఎఐ హ్యూమనాయిడ్ రోబోట్ ఆర్టిస్ట్'.. ఈ రోబో రూపకల్పనలో జరిగిన ఓ సాంకేతిక తప్పిదం వల్ల ప్రసంగం మధ్యలో ఐడాకు మెల్లకన్ను వచ్చింది.



## ఆంగ్‌సాన్‌సూకీ జైలుశిక్ష

### 26 యేళ్లు పొడిగింపు

**బ్యాంకాక్, అక్టోబరు 13:** మయన్మార్ ప్రజాస్వామ్య ఉద్యమకారిణి, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత ఆంగ్‌సాన్‌సూకీ(77) జైలుశిక్షను ఆ దేశంలోని కోర్టు 26 ఏళ్లకు పొడిగించింది. డ్రగ్స్ తరలిస్తున్న వ్యాపారవేత్త నుంచి లంచం తీసుకున్నట్లు సూకీపై వచ్చిన ఆరోపణలపై దాఖలైన కేసులో ఆమెను కోర్టు దోషిగా తేల్చింది. ఈ కేసులో కోర్టు ఆమెకు మూడేళ్ల శిక్ష విధించింది. ఇప్పటికే ఆమెకు పలు కేసుల్లో 23 ఏళ్ల జైలు శిక్ష విధించారు. అక్రమంగా వాకీటాకీలు దిగుమతి చేసుకున్నారని, కరోనా నిబంధనలను ఉల్లంఘించారని, అధికార రహస్యాలను బహిర్గతం చేశారని, ఎన్నికల్లో అవినీతికి పాల్పడ్డారని, దేశద్రోహంసహా పలు కేసుల్లో ఆమెను మయన్మార్ కోర్టులు దోషిగా తేల్చాయి. మయన్మార్‌లో సూకీ నేతృత్వంలోని నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ 2020 నవంబర్‌లో జరిగిన ఆ దేశ సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ ప్రభుత్వం సైనిక నియంతృత్వానికి వ్యతిరేకంగా పలు సంస్కరణలు తీసుకు వచ్చేందుకు యత్నించింది. ఆ క్రమంలో 2021 ఫిబ్రవరి 1న అక్కడి సైన్యం ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసి, సూకీని నిర్బంధించింది. అప్పటి నుంచి ఆమె జైలులోనే ఉంటున్నారు. తన దేశంలో సైనిక నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య ఉద్యమాన్ని నడిపినందుకు ఆంగ్‌సాన్ సూకీ 1989 నుంచి 2010 వరకు గృహ నిర్బంధ శిక్ష అనుభవించారు. ఆమె పోరాటాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం సిఫారసుమేరకు ఆమెకు 1991లో నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించారు.

## గుజరాత్ ఆప్ చీఫ్ అరెస్ట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** గుజరాత్ ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ గోపాల్ ఇటాలియా గురువారం అరెస్ట్ అయ్యారు. ప్రధాని మోడీతో పాటు మహిళనుద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై ఆప్ నేతకు జాతీయ మహిళా కమిషన్ సమన్లు జారీచేసింది. దీనికి వివరణ ఇచ్చుకునేందుకు దేశరాజధానిలోని కమిషన్ కార్యాలయానికి వెళ్లగా ఆయనను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఆప్ నేతలు కార్యాలయం బయట ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకునేలా ప్రవర్తించారని కమిషన్ చీఫ్ రేఖ శర్మ ట్వీట్ చేశారు. దీంతో పోలీసులు ఇటాలియాను అరెస్ట్ చేశారు. 'అంతకుముందు జాతీయ మహిళ కమిషన్ చీఫ్ నన్ను జైలుకు పంపిస్తారని బెదిరిస్తుంది. మోడీ ప్రభుత్వం పటేల్ వర్గానికి జైలు కన్నా ఏం ఇస్తుంది. పాటిదార్ వర్గాన్ని బిజెపి అసహ్యించుకుంటుంది. నేను జైలుకు భయపడను' అని ఇటాలియా ట్వీట్ చేశారు. దీనిపై ఢిల్లీ మంత్రి స్పందిస్తూ ఆప్ నేత అనే కారణంతోనే అరెస్టు చేశారని విమర్శించారు. అంతకుముందు వివాదాస్పదమైన విడియోలో మోడీనుద్దేశించి తీవ్రంగా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మహిళలు ఆలయాలకు వెళ్లడం ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. వారికి గౌరవం కావాలంటే ఆలయాలకు వెళ్లొద్దని పేర్కొన్నారు. దీనిపై ఎన్సీడబ్ల్యు సమన్లు జారీచేసింది.

## అభ్యర్థుల పట్ల తారతమ్యం చూపుతున్నారు

### శశిథరూర్ ఆగ్రహం



**న్యూఢిల్లీ, అక్టోబరు13:** కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల విషయంలో కొందరు నాయకులు తారతమ్యత చూపుతున్నారని, అంతర్గతంగా సమాన అవకాశాలు లేవని శశిథరూర్ విమర్శించారు. ఆయా రాష్ట్రాల్లో అభ్యర్థుల పట్ల నాయకులు, కార్యకర్తలు వ్యవహరిస్తున్నతీరు సరిగ్గా లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు నేతలు అధ్యక్ష రేస్‌లో తనకు ప్రత్యర్థిగా ఉన్న మల్లికార్జునఖర్గేకు బహిరంగంగానే మద్దతు ప్రకటిస్తున్నారని, ఆయన కోసం సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారని థరూర్ గుర్తు చేశారు. ఇలాంటి చర్యలు బరిలో నిలిచిన అభ్యర్థులకు సమాన అవకాశాలు దక్కకుండా ఇబ్బందికలిగిస్తాయని ఆయన అన్నారు. ఈ విషయంలో తాను తమ పార్టీ ఎన్నికల అధికారి మధుసూదన్‌మిస్త్రీని నిందించడంలేదని థరూర్ అన్నారు. 22 ఏళ్లుగా ఎన్నికలు జరగకపోవడం వల్ల వ్యవస్థలో లోపాలున్నాయన్నారు. ఆయా రాష్ట్రాల్లో ప్రచారానికి వెళ్లినపుడు పలువురు పిసిసి అధ్యక్షులు ఖర్గేకు మద్దతు ప్రకటించారని, తన విషయంలో మాత్రం అలా జరగలేదని థరూర్ అన్నారు. తనకు ఎవరూ అందుబాటులో లేకుండా చేశారని థరూర్ విమర్శించారు. బరిలో నిలిచిన ఇద్దరు అభ్యర్థుల విషయంలో అగ్ర నేతలు తామతమ్యత చూపడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ చెప్పినట్లుగా 'భయపడకుండా ఓటు వేయండి' అని తాను కూడా చెబుతున్నానని థరూర్ అన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష స్థానానికి ఈ నెల 19న పోలింగ్ జరగనున్నది. ఈ నెల 12న కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల అధికారి మిస్త్రీ మాట్లాడుతూ.. రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరుగుతాయని, ఓటింగ్ సమయంలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఎవరు ఎవరికి ఓటు వేసింది తెలియదన్నారు. ఒక రాష్ట్రంలో ఎవరికి ఎన్ని ఓట్లు లభించాయో కూడా బహిర్గతం కాదన్నారు. అభ్యర్థులకు సమాన అవకాశాలుంటాయని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి జరుగుతున్న ఎన్నిక కోసం 36 పోలింగ్ స్టేషన్లు, 67 పోలింగ్ బూతులను ఆ పార్టీ ఏర్పాటు చేస్తోంది. ఈ ఎన్నికకు 9000 మంది పార్టీ డెలిగేట్లకు ఓటు హక్కు ఉంది.

## నేటి నుంచి 17వ తేదీ వరకు గుజరాత్‌లో అఖిల భారత న్యాయసదస్సు

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** న్యాయ శాఖ మంత్రులు, కార్యదర్శులతో ఈ నెల 14 నుంచి 17 వరకు అఖిల భారత సదస్సును కేంద్ర న్యాయ శాఖ మంత్రిత్వ శాఖ నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో మొత్తం న్యాయ వ్యవస్థను ఉన్నతీకరించడానికి చర్చలు జరపనున్నట్లు ఆ ప్రపకటనలో పేర్కొన్నది. గుజరాత్‌లోని ఏకత్తానగర్‌లో ఈ న్యాయ సదస్సు నిర్వహించనున్నారని, ప్రారంభ సదస్సు శనివారం ఉదయం నిర్వహించనున్నట్లు కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ తెలిపింది. దేశ న్యాయ వ్యవస్థకు సంబంధించిన వివిధ రకాల అంశాలపై చర్చలు జరపడానికి ఒక ఫోరం ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రిత్వ శాఖ చొరవ తీసుకున్నది. తద్వారా విధానకర్తలు దేశ భవిష్యత్ కోసం ఓ రోడ్‌మ్యాప్‌ను అభివృద్ధి పరచడానికి అవకాశం కలుగుతుందని ఆ ప్రకటన తెలిపింది. ఈ సదస్సు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలితాల న్యాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు తమ ఆలోచనలను పరస్పరం వెల్లడించుకునేందుకు ఓ వేదికలా ఉపయోగపడుతుందని, తద్వారా మొత్తం దేశ న్యాయ వ్యవస్థను అప్‌గ్రేడ్ చేసుకునేందుకు వీలు కలుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 62.84 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు

### ప్రపంచలో వైరస్‌తో 65.66 లక్షల మంది మృతి

**జెనీవా, అక్టోబరు 13:** ప్రపంచదేశాల్లోకరోనాకేసులు పెరుగుతున్నాయి. బుధవారం నాటికి మొత్తం 62.84 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 65.66 లక్షలమంది చనిపోయారు. మరో 38,603 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.77 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.06 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 19.27 లక్షలమంది చనిపోయారు. మరో 10,036 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.38 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.71 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.45 లక్షలమంది చనిపోయారు. మరో 7744 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.22కోట్లకుపైగా రికవరీలుంటే వారిలో 32.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.14 కోట్లమందికిపైగాకరోనా బాధితులుంటే వారిలో 14.83 లక్షలమంది చనిపోయారు.మరో 9523 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 18.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 44.53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.42కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.31 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.



## టీమ్‌థాకరే అభ్యర్థికి హైకోర్టు క్లియరెన్స్

### అభ్యర్థి రాజీనామా ఆమోదించాలని కమిషనర్‌కు ఆదేశం

**ముంబయి, అక్టోబరు 13:** ముంబయి ఉప ఎన్నికల్లో శివసేన థాకరే వర్గం పోటీచేసేందుకు మార్గం సులువయింది. నగర స్థానిక సంస్థలనుంచి పోటీచేసే అభ్యర్థి రాజీనామాను అనుమతించాలని బాంబే హైకోర్టు ఆదేశించడంతో శివసేన థాకరే అభ్యర్థి ఉప ఎన్నికలో పోటీకి మార్గం ఏర్పడింది. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం అభ్యర్థిని నిలువరించేందుకుగాను బృహన్‌ముంబయి కార్పొరేషన్‌పై ఒత్తిడిచేస్తోందని థాకరే వర్గం ఆరోపిస్తూ బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. శుక్రవారంతో నామినేషన్ల దాఖలుకు చివరితేదీ కావడంతో రుతుజా లట్కే రాజీనామాను అంగీకరించకపోవడం కావాలనే జాప్యంచేయడంతో అసలు అభ్యర్థి పోటీచేసే వీలుందా అన్న సందేహాలు వ్యక్తం అయ్యాయి. చివరకు బాంబే హైకోర్టు ఉత్తర్వులు జారీచేయడంతో ఇపుడు నామినేషన్ దాఖలుకు మార్గం ఏర్పడింది. అయితే ముంబయి కార్పొరేషన్‌చీఫ్ ఆమె రాజీనామాను ఆమోదించాలంటే తనకు నిబందన ప్రకారం నెలరోజుల గడువు ఉందని, ఆపైనే నిర్ణయం తీసుకోవచ్చని చెపుతూ తనపై ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదని ఆయన తిరస్కరించారు. కమిషనర్ ఇక్బాల్ చాహల్ తనకు ఎలాంటి ఒత్తిళ్లు ఎదురుకాలేదని చెప్పారు. దీనిపై ఇక లత్కే బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలుచేయడంతో ఆమె రాజీనామాను ఆమోదించాలని ఉత్తర్వులు జారీచేసారు.

## టేకాఫ్ అయిన వెంటనే ఊడిపడిన విమానం టైరు



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే వందకిలోల బరువుండే విమానం టైరి ఊడి కిందపడిపోయింది. ఈ విమానంకు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఇటలీ విమానాశ్రయంలో ఈ సంఘటన జరిగింది. బ్రెజిల్‌కు చెందిన ఏవియేషన్ బ్లాక్ ఏరోయిన్ తన ట్విట్టర్‌ఖాతాలో ఈ విడియోను పోస్టుచేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద కార్గో విమానమైన బోయింగ్ 747:400 డ్రీమ్‌లైనర్ విమానాన్ని యుఎస్ కార్గో ఎయిర్‌లైన్ అట్లాస్ ఎయిర్ నిర్వహిస్తోంది. విమానం టేకాఫ్ అయిన కాసేపటికే దానిటైరు ఊడికిందపడింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2780, మృతులు 6

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,21,319

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2780 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,21,319కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.

## జర్నలిస్టు ఆయూబ్‌రాణాపై ఇడి ఛార్జిషీట్



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ధాతృత్వంపేరుతో అక్రమంగా నిధులు సంపాదించిందన్న కేసులో జర్నలిస్టు రాణా అయ్యూబ్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్‌దాఖలుచేసింది. ఆన్‌లైన్‌క్రౌడ్‌ఫండింగ్ ప్లాట్‌ఫామ్ కెట్టోద్వారా నిధులసమీకరణ ప్రచారాలద్వారాసేకరించిన సొమ్ముకు సంబంధించి ఘజియాబాద్‌పోలీసులు గత ఏడాది సెప్టెంబరులో కేసునమోదుచేసారు. ఐపిసి, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, బ్లాక్ మనీచట్టంలోని వివిధనిబంధనలను ఉపయోగించారు. ఈ కేసు ఆధారంగా ఇడి మనీలాండరింగ్‌పై విచారణప్రారంభించింది. వృత్తిరీత్యా జర్నలిస్టు అయిన అయ్యూబ్ విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ చట్టంకింద రిజిస్ట్రేషన్ లేకుండానే విదేశీ విరాళాలు అందుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. అయూబ్ 2020 ఏప్రిల్‌నుంచి కెట్టోప్లాట్‌ఫామ్‌లో మూడు నిధుల సమీకరణప్రచారాలుప్రారంభించారు. సుమారు 2.69 కోట్లకుపైగా నిధులను సేకరించినట్లు తేలింది. మురికివాడల నివాసితులు, రైతులకోసం నిధులసేకరణ అస్సాం, బీహార్, మహారాష్ట్రలకు సహాయక చర్యలు, దేశంలో కొవిడ్‌తో ప్రభావితమైనవారికి సాయంకోసం ఈప్రచారాలుజరిగాయి. ఆన్‌లైన్‌ప్లాట్‌పామ్‌లలో సేకరించిన ఇధులు ఆమె తండ్రి, సోదరి ఖాతాల్లోకి వచ్చినట్లు తేలింది. తర్వాత వాటిని ఆమె వ్యక్తిగత ఖాతాలకు బదిలీచేసినట్లు ఏజెన్సీ ఆరోపించింది. అయూబ్ తనకోసం రూ.50 లక్షల ఫిక్సెడ్ డిపాజిట్ సృష్టించేందుకు మరో రూ.50 లక్షలను కొత్త బ్యాంక్ ఖాతాకు బదిలీచేసేందుకు యత్నించినట్లు ఇడి అభియోగాలునమోదుచేసింది. కేవలం 29 లక్షలుమాత్రమే సహాయ కార్యక్రమాలకు ఉపయోగించారని, సహాయ కార్యక్రమాలకోసం ఎక్కువ ఖర్చులను క్లెయిమ్‌చేయడానికి ఆయూబ్‌ద్వారా నికిలీ బిల్లులు ఇచ్చినట్లు ఇడి ఆరోపించింది. ఎఫ్‌డితోసహా 1.77 కోట్లకుపైగా ఉన్న ఖాతాల్లోని బ్యాంకునిల్వలను ఈఏడాది ఫిబ్రవరిలోనే ఇడి జప్తుచేసింది. తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని, అభూతకల్పనలని ఎమ్మెల్యే గతంలోప్రకటించారు. నిధులు ఖర్చుల వివరాలను తెలియచేస్తూ రూ.40 లక్షల విలువైన సహాయక చర్యలకు సంబంధించిన బిల్లులు ఇన్‌వాయిస్‌లు అందించామన్నారు. 74.50 లక్షలను మహారాష్ట్ర సిఎంకేర్స్ ఫండ్; పిఎంకేర్స్ ఫండ్‌కు విరాళంగా అందించింది. 1.14 కోట్లకుపైగా సహాయకార్యక్రమాలకోసం ఉపయోగించామని తెలిపారు. ఆదాయపు పన్నుశాఖద్వారా 1.05 కోట్లు పన్ను వసూలుచేసారని మిగిలిన సొమ్ము ఆమెఖాతాలో ఎఫ్డీరూపంలో ఉందని ఆమె ప్రకటించారు.

## ఖలిస్థాన్ నేత పన్నూపై రెడ్‌కార్నర్ నోటీస్ జారీకి ఇంటర్‌పోల్ నిరాకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ఖలిస్థాన్ వేర్పాటువాద నాయకుడు గురుపట్వంత్‌సింగ్‌పన్నూపై రెడ్‌కార్నర్ నోటీస్ జారీ చేయాలన్న సిబిఐ అభ్యర్థనను ఇంటర్‌పోల్(ది ఇంటర్నేషనల్ క్రిమినల్ పోలీస్ ఆర్గనైజేషన్) తిరస్కరించింది. భారత్‌లోని నిఘా సంస్థలు సేకరించిన సమాచారాన్ని ఇంటర్‌పోల్‌కు అందించారు. ఇంటర్‌పోల్ అనుమానాలు వ్యక్తం చేస్తూ అభ్యర్థనను తిప్పి పంపింది. కెనడా నుంచి పని చేస్తు న్న ఖలిస్థాన్ వేర్పాటు సంస్థ ఎస్‌ఎఫ్‌జె సహ వ్యవ స్థాపకుడు, దానికి లీగల్ అడ్వైజర్‌గా పన్నూ వ్యవహరిస్తున్నాడు.

14-10Pg6exHMNWJQE:Layout 1 10/14/22 12:40 AM Page 1



# శివయ్య సేవలో సంకటహర చతుర్దశి హోమాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 13 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతిగాంచిన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక,ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంటుంది.ఈ నేపధ్యంలో గురువారం 'సంకట హర చతుర్ధశి' సందర్బంగా విశేష పూజలు నిర్వహించారు. చతుర్ధశితో పాటు కిర్తిక రావటంతో ఇటు వినాయక ఆలయాలు, అటు సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక



ఆలయం వద్ద,పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అంజంజి వినాయక ఆలయం ఎదురుగా ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మేన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ఇఓ వికెసాగర్‌బాబు ప్రత్యేక పూజలు హోమాలు ఏర్పాటు చేసారు. మహిమాన్వితమైన ఆలయంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నెల ఆలయంలో పూజలు నిర్వహించుటకు ధర్మకర్తల మండలి ఛైర్మేన్ శ్రీనివాసులు పాల్గొంటున్నారు.ఆయన సారధ్యంలో నిర్వహిస్తున్నారు.ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తుండగా అర్చకులు శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించారు.వేదమంత్రాలతో స్వామిని ప్రసన్న చేసుకోవటానికి ప్రయత్నించగా హోమాలు నిర్వహించారు. తరువాత దీపారాధన,నైవేద్యం వితరణ గావించారు.అలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, వేదపండితులు పేరాగ్రాజు,అర్చకులుచిన శర్మ, గోవిందశర్మ పూజలు నిర్వహించారు. ఈ హోమాలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. గురువారం పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయంలో కిర్తిక సందర్భంగాస్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలునిర్వహించారు. వందలాది లీటర్ల పాలుతోపాటు పన్నీరు,పంచామృతం,అభిషేకాలు నిర్వహించారు.

పట్టణంలోని మూల మూలల్లోని భక్తులు ఇక్కడ స్వామివారికి పాలను సమర్పించి తమమొక్కులను తీర్చుకున్నారు.ఇక్కడ స్వామికి కన్నులు మిరుమిట్లు గోల్పునట్లు అలంకారాలు నిర్వహించారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే పలు పూజలు,అభిషేకాలు,సేవలకు దేవస్థానం దిట్టం ఏర్పాటు చేసారు.అయితే దిట్టంలో పేర్కొన్న కొన్ని సరకులను స్టోర్స్‌లో నిల్వ ఉంచటం లేదు.

దాంతో అర్చకులు వాటిని పూజల ప్రాధాన్యతను బట్టి బయట కొనుగోలు చేయాల్సి వస్తుంది.దాంతో ప్రాధాన్యత రోజుల్లో నిర్వహించే ప్రత్యేక పూజల సమయంలో అర్చకులు మార్కెట్లో వాటిని కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఉదాహరణకు సంకటహర చతుర్థశి సందర్భంగా నిర్వహించే పూజల్లో అటుకులు వాడాల్సి ఉంటుంది, దానిని దిట్టంలో పొందుపరచారు. కానీ వస్తువులు స్టోర్స్ లో ఉండదు. దాంతో అర్చకులు తిప్పలు పాడాల్సి వస్తుంది.ఈ విధానాలకు స్వస్తి చెప్పాలని కోరుతున్నారు.



# విఆర్ఓ, విఆర్ఏ చేతివాటం.. రికార్డులు తారుమారు!

## నకిలీ పాసు పుస్తకాలు పంపిణీ, న్యాయం కోసం అధికారులను ఆశ్రయించిన రైతులు

**గంగవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఓ విఆర్ఓ,ఓ విఆర్ఏల చేతివాటంతో రెవెన్యూ రికార్డులు తారుమారయ్యాయి.లక్షలాది రూపాయలు చేతులు మారాయి.ఒకరి పేరట ఉండాల్సిన రెవెన్యూ రికార్డులు విఆర్ఓ తన ఇష్టం వచ్చిన విధంగా తారుమారు చేయడంతో బాధిత రైతులు బోరున విలపిస్తూ గురువారం పోలీసులకు,తహశీల్దారుకు ఫిర్యాదు చేశారు.బాధిత రైతుల కథనం మేరకు వివరాలిలా.. చిత్తూరు జిల్లా గంగవరం మండలం జీడిమాకులపల్లె పంచాయతీకి చెందిన విఆర్ఓ సుధాకర్, విఆర్ఏ మాధవిలు కొంగోళ్ళపల్లెకు చెందిన రెడ్డెప్పరెడ్డి అనే దళారీతో కుమ్మకై ప్రతి చిన్న పనికి భారీ మొత్తంలో లక్షలాది రూపాయల వసూళ్ళకు పాల్పడుతున్నట్లు రైతులు పేర్కొన్నారు. ప్రధానంగా పట్టాదారు పాసుపుస్తకాల్లో, మ్యుటేషన్లు,1బిలు,అడంగల్ మార్పిడి,నూతనంగా రెవెన్యూ రికార్డులలో పేర్ల నమోదు విషయాలలో భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడి వాస్తవ యజమానుల స్థానంలో నకిలీ పేర్లను సృష్టించారని, దీంతో తాము లక్షలాది రూపాయలు విలువ చేసే భూములతో పాటు జీవనోపాధిని కూడా కోల్పోతున్నామని వాపోయారు.నెలలు,సంవత్సరాల తరబడి కార్యాలయాలు చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్న తమకు న్యాయం జరగడం లేదని బాధితులు ఆరోపించారు.దీంతో విసిగిపోయిన జీడిమాకులపల్లె, కొంగోళ్ళపల్లెకు చెందిన సుమారు 50 మంది రైతులను తమకు న్యాయం చేయాలని అధికారులను ఆశ్రయించారు.జీడిమాకులపల్లెకు చెందిన రామక్రిష్ణారెడ్డి వద్ద రూ.7 లక్షలు తీసుకొని మామడుగు వద్ద 35 సెంట్లు పట్టాభూమి ఇస్తామని సామలగడ్డ వద్ద ఇతర రైతుకు చెందిన డికెటి భూమిని ఇచ్చారని,నడింపల్లెకు చెందిన పాపన్న అనే రైతుకు పంట రుణాలు ఇప్పిస్తామని ఓ బ్యాంక్ ద్వారా రూ.70 వేలు మంజూరు చేయించి అదే భూమిని గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ అనే మహిళకు రిజిస్ట్రేషన్ చేయించాడని,అదే గ్రామానికి చెందిన సుబ్బయ్య అనే రైతు ఇటీవల మృతి చెందడంతో ఆయన పేరుపై గల భూమిని మృతుడి భార్య సాలమ్మపై నమోదు చేయిస్తామని చెప్పి ఆ భూమిని కూడా రాగిణి అనే మహిళ పేరున రిజిస్ట్రేషన్ చేయించాడని, అదే గ్రామానికి చెందిన బాల్‌రెడ్డికి చెందిన సర్వే నెంబరు 88లో గల 50 సెంట్ల పట్టా భూమిని కూడా రాగిణి అనే మహిళ పేరున రిజిస్ట్రేషన్ చేయించాడని వాపోయారు.ఇదే విధంగా సుమారు 50 మంది రైతులను విఆర్ఓ,విఆర్ఏలతో కలిసి దళారీ రెడ్డెప్పరెడ్డి మోసం చేశాడని బాధితులు ఆరోపించడంతో బాగోతం బయట పడింది.ఈ విషయంపై తహశీల్దారు మురళీని వివరణ కోరగా మామూళ్ళ విషయం తన దృష్టికి రాలేదని, విచారణ జరిపి రికార్డులను పరిశీలిస్తామన్నారు.

# భర్తపై భార్య హత్యాయత్నం

**నెల్లూరురూరల్, అక్టోబరు13 ప్రభాతవార్త** భర్తపై భార్య హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరురూరల్ మండలం సౌత్‌మోపూరు గ్రామంలో గురువారం జరిగింది. పోలిసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సౌత్‌మోపూరు గ్రామానికి చెందిన ప్రసన్నకుమార్ చిట్టమూరు మండలం మల్లాం గ్రామానికి చెందిన లక్ష్మీప్రసన్నను నాలుగేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. లక్ష్మీప్రసన్నకు అంతకు ముందుగా పెళ్ళి అయి ఇరువురు బిడ్డలున్నారు. రెండవ వివాహానంతరం లక్ష్మీప్రసన్నకు మరో కుమారుడు జన్మించాడు. ఆ బిడ్డ సౌత్‌మోపూరు గ్రామంలోని నాయనమ్మ ఇంట్లో ఉంటున్నాడు. ఈమధ్యకాలంలో భార్యాభర్తల నడుమ అభిప్రాయభేదాలు తలెత్తాయి. ఈనేపధ్యంలో కుమారుని చూచేందుకు గురువారం భార్యాభర్తలు ఇరువురు నెల్లూరు - పొదలకూరు మార్గంలో మోటారుసైకిల్‌పై సౌత్‌మోపూరుకు బయలుదేరారు. మార్గమధ్యలో వీరువురి మధ్య వాగ్వాదం జరిగిన నేపధ్యంలో కొత్తూరు వద్ద లక్ష్మీప్రసన్న ఒక చాకును కొనుగోలు చేశారు. అనంతరం ప్రయాణంలో తనను వదిలేస్తే చంపేస్తానంటూ లక్ష్మీప్రసన్న భర్తను గొంతుపై చాకు పెట్టి బెదిరించింది. ఈనేపధ్యంలో జరిగిన పెనుగులాటలో భర్త ప్రసన్నకుమార్ గొంతుకు గాయమయింది. గాయపడిన బాధితుణ్ణి చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నెల్లూరురూరల్ పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రసన్నకుమార్

# గిద్దలూరులో ఎసిబికి చిక్కిన అవినీతి చేప

## రూ.40 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన టి.పి.వో సతీష్

**గిద్దలూరు టౌన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** గిద్దలూరులో ఓ అవినీతి అధికారిని అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గిద్దలూరు నగర పంచాయితీ కార్యాలయ పట్టణ ప్రణాళిక విభాగంలో ఏ.సీ.బీ అధికారులు గురువారం సాయంత్రం ఆకస్మికంగా దాడులు చేశారు. ఈ దాడుల్లో పట్టణ ప్రణాళిక విభాగం అధికారి రూ.40 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఓ స్థలంలో నిర్మాణం చేపట్టేందుకు కావాల్సిన ప్లాన్ అనుమతుల మంజూరుకు లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏ.సీ.బీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఫిర్యాదు మేరకు ఒంగోలు ఏ.సీ.బీ డీ.ఎస్పీ టి.వి.వి ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. పక్కాగా పకడబ్బందీగా దాడి చేశారు. దాడిలో అధికారి పట్టుబడిన వెంటనే కార్యాలయం ప్రధాన గేట్‌ను మూసి వేశారు. లోపలివారు బయటకు వెళ్ళకుండా, బయటి వారు లోపలికి రాకుండా కట్టుదిట్టం చేసి దాడి కొనసాగించారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం వివరాలను ఒంగోలు ఏ.సీ.బీ డీ.ఎస్పీ టి.వి.వి ప్రతాప్‌కుమార్ పాత్రికేయులకు వివరించారు. ఆ వివరాలు ఇలా ఉనా ్నయి. గిద ్దలూరులోని హీరో హోండా మోటారు సైకిళ్ళ విక్రయదారుడైన నన్నెబోయిన రాజశేఖర్ యాదవ్



ఎ ా ధ ని ఽ ॅ అయ్యప ్రస్వామి దే వా ల య ం సమీపంలో షోరూం నిర్వహిస్తున్నాడు. వ్యాపారాభివృద్ధిలో భాగంగా ఇటీవల ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారి పక్కనే ఓ స్థలం లీజుకు తీసుకొని అందులో షెడ్ నిర్మించి వా ా ా ల వి క్రయాలు చేపట్టారు. అయితే ఈ క్రమంలో సదరు స్థలంలో నూతన షెడ్, భవన నిర్మాణానికి కావాల్సిన అనుమతుల మం జూరు కోరుతూ రాజ శేఖర్.. దర ఖాస్తు చేసు కొన్నాడు. అను మతుల మంజూరుకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారి ఏ.సతీష్ కుమార్ రూ.50 వేలు డిమాండ్ చేశారు. రూ.40 వేలు ఇచ్చేందుకు ఒప్పందం జరిగింది. లంచం ఇవ్వడం ఇష్టం లేని రాజశేఖర్ ఏ.సీ.బీ అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏ.సీ.బీ అధికారులు రంగంలోకి దిగారు. గురువారం సాయంత్రం రాజశేఖర్ .. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారి సతీష్‌కు లంచం ఇచ్చేందుకు వెళ్ళారు. ఆ అధికారి సూచన మేరకు కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్న షేక్ అజీజ్‌కు రూ.40 వేలు లంచం అందజేస్తుండగా ఏ.సీ.బీ అధికారులు పట్టుకున్నారు. టి.పి.వో ఏ. సతీష్‌కుమార్, ఔట్ సోరి ్స ంగ్ ఉద్యోగి షేక్ అజీజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. దాడుల్లో ఏ.సీ.బీ విభాగం సి.ఐలు శేషు, శ్రీనివాసరావు, అపర్ణ, ఎసై ్సలు జేవిఎన్ ప్రసాద్, షేక్ షరీఫ్ సిబ్బంది పాల్గొనా ్నరు. పభుత్వం అధికారి లంచం అడిగితే ఫిర్యాదు చేయాలి : రాష్ట్రంలో అవినీతి నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం కొత్తగా 14400 యాప్‌ను తీసుకొని వచ్చిందని ఏ.సీ.బీ డీ.ఎస్పీ టి.వి.వి ప్రతాప్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ అధికారి లంచం అడినప్పుడు దానికి సంబంధించిన పత్రాలు లేదా సంభాషణ రికార్డులను యాప్‌లో అప్‌లోడ్ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఫిర్యాదులు అంది వెంటనే సదరు అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నగర పంచాయితీపై దాడి రెండో సారి : గిద ్దలూరు నగర పంచాయితీపై ఏ.సీ.బీ అధికారులు దాడులు చేయడం ఇది రెండో సారి. తొలి సారి 2015లో ఏ.సీ.బీ అధికారులు దాడి చేసి అప్పటి మేనేజర్ ఫణికుమార్‌ను పట్టుకున్నారు.

తరువాత గురువారం జరిగిన దాడిలో టి.పి.వో సతీష్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి షేక్ అజీజ్ పట్టుబడ్డారు. రాష్ట్ర వ్యాప ్తంగా ప్రధానంగా మున్సిపల్ కార్యాలయాలపై ఏ.సీ.బీ దాడులు జరుగుతుండటంతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తుతున్నాయి.



# దుర్గమ్మ ఆలయంలో నాలుగవ రోజు కొనసాగనున్న హుండీ లెక్కింపులు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గమ్మకు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కింపు ప్రారంభించారు. మూడవ రోజు లెక్కింపుల్లో రు.2కోట్ల 53లక్షల 7వేల 950ల నగదుతో పాటు బంగారం 600 గ్రాములు, వెండి 6కేజీల 920 గ్రాములు కానుకల రూపకముగా భక్తులు సమర్పించినట్లు ఆలయ ఇవో ధర్భముళ్ళ భ్రమరాంబ తెలిపారు. రక్షణాధికారుల సమక్షంలో హుండీల లెకి ్కంపును ఇఓ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ 14వ తేదీ కూడా హుండీ లెక్కింపులు జరుపుతామన్నారు. **- నిత్యన్నదాన పథకానికి విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే నిరతాన్న పథకమునకు గుంటూరుకు చెందిన బి.రమాదేవి, సురేందర్ రెడ్డి దంపతులు రూ.1,00,000/-లు, బి.సాయికృష్ణ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు రూ.1,41,116/-లు విరాళమును ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. దాతలకు శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేద పండితుల ఆశీర్వచనం, అమ్మవారి ప్రసాదము అందచేయడం జరిగినది.

# జగనన్న పథకాలపై ప్రజలు సంతృప్తి

## ఎమ్మెల్యే బియ్యపుమధుసూధన్‌రెడ్డి

**తొట్టంబేడు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** జగనన్న పథకాలే ప్రజలకు అండగా ఉంటాయని, జగనన్న ప్రవేశపెడుతున్న పథకాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎంఎల్ఏ తెలిపారు. ప్రభుత్వ పథకాలకు అర్హులందరికీ జగనన్న సంక్షేమ పథకాలు అందాలని ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి అధికారులను, వాలంటీర్లను ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా గురువారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని గుండేలిగుంట సచివాలయ పరిధిలోని సిద్దిగుంట, పెద్దగుంట, చోడవరం, హరిజనవాడ, యానాదిసెంటర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఏ పర్యటించారు. ఈసందర్భంగా గ్రామాల్లో ఎంఎల్ఏకు ఘనస్వాగతం పలికారు. ఎంఎల్ఏ ఇంటింటికి తిరుగుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సాగిన కార్యక్రమంలో అర్హత ఉన్న వారందరికీ త్వరలోనే ప్రభుత్వ పథకాలు అందించాలని వాలంటీర్లను ఆదేశించారు. అర్హులైన వారికి పథకాలు అందించాలని వాలంటీర్లను, అధికారులను ఎంఎల్ఏ కోరారు. గడపగడపకు పర్యటిస్తూన్న ఎంఎల్ఏకు మహిళలు మంగళహారతులు, పూలతో స్వాగతం పలికారు. పలువురు వృద్దులను పలకరిస్తూ ఫించన్ అందుతోందా లేదా అని తెలుసుకుని 2024లో కూడా జగనన్నను ఆదరించాలని కోరారు. అనంతరం సంక్షేమ పథకాలపై కరపత్రాలను పంపిణీచేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్ళి అర్హులైన వారికి రాకుండే వారికి అందించాలని కోరారు. కార్యక్రమం అనంతరం ఎంఎల్ఏను పూలమాతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ సుదాకర్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ మోహన్‌కిషోర్‌నాయుడు, ఎంపిటిసి వేమాలయ్య, భాస్కర్‌రెడ్డి,



సిద్దిగుంటలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

జయరామిరెడ్డి, వినాయకరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, భాను, వంశీ, మునిరెడ్డి,వెంకటరమణారెడ్డి, రఘురాం, గురవారెడ్డి, వెంకట్రావు, ప్రసాద్, సుధాకర్, జయరమై, యుగంధర్ ప్రసాద్, బాలగురవయ్య, మణి, శివ, కొమ్మనగుంటకు చెందిన మోహన్, రాజేంద్రప్రసాద్, రాఘవులు, వెంకటేష్ డిల్లీబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కండి: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మనం మరో ఏడాదిన్నర కాలంలో ఎన్నికలకు వెళ్తున్నామని,అయినప్పటికి ఈ రోజు నుంచే సిద్ధం కావాలని ఏపీ సీఎం,వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ కార్యకర్తలతో సీఎం జగన్ గురువారం ప్రత్యేకంగా బేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నుంచి వచ్చిన కార్యకర్తలను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.నియోజకవర్గాల వారిగా ముఖ్యమైన కార్య కర్తలను కలుసుకోవాలన్నదు ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. గడప, గడపకు కార్యక్రమాన్ని ప్రతి అసెంబ్లీ చేపడుతున్నామన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు తమ సంబంధిత అసెంబ్లీ నియోజకవరా ్గలో గడప,గడప కార్యక్రమంలో క్రీయాశీలకంగా పాల్గొంటున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని రీతిలో మనం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ప్రతి పేదవాడికి ఆర్ధికంగా నిలబడే శక్తిని ఇస్తున్నామన్నారు.వీటిని ప్రజలకు వివరించడం మన బాధ్యత అన్నారు.





# రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలుండవు

## అసోసియేషన్ ఫర్ గ్లోబల్ రూరల్ అలర్ట్ (ఆగ్రా) ఛైర్మన్ అశ్వర్ధనారాయణ స్వామి పిలుపు

**అనంతపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త బ్యూరో:** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని అసోసియేషన్ ఫర్ గ్లోబల్ రూరల్ అలర్ట్ (ఆగ్రా) ఛైర్మన్ అశ్వర్ధనారాయణ స్వామి పిలుపునిచ్చారు. గురువారం ఆర్ట్స్ కళాశాలలో కేంద్ర రోడ్డు రవాణా, ప్రధాన రహదారులు మంత్రిత్వ శాఖ ఆగ్రా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణ శాఖ అధికారులు అలాగే పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. జాతీయ రహదారులపై ఇటీవల జరిగిన ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని, వీటి నివారణకు జాతీయరహదారుల విభాగం వారు చా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అయితే రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆగ్ర ఛైర్మన్ అశ్వర్ధనారాయణ స్వామి అన్నారు. వాహనాల వేగాన్ని నియంత్రించాల్సిన అవసరం కూడా ఉందని, అలాగే మలుపుల వద్ద ఉండాల్సిన చిహ్నాలు సరిగా కనిపించాలని అభిప్రాయపడ్డారు. అలాగే అధికారులు కూడా కొన్ని సూచనలు చేశారు.

# సిపిఐ మహాసభల సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు : సిపి క్రాంతి రాణా టాటా

**విజయవాడ క్రైం,అక్టోబరు 13,ప్రభాతవార్త** నేడు సిపిఐ 24వ జాతీయ మహాసభలలో భాగంగా మాచినేని బసవపున్నయ్య స్టేడియంలో బహిరంగ సభను నిర్వహిస్తున్న దృష్ట్యా మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్‌ను మళ్ళించనున్నట్లు విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. బహిరంగ సభకు ముందుగా మీసాల రాజారావు బ్రిడ్జి మీదుగా జిఎస్ రాజు రోడ్-గవర్నమెంట్ ప్రెస్ సెంటర్-అజిత్‌సింగ్‌నగర్ బ్రిడ్జి-డాబా కొట్ల సెంటర్-మాచినేని బసవ పున్నయ్య స్టేడియం వరకు సుమారు 25వేల మందితో ర్యాలీని నిర్వహిస్తున్నందున సీతన్న పేట గేటు నుండి బుడమేరు జంక్షన్ వరకు ఏ విధమైన వాహనాలను అనుమతించమని ఆయన స్పష్టం చేశారు. ఏలూరు లాకుల నుండి సికె రెడ్డి రోడ్,జిఎస్ రాజు రోడ్డు లోనికి ఏ విధమైన వాహనాలు బుడమేరు వైపుకు గాని,గవర్నమెంట్ ప్రెస్ వైపుకు గాని అనుమతించమని ఆయన స్పష్టం చేశారు. రైల్వే స్టేషన్ వైపు నుండి సింగ్‌నగర్ వూపుకు సికె రెడ్డి ద్వారా వెళ్ళాల్సిన వాహనాదారులు ఏలూరు లాకులు-అలంకార్ సెంటర్-సాంబమూర్తి రోడ్డు-బోసు బొమ్మ సెంటర్-ఘంటశాల సంగీత కళాశాల రోడ్-ఫుడ్ జంక్ష న్-మధురా నగర -పడ వల రేవు-గుణదల సెంట ర్- రామ వర ప్పాడు రింగ్-ఇన్నర్ రింగ్ రోడ్-కండ్రిక-పైపుల రోడ్ మీదుగా వెళ్ళాలని తెలిపారు. చిట్టినగర్ వైపు నుండి ఎర్రకట్ట మీదుగా నగరంలోకి వచ్చే వాహనాలు కెఆర్ మార్కెట్ మీదుటా వెళ్ళాలని, ఎర్రకట్ట మీదుగా సింగ్‌నగర -నూజివీడు వెళ్ళే వారు సివిఆర్ ఫ్లై ఓవర్ మీదుగా వెళ్ళే వారు వైవిరావు ఎస్టేట్,పైపుల రోడ్డు మీదుగా వెళ్ళాలన్నారు.



పుడ్ జంక్షన్ నుండి సింగ్‌నగర్,నూజివీడు వెళ్ళే వారు మధ్యాహ్నాం 2 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు బిఆర్టీఎస్ రోడ్డు,రామవరప్పాడు రింగ్,ఇన్నర్ రింగ్ రోడ్ ఫ్లై ఓవర్ మీదుగా వెళ్ళాలని పేర్కొన్నారు. మధ్యాహ్నాం 2 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నున్న,నూజివీడు వైపు నుండి కండ్రిక జంక్షన్ మీదుగా నగరంలోకి వచ్చే వాహనాలను కండ్రిక జంక్షన్ వద్ద నుండి మళ్ళించి,ఇన్నర్ రింగ్ రోడ్,రామవరప్పాడు రింగ్ మీదుగా నగరం లోకి వెళ్ళాలని తెలిపారు. పైపుల రోడ్,పాయకాపురం మీదుగా ఒన్‌టౌన్ వెళ్ళే వారు వైవిరావు ఎస్టేట్,సివిఆర్ ఫ్లై ఓవర్,మిల్క్ ప్రాజెక్ట్ మీదుగా వెళ్ళాలని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలు: ఇబ్రహీంపట్నం వనుండి కార్యకర్తలను తీసుకొని వచ్చే బస్సులు,లారీలు గొల్లపూడి వై జంక్షన్ నుండి గొల్లపూడి బైపాస -సివిఆర్ ఫ్లై ఓవర్-వైవిరావు ఎస్టేట్-పైపుల రోడ్ నుండి వాంబే కాలని ఎక్సెల్ ప్లాంట్ రోడ్డులో పార్క్ చేయాలన్నారు.



# చింతూరు అటవీ అధికారుల మెరుపుదాడులు!

## భారీ స్థాయిలో అక్రమ కలప పట్టివేత

**చింతూరు ్రమోతుగూడెం, ప్రభాతవార్త:** అల్లూ ్లరి సీతారామరాజు జిల్లా చింతూరు అటవీ అధికారి (డిఎఫ్ఓ) వి.సాయిబాబా ఆధ్వర్యంలో మెరుపు దాడులు నిర్వహించారు. మోతుగూడెం గ్రామంలో గురువారం ఉదయం కార్పేంటర్ షెడ్లపై ఉన్న ఇళ్లపై తన సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించారు. తనకు వచ్చిన సమాచారం ప్రకారం రేంజ్ సిబ్బంది అందర్ని అప్రమత ్తం చేసి మోతుగూడెం గ్రామంలో ఉన్న ఎనిమిది కార్పేంటర్ల షెడ్ల్లలో మరియు షెడ్లు ప్రక్కన ఉన్న ఇళ్లు గ్రామ చివరన ఉన్న ప్రదేశాల్లో గోప్యంగా భద్రపర్చిన కలపను స్వాధీనం చేసుకున్నారు. మోతుగూడెం రేంజ్ కార్యాలయంకు వాటిని తరలించారు. డిఎఫ్ఓ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టుబడిన కలప తయారైన మంచాలు, సోఫా సెట్లు మరియు విడిభాగాల సైజుల రూపంలో, మరియు భారీగా ఉన్న టేకు దుంగలు సైజులుగా ఉన్నాయని డిఎఫ్ఓ తెలిపారు. ఇందులో టేకు సైజులు 47 నెంబర్స్ 0.490 సి.ఎం.టి, టేకు రౌండ్స్ 13 నెంబర్స్ 0.592 రోజ్ ఉడ్ (జిట్రేగి) 51 నెంబర్స్ 0.860 సి.ఎంటిలుగా కొలతలుగా వచ్చినట్లు తెలిపారు. సుమారుగా అన్ని కలిపి (2.5) సిం.ఎం.టిలుగా లెక్క కట్టి ్టనట్లు తెలిపారు. వాటి విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం లక్షా ఎనబై వేలు రూపాయలుగా ఉంటుందన్నారు. కార్పేంటర్లు వేలం పాట ద్వారా టేకు కలపను కొనుగోలు చేసి వస్తువుల తయారు చేసుకోవాలి గాని ఇందుకు విరుద్దంగా అటవీ చట్టాలను వారు ఉల్ల్లంఘించి అడవిలో ఉన్న టేకు చెట్లను నరికి షెడ్ల్లకు పట్టుకు వచ్చి అక్రమ వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో కూడా భారీగా అక్రమ కలప ఇక్కడ పట్టుకు వచ్చిన సంఘటనలు నెలకొని ఉన్నాయన్నారు. మళ్ళీ ్ల ఇప్పుడు అదే తరహాలో కలప పట్టుబడిందన్నారు. ఈ దాడుల్లో రేంజ్ అటవీ క్షేత్రాధికారి కొండలరావు, డిఆర్ఓ సత్యనారాయణ రాజు, సెక్షన్ అధికారి చంద్రశేఖర్, విజయ్‌కుమార్, ఎఫ్‌బిఓలు వెంకట్‌రావు, రామదాసు, రాజమ్మా, సరితకుమారి, క్యాంప్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ గర్జన ఏర్పాట్లను పరిశీలించిన వైసీపీ నాయకులు



**విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

ఈ నెల 15వ తేదీన నగరంలో జరగనున్న 'విశాఖ గర్జన'కు సంబంధించిన ఏర్పాట్లను గురువారం రాత్రి ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డితో పాటు మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్‌నాథ్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పరిశీలించారు. స్థానిక ఎల్ఐసీ భవనం వద్ద వున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమయ్యే పాదయాత్ర ఆర్కేబీచ్‌లోని పార్కు హోటల్ ఎదుట వున్న స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద ముగుస్తోంది. మధ్యాహ్నం దాదాపు 12 గంటల సమయానికి పాదయాత్ర ఇక్కడికి చేరుకోనుంది. అనంతరం పార్టీ పెద్దలు, మంత్రులు, ముఖ్యనాయకులు ఇక్కడ ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డితో పాటు మంత్రులు పరిశీలించి, వివిధ అంశాలుపై చర్చించారు. పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ మిగతా11లో

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా
## బాధ్యతలు స్వీకరించిన ఎంపీ విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

రహదారులు, నౌకాయానం, పౌరవిమానయానం, పర్యాటక, సాంస్కృతిక పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి గురువారం ఢిల్లీలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ట్వీట్ చేస్తూ ఆయా రంగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి సరైన పరిష్కార మార్గాలను కేంద్ర ప్రభుత్వానికి సూచించి అవి అమలయ్యే విధంగా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు. కలియుగదైవం శ్రీవెంకటేశ్వరుని ఆశీస్సులు పొంది పదవీ బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. గతంలో కామర్స్ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా విజయసాయిరెడ్డి విశేష సేవలందించారు. వాణిజ్య రంగానికి సంబంధించి పలు జాతీయ అంతర్జాతీయ అంశాలను పరిశోధించి కేంద్ర ప్రభుత్వానికి విలువైన సూచనలు అందించి పార్లమెంటరీ కమిటీల స్థాయికి మరింత వన్నె తెచ్చారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో ఎంతగానో ప్రోత్సహించి ఈ పదవి వరించడానికి కారణమైన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్టు ఆయన పేర్కొన్నారు.



- విశాఖవాసులంతా ఉద్యమించాలి
- శాంతియుతంగా నిరసన తెలపాలి
- వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి వెల్లడి

# గర్జన విజయవంతం చేయాలి

**అల్లిపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

విశాఖ పాలనా రాజధానిగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారు. ఆ నిర్ణయం కార్యరూపం దాల్చి వలసిన అవసరం ఎంతైనా ఉందని ఉమ్మడి విశాఖ జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. ఈనెల 15వ తేదీన విశాఖలో నిర్వహించనున్న విశాఖ గర్జన కార్యక్రమం సన్నాహక సమావేశం మద్దిలపాలెం వైసీపీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే అధికార వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారని, దీనికి ప్రతిపక్ష పార్టీ అడుగడుగునా అడ్డు పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో వికేంద్రీకరణ నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఏర్పాటు చేసిన శివరామకృష్ణన్ కమిషన్ రాష్ట్ర తర్వాత సర్వతోముఖాభివృద్ధికి అధికార వికేంద్రీకరణ అవసరమని పేర్కొన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం అమరావతినే రాజధానిగా నిర్ణయించిందని సుబ్బారెడ్డి అన్నారు. అమరావతి కొంతమందికి మాత్రమే ఉపయోగపడుతుందని దాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునేందుకు అనువుగా మార్చుకున్నారని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి అమరావతి వాసులు ఎందుకు అడ్డుకుంటున్నారని సుబ్బారెడ్డి ప్రశ్నించారు. అమరావతి ప్రాంత అభివృద్ధికి ఉత్తరాంధ్ర ప్రజలు అడ్డుకోవడం లేదు కదా అని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర పౌరుడిగా ప్రతి ఒక్కరూ విశాఖ గర్జనకు స్పందించాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. 15వ తేదీ ఉదయం 9 గంటలకు ఎల్ఐసి కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు హాజరుకావాలని అక్కడి నుంచి పార్క్ హోటల్ వద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు పాదయాత్ర సాగుతుందని మార్గమధ్యంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆయా ప్రాంత ఇన్‌చార్జి చర్యలు తీసుకుంటారని సుబ్బారెడ్డి తెలిపారు. మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాదయాత్రగా వస్తున్న అమరావతి వాసులు ఉత్తరాంధ్ర ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. విశాఖను ఎందుకు రాజధాని చేయాలనే విషయాన్ని పాదయాత్ర చేస్తున్న వారికి తెలిసేలా విశాఖ గర్జన ఉండాలని ఆయన మిగతా11లో

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు



**ఎలమంచిలి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం ఒంపోలు సచివాలయం ఒంపోలు గ్రామంలో ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరిస్తూ గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ వెంటనే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న యాదవ కులస్థులు శ్రీకృష్ణుడి గుడి పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే సహాయం కోరారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కన్నబాబు మిగతా11లో



## విశాఖలో రాజధాని.. రాష్ట్రాభివృద్ధికి దిక్సూచి

- 15న నిర్వహించే విశాఖ గర్జనకు తరలిరండి
- జేఏసీ కోకన్వీనర్ దేముడు మాస్టారు పిలుపు



**అల్లిపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని గుర్తించిన ప్రస్తుత ప్రభుత్వం విశాఖపట్నంలో పరిపాలనా రాజధాని ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని జేఏసీ కో కన్వీనర్ దేముడు మాస్టర్ అన్నారు. విశాఖకు కార్యనిర్వాహక రాజధానిని ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ అమరావతి రైతులు పాదయాత్ర చేస్తున్నారని దీనిని ఖండించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. అమరావతి రైతులు తమ ప్రాంతానికి న్యాయం చేయాలని అడగాలే కానీ విశాఖకు పరిపాలనా రాజధాని ఇవ్వొద్దని నిరసన తెలుపుతూ పాదయాత్రకు రావడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. వాళ్ల ఫ్రస్ట్రేషన్‌తో పాదయాత్ర చేస్తుండటాన్ని వ్యతిరేకించడానికి నాన్ పొలిటికల్ జాయింట్ యాక్షన్ కమిటీ తరపున పోరాడాలని నిర్ణయించామన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి లజపతిరాయ్ చైర్మన్‌గా జేఏసీని ఏర్పాటు చేశామన్నారు. దీనిలో ఉపాధ్యాయ అడ్వకేట్ ప్రజాసంఘాలు ఉన్నాయన్నారు. మన ప్రాంతానికి వచ్చి నిరసన తెలపడాన్ని తప్పని అందరం నిర్ణయించి ప్రభుత్వ నిర్ణయానికి అనుకూలంగా జేఏసీ తరపున నిరసన తెలపబోతున్నామని స్పష్టం చేశారు. అందులో భాగంగా 15న అంబేద్కర్ విగ్రహం వద్ద సింహగర్జన ప్రారంభించి మూడున్నర కిలోమీటర్ల మేర ఆర్కే బీచ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ మిగతా11లో

### 15న జరిగే విశాఖ గర్జనతో..

## ఉత్తరాంధ్ర గొంతు రాష్ట్రమంతా వినిపించాలి

- గర్జనతో ప్రతిపక్షాల గుండెల్లో దడ పుట్టించాలి
- ఎన్ని అడ్డంకులు కల్పించినా విశాఖ రాజధానిని సాధించి తీరుతాం
- రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్



**విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

అధికార వికేంద్రీకరణలో భాగంగా పరిపాలన రాజధానిగా విశాఖను చేయాలంటూ ఉత్తరాంధ్ర ప్రజల గొంతు విశాఖ గర్జన ద్వారా రాష్ట్రమంతా వినిపించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పిలుపు నిచ్చారు. ఈ గర్జన ద్వారా ప్రతిపక్షాల గుండెల్లో దడ పుట్టించాలని స్పష్టంచేశారు. విశాఖ గర్జనకు సంఘీ భావంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే మిగతా11లో



# ఆయన గురి తప్పదు!!



మానవ సమాజం ఉన్నంతకాలం పోలీసింగ్ ఉంటుంది. ఎంత ఉత్తమమైన పోలీసింగ్ ఉంటే ప్రజలకు అంత సేఫ్టీ, సెక్యూరిటీ లభిస్తుంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇంప్రూవ్‌మెంట్, రిఫార్మింగ్, అప్డేషన్ పోలీసింగ్ అవసరం. పోలీస్ శాఖలో అనేక రకల సవాళ్లను ఎదుర్కొన్న అధికారులున్నారు. ఎంతో ముందుచూపుతో ఆలోచించి సరైన నిర్ణయాలు తీసుకొని శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ గావించిన సూక్ష్మ దృష్టి కలవారు ఉన్నారు.. అలాంటి వారిలో ప్రస్తుత విశాఖ నగర పోలీస్ కమిషనర్ చిరువోలు శ్రీకాంత్ ఒకరు. గొప్ప కౌశల్యం ఓర్పు, నేర్పుతో అనేక సవాళ్ళను ఎదుర్కొంటూ దుష్టశిక్షణ.. శిష్ట రక్షణ గావిస్తున్న ది గ్రేట్ శ్రీకాంత్ నగర పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకొని ఆరు నెలలు పూర్తయ్యాయి.. విశాఖ సీపీగా బాధ్యతలు తీసుకొంటూ తన కర్తవ్యం ఏంటని చెప్పారో అదే రీతిలో తన పరిపాలనతో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ గావించి మరోవైపు జటిలమైన ట్రాఫిక్ సమస్య, రోడ్డు ప్రమాదాల నివారణకై అలుపెరుగకుండా విప్లవాత్మక మార్పులతో ముందుకెళ్తూ ప్రజల మనస్సును దోచుకున్నారు. అలాంటి గ్రేట్ పోలీస్ కమిషనర్ శ్రీకాంత్‌తో 'ప్రభాతవార్త' ప్రత్యేక ఇంటర్వ్యూ...




- 'ట్రాఫిక్, డ్రగ్స్, సైబర్ క్రైమ్, ఉమెన్ సేఫ్టీలపై స్పెషల్ ఫోకస్'
- 'స్వయంగా ట్రాఫిక్‌ను పరిశీలించి అధ్యయనం'
- 'పైనులకు బ్రేకు... అవగాహనతో మార్పుకు ప్రయత్నం'
- 'బ్లాక్ స్పాట్స్ గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలు'
- 'తగ్గిన రోడ్డు ప్రమాదాలు... ట్రాఫిక్ సిగ్నల్ సింకనైజేషన్‌కు ప్రయత్నాలు'
- 'సింథటిక్ డ్రగ్స్‌పై ప్రత్యేక దృష్టి... నార్కోటిక్ సెల్ ఏర్పాటు'
- 'మాదకద్రవ్యాల కేసుల్లో 330 మంది అరెస్ట్'- '5 వేల కేజీల గంజాయి, 130 ఎల్ఎస్డి బాల్ట్స్, ఇంజెక్షన్లు, మాత్రలు స్వాధీనం'
- 'సైబర్ మోసాలపై ఉక్కుపాదం.. నియంత్రణకు అవగాహనా కార్యక్రమాలు'
- 'మహిళల భద్రతపై దృష్టి.. సుమారు 2 లక్షల దిశా యాప్ ఇన్స్టలేషన్స్'
- 'నగర బహిష్కరణ, పీడీ యాక్ట్ ద్వారా రౌడీషీటర్ల ఆగడాలకు చెక్'
- 'అదుపులో శాంతిభద్రతలు.. స్పెషల్ పార్టీలతో క్లిష్టమైన కేసుల ఛేదింపు'
- 'నేరాల నియంత్రణకు సమర్థవంతంగా విజువల్ పోలీసింగ్.. రాత్రి గస్తీ'
- 'క్రమశిక్షణ తప్పిన సిబ్బందిపై చర్యలు... అవినీతిపై నిఘా'

## 15న జరిగే విశాఖ గర్జన సభను విజయవంతం చేయండి

### నగర ప్రజలకు మేయర్ గొలగాని విజ్ఞప్తి



**విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

ఈ నెల 15న జరిగే విశాఖ గర్జన సభను విజయవంతం చేయాలని విశాఖ ప్రథమ పౌరురాలు గొలగాని హరి వెంకటకుమారి నగర ప్రజలకు గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ, వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. గర్జనలో నగర ప్రజలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రయివేటు సెక్టార్ ఉద్యోగులు, పారిశ్రామిక వేత్తలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, వెల్ఫేర్ మిగతా11లో



## విశాఖ రాజధాని ఏర్పాటు కావాలి.. ఉత్తరాంధ్రకు పూర్వ వైభవం రావాలి

### ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

**ఎస్.రాయవరం, అక్టోబర్ 13 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వికేంద్రీకరణ నిర్ణయాన్ని స్వాగతిస్తూ విశాఖ ఆర్థిక రాజధాని ఏర్పాటుకు ఏ త్యాగానికైనా కలిసి కట్టు మద్ధతు నిస్తూ సిద్ధమైరానున్న కాలంలో ఉత్తరాంధ్రాకి పూర్వ వైభవం మిగతా11లో



## రూ. 2.3 లక్షలతో మంగవరం రోడ్ కల్వర్టు నిర్మాణ పనులు

పాయకరావుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ మంగవరం జంక్షన్‌నుండి మంగవరం వైపుగా వెళ్ళే మెయిన్‌రోడ్ కల్వర్టు నిర్మాణ పనులకు గురువారం టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఇక్కడ కల్వర్టుకు మధ్యలో రెండు పెద్ద గోతులు పడి రహ దారిప్ర యాణానికి పూర్తిగా ఆటంకం ఏర్పడింది. బాటసారులు వాహన దారులు ఈగోతుల్లోపడి అనేక ఇబ్బందులుఎదుర్కొన్నారు. ఎట్టకేలకు 2లక్షల30వేల 15వ ఆర్థికసంఘం నిదులతో కల్వర్టునిర్మాణపనులు చేపట్టారు. ఈవిషయంపై మార్కెట్‌యార్డుకమిటీఉపాధ్యక్షులు గూటూరుశ్రీను మాట్లాడుతూ ఇక్కడ కల్వర్టుపైగోతులు పడిప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా ఆర్‌అండ్‌బి పరిధికి చెందిన ఈరోడ్డుకల్వర్టు ఆశాఖఅనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. పంచాయితీసర్పంచ్ గారాఉషశ్రీప్రసాద్, ఉపసర్పంచ్ జగతాభవానీశ్రీను2వవార్డుముక్కుడుపల్లిదాసు, 3వవార్డుసభ్యులు పెంకేగోవిందు, 4వవార్డుసభ్యులు డివిబిశ్రీనివాస్, 6వవార్డుసభ్యులు ఎంఎస్‌ఎన్‌మూర్తి, 7వవార్డుసభ్యులు పెదిరెడ్డిపద్మ వీరంతా సకాలంలో స్పందించడంతో పనులు చేపట్టడజరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసి లంకసూరిబాబు, వైకాపామండలపార్టీఅధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, పట్టణపార్టీఅధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, కేశనకుర్తిసత్తిబాబు, వేమ గిరిలక్ష్మణరావు, పెదిరెడ్డిపండు, పంచాయితీరాజ్ కేశరి, పంచాయితీ ఇవో చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## పాఠకులు విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయంలో అందుబాటులో 17వేల పుస్తకాలు

పాయకరావుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త



విద్యార్థులు, పాఠకులు సౌకర్యార్థం పాయకరావుపేట శాఖాగ్రంధాలయంలో 17వేల జ్ఞాన సమాచార సామగ్రీ ఇచ్చే పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు గ్రంధాలయశాఖాధికారి వామాలక్ష్మణరావు గురువారం తెలియచేసారు. చినిగిన చొక్కాఅయినా తొడుక్కోగానీ ఒకమంచి పుస్తకాన్ని కొనుక్కోఅన్న కందుకూరి విరేశలింగం సూక్తిని వామాల ఈసందర్భంగా గుర్తుచేసారు. తరతరాలుగా విజ్ఞానసంపద అందించే గ్రంధాలయాలను అంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాగ్రంధాలయచైర్మన్ తోటనగేష్ అప్పటి హయాంలో రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఆనాటి అనకాపల్లిఎంపి సబ్బంహరి ఎంపినిదులనుండి రూ10లక్షలతో ఇక్కడ మినీఏసీ గ్రంధాలయం 2010లో వైఎస్సార్ శాఖాగ్రంధాలయంగా నిర్మించడం జరిగిందన్నారు. విద్యార్థుల పోటీపరీక్షలకు అలాగే జనరల్‌నాలెడ్జ్ ఇంకా అనేక అవసరమైన పుస్తకాలను గ్రంధాలయంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఇక్కడ శాఖాగ్రంధాలయంనుండి జ్ఞానాన్ని అభ్యశించిన పేట మండలం అరట్లకోటగ్రామానికి చెందిన గర్లంక శ్రీనివాస్ పోటీపరీక్షల్లో ఎంప్లాయ్‌మెంటు అధికారిగా రాణించినట్లు తెలిపారు. విద్యార్థులకు,పాఠకులకు అవసరమైన పుస్తకాలను వారి అభీష్టం మేరకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. గ్రంధాలయాలలో సౌకర్యాల కల్పనకు గ్రంధాలయచైర్‌పర్సన్ కొండారమాదేవి ప్రత్యేక దృష్టిసారించారని వామాల అన్నారు. ఇటీవల గ్రంధాలయంలో జరిగిన ఒకప్రత్యేక కార్యక్రమానికి వచ్చిన గ్రంధాలయచైర్‌పర్సన్ కొండారమాదేవి గ్రంధాలయాల అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్నట్లు చెప్పడం కూడా జరిగిందన్నారు. గ్రంధాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది విషయంలో మానవతాదృక్పదంతో ఉన్న రమాదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు గ్రంధాలయాధికారి వామాలలక్ష్మణరావు ఈసందర్భంగా తెలియచేసారు.

## హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకండి

పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్‌సొసైటీ అలాగే జిల్లాఎయిడ్స్ నియంత్రణమండలి, వైల్డ్‌ఫండ్‌ఇండియా లింక్‌వర్కర్‌స్కీమ్ ఆధ్వర్యంలో పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో విలేజ్‌లెవెల్‌మీటింగ్ నిర్వహించారు. లింక్‌వర్కర్ స్కీమ్‌డిస్ట్రిక్ రిసోర్సు పర్సన్ ఎస్‌గోవిందరావుఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రతిఒక్కరూ హెచ్‌ఐవిస్థితిని తెలుసుకోవాలని, హెచ్‌ఐవివ్యాధిగ్రస్తులపట్ల వివక్షత చూపరాదని వారికి సహాయసహకారాలు అందించాలని తెలిపారు. ప్రభుత్వపథకాలలో వారికి అవకాశాలు కల్పించాలన్నారు. ఐ.సీ.టీ.సి.ఎ ఆర్‌టి ఎస్‌టిఐ సెంటర్సు వల్ల గల సర్వీసులను తెలియచేసారు. గ్రామసర్పంచ్ సఖిలేటిరాము మాట్లాడుతూ గ్రామంలో ప్రతిఒక్కరూ రక్తపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. లింక్‌వర్కర్ స్కీమ్‌వారు గ్రామంలో చేస్తున్నసర్వీసులను వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామసెక్రటరీ శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వంఅందిస్తున్న సంక్షేమపథకాలను గురించి ప్రజలకు తెలియచేసారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు, యూత్‌సభ్యులు, వాలంటీర్లు, లింక్‌వర్కర్లు, సూపర్వైజర్ దిరమణ, జీవన్‌గోరావు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో జోడోయాత్ర పోస్టర్ విడుదల

**పాయకరావుపేట నుంచి 100 మంది యాత్రలో పాల్గొంటాం**

**కాంగ్రెస్ రాష్ట్ర అధికారప్రతినిధి జగతా శ్రీనివాస్**

పాయకరావుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 18నుంచి 21వతేదీ నాలుగురోజులపాటు జరిగే భారతజోడోయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర అధికారప్రతినిధి, పిసిసి సభ్యుడు జగతా శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. పిసిసిఅధ్యక్షుడు సాకేశైలజానాథ్ ఆదేశాలమేరకు పాయకరావుపేట కాంగ్రెస్‌పార్టీకార్యాలయం వద్ద గురువారం పిసిసిసభ్యుడు జగతాశ్రీనివాస్ ఆధ్వర్యంలో జోడోయాత్రకు సంబంధించిన పోస్టర్‌లను విడుదలచేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసిసి ఉపనేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్ర అక్టోబర్ 18వతేదీన ఆంధ్రప్రదేశ్‌లోనికర్నూలులకు చేరుకుంటుందని ఆరోజు పాయకరావుపేట నియోజకవర్గంనుంచి కాంగ్రెస్‌పార్టీకార్యకర్తలు కర్నూలు తరలివెళ్ళి నాలుగు రోజులపాటు యాత్రలో పాల్గొంటారని చెప్పారు. రాహుల్‌గాంధీ చేపడుతున్న జోడోయాత్రకు అపూర్వస్పందన లభిస్తుందని బడుగు బలహీనవర్గాలకున్యాయం జరగాలంటే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోనికి రావాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పోలవరపుఅప్పలరాజు, మురుకుర్తిగంగరాజు, ప్రసాద్, రాజు, కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను పర్యవేక్షించిన డిఎల్‌డిఓ

పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పిఎల్పురం, నామవరం ఈరెండుగ్రామాల సచివాలయాలను డివిజనల్ ధవలప్‌మెంటు ఆఫీసర్ ఉదయశ్రీ గురువారం పర్యవేక్షించారు. సచివాలయ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎవరి ప్రస్తుత స్థితిగతులపట్ల అడి గితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి చంద్రశేఖర్, కార్యదర్శి మూర్తి, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మూడు రాజధానుల ఏర్పాటును ముక్తకంఠంతో ఆమోదిస్తున్నాం

**ఎమ్మెల్యే గొల్ల బాబూరావు**

పాయకరావుపేట, అక్టోబర్ 14 ప్రభాతవార్త



సమగ్రఅభివృద్ధికోసం రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలు పట్టణాలు వేగవంతంగా అభివృద్ధి చెందడంకోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మూడురాజధానుల ఏర్పాటును పాయకరావుపేటనియోజకవర్గం ముక్తకంఠంతో ఆమోదిస్తున్నట్లు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. గురువారం సాయంత్రం పాయకరావుపేటనుండి బైక్‌ర్యాలీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మూడురాజధానుల ఏర్పాటును ముక్తకంఠంతో ఆమోదిస్తూ భారీఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన ఉత్తరాంధ్రా జిల్లాలు అభివృద్ధిచెందేందుకు విశాఖపట్నంలో పాలనారాజధాని అమరావతిలో శాసనారాజధాని, కర్నూలులో జ్యుడిషియల్‌రాజధానివీటికి సంఘీభావం తెలియచేసేందుకు భారీబైక్‌ర్యాలీ చేపట్టినట్లు చెప్పారు. పాలనారాజధాని సాధించేంతవరకూఅంతా కలసికట్టుగా పోరాడుతామన్నారు. ముఖ్యమంత్రి ఆమోదిస్తే ఈవిషయంలో అందరికంటే ముందుగా తానురాజీనామా చేస్తానని గొల్లబాబూరావు తెలియచేసారు. ఈకార్యక్రమంలో వైకాపానాయకులు చిక్కాలరామారావు, లంకసూరిబాబు, ధనిశెట్టిబాబూరావు, దగ్గుపల్లిసాయిబాబా, గూటూరుశ్రీనివాస్, జగతాశ్రీను, కాదారామకృష్ణ, వంగలపూడిరాము, చోడిపల్లిశ్రీను, రాజేష్‌ఖన్నా, ఎటపట్టణమండ లాలక చెందిన అనేకమంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫార్మా ఉద్యోగి మృతి ఖరీదు 5 లక్షలకు లెక్క

**-విర్కో డ్రగ్స్‌లో అనుమానాస్పదంగా మృతిచెందిన ఉద్యోగి కుటుంభానికి నష్టపరిహారం**

పరవాడ, అక్టోబర్13, ప్రభాతవార్త

విర్కో డ్రగ్స్ పరిశ్రమలో అనుమానాస్పదంగా మృతిచెందిన కాంట్రాక్టు సూపర్‌వేజర్ సత్యనారాయణ మృతిపై ఆరోఫనలు లేకుండా మృతుని కుటుంభానికి నష్టపరిహారంగా 5లక్షల రూపాయలు చెల్లించడానికి గురువారం కాంట్రాక్టరు ఒప్పదం కుదుర్చుకున్నారు. ఫార్మా ఉద్యోగి మృతి ఖరీదు 5 లక్షల రూపాయాలుగా లెక్కగా మార్చారు. విర్కో డ్రగ్స్ పరిశ్రమలో విధి నిర్వాహణలో ఉన్న కార్మిక సూపర్‌వేజర్ సత్యనారాయణ హటాత్తుగా పరిశ్రమలో ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన తరువాత మృతి చెందిన విషయం విధితమే. బుధవారం అనుమానాస్పదంగా మృతిచెందిన కాంట్రాక్టు సూపర్‌వేజర్ కుటుంభానికి పరిశ్రమకు కార్మికులను, ఉద్యోగులను అందించె కాంట్రాక్టరు 5లక్షల నష్టపరిహారం చెల్లించడానికి ఒప్పదం చేసుకుని సత్యనారాయణ మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి నుండి అతని ఇంటికి తరలించడానికి ఏర్పాట్లు చేయగా సత్యనారాయణ మృతిపై అనుమానాలు ఉన్నాయంటు కార్మిక సంఘాల నాయకులు ఆందోళన చేసి మృతదేహానికి పోస్టుమార్టం చేయాలని డిమాండ్ చేసిన సంగతి విధితమే. అయినప్పటికిని మృతిచెందిన కాంట్రాక్టు సూపర్‌వేజర్ కుటుంబానికి 5లక్షల రూపాయాలు మాత్రమే నష్టపరిహారం చెల్లిస్తానని కాంట్రాక్టరు చెప్పడంతో చివరకు మృతుడి కుటుంభ సభ్యులు, భార్యతో నష్టపరిహారం 5లక్షలకు ఒప్పదం చేసుకుని ప్రత్యేకంగా ఒప్పంద పత్రం కూడా రాసుకున్నారు. కాగా ఫార్మాసిటిలో రోజురోజుకు మానవతా విలువలు పోతున్నాయని పలువురు అంటున్నారు. కార్మికులు విధి నిర్వాహణలో మృతిచెందితే కారణాలు బయటకు తెలియకుండా కేవలం మృతుల కుటుంభ సభ్యులకు నష్టపరిహారం అందించడంతో ఎంతటి ప్రమాదాన్ని అయిన సరే చిన్నదిగా చూపించడం, కేసులు ఉన్న వాటికి భయపడని పరిస్థితి ఇక్కడ నెలకొంది, తరుచు ఫార్మా సిటిలో జరుగుతున్న ప్రమాదాల తీరుపై సమగ్ర దర్యాప్తు జరిపి మృతదేహాలకు విలువ కట్టకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. ,అనుకోని విధంగా ఎవరైనా కార్మికులు, ఉద్యోగులు మృతి చెందితే కార్మిక చట్టాలుకు అనుగుణంగా మృతుల కుటుంభాలకు నష్టపరిహారం ఇవ్వాలని పలువురు అంటున్నారు. పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు సూపర్‌వేజర్ పరిశ్రమలోనే అపస్మారక స్థితికి చేరుకుని చివరకు మృతి చెందిన పరిశ్రమలో విషవాయువులు లీకు అయ్యాయని అంటున్నా యాజమాన్య ప్రతినిధులు మాత్రం కనీసం స్పందించలేదు. మరో వైపు తమ పరిశ్రమలో ఎటువంటి ఇబ్బందులు లేవనే విషయం కూడా బయట ప్రకటించలేకపోయారు. పరిశ్రమ బయట కార్మిక సంఘాల నాయకులు అందోళన చేస్తున్న సరే వారు పట్టించుకోని తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

## విశాఖ మహాగర్జనను విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే ధర్మశ్రీ**

చోడవరం, అక్టోబరు 13, ప్రభాతవార్త



వికేంద్రీకరణకు మద్దతుగా ఈ నెల 15న జరగబోయే విశాఖ మహాగర్జనను విజయవంతం చేసే దిశగా ప్రతిఒక్కరు ముందుకు రావాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, మేథావులు, స్వచ్ఛంద సంస్థ అధిపతులు, కుల మతాలకు అతీతంగా ప్రతిఒక్కరు కదలి రావాలని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. గురువారం చోడవరం వైసీపీ కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్ర సమగ్రంగా అభివృద్ధి జరిగాలంటే విశాఖ పరిపాలనా రాజధానిగా వస్తేనే సాధ్యమన్నారు. అమరావతినే రాజధానిగా వుంచాలంటూ ప్రస్తుతం జరుగుతున్న పాదయాత్ర ఒక బూటకమని రైతు ముసుగులో టీడీపీ బడా నాయకులు ఆడిస్తున్న గ్రామన్నారు. టీడీపీకి తోక పార్టీలు అందుకు వత్తాసు పలుకుతూ ఉత్తరాంధ్ర ద్రోహులుగా మిగిలి పోతున్నారని గుర్తు చేశారు. విశాఖ పరిపాలనా రాజధానికి వ్యతిరేకంగా వున్న ఏఒక్క రాజకీయ నాయకులైనా వారు ఉత్తరాంధ్ర ప్రజాద్రోహులుగానే వుండిపోతారన్నారు. టీడీపీ ముసుగులో సాగుతున్న ఆ పాదయాత్రకు మద్దతు పలికే ఏ పార్టీ అయినా రాజకీయంగా భూస్థాపితం అయిపోతారన్నది గుర్తెరగాలన్నారు. అనకాపల్లి జిల్లాలో అన్ని గ్రామాల నుంచి రెండేసి వాహనాలతో పెద్ద ఎత్తున విశాఖ గర్జనకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర ఇంకా అభివృద్ధి చెందకుండా ఇంకా అట్టడుగుకు తొకే ౧ందుకు టీడీపీ ఆడుతున్న డ్రామా అని గుర్తు చేశారు. రాజకీయంగా భూ స్థాపితం అవ్వాలంటే విశాఖ గర్జనకు దూరంగా వుండండి లేకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే అన్ని వామపక్షాలు, అన్ని పార్టీలు, బీసీ, ఎస్టీ, మైనార్టీలు గా వున్నవారు ఆదివాసీ నుంచి అనగారిన వర్గాలు కూడా విశాఖ గర్జనకు ముందుకు రావాలని కోరారు. విశాఖలో పరిపాలనా రాజధాని కాకుండా రైతు ముసుగులో టీడీపీ చేస్తున్న దండయాత్రను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటం ఇక్కడతో ఆగదు. ఒకే రాజధాని కోసం టీడీపీ జెండా పట్టుకుని తిరుగుతుంటే మరో ఉద్యమం తీవ్రతరం అయ్యే అవకాశం వుందన్నారు. ఈ ప్రాంతం ఉద్యమాలకు ఉత్తరాంధ్ర పురిటిగడ్డ. శ్రీశ్రీ గాని, విశ్వనాథశాస్త్రి, గిడుగు రామ్మూర్తి పంతులు, అల్లూరి సీతారామరాజు ఇలాంటి ఎంతో మంది ఈ ప్రాంతంలో పుట్టిపెరిగే గడ్డ ఉత్తరాంధ్ర గడ్డ. వారంతోఎంతో పోరాట పటిమతో ప్రాణాలు అర్పించారు. కావున్న మన ఉత్తరాంధ్ర అభివృద్ధి జరగాలంటే పోరాటయోధులు మాదిరిగానే మీరంతా కలిసికట్టుగా ముందుకు వచ్చి విశాఖగర్జనను విజయవంతం చేస్తూ రైతు ముసుగులో టీడీపీ చేస్తున్న కాలకూట విషపూరిత యాత్రను తిప్పికొట్టాలని ధర్మశ్రీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏడువాక సత్యారావు, వైస్ ఎంపీపీ బానూకుఆరి, ఈశ్వరరావు, సరగడం సిమ్మినాయుడు, ఒరుగంటి నెహ్రూబాబు, చందు రాంబాబు, సకల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'గొట్లుపాడు'వాగు ఉధృతిలో చిక్కుకున్న జిసిసిలారీ

**బయటకు లాగిన గ్రామస్తులు - వంతెన నిర్మాణం కలేనా?**

కొయ్యూరు, అక్టోబర్13, ప్రభాతవార్త



వర్షాకాలం వచ్చిందంటేచాలు వరదనీటితో పొంగిప్రవహిస్తున్న ఆ కాలువ వద్ద ఏదోఒక అవాంఛితసంఘటన జరగడం పరిపాటైపోయింది. వంతెన నిర్మాణంకాక తప్పక ప్రజలు కాలు వదాటేందుకు ప్రయత్నించడమే దీనికి కారణం. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మారుమూల యు.చీడిపాలెం గ్రామంవెళ్లాలంటే గొట్లుపాడుకాలువ దాటాల్సిందే. ఈ కాలువపై వంతెనలేక ప్రజలు కాలువను తప్పక దాటాల్సినపరిస్తితి. అయితే ఇదే వర్షాకాలంలో ప్రమాదాలకు దారితీస్తుంది. గతంలో ఈ కాలువ దాటుతుండగా ప్రమాదాలు సంభవించిన సంఘటనలున్నాయి. తాజాగా గురువారం కొయ్యూరు జిసిసిలారీ రేషన్‌బియ్యాన్ని యు.చీడిపాలెంతీసుకెళ్లి అన్‌లోడ్‌చేసి తిరుగొస్తూ గొట్లుపాడువద్ద కాలువ దాటుతుండగా అకస్మాత్తుగా వచ్చిన వరద ఉధృతిలో చిక్కుకుంది. దీనితో గ్రామస్థులు అప్రమత్తమై లారీని ఎంతోప్రయాసతో బయటకులాగారు. లేదంటే ఉధృతికి కాలువలో కొట్టుకుపోయిఉండేది. ఇదిలాఉండగా ఇక్కడ వంతెన నిర్మించాలని సర్పంచ్ దడాలరమేష్ నేతృత్వంలో ఇప్పటికే ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించుకున్న నేపధ్యంతో నిధులు మంజూరైనట్టు అధికారులు ప్రకటించారు తప్పా ఇంకా వంతెననిర్మాణం ప్రారంభంకాలేదు. తాజా సంఘటనతో ఆందోళనకు గురవుతున్న స్థానికులు వంతెన నిర్మాణం కలగానే మిగిలిపోతుందేమోనని అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు.

## హైవేరోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన సబ్‌కలెక్టర్

కొయ్యూరు, అక్టోబర్13, ప్రభాతవార్త



మండలంమీదుగా గతకొంతకాలంగా సాగుతున్న ఏజన్సీ హైవే నిర్మాణాన్ని గురువారం పాడేరు సబ్‌కలెక్టర్ అభిషేక్ పరిశీలించారు. మండలంలోని రావణాపల్లి, తోటలూరు, వైఎస్‌పాలెం జంక్షన్‌లవద్ద రైతులతో సబ్‌కలెక్టర్ మాట్లాడారు. హైవేరోడ్డు నిర్మాణానికి పూర్తిగా సహకరించాలని, నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటానని సబ్‌కలెక్టర్ అభిషేక్ రైతులకు హామీఇచ్చారు. అటుపై హైవే నిర్మాణానికి సంభంధించి సంభంధిత ఇంజనీరింగు, రెవెన్యూశాఖల సిబ్బందికి తగుసూచనలు,సలహాలు అందించారు. కార్యక్రమంలో డిటి సీతారామ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల నిరోదక దినోత్సవం

అరకులోయ, అక్టోబర్, 13, ప్రభాతవార్త:



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురు వారం జాతీయ సేవా పధకం యూనిట్ 1 మరియు యూనిట్ 2 ఆద్వర్యంలో అంతర్జాతీయ ప్రకృతి వైపరిత్యాల నిరోధక దినోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంకు మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను పెంచండి పర్యావరణాన్ని పరిరక్షించండి, ప్రకృతి ప్రకోపానికి బలి కావద్దని అన్నారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ప్రిన్సిపాల్ కె పద్మలత మాట్లాడుతూ విపత్తుల వినాశనం - జయించే శక్తి లేకున్నా తగ్గించవచ్చునన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పిఒ లు పి నాగబాబు, వై విజయలక్ష్మి లు మాట్లాడుతూ యుఎన్ఓ 2022 సంవత్సరం థీమ్ ని ఎర్లీ వార్నింగ్ గురించి , దాని ఆవశ్యకత గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమలో కళాశాల అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## అరకులోయను సందర్శించిన రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్

అరకులోయ, అక్టోబర్ 13, ప్రభాతవార్త:



అరకులోయ మండలంలో గురువారం రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి పర్యటించారు. అల్లూరి జిల్లా పర్యటనలో బాగంగా అరకులోయ కు విచ్చేసిన రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మండలంలోని పలు వసతి గృహాలు, పాఠశాలలు, ఏరియా ఆసుపత్రి సందర్శించి, అక్కడి పరిస్థితులు పై ఆరా తీసారు. అలాగే వసతి గృహాల్లో విద్యార్థులతో మాట్లాడి, వారితో కలిసి భోజనం చేసి, మెనూ ను పరిశీలించారు. పర్యటనలో బాగంగా స్థానిక జిసిసి గూడౌన్ ను తనిఖీ చేసిన ఆయన అక్కడ కాలం చెల్లిన 180 కందిపప్పు బస్తాలను గుర్తించి, వాటిని సీజ్ చేసారు. అలాగే కాలం చెల్లిన బస్తాలను పంపించిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకునేలా చేస్తామన్నారు. కాగా వసతి గృహాల్లో ఉన్న కోడి గ్రుడ్లును, ఇతర సామాగ్రిని పరిశీలించారు. అదే విదంగా ఆసుపత్రి సందర్శనలో రోగులకు మెరుగైన వైద్యం అందివ్వాలన్నారు. అనంతరం దుంబ్రిగుడ మండలం చేరుకుని అక్కడి పలు వసతి గృహాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి , ఎంపిటీసీ సభ్యుడు దురియా ఆనంద్ కుమార్, డిఎస్ఓ శివప్రసాద్, శ్రీహరి, ఏఎస్ఓ వేణుగోపాల్, డిఎం పార్వతమ్మ, స్థానిక తహసీల్దారు వేణుగోపాల్, జిసిసి మేనేజర్ వెంకటేష్, ఎంఈఓ భారతీ రత్నం, పద్మాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి సుష్మిత, వైకాపా నాయకుడు కమిడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## అవెన్యూ ప్లాంటేషన్ అవినీతి అక్రమాలపై సీబీఐ విచారణ జరగాలి

**ప్రజాసంఘాల నుంచి పెత్తఎత్తున డిమాండ్ - రూ.3కోట్లు పైబడి నిధులు**

**స్వాహా-రికవరీ చేయాలని ఆదేశాలున్నప్పటికీ.. మౌనమేళ?**

**ఆర్‌టీఐ రాష్ట్ర కార్యదర్శి జెఎన్ఎం డిమాండ్**

చోడవరం, అక్టోబరు 13, ప్రభాతవార్త

చోడవరం, అనకాపల్లి క్లష్టర్లలో అవెన్యూ ప్లాంటేషన్‌లో జరిగిన కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపిస్తేనే నిగ్గు తేలుతుందని ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక (ఆర్‌టీఐ) రాష్ట్ర కార్యదర్శి జె.నరసింహమూర్తి (జెఎన్ఎం) తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తోపాటు సీఎం దృష్టికి తీసుకువెళ్తున్నామనాన్రు. చోడవరం, అనకాపల్లి క్లష్టర్లలో అవెన్యూ ప్లాంటేషన్‌లో డీఆర్‌డీఏ పలువురు ఉద్యోగులు సుమారు రూ.3కోట్ల పైబడి అవినీతికి పాల్పడ్డారని దీన్ని రికవరీ చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ మండలాల్లో రికవరీ చేయవలసిన వారితో డీఆర్‌డీఏ పలువురు ఉద్యోగులు చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని రికవరీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని నరసింహమూర్తి ఆరోపించారు. గత రెండు సంవత్సరాల రికవరీ చేయకపోయినప్పటికీ డీఆర్‌డీఏ పీడీ మౌనం వహిస్తుండటం పట్ల పలు అనుమానాలకు తావిస్తోందని ఆర్‌టీఐ నరసింహమూర్తి ఆరోపించారు. ఈ విషయమై గతంలో పంచాయతీరాజ్ విజయవాడ కు ఫిర్యాదు చేయగా అక్కడ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు తూతూ మంత్రంగా 70లక్షల రూపాయలు రికవరీ చేసి పీఆర్‌కు జమ చేశారు. కానీ ఇంకా రూ.2కోట్లు పైబడి రికవరీ చేయాల్సి వున్నప్పటికీ ఆ దిశగా డీఆర్‌డీఏ పీడీ చర్యలు తీసుకోకుండా జాప్యం చేస్తున్నారని అదేవిధంగా సొమ్ము బొక్కేసిన వారిపై కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఇలా మౌనం వహించడానికి గల కారణమేమిటని ప్రశ్నించారు. అవెన్యూ ప్లాంటేషన్ విషయమై చోడవరం నియోజకవర్గం రోలుగుంట మండలం నుంచి రూ.9 లక్షల 34వేల రికవరీ చూపిస్తుండగా ఆ డబ్బు రికార్డులలో రికవరీ అయినట్టు చూపుతున్నారే తప్ప పీఆర్‌కు జమకాలేదన్నది బహిరంగ రహస్యం. రోలుగుంట విషయమై ఆ మండలంలో ఆర్‌టీఐ బృందం పర్య టించి వివరాలు సేకరించగా తాము ఎప్పుడో 9 లక్షల 34వేలు రికవరీ చేసి చెల్లించేశామని చెబుతూ ఆధారాలు సైతం ఆర్‌టీఐకు అందజేశారు. కానీ ఆ డబ్బు ప్రభుత్వానికి చేరకపోగా ఎవరి జేబులోకి వెళ్లిందో వారికే ఎరుక. ఒక్క రోలుగుంట మండలం నుంచే ఈ పరిస్థితి వుంటే ఇక అనకాపల్లి జిల్లాలో గల మిగిలిన మండలాల పరిస్థితి ఏమిటని నరసింహమూర్తి ప్రశ్నిస్తున్నారు. డీఆర్‌డీఏ పీడీ శ్రద్ధ చూపకపోవడం వలనే ప్రభుత్వానికి కోట్లాడి రూపాయల నష్టం వాటిల్లుతోందంటున్నారు. డీఆర్‌డీఏ పీడీ మౌనం వెనుక రహస్యం ఏమిటో బయట పడాలంటే సీబీఐతో విచారణ జరిపిస్తేనే నిగ్గు తేలుతుందని ఆర్‌టీఐ రాష్ట్ర కార్యదర్శి జె.నరసింహమూర్తి డిమాండ్ చేస్తున్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై ఎటువంటి శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి డీఆర్‌డీఏ పీడీ ఎందుకు శ్రద్ధ చూపడం లేదో వారికి ఎందుకు కొమ్ముకాస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, అక్టోబర్ 13 ప్రభాతవార్త

వడ్లపూడి 33/11 కెవి విద్యుత్ ఫీడర్లో మరమ్మతుల కారణంగా శుక్రవారం 14న ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 2 గం. వరకు శివాజీనగర్, కూర్మన్నపాలెం, ప్రశాంతినగర్, రాజీవ్ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 కెవి మాధవధార-1 ఫీడర్ ఎస్ఎస్‌టిఎల్‌లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా శుక్రవారం 14న ఉదయం 9గం.ల నుంచి మధ్యాహ్నం 2గం.ల వరకు మాధవధార వుడా కాలనీలో తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకుఅంతరాయం ఏర్పడుతుంది. కావున స్థానిక ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## వికేంద్రీకరణకు అనుకూలంగా మూడు రాజధానులకు సంపూర్ణ మద్దతు

### -వికేంద్రీకరణకు క్రైస్తవ మత పెద్దలు

### -59వ వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్ యాదవ్



అల్లిపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

విశాఖ పరిపాలన రాజధాని తో మాత్రమే ఉత్తరాంధ్ర అభివృద్ధి జరుగును అని బలమైన విశ్వాసంతో విశాఖ గర్జనకు మేము సైతం ఈనెల 15వ తారీఖున విశాఖలో జరిగినటువంటి విశాఖ గర్జన కార్యక్రమానికి 59వ వార్డు ఉన్నటువంటి క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించి మన విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్‌గా క్యాపిటల్ చేయాలని నినాదంతో ఏర్పాటు చేసిన గర్జనకు తాము పుర్రెగా సంఘీభావం తెలియజేస్తున్నామని తెలిపారు. జాయింట్ యాక్షన్ కమిటీ పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జి సంపత్‌కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు డేవిడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 59వ వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్‌యాదవ్ హాజరైనారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమానికి పాస్టర్ల సమైక్య సభ్యులు భూషణరావు, జోసెఫ్‌రాజు ప్రేమకుమార్, జీవన్‌కుమార్, సైమన్‌పాల్, జగదీష్ ప్రసాద్, జాన్ కెనడి తదితరులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణకు మద్దతుగా మానవహారం కార్యక్రమంలో పాల్గొన్న కె కె రాజు



అల్లిపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

విశాఖ పరిపాలన రాజధాని ఉత్తరాంధ్ర ప్రజల హక్కు అని వికేంద్రీకరణకు మద్దతుగా ఎన్‌హెచ్-16 తాటిచెట్లపాలెం జంక్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసి ఆధ్వర్యంలో జరిగిన మానవహారం కార్యక్రమంలో జేఏసి చైర్మన్ లజపతి రాయ్, వైస్ చైర్మన్ దేముడుబాబు మాస్టారుతో కలిసి పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఈ కార్యక్రమంలో విఎంఆర్‌డిఏ చైర్‌పర్సన్ ... లక్ష్మీవెంకటరావు రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, మాజీ ఫ్లోర్ లీడర్ రవిరాజు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనుక్, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లు సారిపిల్లి గోవింద్, బర్కత్ అలీ, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజు సాడి పద్మారెడ్డి ఆళ్ల లీలావతి, శ్రీనివాస్, పి ఉషశ్రీ, కె కామేశ్వరి వి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కె వియన్ శశికళ కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, వార్డు అధ్యక్షులు పైడి రమణ, నీలి రవి, గుజ్జు వెంకటరెడ్డి, రత్నాకర్, మాజీ కార్పొరేటర్లు కె వెంగలరావు, బులుసు జగదీష్ డైరెక్టర్లు, డైరెక్టర్లు అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు మేధావులు వివిధ రంగాల ప్రముఖులు ప్రజా సంఘాలు, పెద్దలు, జేఏసి సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మన విశాఖ మన రాజధాని - విశాఖ గర్జన




అల్లిపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

విశాఖపట్నం ఆర్‌కె బీచ్‌లో విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులో సైకత శిల్పం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, వాణిజ్య సమాచార సాంకేతిక శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, మాజీ శాసనసభ్యులు వివిధ కార్పొరేషన్ చైర్ పర్సన్ జీవీఎంసీ కార్పొరేటర్లు మహిళా నాయకులు జెఏసి సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న వైఎస్ఆర్‌సీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు.

## బీసీల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న జాతీయ సంక్షేమ సంఘం

### విశాఖ జిల్లా అధ్యక్షుడు డబ్బీరు కుమార్‌స్వామి



అల్లిపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

బీసీల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పనిచేస్తుందని విశాఖ జిల్లా అధ్యక్షులు డబ్బీరు కుమార్‌స్వామి తెలిపారు. గురువారం విశాఖలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతి త్వరలో విశాఖ జిల్లా వ్యాప్తంగా వార్డు నియోజకవర్గాలకు అధ్యక్షులు మహిళ, యువజన విద్యార్థి విభాగాలకు అధ్యక్షులను కార్యవర్గ సభ్యులను ప్రకటిస్తామని తెలిపారు. అందరి సహకారంతో జిల్లాలో ప్రతి బీసీ సంక్షేమ సంఘం ఆశయాలను విస్తరిస్తామని తెలిపారు. బీసీల సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బీసీల న్యాయపరమైన హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తామని కుమార్‌స్వామి తెలిపారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉత్తరాంధ్ర ప్రాంత పట్టభద్రుల ఓటు హక్కుపై అవగాహన కల్పించి ఎమ్మెల్సీ ఓటర్ లిస్టులో నమోదు చేయిస్తామని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర బీసీల సత్తా చూపుతామన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకువస్తున్న బీసీ సంఘాలకు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉత్తరాంధ్ర రాష్ట్ర సమితి అధ్యక్షుడు ఒడిసెల రాజగోపాల్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వారణాశి అన్నాజీ రావు బీసీ సంఘంలో పలువురు చేరడం జరిగింది. జిల్లా లక్ష్మీప్రసన్న యాదవ్ మహిళా విభాగం జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్యోతియాదవ్, పద్మయాదవ్ మహిళా అధ్యక్షురాలు, ఒమ్మిని లక్ష్మి, అనకాపల్లి లక్ష్మి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఆగకూడదు

### జెడ్పీటీసీ అనురాధ వెల్లడి



కె.కోటపాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త

అర్హత ఉన్న ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు ఆగకూడదని జెడ్పీటీసీ అనురాధ అన్నారు. గురువారం కె కోటపాడు మండలంలోని ఆర్లి శివారు ఎరకన్నపాలెం, పాతవలస గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం మాడుగుల నియోజకవర్గం సమన్వయకర్త స్థానిక జెడ్పీటీసీ ఈర్లే అనురాధ నిర్వహించారు. వందలాదిమంది లబ్దిదారుల ఇంటికి వెళ్లి వారిని పలకరించారు. పథకాల లబ్ధిమొత్తాన్ని అంకెలతో సహా ప్రజలకు అర్థవంతంగా వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు రెడ్డి జగన్‌మోహన్, ఎంపిడిఓ, గ్రామ ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, మండల గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## విశాఖ గర్జనను విజయవంతం చేయండి

### -24, 26వ వార్డుల్లో సమావేశాలు నిర్వహించిన కె కె రాజు



అల్లిపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

పరిపాలన వికేంద్రీ కరణకు మద్దతుగా ఏర్పాటు అయిన జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15న నిర్వహించనున్న విశాఖ గర్జనలో అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరుతూ విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆదేశాల మేరకు గురువారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో 24, 26 వార్డుల్లో స్థానిక నాయకులతో యువకులు, మహిళలు, వివిధ సంఘాలతో సమావేశంలో నిర్వహించారు. 24వ వార్డు వివేకానంద కళ్యాణ మండపంలో కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. 26వ వార్డుమధురా ఇన్‌ఫంక్షన్ హాల్లో వార్డు ఇన్‌చార్జి పీలా వెంకటలక్ష్మీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ వెనుకబడిన మన ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విశాఖ పరిపాలన రాజధాని కావాలని తద్వారా యువతకు విద్య, ఉపాధి, అవకాశాలు మెరుగుపడే అవకాశం ఎక్కువగా ఉందని కావున్నరతి ఒక్కరూ ఈనెల 15న జరిగే విశాఖ గర్జనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, మాజీ కార్పొరేటర్ సత్యనారాయణ, కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు అంబటి శైలేష్, వసంతల అప్పారావు, మరళీక్రిష్ణ రెడ్డి సునీల్ కె.చిన్నా సూర్య, మువ్వల సంతోష్, అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, పార్టీ నాయకులు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## వికేంద్రీకరణతోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి

### -మూడు రాజధానులకు మద్దతుగా సంఘీభావం సమావేశం నిర్వహణ

### -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్




అల్లిపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

వికేంద్రీకరణతోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి మూడు రాజధానులకు మద్దతుగా మన విశాఖ మన రాజధాని అనే నినాదంతో వివిధ వర్గాల నాయకులతో సంఘీభావ సమావేశం నిర్వహించారు. గురువారం బెహరా భాస్కరరావు జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ ఆధ్వర్యంలో 91వ 92వ వార్డులకు సంబంధించిన ముఖ్య నాయకులతో కుల పెద్దలతో కుమారి కళ్యాణమండపం గోపాలపట్నం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విశాఖ మన రాజధాని సమావేశంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని రాజధాని ప్రాముఖ్యత మన విశాఖ రాజధాని కావడం వలన మన రైతులకు మన ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరంగా తెలియజేయడం జరిగింది. ఈ మహాగర్జన కార్యక్రమంలో విశాఖ వాసులు పెద్దఎత్తున పాల్గొని తమ సంఘీభావం తెలియజేసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఉద్ఘాటించి ఘంటాపథంగా తెలియజేయడం జరిగింది. విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించాలని మద్దతుగా అక్టోబర్ 15న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎల్ఐసీ బిల్డింగ్ దగ్గర నుంచి చేపట్టనున్న విశాఖ గర్జన భారీ ర్యాలీకి భారీ ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ కంపర సత్తిబాబు కంపర కోటేశ్వరరావు, నీలాపు శ్రీనివాస్ రెడ్డి, చుక్కక పైడిరాజురెడ్డి, దవల మోమన్, వి.గోవిందు, గొంతెన నాగరాజు, గొంతెన శ్రీనివాసరావు, బురెడ్డి గోపి, బండారు శ్రీనివాసరావు, దేరెడ్ల సత్యనారాయణరెడ్డి, బల్ల రమణ, మనోహర్, సురేష్, అబిరామ్, సాలాపు రమణ, ప్రకాష్, కడిమి రామకృష్ణ మార్కొండేయ రాజశేఖర్, హరి కోనేటి శ్రీను, కరణం కన్నారావు, అక్కిరెడ్డి నాగరాజు, రమణ, కంపర రామకృష్ణ, హరి, షేక్ వల్లి, వీర్రాజు, ఓ అప్పలరాజు, బి.వెంకట్రావు, బి.ప్రేమ్ కుమార్, టిఎల్ఎఫ్ఆర్ పి.సూర్య కుమారి, రాజేశ్వరి, ఉష, కంపర రాజ్యలక్ష్మి, ఆర్పీలు వార్డు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

పియంపాలెం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

జోన్ 3 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 11కెవి మధురవాడ ఫీడర్, 11కెవి నగరంపాలెం ఫీడర్ నిర్వహణ పనులు నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మధురవాడ మెయిన్‌రోడ్డు, ఎంఎస్ఆర్ లేవుట్, నగరంపాలెం, చంద్రంపాలెం, గణేష్ నగర్, సాయిప్రియ లేఅవుట్, భాస్కర్‌నగర్, సంపత్‌నగర్, ఉజ్వల హాస్పిటల్ ఏరియా, వాంబే కాలనీ, స్వతంత్రనగర్, బొట్టవానిపాలెం, పోర్టు కాలనీ, శ్రీనివాసనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని వినియోగదారులు సహకరించవలసిందిగా మధురవాడ ఆపరేషన్ ఏఇఇ ఎస్.వి.ఎస్ రామమూర్తి కోరారు.

# 'ఆయన గురి తప్పదు..!!'

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఒక నిజాయితీ అధికారిగానే కాదు ఒక అత్యుత్తమైన విలువలున్న అధికారని పోలీస్ శాఖలోని అధికారులు చాలామంది చెబుతారు. ఆయన ఏ కార్యక్రమం చేసినా ప్రత్యేకంగానే ఉంటుందని పేరుంది. చిరువోలు శ్రీకాంత్ బాల్యం, చదువు అంతా విశాఖలోనే సాగింది. జ్ఞానాపురంలోని సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు, ఏవీఎన్ కళాశాలలో ఇంటర్ చదవడంతో ఇక్కడి పరిస్థితులపై అవగాహనా ఉండనే ఉంటుంది. 2002లో ఐపీఎస్‌కు ఎంపికైన తర్వాత గోదావరి ఖని ఏఎస్పీగా, నర్సీపట్నం ఓఎస్డీగా, శ్రీకాకుళం, కర్నూలు, ప్రకాశం జిల్లాల ఎస్పీగా, హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీగా, ఏసీబీ జేడీగా, విశాఖ డీఐజీగా, ఎస్ఐబిలో ఐజిగా విధులు నిర్వర్తించి ఈ ఏడాది ఏప్రిల్ 3న విశాఖ నగర పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకొన్నారు. గొప్ప కౌశల్యం ఓర్పు, నేర్పు కలిగిన శ్రీకాంత్ ఎంతటి సమస్యనైనా సూక్ష్మంగా పరిశీలించి వెనువెంటనే పరిష్కరించగలరు.. విశాఖ సీపీగా వచ్చినప్పుడు విపరీతమైన ట్రాఫిక్ సమస్య, రోడ్డు ప్రమాదాలు.. రౌడీ షీటర్ల హవా.. విచ్చలవిడిగా డ్రగ్స్ రవాణా, విక్రయాలు, సైబర్ నేరాలు, మహిళలపై అఘాయిత్యాలు తదితర సమస్యలు స్వాగతం పలికాయి. ఎంతో నేర్పు కలిగిన డైనమిక్ ఆఫీసర్ సీపీ శ్రీకాంత్ ఆ సమస్యలన్నింటిని అనతికాలంలోనే ఒక్కొక్కటిగా పరిష్కరించగలిగారు. ముఖ్యంగా ట్రాఫిక్, డ్రగ్స్, సైబర్ క్రైమ్, ఉమెన్ సేఫ్టీలపై స్పెషల్ ఫోకస్ పెట్టి అనుకొన్నది సాధించగలిగారు. ప్రజల కోసమే పోలీసులని తెలిసిన ఆయన స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడంలోనే సీపీ శ్రీకాంత్ సమజ హితం స్పష్టమౌతుంది. విశాఖ సీపీగా వచ్చిన ఆరు నెలలకే ఆయన రూపొందించిన ప్రణాళికలు, అమలుపరిచిన తీరును తెలుసుకొందాం.



### 'ఫైనులకు బ్రేకు... అవగాహనతో మార్పుకు ప్రయత్నం..'

విశాఖ నగరంలో ఒకప్పుడు ట్రాఫిక్ విభాగం అస్తవ్యస్తంగా ఉండేది. ట్రాఫిక్ పోలీసులు ఫైనుల పేరిట వాహనదారుల నడ్డి విరిచే వాళ్ళు. ట్రాఫిక్ నియంత్రణ గాలికి వదిలి సెల్‌ఫోన్లు చేతబట్టి వాహన చోదకులకు ఫోటోలు తీస్తూ అనవసరంగా ఫైనులు విధించే వారు.. అలాంటి సమయంలో సీపీగా వచ్చిన శ్రీకాంత్ విచ్చలవిడి ఫైనులకు బ్రేక్ వేసి అవగాహనతో వాహనచోదకులు మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలకు యువకులు కారకులుగా గుర్తించి సుమారు 1500 మందికి వారి తల్లిదండ్రుల సమక్షంలో వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. విత్ అవుట్ హెల్మెట్, జిగిజాగ్, స్పీడ్ డ్రైవింగ్‌లకు పాల్పడే వారికి కూడా 15 రోజులకొకసారి కౌన్సెలింగ్ నిర్వహించి మార్పుకు ప్రయత్నిస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవర్లపై మాత్రం ఉక్కుపాదం మోపి జైలు శిక్షలు పడేలా చర్యలు చేపడుతున్నారు.

### 'బ్లాక్ స్పాట్స్ గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలు...'




నగరంలోని రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టిసారించారు. సామాజిక సమస్యగా మారిన ట్రాఫిక్‌తో పాటు రద్దీ రోడ్లు, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించారు. స్వయంగా ఆయనే ట్రాఫిక్ జంక్షన్లకు వెళ్లి అధ్యయనం చేశారు. నగర పరిధిలో ఒక నెలలో మూడు అంతకంటే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న 80 ప్రాంతాలు (బ్లాక్‌స్పాట్) గుర్తించారు. ప్రమాదాల నివారణకు అనేక చర్యలను అమలుచేశారు. తద్వారా బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు తగ్గాయి. కొన్ని చోట్ల ప్రమాదాలు జరిగినా సరే ప్రాణనష్టాన్ని నివారించగలిగారు. బీఆర్టీఎస్ రోడ్డు ప్రమాదాలపై దృష్టి పెట్టి పీక్ సమయాల్లో బ్యాలెన్సింగ్ ద్వారా భారీ వాహనాల రాకపోకలను నియంత్రించి ఫలితాలు సాధించారు. అంతేకాకుండా ట్రాఫిక్ సంబందించిన మౌలిక వసతుల ఏర్పాటు, వాహనదారుల పట్ల పోలీసుల ప్రవర్తించాల్సిన తీరును సిబ్బందికి తెలియజేస్తున్నారు.

### 'తగ్గిన రోడ్డు ప్రమాద మరణాలు..'

పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించడం వలన మరణాల సంఖ్య తగ్గింది. ఈ ఏడాది ఆగస్టు నెలలో 35 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించగా సెప్టెంబర్ నెలలో ఆ సంఖ్య 19కి తగ్గింది... పూర్తిస్థాయిలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి సిగ్నల్ సింకనైజేషన్, ఫ్రీ లెఫ్ట్, సర్వీస్ రోడ్ల ఆక్రమణ తదితర అంశాలపై అధ్యయనం చేస్తున్నారు.

### 'సింథటిక్ డ్రగ్స్‌పై ప్రత్యేక దృష్టి'

విశాఖ వ్యాప్తంగా డ్రగ్స్, గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా విచ్చలవిడిగా పెరిగిపోతుంది. యువతను టార్గెట్‌గా చేసుకుని కొందరు వ్యక్తులు ఈ మత్తు దందాలు సాగిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్న నేపథ్యం. ఆ విష సంస్కృతి విశాఖకు వ్యాపించి గంజాయి, డ్రగ్స్ దందా సాగడంతో సీపీ శ్రీకాంత్ డ్రగ్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టారు. గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్, గంజాయి దందా కొనసాగుతున్నట్టు గుర్తించారు. నిందితులు క్రిప్టో కరెన్సీ, యూపీఐ పేమెంట్స్, హవాలా పద్ధతుల ద్వారా నగదు బదిలీ జరిపి డ్రగ్స్ కొనుగోలు చేసినట్టు దర్యాప్తులో తేల్చి డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపారు. యాంటీ నార్కోటిక్ సెల్‌ను ఏర్పాటు చేసి




నిందితులను అరెస్ట్ చేశారు. అంతేకాకుండా సింథటిక్ డ్రగ్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి నిఘా వ్యవస్థ ద్వారా పలు కేసులూ నిందితులను అరెస్ట్ చేశారు. ఇప్పటివరకు డ్రగ్స్ కేసుల్లో 5 వేల కేజీల గంజాయి, 130 ఎల్ఎస్డి బాల్స్, ఇంజెక్షన్లు, మాత్రలు స్వాధీనం చేసుకొన్నారు.

### 'మత్తులో చిత్తవుతున్న యువతకు కౌన్సెలింగ్..'

యువతను టార్గెట్ చేసుకొని మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారిపై దృష్టి సారించి కొరడా ఝులిపించారు. మత్తుకు అలవాటు పడిన యువత భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని వారికి మాత్రం స్వర్ణభారతి స్టేడియంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. డ్రగ్ పెడ్లర్స్‌గా మారుతున్న యువతపై మాత్రం కేసులను నమోదు చేసి జైలుకు పంపుతున్నారు.

### 'సైబర్ మోసాలపై ఉక్కుపాదం... నియంత్రణకు అవగాహనా కార్యక్రమాలు'




సైబర్ కేటుగాళ్ల కళ్లు విశాఖ సిటీపై పడడంతో ఓటీపీ నేరాలు, ఫోర్జరీలు, ఆర్థిక మోసాలు బాగా పెరిగిపోయాయి. అమాయకులను, అత్యాశాపరులను టార్గెట్ చేసుకొని సైబర్ కేటుగాళ్లు సరికొత్త మోసాలకు తెరలేపుతున్నారు. మొబైల్ ఫోన్లకు సైబర్ నేరగాళ్లు వివిధ రకాల లింకులతో కూడిన ఎస్ఎంఎస్‌లు, ఈ - మెయిళ్లు పంపి, లింకులను క్లిక్ చేయాలని, ఆ తర్వాత వచ్చే ఓటీపీ వివరాలను తమకు చెప్పాలని నమ్మించి ఆ తర్వాత బ్యాంక్ ఖాతాలలో నగదును లూటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ప్రత్యేక దృష్టి సారించి సైబర్ నేరస్తుల భరతం పట్టారు. ఒక్కరుణ యాప్‌తో రూ. 100 కోట్ల వ్యాపారం చేసిన సైబర్ కేటుగాళ్ల బండారాన్ని పోలీసులు వెలుగులోకి తీసుకొచ్చారు. ఈ వ్యవహారంలో చైనీయులు కోట్ల రూపాయలను క్రిప్టో కరెన్సీ రూపంలో మార్చుకొన్నట్టు దర్యాప్తులో నిగ్గుతేల్చి సహకరించిన నిందితులను అరెస్ట్ చేశారు. అలాగే నగరంలోని ఓ బ్యాంక్ ఖాతాలో రూ. 28 లక్షలు కాజేసిన నేరస్తులను గుర్తించి అరెస్ట్ చేశారు. లక్కీడ్రాలో కారు గెలిచారంటూ ఓ మహిళను నమ్మించి మోసగించిన సైబర్ నేరస్తుడ్ని చాకచక్యంగా అరెస్ట్ చేశారు.



### 'సైబర్ నేరాల నియత్రణకు అవగాహన కార్యక్రమాలు..'

టెక్నాలజీలో లొసుగుల గురించి కనీస అవగాహన, జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు, సూచిస్తున్నారు. ఎంత జాగ్రత్తగా ఉండే వారిపైనైనా సైబర్ నేరగాళ్లు వల విసురుతారని, తక్కువ ధరకు ఎలక్ట్రానిక్స్, బైక్‌లు, కార్లు, ఫర్నిచర్, ఇతర సామగ్రి అందుబాటులో ఉందంటూ ఓఎల్ఎక్స్ వంటి వెబ్‌సైట్‌లలో పెట్టి రెచ్చగొడతారని విమర్శిస్తున్నారు. మొబైల్‌కి వచ్చే మెసేజ్‌లు, మెయిల్స్, లింకుల విషయంలో సునిశితంగా పరిశీలించిన తర్వాత స్పందించడం అలవాటుగా మార్చుకోవాలని సూచిస్తున్నారు. అలాగే రుణ యాప్‌ల బారిన పడకుండా విశాఖ ప్రజలకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. యాప్‌ల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రుణ యాప్‌లపై అవగాహన పెంచుకుని, వేధింపులకు గురికాకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని చెబుతున్నారు.

### 'మహిళల భద్రతపై దృష్టి... సుమారు 2 లక్షల దిశా యాప్ ఇన్స్టలేషన్స్...'

మహిళల భద్రతకై పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ప్రత్యేక దృష్టి సారించారు. దిశా పోలీస్ స్టేషన్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం అందిస్తున్నారు. ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ నిఘా వేసి నేరస్తుల పనిపడుతున్నారు. బాలికలు, మహిళల రక్షణకు పోలీస్ వ్యవస్థ అండగా ఉందని అవగాహన కార్యక్రమాల ద్వారా పోలీసులు వివరిస్తున్నారు. అలాగే పాఠశాలలు, కళాశాలు, విశ్వవిద్యాలయాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసే దిశా యాప్ ప్రాముఖ్యత వివరిస్తూ ఇన్స్టలేషన్స్ చేయిస్తున్నారు. ఇప్పటివరకు సీపీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల్లో సుమారుగా రెండు లక్షల మంది దిశా యాప్ డౌన్లోడ్ చేసుకొన్నారు. అదేవిధంగా సోషల్ మీడియాలో గుర్తు తెలియని వారితో చాటింగ్ చేయవద్దని, ఇతరులు పెట్టే మెసేజ్‌లకు స్పందించవద్దని మహిళలకు సూచిస్తున్నారు. ఆన్‌లైన్ వేధింపులు, బ్లాక్ మెయిల్ చేయడం వంటి ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించి, అడ్డుకట్టవేసే దిశగా చర్యలు చేపట్టారు. విజువల్ పోలీసింగ్ ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయడంతో పాటుగా మహిళపై నేరాలు కూడా తగ్గించగలిగారు.

### 'నగర బహిష్కరణ, పీడీ యాక్ట్ ద్వారా రౌడీషీటర్ల ఆగడాలకు చెక్'




విశాఖ నగరంలో రౌడీషీటర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలో విశాఖలో జరిగిన హత్యలను కూడా వెనువెంటనే స్పెషల్ పార్టీల ద్వారా చేదించి నేరస్తులను అరెస్ట్ చేశారు. నగరంలో జరిగిన హత్యలన్నీ క్షణికావేశం వలెనే జరిగినట్టు గుర్తించి ప్రజలకు మీడియా ద్వారా అర్థం అయ్యేటట్టు వివరించారు. జరిగి హత్యల్లో మూడు సైకో హత్యలు, క్షణికావేశంలో జరిగినవి మూడు, వ్యక్తిగత కక్షల వలన రెండు, మద్యం మత్తులో మూడు జరిగినట్టు నిర్ధారించి నేరస్తులను గంటల వ్యవధిలలోనే పట్టుకొన్నారు. అనంతరం రౌడీ కార్యకలాపాలపై దృష్టి సారించి పీడీ యాక్ట్ ద్వారా కొందరిని నగర బహిష్కరణ ద్వారా ఇద్దరిపై చర్యలు చేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా అసాంఘిక శక్తులపై దృష్టి బహిరంగ మద్యం, జూద క్రీడలకు పాల్పడుతున్న వారిపై కొరడా ఝులిపించారు.

# పరిపాలన రాజధానికి విశాఖ అనువైన ప్రదేశం

## విశాఖ గర్జనకు సంఘీభావం తెలిపిన క్రైస్తవ సంఘాలు



విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

అ ది కా రం వికేంద్రీకరణలో భాగంగా పరిపాలన రాజధానిగా విశాఖ కావాలంటూ ఈ నెల 15వ తేదీన చేపట్టిన 'విశాఖ గర్జన'కు క్రైస్తవ సంఘాలు సంఘీభావం తెలియజేశాయి. క్రిస్టియన్ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసీ) ఆధ్వర్యంలో ఏపీలో మూడు రాజధానులు ఏర్పాటుకు సంఘీభావంగా విశాఖలోని క్రైస్తవ సంఘాలు ఆధ్వర్యంలో శనివారం సీతమ్మధారలోని ఎన్సీకే క్రైస్ట్ చర్చ్ ఆవరణంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షతన వహించిన క్రిస్టియన్ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసీ) అధ్యక్షులు అనిల్ పాల్ మాట్లాడుతూ, పరిపాలన రాజధానికి విశాఖ అనుకూలమైన ప్రదేశమని, ఏపీలో ఏ నగరానికి లేని అన్ని సౌకర్యాలు విశాఖకు వున్నాయని వివరించారు. దేశంలోని పది ప్రధాన నగరాల్లో విశాఖ ఒకటని, అటువంటి విశాఖను రాజధానిగా ప్రకటించాల్సిన అవసరముందని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ డెవపల్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ, శివరామకృష్ణ కమిటీ చేసిన సూచనల మేరకు వికేంద్రీకరణలో భాగంగా విశాఖపట్నంను రాజధానిగా ప్రకటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందన్నారు. మాజీ కార్పొరేటర్ కొల్లాబత్తుల వెంగళరావు మాట్లాడుతూ, సిటీ ఆఫ్ డెస్టినీగా పేరొందిన విశాఖను రాజధానిగా చేస్తేనే ఏపీకి మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రైస్తవ సంఘాల నాయకులు, మతపెద్దలు రెవరెండ్ కొర్నిలియస్, రెవరెండ్ ఐజాక్ వీకే జేమ్స్, పి.సంజీవయ్య, డేవిడ్, గోన్స్ మోజెస్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యుటేషన్లు వేగవంతం చేయాలి

## అక్టోబర్ 15 నాటికి రీ-సర్వే పూర్తి కావాలి : సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీ ఇంతియాజ్



విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

మ్యుటేషన్లు వేగవంతం చేయాలని సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీ ఇంతియాజ్ ఆదేశించారు. పట్టాలు, మ్యుటేషన్లు తదితర వాటిపై గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న ఆర్జీలపై పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కుకు సంబంధించిన భూ-రీ సర్వే అక్టోబర్ 15 నాటికి పూర్తిచేయాలన్నారు. మ్యుటేసన్లు, పట్టాలకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా పలు అంశాలపై ఆయన చర్చించారు. జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, డిఆర్ఓ శ్రీనివాస్ మూర్తి, ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్ సాహెబ్, భాస్కర్‌రెడ్డి, భూసర్వే అండ్ లాండ్ రికార్డులు శాఖ సహాయ సంచాలకులు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముువ్వల అప్పలనాయుడు మృతి పార్టీకి తీరని లోటు

## మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద సత్యనారాయణ



అనకాపల్లి, ప్రభాతవార్త

ముువ్వల అప్పల నాయుడు మృతి పార్టీకి తీరని లోటు వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది. పార్థిన దేమానికి పార్టీ జెండా కప్పి పాడెమోసిన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్య నారాయణ, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి ముువ్వల అప్పలనాయుడు మృతి పార్టీకి ఆ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్ అన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోషా కల్పించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు పార్థివదేహానికి టీడీపీ జెండాను కప్పారు. అనంతరం వారి కుటుంబాన్నిఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీ అవిర్భావం నుంచి జెండాను మోసారని అన్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు గా యాదవ్ కులానికి ఎనలేని సేవలందించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు మురళి, కొణతాల శ్రీనివాసరావు, పచ్చికూర రాము, నంబారు శ్రీనివాసరావు, ఉగ్గిన రమణమూర్తి మాజీ ఎంపీపీ పంచదార్ల లక్ష్మి సూరిబాబు, మరపురెడ్డి సత్యనారాయణ,బోడి వెంకటరావు, సింహాచలం యాదవ్, కొత్తపల్లి జయరాజ్, మోసా నూకరాజు కరణం పవన్‌కుమార్ కార్యకర్తలు యాదవ సంఘం నాయకులు భరణికాన బాబురావు, సభ్యులు, పెద్ద ఎత్తున గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు పత్రాలను అందజేసిన బిజెపి నాయకులు



పాడేరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ యువమోర్చ అల్లూరి జిల్లా అధ్యక్షులు లకే బాష్కర్,గిరిజన మోర్చరాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుములు గోపాలప్రాతుడు,బిజెపి అరకు జిల్లా ప్రధానకార్యదర్శి సల్లా రామకృష్ణ,అనంతయ్య ఆధ్వర్యంలో గురువారం పాడేరు,హుకుంపేట మండలాల్లో ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు పత్రాలను గ్రాడ్యుయేట్లకు అందజేసారు. ఇందులో భాగంగా హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ కొట్టగుళ్ళి సింహాచలం నాయుడుకు కందుమామిడి,మోదాపుట్టు స్కూల్ హెచ్ఎంకు,వండాడపల్లి సచివాలయం,మినుములూరు సచివాలయ సిబ్బందికి ఓటరు నమోదు పత్రాలను అందజేసి ఓటరుగా నమోదు కావాలని తమ అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకోవాలని బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పిలుపు నిచ్చారు.

# మాతృభాషా వాలంటీర్ల సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తాం

## స్పృహ తప్పి పడిపోయిన వాలంటీర్‌ను పరామర్శించిన చైర్‌పర్సన్ సుభద్ర



పాడేరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త

మాతృభాషా వాలంటీర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అందులో భాగంగా పెండింగ్‌లో ఉన్న జీతాలను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించగలిగామని విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర వెల్లడించారు.పాడేరు ఐటిడిఎ ఎదుట 72 గంటల పాటు నిరాహారదీక్ష చేస్తున్న మాతృభాషా వాలంటీర్ల దీక్ష శిబిరాన్ని గురువారం చైర్‌పర్సన్ సందర్శించారు.అలాగే స్పృహతప్పి పడిపోయినా వాలంటీర్‌ను పరామర్శించి ఆమె యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూమాతృభాషా వాలంటీర్ల సమస్యలు పరిష్కారానికి తాను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి,ఎంపి గొడ్డేటి మాధవి ఇతర ప్రజా ప్రతినిధులంతా కృషి చేస్తున్నామని చైర్‌పర్సన్ సుభద్ర తెలిపారు.రెండు రోజుల్లో భాషా వాలంటీర్లకు జీతాలు మీ చేతికి వస్తాయని ఆమె వెల్లడించారు.గిరిజనులకు మాతృభాషా బోధిస్తే ఉపయోగమున్న ఉద్దేశ్యంతో తాత్కాలిక ప్రాతిపదికన నియమితులైన భాషా వాలంటీర్లను గత ప్రభుత్వం తప్పిదం వలనేకారణం ఈ సమస్య ఉత్పన్నం అయ్యిందని జిల్లా చైర్‌పర్సన్ సుభద్ర ఆరోపించారు. ఇలాంటి సాధ్యాసాధ్యాలను బట్టి పునర్నియామకానికి ప్రభుత్వం చర్యలు తీసుకునేలా ఒత్తిడి తీసుకువస్తామని చైర్‌పర్సన్ సుభద్ర హామీ ఇచ్చారు.సమస్యలు పరిష్కారం కోసం భాషా వాలంటీర్ల చేస్తున్న ఉద్యమాన్ని నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తున్నామని చైర్‌పర్సన్ సుభద్ర తెలియజేశారు.

# విశాఖ గర్జనకు ప్రజలంతా తరలిరావాలి : దాడి సత్యనారాయణ

గాజువాక, అక్టోబర్13, ప్రభాతవార్త.

విశాఖ గర్జనకు ప్రజలంతా తరలిరావాలని మూడు రాజధానులకు మద్దతుగా అలాగే విశాఖపట్నం క్యాపిటల్ రాజధానికి చేయాలని ఈనెల 15వ తేదీన జేఏసీ ఆధ్వర్యంలో జరగబోవు విశాఖ గర్జనకు ప్రజలంతా తరలిరావాలని మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం శ్రీహరిపురం సమీపంలో గల వైష్ణవి ఫంక్షన్‌హాల్‌లో జేఏసీ సూచనల మేరకు నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్రైస్తవ మత పెద్దలు, ముస్లిం మత పెద్దలు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, పలు వర్గాలవారు పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులతో పాటు విశాఖ పౌరులంతా గర్జనలో పాల్గొని విశాఖపట్నం క్యాపిటల్ రాజధానికి కట్టుబడి ఉన్నామనే సంకేతాన్ని దృఢంగా వినిపించాలన్నారు. కార్యక్రమంలో 58వ వార్డు వైసీపీ అధ్యక్షులు గులివిందల కృష్ణ, వైసీపీ నగర ప్రధానకార్యదర్శి శరగడం వజ్రీరావు, సంఘ సేవకులు పెదిరెడ్ల నానాజీ, ఐటీ వింగ్ నాయకులు కొల్లి సూరిరెడ్డి, నాయకులు మాగి సూర్యనారాయణ, సుందర్‌రావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీ జీవీఎల్ పై మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అనుచిత వ్యాఖ్యలు తగవు :కెసిఆర్

గాజువాక, అక్టోబర్13, ప్రభాతవార్త.

బీజేపి రాజ్యసభ ఎంపీ, దక్షిణాది రాష్ట్రాల విప్ జీవీఎల్ నరసింహారావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు అన్నారు. గాజువాక బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వైసీపీ ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ కోసం ఒక్క రోజు అయినా పార్లమెంటులో గాని, అసెంబ్లీలో గాని మాట్లాడారా అని, మీ వైసీపీ ఎంపీలు రాష్ట్రంలో పులి లాగా గర్జించి, ఢిల్లీలో పిల్లులు లాగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

# 92వ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

## -ఆరోగ్య కార్యక్రమం కింద 281 మందికిపైగా కంటి పరీక్షలు జరిగాయి



అచ్యుతాపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 300మంది హాజరు కాగా 281మందికి కంటి చూపు పరీక్షించారు. ఇందులో 10మంది చిన్నారులు కూడా వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. సాధారణ చికిత్సలతో పాటుగా 195కి ఉచిత అద్దాలను అందించి మిగతా 54మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 26 మందికి కేటరాక్ట్ సర్జరీ నలుగురుకి ఇతర కంటి శస్త్ర చికిత్సలు చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. మిగిలిన వారికి 93వ శిబిరానికి టోకెన్లు ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం శంకర్ ఫౌండేషన్ విశాఖ వారితో కలిసి నిర్వహించబడింది. ఈ కార్యరకమంలో వచ్చిన వారికి మజ్జిక, పలహారాలు, భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్ట్నర్ దొరస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా బ్రాండిక్స్ ఉచిత కంటి వైద ్య శిబిరాల ద్వారా స్దానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు లక్ష్యం ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ ఇతర సబ్బంది, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లు శుభ్రం చేసిన జీవీఎంసీ సిబ్బంది




అగనంపూడి ప్రభాతవార్త

జీవీఎంసీ జోన్ 5 జోనల్ కమిషనర్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆదేశం ప్రకారం గాజువాక, అగనంపూడి, లంకెలపాలెం ఇటీవలే వచ్చిన వర్షాల కారణంగా వర్షానికి ఎన్‌హెచ్ 16మెయిన్ రోడ్డు కొట్టుకొంచ్చిన రాళ్ళు, ఇసుక రోడ్డు మీదికి వచ్చిన కారణంగా 79, 85 వార్డులో సానిటేషన ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీ సచివాలయంలో మీ పరిధిలో పీహెచ్ వర్కర్స్‌ను మెయిన్ రోడ్డు అండ్ సెంటర్ డివైడర్ ఇసుక మట్టి ఇతర వ్యర్థ పదార్థాలు తొలగించి నీట్ అండ్ క్లీన్ రోడ్స్ పరిశుభ్రంగా ఉంచుకొనుట మన అందరి బాద్యత గురువారం మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్ మెయిన్‌రోడ్డు స్లీపింగ్ మట్టి, ఇతర వ్యర్థప్రదార్థములు తీయించి శుభ్రం చేయడం జరిగింది.

# మూడు రాజధానుల మద్దతు



అనకాపల్లి, ప్రభాతవార్త

మూడు రాజధానికి మద్దతుగా ఉండాలని కసింకోట మండల పరిషత్ అధ్యక్షురాలు కలగా లక్ష్మి గున్నయ్యనాయుడు అన్నారు. గురువారం జరిగిన సమావేశంలో కార్యకర్తలు ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి రాజధాని చేయడానికి కృషి చేస్తుంటే తెలుగుదేశం పార్టీ అడ్డుకోవడం సిగ్గుచేటని ఆమె అన్నారు. జనసేన పార్టీ అధ ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం విశాఖ రాజధాని ఒప్పుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఎన్నో దశాబ్దాలుగా ఉత్తరాంధ్ర వెనుకబడి ఉందని జగన్‌మోహన్‌రెడ్డి కృషితో విశాఖ రాజధాని చేస్తున్నారని వైసీపీ నాయకులు మలసాల కిషోర్, గొర్ల శ్రీనివాసరావు, సోమేశ్వరరావు, సోమేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

# భాషా వాలంటీర్ల దీక్షా శిబిరాన్ని సందర్శించిన గిడ్డి ఈశ్వరి

పాడేరు,అక్టోబర్ 13,ప్రబాతవార్త:

పాడేరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట 72 గంటలు నిరాహారదీక్ష చేస్తున్న భాషావాలంటీర్ల శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం భాషావాలంటీర్లను పునర్నించాలని,బకాయి పడిన వేతనాలు వెంటనే చెల్లించాలని గిడ్డి ఈశ్వరి డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శికుమార్,పూర్ణచంద్రరావు,కె,కళ్యాణం,గబ్బాడ సింహాచలం, నాయుడు,కె.కొండబాబు,బి.జగదీష్,వి.గణపతి తదితరులు పాల్గొన్నారు.

**భాషావాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలి గిరిజన సంఘం:**

భాషా వాలంటీర్ల దీక్షా శిబిరాన్ని గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయ్యపడాల్ గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా భాషావాలంటీర్లను రెన్యూవల్‌చేయాలని ,బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని,కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని చిన్నయ్యపడాల్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మాతృభాషా విద్యావాలంటీర్ల జిల్లా అధ్యక్షులు శరభనాయుడు, చిన్ని,కుమారి,శ్రీను,11 మండలాల మాతృభాషా వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆసుపత్రులు, ఐవిఎఫ్ సెంటర్లు తనిఖీ

పిఎంపాలెం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

జిల్లా వైద్యశాఖాదికారి డా॥ కె.విజయలక్ష్మి అధ్యక్షతన వారి బృందము ఏఆర్‌టి లెవల్1, లెవల్2 ఆసుపత్రులు తనిఖీ చేశారు. లెవల్1 ఏఆర్‌టి నిఖితా ఆసుపత్రి, ఏఆర్‌టి లెవల్2 ఐవిఎఫ్ సెంటర్లను, క్వీన్స్ ఎన్ఆర్ఐ తనిఖీ చేసి తగు సూచనలు ఇచ్చారు. డా॥ విజయలక్ష్మి ఈ పై ఆసుపత్రులను, ఐవిఎఫ్ సెంటర్లకు ఆమోదయోగమో కాదో, అన్ని వసతులు గలవో లేదోనని, థియేటర్, స్కానింగ్ సెంటర్, ల్యాబ్, మైక్రోస్కోప్స్, ఐవిఎఫ్ సెంటర్లకు కావలిసిన పరికరాలు గురించి తగు సూచనలు ఇచ్చి, పేదవారికి కూడా ఈ అవకాశం కల్పించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో డా॥ బి.ఉమావతి, డబ్ల్యూహెచ్ఓ బి.నాగేశ్వరరావు, డిఇఎంఓ కె.శివాజి, మోనటరింగ్ కన్సలెంట్‌ంట్, ఎంపిహెచ్ఇఓ నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల్లో మెనూ పక్కాగా అమలు చేయండి

## రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి



పాడేరు, అక్టోబర్ 13,ప్రభాతవార్త

పాడేరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త:గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల్లో మెనూ పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ సిహెచ్ విజయప్రతాప్‌రెడ్డి ఆదేశించారు.జిల్లా పర్యటనలో భాగంగా గురువారం సాయ ంత్రం నెంబర్‌వన్ హాస్టల్,శ్రీకృష్ణాపురం బాలికల ఆశ్రమ పాఠశాలను చైర్మన్ సందర్శించారు.నెంబరన్‌వన్ స్కూల్ విద్యార్థుల భోజనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా మెనూ అమలు చేయకపోతే ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేసారు.9490551117 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు బలవర్ధమైన పోషకాహారం అందించటం జరుగుతందన్నారు.హాస్టల్స్‌కు పోర్టిఫైడ్ బియ్యం సరఫరాచేస్తామన్నారు.19 జిల్లాల్లో పర్యటించడం జరిగిందన్నారు.అల్లూరి జిల్లా లో ఇరవై ఆరు విజిట్స్ చేసామన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఐ,కొండలరావు,ఎటిడబ్ల్యూఓ ఎల్.రజని,మండల విద్యాశాఖ అధికారిణి సిహెచ్ సరస్వతీదేవి,పౌరసరఫరాల శాఖ అదికారులు శివప్రసాద్,శ్రీహరి,జిసిసి డివిజన్ మేనేజర్ కె,పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గాజువాకలో మూడు రాజధానులకు మద్దతుగా ర్యాలీ అనంతరం మానవహారం



గాజువాక, అక్టోబర్13, ప్రభాతవార్త

బీసీ రోడ్డు టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద నుండి కాకతీయ జంక్షన్ వద్ద వరుకు మూడు రాజధానులుకు మద్దతుగా విశాఖ వికేంద్రీకరణకు మద్దతుగా ర్యాలీగా వెళ్లి కాకతీయ జంక్షన్లో మానవహారం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, వసీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడుతూ విశాకపట్నం క్యాపిటల్ రాజధాని రావడం వలన ఉత్తరాంధ్ర అభివీద్ది చెందుతుందని ఉత్తరాంధ్రలో నిరుద్యోగులకు యువతీ మువకులకు ఉద్యోగఅవకాశాలు వస్తాయని విశాఖ ప్రజలు క్యాపిటల్ రాజధాని కాకుండా వచ్చిందని ఆనందంతో ఉంటే క్యాపిటల్ రాజధాని కాకుండా అడ్డుకోవడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు దుర్మార్గంగా ఉత్తరాంధ్ర పై క్యాపిటల్ రాజధాని అడ్డుకోవడానికి దండయాత్ర చేయడం అనేది దుర్మార్గపు చర్య అని విశాఖ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా మంత్రులుగా విశాఖ తెలుగుదేశం పార్టీ ప్రజల అవకాశం కల్పించారు. వికేంద్రీకరణ రావడం వల్ల విశాఖలో ఎయిర్‌పోర్టు గాని, రైల్వే స్టేషన్ గాని, విద్యా సంస్థల్లో గాని, బీచ్ కూడా అన్ని సౌకర్యాలున్న విశాఖ క్యాపిటల్ రాజధాని రావడం సంతోషకరమ విషయమని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడు రాజధానుల వల్ల 23జిల్లాల అభివృద్ధి కొరకు అలాగే ఉత్తరాంధ్ర కూడా అభివృద్ధి చెందుతుందని ఒక మంచి ఆలోచనతో ఈ యొక్క వికేంద్రీకరణ చేయడం సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. కార్యక్రమంలోసభాధ్యక్షులు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, మంత్రి రాజశేఖర్, మార్టుపూడి పరదేశి, ఇతర కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వార్డు ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1766 కిలోల రేషన్ బియ్యం పట్టివేత



ఆరిలోవ, అక్టోబర్ 13, ప్రభాతవార్త

పేద ప్రజలకు చెరవల్సిన రేషన్ బియ్యన్ని అడ్డదారిలో తరలించేందుకు ప్రయత్నించి చివరికి అధికారులు చిక్కిన వైనం ఆరిలోవలో చోటుచేసుకుంది. సివిల్ సప్లై ఆర్.ఐ రమేష్ తెలిపిన వివరాలు ప్రకారం ఆరిలోవ అంబేద్కర్‌నగర్‌లో గురువారం రాత్రి 10 గంటల సమయంలో ఓ ఇంట్లో 1766 కిలోల రేషన్ బియ్యం స్టోర్ చేసి తరలించేందుకు సిద్ధం చేయగా ... సమాచారం అందుకున్న సివిల్ సప్లై అధికారులు ఘటన స్థలానికి చేరుకొని చినగదిలి రూరల్ తహశీల్దార్ కిరణ్‌పాల్ సమక్షంలో ఆ ఇంటి తలుపుకు ఉన్న తాళం పగలగొట్టి స్టోర్ చేసిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇంటి ఓనర్ నుండి వివరాలు అడిగి సేకరించారు. అయితే ఇంత పెద్ద ఎత్తున రేషన్ బియ్యాన్ని ఎవరూ స్టోర్ చేసారన్నది తెలియల్సి వుంది. ఎంఆర్‌ఓతో పాటు సివిల్ సప్లై ఆర్.ఐ. రమణ, ప్రవీణ్, మల్లేశ్వరరావు, విఆర్‌ఓ సత్యం దొర పాల్గొన్నారు.

# రైతులను చుట్టుముట్టిన వాలంటీర్‌లు

## - ఈకేవైసిని పర్యవేక్షిస్తున్న మండల స్థాయి అధికారులు





నక్కపల్లి,అక్టోబర్13,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా రైతుల పంటల వివరాలను నమోదు చేసే కార్యక్రమం లో భాగంగా ఒక్కరోజే గడువు ఉండటంతో సచివాలయం వాలంటీర్‌లు, వార్డు వాలంటీర్లు, ఆయా రైతుల భూముల వివరాలను బట్టి ఈకెవైసిని నమోదు చేసుకునేందుకు రాత్రింబవళ్లు చుట్టుముట్టారు. వ్యవసాయాధికారి ఉమాప్రసాద్ ఆధ్వర్యంలో సచివాలయ వాలంటీర్లు, వార్డు వాలంటీర్‌లు ఈక్రాప్ చేసుకున్న ప్రతీ ఒక్కరినీ కలుస్తూ దగ్గరుండి ఈకెవైసి ఆధార్ అనుసంధానంతో చకచకా పూర్తి చేసుకున్నారు. నక్కపల్లి, కాగిత, దోసలపాడు, రేబాక, ముకుందరాజుపేట, ఉపమాక, తదితర రెవెన్యూ గ్రామాల్లో రైతులు ఇళ్లదగ్గర ఉంటే పరవాలేదు, వాళ్లు ఉన్నచోటకే వెళ్లి ఈకెవైసి చేయిస్తున్నారు. ఒక్కరోజుతోనే నమోదు ఆఖరిరోజు కావడంతో నూటికి నూరుశాతం నమోదు చేయాలి, ఏ ఒక్కరైతుని విడిచిపెట్టడానికి అవకాశం లేకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నక్కపల్లి సచివాలయ, వార్డు వాలంటీర్‌లతో పాటు అన్ని సచివాలయాల్లో ఈకెవైసి కార్యక్రమం వేగవంతం చేశారు. ఇదిలా ఉండగా ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకట నారాయణలు ఆయా పంచాయితీ, రెవెన్యూ కార్యదర్శులతో కలసి యుద్ధ ప్రాతిపదికన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమయభావం చూసుకోకుండా కృషిచేయాలని సూచించారు. గురువారం అన్ని సచివాలయాల పరిధిలో జరుగుతున్న ఈకెవైసి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అక్కడున్న వాలంటీర్లతో చర్చించారు. ఈకెవైసి నమోదు చేసే క్రమంలో వార్డు వాలంటీర్లు, సచివాలయ వాలంటీర్లు, వ్యవసాయ సిబ్బంది చేస్తున్నపనివిధానంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఏ.ఓ ఉమాప్రసాద్‌ను అభినందించారు. అర్హత కలిగిన ఏ ఒక్కరైతుకు అన్యాయం జరగకూడదని సూచించారు. వారితోపాటు కార్యదర్శులు పి.వి.పి.రాజశేఖర్, ఎం.శ్రీను, నర్సింగరావు, రెవెన్యూ కార్యదర్శులు ఉన్నారు.





మండలంలోని వేంపాడులో గురువారం జరిగిన గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అనంతరం పార్టీ శ్రేణులు ఆయన్ను సన్మానించిన దృశ్యం. (నక్కపల్లి - ప్రభాతవార్త )

# మీ దగ్గరకు వచ్చా.. సమస్యలుంటే చెప్పండి.. పరిష్కారానికి కృషిచేస్తా

## - మనకు మన జగనన్న అండగా ఉన్నారు - గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు




నక్కపల్లి,అక్టోబర్13,ప్రభాతవార్త:

మీ దగ్గరకు మీ గడప వద్దకు వెళ్లమని ప్రభుత్వం అందించిన ఫలాలు అందాయా లేదా పధకాలు చేరకపోతే వాటి పరిష్కారానికి జగనన్న ప్రభుత్వం సిద్ధంగా ఉందనే మాట చెప్పమని, మీ ఎమ్మెల్యేగా మీ వద్దకు ముఖ్యమంత్రి జగనన్న పంపించారని ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్కరిని కలుస్తూ ముందుకు సాగారు. గురువారం మండలంలోని వేంపాడు గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో భాగంగా గడపగడపకు మొదటి రోజు పర్యటనకు వచ్చిన శాసన సభ్యులు, అసెంబ్లీ ఎసీ ్స,ఎస్టీ వెల్ఫేర్‌కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు ఆధ్వర్యంలో సురేష్‌రాజు, అయినంపూడి పేర్రాజు (బాబు), సర్పంచ్ ఏడిద నూకరత్నం, వైకాపా నాయకులు పాము నాగేశ్వ్రరావు, మొల్లి శ్రీను, ఏడిద సూర్యనారాయణ, టైలర్ రాంబాబు తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గొల్లబాబూరావు బీసి,ఎస్సీ కాలనీల్లో గడపగడపకు వెళ్లి అందిన ప్రభుత్వ పథకాలపై చర్చించారు. ఆ సమయంలో కొంతమందికి ఇళ్లస్థలాలు లేవని, అర్హత ఉండి కూడా సదరం నమోదు కాలేదని, వీధి రహదారులు బాగాలేదని,తన దృష్టికి తీసుకువచ్చారు. జగనన్న ఇళ్లస్థలాలు, జాతీయ రహదారి దాటి ఊరుకు సంబంధం లేదని ప్రాంతంలో కేటాయించారని, అవి ఉపయోగపడవని, మాగ్రామంలోనే ఇవ్వాలని గొర్ల అప్పలనర్స, పల్లా నాగలక్ష్మి, ప్రసాదుల జ్యోతి, మొల్లిమంగ, చొప్పా మేరీ కోన నూకరత్నం,కొండమ్మలు మొరపెట్టుకున్నారు. అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషిచేస్తానని అందరికీ ఇళ్లు మంజూరు చేయిస్తానని భరోసా ఇచ్చారు. వేంపాడు ప్రధానమైన డ్రైనేజీ కాలువ పరిస్థితిని మణిరాజు, మొల్లిశ్రీను, పాము నాగేష్‌లు ఆయన దృష్టికి తీసుకురాగా ఈ సమస్య తన దృష్టిలోఉందని, ఎంత డబ్బు ఖర్చయినా ఈ డ్రైనేజీని ప్రజలకు ఇబ్బంది కలగకుండా పూర్తి చేయడమే నా లక్ష్యమని అన్నారు. గడపగడపకు ప్రతీ ఒక్కరినీ కలుస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వినతులు స్వీకరించారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓఆర్‌డి వెంకట నారాయణ, ఏపిఓ ఈశ్వరరావు, ట్రాన్స్‌కో ఏ.ఈ కృష్ణ, అర్జునరావు, పలు శాఖలకు చెందిన అధికారులు ఉండగా, లొడగల చంద్రరావు, శీరం నర్సింహమూర్తి, గొర ్ల బాబూరావు, సూరకాసుల గోవిందు, కురందాసు నానాజీలతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు లతో కలసి ముందుగా ర్యాలీ నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి ఎం.శ్రీను, వార్డు వాలంటీర్లు, సచివాలయ వాలంటీర్లు ఉన్నారు.



# జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించిన గురుకులాల విద్యార్థులు



పిఎంపాలెం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా సబ్బవరం నందు గల ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి టెన్నీస్ వాలిబాల్ పోటీల్లో విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో గల డా। బిఆర్ అంబేద్కర్ గురుకులాలలో చదువుతున్న బాల బాలికలు విజయం సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాదించారు. జాతీయ స్థాయిలో అక్టోబర్ 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు తిరుచునాపల్లి, తమిళనాడులో టెన్నీస్ వాలీ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారిచే నిర్వహింపబడిన 24వ జూనియర్, సబ్ జూనియర్ జాతీయ స్థాయి టెన్నీస్ వాలీబాల్ ఛాంపియన్ షిప్‌లో డా। బిఆర్ అంబేద్కర్ గురుకులాల నుండి జూనియర్ బాలుర విభాగంలో జూనియర్ బాలురు వి.ఆనంద్ శ్రీకృష్ణాపురం, పి.మోజేష్ సబ్బవరం, సబ్ జూనియర్ బాలురు జె.హేమంత్ సాగర్ సబ్బవరం, టి.అంజిత్ కుమార్ దేవరాపల్లి వారు బంగారు పతకాలు సాధించగా జూనియర్ బాలికల విభాగంలో కె.శ్యామల కోనాం, కె.దీపిక తాళ్ళపాలెం వారు కాంస్యపతకాన్ని కైవసం చేసుకున్నట్లు, అనూష మేఘాద్రిగెడ్డ పోటీలలో పాల్గొనట్లు డా। బిఆర్ అంబేద్కర్ గురుకులాల జిల్లా సమన్వయాధికారి ఎస్.రూపవతి తెలియజేశారు. ఇటువంటి ఘన విజయాన్ని సాధించినందుకుగాను సదరు విద్యార్థులను, సంబందిత వ్యాయామ ఉపాధ్యాయులను షీల్డ్, పుష్ప గుచ్ఛాలతో సత్కరించి అభినందలను తెలియజేశారు. ఈ విజయాన్ని స్పూర్తిగా తీసుకొని విద్యార్థులు, ఉపాధ్యాయుల సహకారంతో మరిన్ని విజయాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కె.విజయ్ కుమార్ సబ్బవరం ప్రధానాచార్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.ఎస్.సుధాకర్, బి.రాంబాబు, ఎస్. శ్రీలక్ష్మి, ఎన్.సావిత్రిదేవి, జె.వివేకానందు, వి.సూర్యనారాయణ, ఎస్.వసంత, పి.సుకురమ్మ, కె.నాగమణిలను పాల్గొన్నారు.

## గర్జన విజయవంతం చేయాలి

7వపేజీ తరువాయి

పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, ఎలమంచిలి ఎమె మ్మెల్యే కన్నబాబురాజు, పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్‌రాజ్, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాజీ మంత్రి బాలరాజు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడారి ఆనంద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్‌బాబు, తిప్పల గురుమూర్తి రెడ్డి, ఎస్ఏ రెహమాన్, శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

7వపేజీ తరువాయి

సానుకూలంగా స్పందించి తన సొంత నిధులతో లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించడం అయినది. ఈ కార్యక్రమం అనంతరం ఒంపోలు గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో రాజధాని.. రాష్ట్రాభివృద్ధికి దిక్సూచి

7వపేజీ తరువాయి

నిరసనలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దేముడు మాస్టార్ పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర వెనుకబాటునాన్ని పోగొట్టి అభివృద్ధి చేసుకోవడానికి ఉత్తరాంధ్ర ప్రజలు నుంచి పూర్తి మద్దతు లభిస్తోందని తెలిపారు.

### విభజన పరిస్థితి పునరావృత్తం కాకూడదు:

ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి రాజధానిని నిర్ణయించేందుకు శ్రీకృష్ణ కమిటీని నియమించిందని గుర్తు చేశారు. ఆ కమిటీ రాష్ట్ర మంతా పర్యటించి ఎక్కడ రాజధానులు పెట్టాలో పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందించిందన్నారు. ఆ కమిటీని పరిగణనలోకి తీసుకోకుండా నారాయణ కమిటీని నియమించి వాళ్లకు కావాల్సిన చోట రాజధానిని నిర్ణయించుకున్నారన్నారు. హైకోర్టు అసెంబ్లీ సచివాలయం ఒకేచోట ఏర్పాటు చేయడం వల్ల హైదరాబాద్ తరమా పరిస్థితులు మళ్లీ ఉత్పన్నమవతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పెట్టుబడులు సంస్థలు పరిశ్రమలన్నింటిని హైదరాబాద్‌లో పెట్టడం వల్ల విభజనకు కారణమైందన్నారు. అదే పరిస్థితి మళ్లీ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాడకుండా 26 జిల్లాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతి శాసన వ్యవస్థలను ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలన్నారు. అమరావతి రైతులు తమకు రావాల్సిన నష్టపరిహారం ఇతర సౌకర్యాలు ప్రభుత్వాన్ని అడిగి పొందాలే తప్ప న్యాయ రాజధానిని కార్వనిర్వాహక రాజధానిని వ్యతిరేకిండం తగదని దేముడు మాస్టార్ స్పష్టం చేశారు.

### అసమానతలు రాకూడదనే మూడు రాజధానులు:

విశాఖలో కార్యనిర్వాహక రాజధాని ఏర్పాటును అమరావతి రైతులు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో తమకర్థం కావడం లేదన్నారు. అమరావతి ప్రాంతం రైతులు నిజమైన రైతులే అయితే వారి హక్కులు, సౌకర్యాలు అడిగేవారన్నారు. మోజారిటీ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం రాజధాని ఎక్కడ ఏర్పాటు చేస్తుందనేది రైతులకు అవసరమైన విషయమని స్పష్టం చేశారు. భవిష్యత్‌లో ప్రాంతీయ అసమానతలు, విభజన ఉద్యమాలు కాకుండా ఉండటం కోసం ప్రభుత్వం మూడు రాజధానుల నిర్ణయం తీసుకుందన్నారు. అమరావతి రైతుల పాదయాత్రకు హైకోర్టు అనుమతినిచ్చిందే కానీ తొడలు కొట్టడానికి, కాళ్ళు చెప్పులు చూపించడం రైతులు చేసే పని కాదని, కనుక వారిని నిజమైన రైతులుగా భావించడం లేదని దేముడుమాస్టార్ అభిప్రాయపడ్డారు. ఉద్యమాన్ని విజయవంతం చేయండి అని జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఉత్తరాంధ్ర ప్రజలందరూ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వ అనుకూలంగా ఉన్నందున విశాఖలో కార్యనిర్వాహక రాజధానిని ఏర్పాటు చేసుకునేందుకు రాబోయే రోజుల్లో చేపట్టే ఉద్యమానికి కూడా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. విశాఖను రాజధానిగా చేసుకోవడం ద్వారా మన ప్రాంతాన్ని, అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కలిసి రావాలని జేఏసీ కో కన్వీనర్ దేముడు మాస్టార్ కోరారు.

## 15న జరిగే విశాఖ గర్జనతో..ఉత్తరాంధ్ర గొంతు రాష్ట్రమంతా వినిపించాలి

7వపేజీ తరువాయి

వాసుపల్లి గణేష్‌కుమార్ శనివారం సాయంత్రం ఆర్కే బీచ్‌లో ఏర్పాటు చేసిన 'సైకత శిల్పాన్ని' ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ, విశాఖను పరిపాలన రాజధానిగా చేసి, ఉత్తరాంధ్ర ప్రాంతానికి మంచి చేయాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకుని అమలు చేయాలనుకుంటే.. ప్రతిపక్షాలు అడుగడుగునా అడ్డుపడుతున్నాయని వివరించారు. ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వికేంద్రీకరణకు మద్దతుగా 15వ తేదీన నిర్వహిస్తున్న విశాఖ గర్జనను విఫలం చేయాలని ప్రతిపక్షాలతో పాటు మరికొన్ని శక్తులు ప్రయత్నం చేస్తున్నా... తాము తగ్గేది లేదని, విశాఖను పరిపాలన రాజధానిగా సాధించి తీరుతామని ఆయన స్పష్టంచేశారు. గర్జనలో కార్మికులు, కర్షకులు, యువకులూ, వృద్ధులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని గుడివాడ అమర్‌నాథ్ మరోసారి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను గుర్తించి అమరావతి రైతులు తమ పాదయాత్రను విరమించుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ, వికేంద్రీకరణలో భాగంగా విశాఖను పరిపాలన రాజధానిగా తీర్చిదిద్దడం ద్వారా ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారన్నారు. ఆయన యోచనను అడ్డుకొనేందుకు ప్రతిపక్షాలు సర్వవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నాయని, ఎన్ని కుట్రలు పన్నినా... పరిపాలన రాజధానిగా విశాఖ రూపాంతరం చెందుతుందన్నారు. 'సైకత శిల్పాన్ని' సందర్శించిన వారిలో ఎమ్మెల్యేలు అదీప్‌రాజ్, తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణితో పాటు రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ జాన్‌వెస్లీ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ. శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, అప్పలకొండ, పద్మావతి, బిపిన్ జైన్, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ నజీరా బేగం, శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యులు బెహరా వెంకటరత్నం, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీదేవి వర్మ

## విశాఖ రాజధాని ఏర్పాటు కావాలి.. ఉత్తరాంధ్రకి పూర్వ వైభవం రావాలి

7వపేజీ తరువాయి

తీసుకొచ్చే కార్యక్రమంలో భాగస్వాములౌదామని ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. వికేంద్రీ కరణకు మద్దతుగా అన్ని వర్గాలను కలుపుకుని 26కిమీ. నిర్వహించిన బైక్ ర్యాలీ విజ యవంతం చేసిన అన్ని వర్గాల వారికి పా టు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రాజధానుల ప్రక్రియను ప్రతిపక్షాలు అడ్డుకోవాలని చూస్తే ఎదుర్కొంటామని అందుకు అవసరమైతే ఎటువంటి త్యాగానికైనా సిద్ధమేనన్నారు. విశాఖ రాజధాని అయితే లబ్ది పొందేది ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు పాయకరావుపేట నియోజకవర్గం బాగుపడుతుందని, పారిశ్రామికంగా ఆర్థికంగా అభివృద్ధి ఉంటుందన్నారు. అందుకోసం రానున్న కాలంలో ముఖ్యమంత్రి పిలుపునందుకుని ముందుకు సాగుదామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ మండలి ఛైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు గురునాధరావు, వైకాపా నాయకులు బొల్లవ బాబ్జీ, వేకరి శ్రీరామమూర్తి, జెడ్పీటీసీ లంక సూరిబాబు, దగ్గుపల్లి సాయి, జగతాశ్రీను, ధనిశెట్టి బాబూరావు, మావిడి వంటి, శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు, యలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవింద, గొర్ల నర్సింహమూర్తి, లోడగల చంద్రరావు, కన్నబాబు, పల్లా చిన్నబ్బాయి, వంగలపూడి రాము, పోలిశెట్టి పెదఈశ్వరరావు, నూకునాయుడులు ఉన్నారు.

## 15న జరిగే విశాఖ గర్జన సభను విజయవంతం చేయండి

7వపేజీ తరువాయి

సంఘాలు, అన్ని రాజ కీయ పక్షాలు స్వచ్ఛందంగా పాల్గొని... ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు వారిపై అధికారుల అనుమతులు తీసుకుని విశాఖ గర్జన సభలో పాల్గొనాలని ఆమె విజ్ఞప్తిచేశారు. రాష్ట్రంలో ఉత్తరాంధ్ర అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని, ఉత్తరాంధ్ర ప్రజల వలసలను ఆపేందుకు విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలని సంకల్పంతో ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని, అందుకు నగర ప్రజలు సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ నెల 15న జరిగే విశాఖ గర్జన మహాసభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు.

## విశాఖ గర్జన ఏర్పాట్లను పరిశీలించిన వైసీపీ నాయకులు

7వపేజీ తరువాయి

కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు రొంగలి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించండి

### జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనువాసు

పాడేరు,అక్టోబర్13,(ప్రభాతవార్త):

అన్ని రాజకీయ పార్టీల వారు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించి తెలియజేయాలని రాజకీయపార్టీ ప్రతినిధులను జిల్లా సంయుక్త కలెక్టర్ శివశ్రీనువాసు కోరారు.గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జెసి శివశ్రీనువాసు మాట్లాడుతూ..ఓటర్ల దృష్టిలో పెట్టుకుని పోలింగ్ బూతుల మార్పులు,చేర్పులు లిఖిత పూర్వకంగా నివేదికలు అందజేయాలని జెసి సూచించారు.ఆధార్‌తో ఓటర్ల నమోదు,సవరణలు, తొలగింపులు, ఆధారు అనుసంధానంతదితర అంశాలపై అవగాహన పెంపుకని ఓటర్లను చైతన్యం చేయాలన్నారు.ఎన్నికల యంత్రాంగానికి రాజకీయపార్టీలు సహకరించాలన్నారు.అదేవిధంగా 2022 నవంబర్ 9కల్లా తేదీ ప్రాతిపదికన శ్రీకాకుళం,విజయనగరం,విశాఖపట్నం,ఉమ్మడి జిల్లాలలో ఉన్న శాసన మండలి నియోజకవర్గ ఎన్నికలకు ఓటర్ల జాబితా తయారీలో సహకరించాలని జెసి కోరారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు సీదరి రాంబాబు,సీదరి మంగ్గన్నదొర,టీడీపి నుండి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,వి.గణపతి,కె.కొండబాబు,కె.కళ్యాణం,సిపిఎం పార్టీ నుండి కె.సింహాచలం,బీజెపి నాయకులు పాంగి రాజారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.నాగరాజు,కృష్ణారావు,తహశీల్దార్ వి.శ్రీనివాసరావు, పద్మనాభస్వామి,మరియు నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ విపత్తుల నివారణ దినోత్సవంలో పాల్గొన్న మేయర్ గొలగాని

**విద్యార్థులచే ప్రదర్శించబడిన సునామి మాక్‌డ్రిల్‌ను వీక్షించిన నగర మేయర్ -సునామీ మాక్ డ్రిల్ కోసం పాఠశాల సంసిద్ధతను బలోపేతం చేయడమే ఎంతో అవసరం -నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**

భీమునిపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



ఇటీవల కాలంలో తీర ప్రాంతాలు తీవ్ర తుఫాన్ లాంటి విపత్తులు జరుగుతుండడం మనం చూస్తూనే ఉన్నామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 1వ జోన్ భీమిలి సెంటెన్స్ స్కూల్లో జాతీయ విపత్తుల నివారణ దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ, జపాన్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన విపత్తుల ఎదుర్కోవడంపై విద్యార్థులకు మాక్ డ్రిల్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జాతీయ విపత్తులపై అవగాహన కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యంగా విద్యార్థులకు విపత్తుల సమయంలో విపత్తు తీవ్రతను తగ్గించే విధంగా లేదా రక్షణ పొందే విధంగా తర్ఫీదు ఇవ్వవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2014లో విశాఖపట్నంలో హుదూద్ లాంటి విపత్తుల తీవ్రతను కళ్లారా చూశామని ఇటువంటి విపత్తులు సంభవించినప్పుడు ప్రాణ ఆస్తి నష్టం కలగకుండా ఎస్ఆర్‌యు, జీవీఎంసీ జపాన్ ప్రభుత్వం మద్దతుతో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అందుకు యుఎన్డిపి విశేష కృషి చేస్తుందన్నారు. విపత్తులు అనేవి అనేక రూపాలలో వస్తాయని భూకంపము, సునామి, తుఫాన్ అలాంటి విపత్తులను ఎదుర్కొనేందుకు విద్యార్థులతో పాటు ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని, గత నలభై సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక విపత్తులను చవిచూసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా సెంటెన్స్ స్కూల్ విద్యార్థులు నిర్వహించిన వివిధ రకాల విపత్తులను ఎదుర్కొనే మాక్ డ్రిల్ ఎంతో ఆకట్టుకుందని మేయర్ తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు నగరంలో ప్రతి స్కూల్ విద్యార్థులకు అవగాహనలు కల్పించినట్లు అయితే చాలా వరకూ ప్రాణ ఆస్తి నష్టాన్ని తగ్గించుకో కలుగుతోందని ఆమె తెలిపారు. సెంటెన్స్ స్కూల్ హెచ్.ఎం. మేరీ జ్యాడిన్ శాంతి, యూ.ఎన్.డి.పి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సుభాన్ తండన్, అడిషనల్ కమిషనర్ డా.వి.సన్యాసిరావు, ప్రోగ్రాం డైరెక్టర్ రాజమణి, స్థానిక కార్పొరేటర్ గంటా అప్పలకొండ, గంటా నూకరాజు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కారు ఢీకొన్న సంఘటనలో యువకునికి గాయాలు

తగరపువలస,అక్టోబర్13 ప్రభాతవార్త

కారు ఢీకొన్న సంఘటనలో యువకునికి గాయాలయ్యాయని భీమిలి పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంకు చెందిన తూరుపాటి నాగ వెంకట దుర్గాప్రసాద్ (25) చిప్పాడ దివీస్ కంపెనీలో పనిచేస్తూ దివీస్ టిఎన్ఎస్ హాస్టల్‌లో ఉంటున్నారు. కాగా ఈనెల 11న సాయంత్రం భీమునిపట్నంలో ఉన్న తన స్నేహితుడిని కలవడానికి బైక్‌పై వెళుతుండగా చిల్లపేట చెరువు దగ్గరకు రాగానే ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఈయన కుడికాలికి బలంగా గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యువతి అదృశ్యంపై కేసు నమోదు

యలమంచిలి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంకి చెందిన శశి శ్రావణి జ్యోతి(23) అనే యువతి బుధవారం లైబ్రరీకి వెళ్లి వస్తానని చెప్పి తిరిగిరాలేదు. ఎక్కడ వెతికినా ఆచూకీ దొరకకపోవడంతో ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అడిషినల్ ఎస్సై కె.వెంకట్రావ్ తెలిపారు.

## తొలగిస్తున్న చెట్టుకొమ్మలు..వాపోతున్న స్థానికులు

యలమంచిలి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



యలమంచిలి మునిసిపాలిటీ పరిధిలో పట్టణంలో కొన్ని సంవత్సరాలు క్రితం భారీ ఎత్తున మొక్కలు నాటారు. మొక్కలు పెద్దవై రోడ్డుకి అటువైపు ఇటువైపు పాదాచార్లకు నీడ, అందంగా కనిపించేవి. ఉన్నట్టుండి చెట్టుకున్న మొత్తం కొమ్మలను తొలగిస్తున్నారు. మొక్కలు నాటడం ఎందుకు వాటిని తొలగించడం ఎందుకు అని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ప్రధానంగా నాయకులుగానీ, అధికారులు గానీ మొక్కలు నాటేటప్పుడు పైన విద్యుత్ వైర్లు ఉన్నాయని గమనించలేదా లేక ప్రస్తుతానికి పని పూర్తవుతుందని ఉద్దేశంతో అప్పట్లో మొక్కలు నాటారా అని ప్రశ్న ప్రజల్లో నెలకొంది. ప్రధానంగా యలమంచిలి పట్టణంలో స్టేట్ బ్యాంకు దగ్గర నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఉన్న చెట్టు కొమ్మలను పూర్తిగా తొలగిస్తున్నారు. గతంలో ఇప్పుడున్న రాజకీయ నాయకులు భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ముఖ్యంగా మున్సిపాలిటీకి రాష్ట్రంలోనే మంచి పేరు రావాలని ఉద్దేశంతో ఆగమేఘాల మీద భారీ ధన వ్యయంతో ఈ మొక్కలను నాటించారు. అప్పుడున్న నాయకులు గాని అధికారులకు గాని కనీసం అవగాహన లేకుండానే అంత పెద్ద కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిపై అటు మున్సిపల్ అధికారులను, విద్యుత్ శాఖ సంప్రదించగా తొలగించలేదని తెలుపుతున్నారు. మరి ఇంతకి ఈ చెట్టు కొమ్మలను అంత బహిరంగంగా ఎవరు తొలగించారన్నది ప్రశ్నగా మిగిలింది.

## ధర్మ పరిరక్షణ కమిటీలు ఏర్పాటు కావాలి

యలమంచిలి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

దేవాలయ కేంద్రంగా జరిగే కార్యక్రమాల కోసం, గ్రామాలలో ధర్మాన్ని కాపాడుకోవటం కోసం ధర్మ పరిరక్షణ కమిటీలు (ధార్మికజట్టు)లు ఏర్పాటు కావాలని సమరసతా సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ ఎస్.నూకరాజు అన్నారు. గురువారం నాడు రాంబిల్లి మండలం కొత్తపేట భావనా ఋషి ఆలయంలో సమరసతా సేవా ఫౌండేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవాలయాలలో ప్రతీ వారం భజన, ప్రతి పౌర్ణమికి సామూహిక హారతి జరుపుకోవాలన్నారు. రెల్లి వీధిలో నూతన దేవాలయం కొరకు గ్రామ సర్పంచ్ వి.వి అరుణ జగన్నాధంలకు తెలియజేసి సహకరించాలని కోరటం జరిగింది. అలాగే ఎస్సీ కాలనీలో గతంలో నిర్మించిన రామాలయ విగ్రహాలకు, అర్చకులకు స్వామీజీ నుండి వచ్చిన నూతన వస్త్రాలను అర్చకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు, మహిళా కన్వీనర్ పూడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తీరంలో రక్షణగోడ నిర్మించాలి

### -జీవిఎంసీ కమీషనర్‌కి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వినతి

భీమునిపట్నం, అక్టోబర్13, ప్రభాతవార్త

భీమిలిజోన్‌లో ఉన్న పలువార్డులను విశాఖపట్నం మహా నగరపాలక సంస్థ (జీవిఎంసీ) కమీషనర్ రాజాబాబు, భీమిలి జోనల్ కమీషనర్ ఎస్.వెంకటరమణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా 3వ వార్డు బోయవీధిలో ఉన్న తీరప్రాంతాన్ని కమీషనర్ సందర్శించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మత్స్యకారుల నాయకులు గంటా నూకారాజు జీవిఎంసీ కమీషనర్ దృష్టికి తీర ప్రాంతం కోతకు గురవుతున్న విషయాన్ని వివరించడం అయింది. మత్స్యకారులు అతి విలువైన వేట సామాగ్రిని తీరం ఒడ్డున పెడతారని, అదేవిధంగా వారి నివాసాలు కూడా తీరంకి దగ్గరలో ఉంటాయని అన్నారు. కానీ సముద్రం రోజురోజుకు ముందుకు చొచ్చుకురావడం, తీర ప్రాంతం పూర్తి స్థాయిలో కోతకు గురి కావడం స్థానిక మత్స్యకారులలో ఆందోళన రేకెత్తిస్తుందని అన్నారు. భీమిలి లైట్ హౌస్ దగ్గర నుండి మత్స్యకారుల కులదైవం శ్రీ పోలమాంబ ఆలయం వరకు రక్షణ గోడ నిర్మించాలని గంటా నూకరాజు మత్స్యకారుల తరపున కోరారు. ఈ ప్రతిపాదన ఎప్పటినుండో ఉందని కానీ కార్యరూపం దాల్చడం లేదని చెప్పారు. తక్షణమే రక్షణ గోడ నిర్మానానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి గాడు చిన్నికుమారి లక్ష్మి, కొక్కిరి అప్పన్న, స్థానిక మత్స్యకారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల నిరోధక దినోత్సవం

తగరపువలస అక్టోబర్ 13ప్రభాతవార్త



స్థానిక బంగ్లామెట్టలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల నిరోధక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్లను పెంచండి- పర్యావరణాన్ని కాపాడండి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. హూద్‌హూద్ తుఫాన్ వచ్చి 8 సం.లు పూర్తిచేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులచే నాటకం వేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరి శెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ మానసాదేవి, నాంది ట్యూషన్ టీచర్ ఉష తదితరులు పాల్గొన్నారు.

## మహాగర్జనని విజయవంతం చేయండి : భీమిలి ఇన్‌చార్జ్ ముత్తం శెట్టి మహేష్

ఆనందపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



ఈ నెల 15న విశాఖపట్నంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో జరగనున్న మహా గర్జన కు ఆనందపురం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమా నులు, ప్రజలు తరలిరావాలని భీమిలి నియోజవర్గ ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మహేష్ మాట్లాడుతూ మూడు రాజధానులు కేంద్రీకరణలో భాగంగా విశాఖ పట్నం ఒక రాజ ధానిగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 15న శనివారం విశాఖపట్నంలో జరగ బోయే మహా గర్జన సభకు వస్తున్నారని దీనిని విజయవంతం చేయాలని విశాఖ రాజధానికు మద్దతుగా నిలబడాలని, విశాఖపట్నం రాజధానిగా ఏర్పడితే ఉత్తరాంధ్రతోపాటు మిగిలిన జిల్లా లు కూడా సమానంగా అభివృద్ధి చెందుతాయని, అభివృద్ధి చెందడమే వైఎస్సార్సీపి లక్ష్యం అని తెలియజేశారు. మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంక ట్రావు, జెడ్పీటిసి కోరాడ వెంకటరావు, వైస్ ఎంపీపీలు, పాండ్రంకి శీను బోట్ట, రామ కృష్ణ, మార్కె ట్ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, ఏఎంసి డైరెక్టర్ రౌతు శ్రీను, కాకర్లపూడి వరహాల రాజు, శ్రీకాంత్, కోరాడ అప్పలస్వామి నాయుడు, షషినగం దామోదర్‌రావు, కోన శ్రీనివాసరావు, షినగం పెద్ద రామారావు ఇల్లాపు వెంకటజగన్, సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీ మాతృభాష విద్యా వాలంటీర్స్‌ను రెన్యువల్ చేయాలి

పాడేరు, అక్టోబర్13, ప్రభాతవార్త



ఆదివాసీ మాతృభాషా వాలంటీర్స్‌ను తక్షణమే రెన్యువల్ చేయకపోతే సి.ఎం ఆఫీస్ ముట్టడికి పిలుపు నిస్తామని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నరస రాష్ట్రప్రభుత్వానికి హెచ్చరించారు. ఐటిడిఏ వద్ద 72 గంటల నిరసన కార్యక్రమంలో మూడోవ రోజు శిబిరం వద్ద పాల్గొని వాలంటీర్లకు మద్దతు తెలియజేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ వానకు తడిసి ముద్దయి, తీవ్ర ఇబ్బందుల మధ్య ఆదివాసి మాతృ భాష వాలంటీర్లు నిరసన వ్యక్తం చేస్తున్న, ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేదని, మాతృభాషా విద్యా వాలంటీర్లకు రెన్యువల్ చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.35 కోట్లు అవసరమైతే కేంద్ర ప్రభుత్వం కేవలం నాలుగు కోట్లు మాత్రమే మంజూరు చేసిందని, సరిపడా బడ్జెట్ కావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వనీ ప్రశ్నించకపోవడం అన్యాయమని ఫలితంగా చాలీచా లని నిధులను మంజూరు చేసే ఉపాధి, విద్యా అవకాశాలు గిరిజనులు కోల్పోతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత రహితంగా వ్యవహరించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1200 మంది భాషా వాలంటీర్లు కుటుంబాలు రోడ్లో పడిందని సుమారు 45 వేల మంది విద్యార్థులు మాతృ భాష విద్యకు దూరమయ్యారని అన్నారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తూ 72 గంటల నిరసన కార్యక్రమంలో అన్ని ఐ.టి.డి.ఏ కేంద్రం లో నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ఉండటం సరికాదని అన్నారు. పోట్లాడి సాధించు కున్న నాలుకోట్ల రూపాయలతో రెన్యువల్ చేయడానికి కనీసం ఆదేశాలు జారీ చేయ కుండా గత నెల రోజుల నుండి కార్యాలయము చుట్టూ అధికారులు తిప్పుకుంటున్నారనీ అన్నారు. గిరి జన పక్షపాతి అధికారులు లేకపోవడంతో సమస్య పరిష్కారంలో జాప్యం జరిగిందని అన్నారు. ఆదివాసి మాతృభాష విద్యా వాలంటీర్ సమస్య పరిష్కరించకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ముట్టడికైనా వెనకడుగు వేసేది లేదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మాతృభాషా విద్యా వాలంటరీ జిల్లా గౌరవ అధ్యక్షులు కే నర్సయ్య, భాషా వాలంటీర్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి కుమారి, కే సర్బునాయుడు, నాయకులు చిట్టిబాబు రమణబాబు, సతీషు, చిన్ని, గణేశ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత... కారు స్వాధీనం

నక్కపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

ఉద్దండపురం వద్ద బుధవారం అర్ధరాత్రి గంజాయి తరలిస్తున్న కారును నక్కపల్లి పోలీ సులు స్వాధీన పర్చుకున్నారు. ఎస్ఐ జి.శిరీషా అందించిన వివరాలిలాఉన్నాయి. గంజాయితో ఒక కారు తమిళనాడువైపు వెళుతున్నట్లు సమాచారం అందడంతో వేంపాడు కాగిత టోల్‌ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిం చడం జరిగింది. గంజాయి తరలిస్తున్న ముఠా పోలీసుల జాడ తెలిసి ప్రక్క దారిన మళ్లించగా వారిని సుమారు 4కి.మీ వెంబడించగా కారును విడిచిపెట్టి పోయారని తెలిపారు. నిందితులు కారును వదిలి వెళ్లిపోయారని తెలిపారు. నింది తులు కారును పరారయ్యారని వారి కోసం గాలిస్తున్నామని వాహనం తనిఖీ చేయగా మూడు కేజీలు గంజాయి ఉన్నదని కేసు నమోదు చేసినట్లు గురువారం తెలిపారు.

## నెట్టమామిడిలో డోలీమోత

జి.మాడుగుల, అక్టోబర్ 13 ప్రభాతవార్త



గిడుతూరు పంచాయితీ నెట్టమామిడి గ్రామానికి చెందిన కొర్రా రాధ అనే నిండు గర్భిణికి గురువారం పురిటి నొప్పులు వచ్చాయి. అయితే గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సహకారంతో గర్భిణిని డోలిమోతతో ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో దట్టమైన అటవీ ప్రాంతంలో నొప్పులు అధికం కావడంతో బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి బిడ్డను పాడేరులోని ఆసుపత్రికి తరలించారు.

## విశాఖ గర్జన ర్యాలీకి ట్రాఫిక్ సూచనలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఈ నెల 15న జరుగబోయే విశాఖ గర్జన ర్యాలీ నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏడిసిపీ ఆరిఫ్ ఉల్లా గురువారం ప్రకటనలో ట్రాఫిక్ సూచనలు తెలియజేశారు. విశాఖ గర్జన ర్యాలీ ఉదయం 9 గం.లకు డాబాగార్డెన్స్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి బయలుదేరి, గొల్లలపాలెం, 7 హిల్స్ ఆసుపత్రి, సర్క్యూట్ హౌస్, పటేల్ జంక్షన్, సీఆర్ రెడ్డి సర్కిల్, చిన వాల్తేరు మీదుగా పార్క్ హోటల్ జంక్షన్ వద్ద ఉన్న వైస్సార్ విగ్రహం వద్దకు చేరును. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొనుటకు, చావుల మదుం - హరిత జంక్షన్ వైపు నుండి వచ్చు చిన్నవాహనాలు అన్నీ అల్లిపురం రోడ్డులో ప్రవేశించి, అక్కడ నిర్దేశించిన పార్కింగ్‌లో వాహనాలు నిలిపి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరవలెను. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొనుటకు, చావులమదుం - హరిత జంక్షన్ వైపు నుండి బస్సులలో వచ్చు వారు, హరిత వద్ద దిగి, అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరవలెను. ఖాళీ బస్సులు రైల్వేస్టేషన్ డిఎల్ఓ, రైల్వే న్యూ కాలనీ మీదుగా వెళ్లి, రైల్వే గ్రౌండ్‌లో పార్కింగ్ చేయవలెను. రైల్వే న్యూ కాలనీ, అక్కయ్య పాలెం, దొండపర్తి, సంగం శరత్, డైమండ్ పార్క్ వైపునుండి ర్యాలీకి చిన్న వాహనాలలో వచ్చు వారు, ఎల్ఐసి రోడ్డులో ప్రవేశించి, నిర్దేశించిన స్థలములో పార్కింగ్ చేసుకొని, అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరవలెను. రైల్వే న్యూకాలనీ, అక్కయ్యపాలెం, దొండపర్తి, సంగం శరత్, డైమండ్ పార్క్, వైపునుండి ర్యాలీకి బస్సులలో వచ్చువారు సంగం శరత్ వద్ద దిగి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరవలెను. ఖాళీ బస్సులు రైల్వే న్యూ కాలనీ వద్ద ఉన్న రైల్వే గ్రౌండ్‌లో పార్కింగ్ చేయవలెను. సీతంపేట, ఆశీలు మెట్ట, వైపు నుండి ర్యాలీకి వచ్చు చిన్న వాహనములు ద్వారకా బస్ స్టాండ్ ప్రక్కగా ప్రయాణించి, జిజిఆర్ స్టాట్యూ వద్దకు చేరి, అక్కడ నిర్దేశించిన ప్రదేశములో పార్కింగ్ చేసి అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరవలెనని పేర్కొన్నారు. వన్ టౌన్, సరస్వతి పార్క్, జగదాంబ వైపు నుండి ర్యాలీకి వచ్చు వారు, డాబాగార్డెన్స్ రోడ్డులో వచ్చి, నిర్దేశించిన ప్రదేశములో పార్కింగ్ చేసి, అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరవలెను. గొల్లలపాలెం జంక్షన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఎటువంటి వాహనాలకు అనుమతిలేదన్నారు. పెందుర్తి నుండి అడవివరం, హనుమంతవాక మీదుగా ర్యాలీకి వచ్చు వారు, జోడుగుళ్లపాలెం, కురుపాం సర్కిల్ వచ్చి, కుడి వైపు తిరిగి, 3 టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద దిగి, సర్క్యూట్ హౌస్ వద్దకు చేరవలెను, తమ వాహనాలను, ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో పార్కింగ్ చేయవలెనని సూచించారు. భీమిలి, పీఎం పాలెం, మధురవాడ వైపు నుండి పార్క్ హోటల్ వద్దకు ర్యాలీకి వచ్చువారు, ఋషి కొండ, సాగర్ నగర్, జోడుగుళ్లపాలెం, కురుపాం మీదుగా, వుడా పార్క్ వద్దకు చేరి, వాహనాలను ఏంజిఏం గ్రౌండ్ ఇతర నిర్దేశిత స్థలాలలో పార్కింగ్ చేయవలెను. గాజువాక వైపు నుండి పార్క్ హోటల్ వద్దకు ర్యాలీకి వచ్చు వారు, కాన్వెంట్ జంక్షన్, అద్వానీ జంక్షన్, సీ హార్స్ జంక్షన్, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ మీదుగా బీచ్ రోడ్డు చేరి, ఎన్సిబి, నోవోటెల్, ఆర్కే బీచ్ మీదుగా, ఏయూ కన్వెన్షన్ వద్ద దిగి తమ వాహనాలను ఏయూ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లోను, ఏపీఐఐసీ గ్రౌండ్ లోను పార్కింగ్ చేయవలెను. ఆరిలోవ, విశాలాక్షి నగర్, ఎంవీపీ కాలనీ, మద్దిలపాలెం వైపు నుండి ర్యాలీకి వచ్చు వారు విఎమ్మార్డీయే గురజాడ కళా క్షేత్రం వద్దకు చేరి, తమ వాహనాలను ఏపీఐఐసీ గ్రౌండ్‌లో పార్కింగ్ చేయవలెను. అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం నుండి ర్యాలీకి వచ్చు అన్ని వాహనాలు, మద్దిలపాలెం మీదుగా వచ్చి ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో పార్కింగ్ చేయవలెను. ఇతర నగర వాసులు, పైన తెలిపిన ప్రదేశాలలో మార్గాలలో ర్యాలీ సమయంలో (ఉదయం 7గం.ల నుండి మధ్యాహ్నం 2 వరకు) రద్దీగా ఉండునందున, ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించ వలసినదిగా కోరడమైనది. అత్యవసర వాహనాలకు ఎట్టి అసౌకర్యం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం అయినది. ర్యాలీ ప్రయాణించు మార్గంలో ఒక ప్రక్క రోడ్డును, అత్యవసర వాహనాల కొరకు నిర్దేశించడమైనదని సూచించారు. రైల్వే స్టేషన్ కు వెళ్ళు వారు, రైల్వే స్టేషన్ నుండి వచ్చు వారు తెలుగు తల్లి ఫ్లైఓవర్ మీదుగా ప్రయాణించవలెను. బీచ్ రోడ్డులో, కురుపాం నుండి ఎన్టీఆర్ స్టేట్యూ మధ్యలో ఎటువంటి వాహనాలు ప్రయాణించ వద్దని కోరడమైనది. సీఆర్ రెడ్డి సర్కిల్ నుండి పార్క్ హోటల్ మధ్యలో ఎటువంటి వాహనాలు ప్రయాణించవద్దని కోరారు. సాధారణ వాహన దారులు డిఎల్ఓ జంక్షన్ నుండి ఆశీలు మెట్ట మధ్యలో ఫ్లైఓవర్ క్రింద నుండి ప్రయాణించవద్దని కోరారు. 28 బస్‌స్టాప్, అక్కయ్యపాలెం, డైమండ్‌పార్క్ మీదుగా ప్రయాణించగలరని సూచించారు.

## మన విశాఖ.. మన రాజధాని

పద్మనాభం, అక్టోబర్ 13 ప్రభాతవార్త

పద్మనాభం మండలంలో జేఏసీగా ఏర్పడిన సభ్యులు ఇచ్చిన వివరాల ప్రకారం అక్టోబర్ 15న ఉదయం 9 గం.లకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎల్ఐసి బిల్డింగ్ విశాఖపట్నంలో జరిగే వికేంద్రీకరణకు మద్దతుగా మన విశాఖ మన రాజధాని అనే నినాదంతో ఏర్పాటు చేయుచున్న విశాఖ గర్జనకు మండలంలో ఉన్న ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు ఎంపీటీసీలు సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు అందరూ కలిసి రావాలని గర్జనను జయప్రదం చేయాలని పద్మనాభం మండల ఎంపీపీ కే రాంబాబు వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కే లక్ష్మణ మండల జెడ్పిటిసి ఎస్.గిరిబాబు కోరారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో మన విశాఖ మన రాజధాని వికేంద్రీకరణకు మద్దతుగా విశాఖ గర్జన పేరుతో వాల్ పోస్టర్లను పంపిణీ చేయుట జరిగిందని ఈ కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

## కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, వివోఏలకు కాలా పరిమితులు నియమించడం సరికాదు

### సిఐటియు మండల కార్యదర్శి సాంగి భీమరాజు

ముంచంగిపుట్టు, అక్టోబర్ 13 ప్రభాతవార్త



వివోఏలకు కాల పరిమితి సర్కులర్ జారీ చేయడం సరికాదని మండిపడ్డారు. వివో ఏల్లకు నెలకు 26 వేల వేతనం చెల్లించాలని, బకాయి పడ్డ వేతనం తక్షణమే వివోఏలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనరల్ బాడీ తీర్మానాలు లేకుండా కొత్త వివోఏలను నియమించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివో ఎల్ మండల అధ్యక్షుడు రాజారావు సెక్రటరీ జ్యోతి, వివోఏలు లక్ష్మీపురం సర్పంచ్ త్రినాధ్ గిరిజన సంఘ మండల కమిటీ సభ్యుడు డోంబ్రు పాల్గొన్నారు.

## నాగిరెడ్డితో కలసి పంటల పరిశీలించిన జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, అక్టోబర్ 13 ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో పండించే పంటల పెంపకం, రైతులకు అవగాహన కల్పించడంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సలహామండలి వైస్ చైర్మన్ నాగిరెడ్డితో కలసి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పలు ప్రదేశాలను గురువారం సందర్శించారు. చింతపల్లిలోని వ్యయసాయ పరిశోధనా సంస్థలో పట్టుపురుగుల పెంపకం, ఉద్యాన తోటల పెంపకం, ఆర్ఏఆర్ఎస్ క్షేత్రాన్ని, చిన్నగెడ్డలో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, లంబసింగి, వివిధ పంటలకు ప్రయోగశాలలైన గొందిపాకలు గ్రామంలో పంటలను పరిశీలించారు. ఉద్యానవన పంటల గురించి, వాటిని సాగు చేయడం వల్ల రైతులకు జరిగే మేలు గురించి నాగిరెడ్డి విపులంగా వివరించారు. పాత సాగు విధానంలో కాకుండా నూతన ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు ఎలా రాబట్టవచ్చో ఆయన గిరిజన రైతులకు వివరించారు. గొందిపాకలు గ్రామంలో సందర్శనకు వెళ్లినప్పుడు అక్కడ రకరకాల పంటలు పండిస్తుండడం చూసి పరిశీలనకు వెళ్లిన నాగిరెడ్డి, జల్లిపల్లి సుభద్ర, ఎంపీ మాధవి, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జీసీసీ చైర్పర్సన్ స్వాతి రాణి ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు.

**గొందిపాకలు వాసులను ఆదర్శంగా తీసుకోవాలి : నాగిరెడ్డి**

గొంది పాకలు వాసులు పండిస్తున్న వివిధ పంటలను పరిశీలించిన అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అంతా గొందిపాకల వాసులను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ గ్రామంలో ఉద్యాన వన పంటలు, వరిలో ఎర్ర, నల్లరంగు ధాన్యం పండించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు, మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఆవుకడ, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలను వీరు పండిస్తుండడం చూస్తే ఆధునాతన పద్ధతులన్నీ ఇక్కడే అమలవుతున్నట్టు అనిపిస్తుందని ఆయన తెలిపారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**పంచాయితీల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మళ్లించారన్నది ప్రచారమే -వివిధ కారణాల సర్దుబాటులోనే ఆలస్యమైంది అంతే... -ముంచంగిపుట్టు మండల సర్పంచ్ సమావేశంలో జెడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర**

ముంచంగిపుట్టు, అక్టోబర్ 13 ప్రభాతవార్త



పంచాయితీలకు రావాల్సిన కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిందన్నది వాస్తవం కాదని వివిధ కారణాల వల్ల సర్దుబాటు చేయడంలో ఆలస్యమైందని ఇప్పుడు పంచాయితీల ఖాతాలకు వేసిందని, ఆ ఫైల్ డిఎల్పీవో స్థాయిలో ఉందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. ముంచంగిపుట్టు మండల సర్పంచ్ లో సమావేశమైన సుభద్ర మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అందులో భాగంగానే పాలనా వికేంద్రీకరణకు తెరలేపి గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర లోనే రాజకీయ నాయకులు ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాల అమలు అనేది చూడలేదని అది కేవలం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమైందని సుభద్ర పేర్కొన్నారు. ఆర్థిక సంఘం నిధులను రాష్ట్రాలకు కేటాయించిన వెంటనే ఏ ప్రభుత్వం వెంటనే పంచాయితీలకు కేటాయించిందో ప్రతిపక్షాలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రతిష్టను మసక బర్చాలని ప్రతిపక్షాల చేస్తున్న కుట్రను అందరూ గమనిస్తున్నారని, ఒక పక్క 14, 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయిస్తూ మరో పక్క ఏ గ్రామంలో ఏ సమస్య ఉన్నా పరిష్కారానికి ప్రతి గ్రామ సచివాలయానికి రూ.20లక్షలు కేటాయించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిదని పల్లెలను ఇంతగా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి ఏ ప్రభుత్వంలోనైనా చూశామా? అని సుభద్ర ప్రశ్నించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్న సమస్యలపై చర్చించారు. ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అత్యవసరంగా చేయాల్సిన పనులు గురించి ఈ సమావేశంలో మాట్లాడారు. కొన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలపై సుభద్ర దృష్టికి సర్పంచ్లు తీసుకొచ్చారు. అధికారుల విధి నిర్వహణపై క్షుణ్ణంగా సర్పంచ్లో చర్చించారు.

## వికేంద్రీకరణ బైక్ ర్యాలీలో ఉద్రిక్తత

### ఒక వ్యక్తి ఆత్మ హత్యాయత్నం.. బైక్ దగ్ధం

చోడవరం అక్టోబర్ 13 ప్రభాతవార్త



రాష్ట్ర వికేంద్రీకరణ విశాఖ రాజధానికి మద్దతుగా గురువారం జేఏసీ ఆధ్వర్యంలో చోడవరంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఒక యువకుడు ఆత్మహత్యయత్నానికి పాల్పడగా ఒక బైక్ కూడా దగ్ధమైంది. వివరాలు పరిశీలిస్తే.. విశాఖ రాజధానికి మద్దతు తెలుపుతూ గంధవరం నుంచి చోడవరం వరకు శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించిన బైక్ ర్యాలీ అనంతరం చోడవరం కొత్తూరు జంక్షన్లో మూడు రాజధానులకు మద్దతుగా సిహెచ్ శ్రీనివాసరావు అనే వ్యక్తి ఆత్మాహుతికి పాల్పడ్డాడు. ఆయన ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆయన మోటార్ బైక్కు కూడా నిప్పంటించే నేపథ్యంలో శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ చాకచక్యంగా వ్యవహరించి ఆత్మాహుతికి పాల్పడిన వ్యక్తిని కాపాడారు. బైక్ మాత్రం దగ్ధమైంది. అనంతరం గాయాలు పాలై ఆసుపత్రిలో చేరిన శ్రీనివాసరావును శాసనసభ్యులు ధర్మశ్రీ వెళ్లి పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ విశాఖపట్నం రాజధాని ప్రాంతంగా ఉండడం ఎంత అవసరమో ఈరోజు జరిగిన ఈ ఆగ్రహావేశ సంఘటనే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా స్వార్థ శక్తుల, కుట్ర దారుల ఉచ్చులో పడకుండా విశాఖ రాజధానిగా ఏర్పడడానికి శాంతియుతంగా రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ ర్యాలీలో జేఏసీ ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 16న ప్రోత్సాహక అవార్డ్స్ -2022

విశాఖపట్నం, ప్రభాతవార్త

నటులను, డైరెక్టర్లను, రచయితలను, నిర్మాతలను, ఇతర సభ్యులను ప్రోత్సహించేందుకు 'జీ' నిర్వహిస్తున్న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పంక్షన్ ఈ నెల 16న జీ తెలుగులో ప్రదర్శిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈసారి కుటుంబం అవార్డ్స్ మునుపెన్నడూ లేనంత గ్రాండ్గా నిర్వహించామని వందలాదిగా సినీ, టీవీ తరలివచ్చారని శ్రీముఖి, సుధీర్, ప్రదీప్ యాంకర్లుగా వ్యవహరించగా విభిన్న కేటగిరిల్లో అవార్డ్సను అందజేయనుందని నిర్వాహకులు తెలియజేసారు.

## కేజీపురంలో విజయవంతమైన నేత్ర వైద్య శిబిరం

మాడుగుల అక్టోబర్ 13 ప్రభాతవార్త




మాడుగుల మండలం కేజీపురం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. విశాఖ ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని స్థానిక జనసైనికులు నిర్వహించారు. సుమారు రూ.50 వేల వ్యయంతో నిర్వహించిన ఈ శిబిరానికి 268 మంది నేత్ర రోగులు హాజరై తనిఖీలు నిర్వహించుకోగా వారిలో 37 మందిని నేత్ర శాస్త్ర చికిత్సలకు ఎంపిక చేసి విశాఖ ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలకు తరలించారు. అలాగే అత్యవసరమైన 27 మందికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి జనసేన తరపున కాళ్ళ హరి బాలకృష్ణమూర్తి ధన్యవాదాలు తెలిపారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

మాడుగుల అక్టోబర్ 13 ప్రభాతవార్త



అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఎట్టి పరిస్థితుల్లో ఆగకూడదని కే.కోటపాడు జెడ్పీటీసీ, మాడుగుల నియోజకవర్గ ఇన్చార్జి అనురాధా అన్నారు. గురువారం ఆమె కె.కోటపాడు మండలం ఆర్లి శివారు ఎరకన్న పాలెం, పాతవలస గ్రామల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇదే సందర్భంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఆగరాదని సూచించారు.పథకాల లబ్ధి మొత్తాన్ని అంకె లతో సహా ప్రజలకు అర్థవంతంగా వివారించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆమెను అభి నందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు రెడ్డి జగన్ మోహన్, ఎంపిడిఓ, గ్రామ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ ఈ క్రాప్ త్వరతగతిన పూర్తి చేయండి

మాడుగుల అక్టోబర్ 13 ప్రభాతవార్త




ఈ క్రాప్, ఈకేవైసీ పనులను త్వరతగతిన పూర్తిచేయాలని ఎండిఓ పి.మీనా కుమారి ఆదేశించారు. గురువారం ఆమె మండలంలో గల వివిధ సచివాలయంలో సందర్శించి అక్కడ జరుగుతున్న ఈ పంట నమోదు ఈ కేవైసీ పనులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్న పనులను వాటి రికార్డులను కూడా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం కోడూరు సత్యవరం కేవల్లాపురం ఆవురువాడ కింతలి గ్రామాల్లో గల సచివాలయాలను పరిశీలించారు. అలాగే సత్యవరం ఊరువాడ గ్రామాల్లో నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ షెడ్లను పరిశీలించారు. అలాగే ప్రయారిటీ భవనాల నిర్మాణాలను కూడా ఎండిఓ పరిశీలించారు.

## ఈ క్రాప్ రైతులు ఈకేవైసి చేయించుకోవాలి



మాడుగుల అక్టోబర్ 13 ప్రభాతవార్త

ఈ క్రాప్లో పంటవివరాలు నమోదు చేసుకున్న ప్రతీ రైతు తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకోవలని మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో మాడుగుల మండల పరిధిలో అన్నిరకాల పంటలు కలిపి 19415 ఎకరాల విస్తీర్ణంలో 15659 మంది రైతులు పంటలు సాగు చేస్తుండగా వారిలో ఇప్పటివరకు 12210 మంది రైతులు ఈకేవైసీ చేయించుకోవడం జరిగిందన్నారు. మిగిలిన రైతులు కూడా ఈ నెల 14వ తేదీ లోపల తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవలని ఆయన కోరుతున్నారు. ఈ క్రాప్లో పంట వివరాలు నమోదుచేసుకుని ఈ కేవైసి చేయించుకున్నట్లయితే వ్యవసాయశాఖ ద్వారా అన్ని రకాల రాయితీలు పొందవచ్చని కాబట్టి విధిగా రైతులందరు ఈకేవైసీ చేయించుకోవాలని రైతులను కోరుతున్నారు. పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి అమ్మాలన్న, పంట నష్టం సంభవించినపుడు ప్రభుత్వం నుండి పరిహారం పొందాలన్న ఈకేవైసీ తప్పనిసరని ఆయన అన్నారు.

## రైతులు, శాస్త్రవేత్తలతో ముఖాముఖి

చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబర్ 13 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి సూచనల మేరకు ప్రతీ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అధికారులు, రైతులు, శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సలహా మండలి వైస్ ఛైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలోని పట్టు పురుగులు, ఉద్యాన తోటల పెంపకాన్ని, చిన్నగెడ్డ గ్రామంలో వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, లమ్మసింగి, గొందిపాకలు గ్రామంలో పంటలను పరిశీలించారు. గిరిజన ప్రాంతంలో పండించే పంటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 15వ, జిల్లా కార్యక్రమం అల్లూరి జిల్లాలో నిర్వహించామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో రైతులను అభివృద్ధి పరచే అంశాలపై రైతులు, శాస్త్రవేత్తలతో చర్చిస్తున్నామన్నారు. రైతులు, శాస్త్రవేత్తలు, అధికారులకు అవినాభావ సంబంధం ఉందన్నారు. ముఖ్యమంత్రి సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఎక్కడికి వెళ్లినా ఆ ప్రాంతంలోని రైతులు, అధికారులతో కొత్త పంటల విధానం గురించి చర్చిస్తున్నామన్నారు. రైతులకు ఉపయోగపడేదేదైనా దానిని అభివృద్ధి చేస్తామన్నారు. ఏజెన్సీలో సేంద్రీయ ఎరువులతో పంటలు పండిస్తున్నారన్నారు. లాభాలు తక్కువగా వచ్చే చిన్నచిన్న రైతులకు ఏం చేయాలనే దాని గురించి ఆలోచిస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్తో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఇది వరకు రోజుల్లో రైతులు కాఫీ గింజలు ఎండ బెట్టుకున్న దానిలో విక్రయించి అన్ని ఖర్చులు చూసుకునేవారన్నారు. గత 4 ఏళ్లలో ఏకో ఫల్పింగ్లో సుమారు 1,100 టన్నుల కాఫీ పప్పు ఆడించారన్నారు.2019-2020లో కిలోకి రూ.6, 2020-2021లో కిలోకి రూ.4, 2021-2022లో కిలోకి రూ.8 చొప్పున బోనస్ ఇచ్చారన్నారు. ఈ ఏడాది 6 వేల టన్నులు కాఫీ పప్పు ఆడించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారన్నారు. గత యేడాది కాఫీ ఛైర్మన్ వైఎస్ఆర్ జీవిత సాఫల్య అవార్డ్ అందుకున్నారు. గిరిజన రైతులకు ఏం చేస్తే అధిక లాభాలు చేకూరుతాయో వాటిపై దృష్టి సారిస్తున్నామన్నారు. అరకు ఎంపి గొడ్డేటి మాధవి, పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జిల్లా పరిషత్, గిరిజన సహకార సంస్థ చైర్మన్లు జల్లిపల్లి సుభద్ర, శోభాస్వాతి రాణి, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపిపి కోరాబు అనుషాదేవి, చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, మండల మైనార్టీ అధ్యక్షుడు పెద నాగురు, వైకాపా మండలాధ్యక్షుడు మోరి రవి, వ్యవసాయ శాఖ సిబ్బంది, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## చాపరాతిపాలెంలో ఇంటింటికి కొళాయి ప్రారంభించిన ఎంపీపీ

గూడెంకొత్తవీధి అక్టోబర్ 13ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం పెదవలస పంచాయితీ చాపరాతిపాలెం గ్రామంలో జల జీవన్ మిషన్లో భాగంగా ఇంటింటికి కొళాయి జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి ప్రారంభించడం జరిగింది. అనంతరం ఎంపీపి మాట్లాడుతూ ఏ ఆడపడుచుకు నీటి కష్టాలు ఉండకూడదనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా నీటిసరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. ఆడపడుచులకు చేయూతను భరోసాను ఇస్తూ అన్ని విధాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆదుకుంటుందని నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు, గూడెంకొత్తవీధి మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, స్థానిక సర్పంచ్ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలలో భూ రైతులతో ఎమ్మార్వో సమావేశం

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) అక్టోబర్ 13 ప్రభాతవార్త



జగనన్న భూ హక్కు భూ రక్ష సర్వే సక్రమంగా నిర్వహించి మండలంలో వివాద రహిత భూములను అందిస్తామని జీకేవీధి తహశీల్దార్ జి.రాజ్కుమార్ తెలిపారు. సోమవారం బొడ్డమాను పాకలు, కంపుమాను పాకలు గ్రామాలలో భూ యజమానులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలో మొదటిగా బొడ్డమానుపాకలు, కంపుమానుపాకలు, కొండవాడ గ్రామాలలో రీ సర్వే చేపడుతున్నామన్నారు. ఇద్దరు సర్వేయార్లు, ఇద్దరు వీఆర్వోలు, ఇద్దరు వీఆర్ఏలతో కూడిన టీంలు రెవెన్యూ రికార్డులతో గ్రామాలకు వెళ్లి ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములు, గ్రామ సరిహద్దులు, సాగుభూములను పరిశీలించి రీ సర్వే జరుపుతారన్నారు. దీనివల్ల వెబ్ ల్యాం డ్లో ఉన్న సమస్యలను పారదర్శకంగా పరిష్కారం జరుగుతుందన్నారు. తద్వారా వివాదాలు లేని ఖచ్చితమైన భూహక్కు పత్రాలు భూ యజమానులకు అందించేందుకు జగనన్న భూ హక్కు భూ రక్ష ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ భూ సర్వే రైతులకు అన్ని విధాల లాభదాయకమని రీ సర్వేలో రైతులు విధిగా పాల్గోనాలని సూచించారు. ఆర్ఐ మహదేవ్ మండల సర్వేయర్ శ్రీను వీఆర్వోలు పద్మ, రామారావు గ్రామ సర్వేయర్లు వీఆర్ఏలు పాల్గొన్నారు.

## హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కోటవురట్ల(నర్సీపట్నం), అక్టోబర్13 ప్రభాతవార్త



ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్, నాబార్డ్ సంస్థ సంయుక్తంగా చేపట్టిన హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ జోనల్ మేనేజర్ సిహెచ్ పవన్‌కుమార్ కోరారు. గురువారం కైలాసపట్నం గ్రామంలో గల ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ సర్వీస్ కేంద్రం వద్ద సిపి,ఎస్.ప్రియాంక ఆధ్వర్యంలో హెల్త్ ఇన్సూరెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ మాట్లాడుతూ ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకు, నాబార్డ్ సంస్థ వారు సంయుక్తంగా ఆరోగ్య భీమా సౌకర్యాలను నిరుపేదలకు చేరువ చేయాలనే సంకల్పంతో తక్కువ ప్రీమియంతో ఎక్కువ ఆరోగ్య భీమా కలిగేలా అద్భుతమైన పాలసీని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. 18 సం.ల నుండి 75 సం.లు నిండిన వారు రూ.129 పాలసీని తీసుకున్నట్లయితే ఏడాదిలోపు రూ.10,000 విలువచేసే ఆరోగ్య బీమాను పొందగలరన్నారు. ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంక్ సిబ్బంది లక్ష్మి ఖాతాదారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపమాక శివాలయంలో క్లీనింగ్ పనులు : చైర్మన్ చెరుకూరి

నక్కపల్లి, అక్టోబరు 13 ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక శివాలయంలో కార్తీకమాసం ఉత్సవాలను దృష్టిలో వుంచుకుని గురువారం ఉదయం నుంచి క్లీనింగ్, శానిటేషన్ పనులను ప్రారంభించారు. ఆలయ చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కూలడానికి సిద్ధంగా వున్న చెట్ల తొలగింపు, ఇతర వ్యర్థాల తొలగింపు పనులను చేపట్టారు. కార్తీకమాసం నెల రోజులు శివాలయం భక్తులతో కిటకిటలాడుతుంది. అందుచేత భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈ సంవత్సరం ముందు నుంచి ఏర్పాట్లు చేపడుతున్నారు. భక్తులు, దాతలు కార్తీక మాసం ఉత్సవాలను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని చైర్మన్ వెంక టేశ్వరరావు కోరారు. పది రోజుల పాటు శివాలయంలో పరిశుభ్రత, ఇతర అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు కొప్పిశెట్టి హరి బాబు, నరిశే హరిబాబు, గోర్స శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో ఈ పంటను నమోదు చేసుకోవాలి

పద్మనాభం అక్టోబర్ 13, ప్రభాతవార్త

పద్మనాభం మండలంలో గురువారం ఈ క్రాఫ్ట్ అమల తీరును పర్యవేక్షించడానికి వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఈ వెంకటేశ్వర్లు పద్మనాభం మండలంలో గంధవరం పొట్నూరు పంచాయితీలను సందర్శించడం జరిగినది. రైతులు వేసిన ఈ పంటలను విఏఏలు సక్రమంగా ఈ క్రాఫ్ట్ చేశారా లేదా అని గ్రామ రైతులను సర్పంచులను అడిగి తెలుసుకున్నారు. చిన్నచిన్న లోటుపాటులను గుర్తించి తగు సూచనలను విఏఏ వీఆర్వో వ్యవసాయ అధికారికి వివరించారు. అలాగే ఈ కేవైసీ ప్రతి రైతు ఈనెల 14వ తేదీ లోపు సంబంధిత ఆర్.బి. కే.సెంటర్ల వద్దకు వెళ్లి బయోమెట్రిక్ చేయించుకోవాలని చెప్పారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతుకు ఈ కేవైసీ చేయాలని మండల వ్యవసాయాధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి డి.అప్పలస్వామి భీమిలి సహాయ సంచాలకులు బి.విజయప్రసాద్, గంధవరం సర్పంచ్ మురళీ రాజు, ఎంపీటీసీ బి.రామరాజు, వీఆర్వో విఏఏలు రైతులు పాల్గొన్నారు.

## మహారాజా కుటుంబంతో ఆటలా...

### -వైద్యశాల పేరు మార్పుపై స్పందించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



ఉదార స్వభావానికి, త్యాగానికి, సమాజ సేవకు ఆదర్శం విజయనగరం రాజవంశీయుల సొంతమని, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా నిత్యం తపించే మంచి మనసున్న మహారాజులు పూసపాటి గజపతి రాజులు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. విజయనగరంలో ఉన్న మహారాజా ఆసుపత్రి పేరు మార్చాలన్న ఆలోచన జగన్ రెడ్డికి ఎందుకొచ్చిందో అర్థం కాలేదని గంటా నూకరాజు అన్నారు. రాజవంశీయుల వ్యవస్థ పోయి ప్రజా స్వామ్యం అమలులోకి వచ్చిన తరువాత పూసపాటి గజపతి రాజు వంశీయుల పేరుమీద ఉన్న వేల ఎకరాలను ప్రజలకు ధారాదత్తం చేసిన చరిత్ర జగన్ రెడ్డి తెలుసుకోవాలని అన్నారు. ఉత్తరాంధ్రకే పేరు గాంచిన ఆంధ్రా యూనివర్సిటీకి 600 ఎకరాలు ఇచ్చిన సంగతి, కోరుకొండ సైనిక్ స్కూల్కి 1200 ఎకరాలు దానం చేసిన సంగతి, అదేవిధంగా ఎన్నో దేవాలయాలు, మరెన్నో ఆశ్రమాలకు వారి ఆస్తినంతా ప్రజలకోసం ధారాదత్తం చేసిన సంగతి తెలుసుకోవాలని అన్నారు. 108 దేవాలయాలకు అణువంశిక ధర్మకర్తలుగా వ్యవహారిస్తున్నారంటే అది పూసపాటి వంశీయుల గొప్పతనమని గంటా నూకరాజు అన్నారు. ప్రజా ఆరోగ్యానికి రక్షణగా ఉండాలనే సంకల్పంతో విజయనగరంలో మహారాజా పేరు మీద ఆసుపత్రి ఏర్పాటు చేసి రోజుకు కొన్ని వందలమందికి మెరుగైన వైద్యం అందిస్తున్న ఆసుపత్రి పేరు మార్చాలన్న దుర్బుద్ధి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకొచ్చిందని నిలదీశారు. పేర్లు మార్చడం, కూల్చడం తప్పా మరేమి చేతకాని మీకు రాజ వంశీయుల గొప్పతనం గురించి ఏమి తెలుస్తుందని గంటా నూకరాజు ఘాటుగా ప్రశ్నించారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తగా ఉన్న పూసపాటి అశోకగజపతి రాజుని తొలగించే ప్రయత్నం చేశారు. హైకోర్టు మొట్టికాయలు వేయడంతో తలదించుకొనే పరిస్థితికి వచ్చారు. మొన్న ఎన్టీఆర్ వైద్య కళాశాల పేరును మార్చే ప్రయత్నం, నేడు మహారాజా ఆసుపత్రి పేరు మార్చే ప్రయత్నం.. ఇది తప్పా ఈ మూడున్నర సంవత్సరాలలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమి లేదని అన్నారు. అదీకాకా రాజధాని అమరావతిని కాకుండా మూడు రాజధానులు అంటూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తూ, ప్రాంతాలమధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇదే ఈ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమా..? అని గంటా నూకరాజు ప్రశ్నించారు. ప్రభుత్వ పనితీరు మారాలని, వ్యవస్థలను, సంస్థలను నాశనం చేసేవిధంగా ఉండకూడదని హితవు పలికారు.

## స్మశాన వాటిక ముంపు ... స్పందన లేని అధికారులు

భీమునిపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



జీవీఎంసీ పరిధి చిల్లపేటకు సంబంధించిన పక్క పక్క గ్రామాల ప్రజలు చిల్లపేట, జీరుపేట, రెల్లివీది, ఎస్.సి.కాలనీ అనేకమంది ప్రజలకు ఈ స్మశాన వాటిక లోనే కర్మకాండలు చేస్తారు. అనేక దఫాలు ఈ సమస్యపై పెద్దలు కూడా సంబంధిత అధికారులకు చెప్పినప్పటికీ అతీ గతీ లేదని రెడ్డి సంఘం యూత్ అధ్యక్షులు, 2వ వార్డు జనసేన నాయకులు నీలాపు శంకర్ రెడ్డి అన్నారు. వర్షాకాలంలో పుర ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ స్మశాన వాటిక చాలా దారుణంగా తయారయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్ళు తెరిచి, ఇక్కడ ప్రజలకు సరైన న్యాయం చేస్తారని కోరుతున్నామని తెలిపారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్‌లో డార్మిటరీ ఏర్పాటుకు చర్యలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పైభాగంలో 20 పడకలతో కూడిన డార్మిటరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుం టున్నట్లు పలాస డిపో మేనేజర్ జె.శ్రీనివాసులు చెప్పారు. ఆయన కాంప్లెక్స్‌ను పరిశీలించారు. శాని టేషన్ దుస్థితిని గమనించి పారిశుధ్య నిర్వహణను కాంట్రాక్ట్ పద్ధతిలో అప్పగిస్తామని చెప్పారు. ప్రస్తుతం 52 సర్వీసులు నడుస్తున్నాయని చెప్పారు. సుమారు 30 మంది ఆర్టీసీ సిబ్బంది అద్దె గదుల్లో ఉండడం వల్ల నెలకు 42వేల రూపాయలు అద్దె భారంగా మారుతుందని చెప్పారు. మోటారు పని చేయకపోవడంపై గమనించి వెంటనే చర్యలు తీసుకున్నారు. కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలాలను లీజుకు ఇస్తామని చెప్పారు. డిసెంబర్ లోగా కంట్రోల్ పాయింట్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మౌళిక వసతుల మెరుగుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని అంగన్వాడీ కేంద్రాలకు దశల వారీగా శాశ్వత భవనాలు నిర్మాణం చేపడుతున్నట్లు ఐసిడిఎస్ రూరల్ సూపర్‌వైజర్ నీలవేణి చెప్పారు. బుడ్డెపుపేట 1 అంగన్వాడీ కేంద్రం 2016లో ఉపాధిహామీ పథకం కింద మంజూరై ప్రస్తుతం పునాది దశలో ఉందని చెప్పారు. నాడునేడు 2వ దశలో మండపల్లి 3 కేంద్రం మంజూరైందని చెప్పారు. అద్దెభవనంలో నిర్వహిస్తున్న బుడ్డెపు అంగన్వాడీ కేంద్రాలను వేరే ప్రాంతానికి తరలించాలని సర్పంచ్ శశిరేఖ మామయ్య కోరడంతో పిఓ నాగరాణి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా మండపల్లి అంగన్వాడీ కేంద్రంలో పాము ప్రత్యక్షం కావడంతో కొద్దిసేపు కలకలం రేగింది. అంగన్వాడీ కార్యకర్తలు మస్క జ్యోతి, శారదలు అప్రమత్తంగా వ్యవహరించడంతో సుమారు 30 మంది చిన్నారులను సురక్షితంగా కాపాడగలిగారు.

## పూజారి కుటుంబానికి ఆర్థికసాయం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



తేలుకుంచి గ్రామ రామాలయం పూజారి కుటుంబానికి ఆర్థికసాయం చేశారు. పూజారి కుమారుడు కాలు అగ్నిప్రమాదానికి గురి కావడంతో యువ భారత్ సేవా ఫౌండేషన్ 5వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

## ఆశోక్‌గారూ... సవతితల్లి ప్రేమమెందుకో?

కవిటి, అక్టోబరు13ప్రభాతవార్త:



ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే ఆశోక్ గారూ... శ్రీకాకుళంజిల్లా రా ష్ట్రరాజదాని చేయాలంటూ సవతితల్లి ప్రేమమెందుకు చూపుతున్నారో మీకే తెలియాలంటూ రాష్ట్రగ్రీన్ అండ్ బ్యూటిషియన్ చైర్మన్ నర్తు రామారావు వ్యంగంగా ఎద్దేవాచేసారు. ఈ మేరకు గురువారంనాడు కొత్తపుట్టుగ గ్రామములో నర్తు స్వగృహ ప్రాంగణంలో విలేకర్లకు పత్రికా ప్రకటన విడుదల చేసారు. సుమారు 14ఏళ్ళపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన మీ నాయకుడు చంద్రబాబు హాయాములో శ్రీకాకుళంజిల్లా వెనుకబడిన జిల్లా అని గుర్తుకురాలేదా?ఇప్పుడు వికేంద్రీకరణ పేరుతో రాష్ట్రాభివృద్ధిని కాక్షింస్తున్న జగన్మోహన్‌రెడ్డిపై సంబంధిత మంత్రులపైన విమర్శలు గుపి ్పంచడం మీకు తగునా అంటూ ధ్వజమెత్తారు. ఆశోక్‌గారూ మీకు విశాఖపట్నం రాజధాని వద్దన్నపు ్పడు మీరు శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి మరలా పోటీచేయండి మీపరిస్థితి మీకే తెలుస్తుందని అన్నారు. శ్రీకాకుళం అభివృద్ధి చెందలేదని మీరే ఒపు ్పకున్నారు. మరి మీపరిపాలనలో ఎందుకు అభివృద్ధి చెయ్యలేదు అంటూ విమర్శలు గుప్పించారు. రియల్ ఎస్టేట్ వ్యాపాం నిమిత్తం గురించి అమరావతి రాజదానిని నిర్ణయించక పూర్వమే చంద్రబాబునాయుడు సామాజిక వర్గం తక్కువ రేట్లకే భూములు కొనుగోళ్ళు చేయడం నిజముకాదా అంటూ విమర్శలు గుప్పించారు. అభివృద్ధి చేయలేక మేము అబివృద్ధి చేస్తుంటే విమర్శలు చేస్తూ పోతే ఊరుకొనేదిలేదంటూ అన్నారు. ఈ కార్యక్రమములో ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, మాజీ ఎంపిపి పిఎం తిలక్, సర్పంచ్ బద్రి ప్రకాష్, రవిప్రదాన్, ఎంపిటిసి బడ్డాయి మురళీ, ప్రవీణ్, కాకర్ల ప్రదీప్, సర్పంచ్ ప్రతినిధి వల్లయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎంఎల్సీ

పాలకొండ, అక్టోబర్ 13 ప్రభాతవార్త



పాలకొండ మండలం అంపిలి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంఎల్సీ పాలవలస విక్రాంత్ గురువారం శంకుస్థాపన కార్యక్రమంలో తన చేతులమీదుగా టెంకాయను కొట్టి ప్రారంభించారు. గ్రామంలో 2.75 లక్షల రూపాయల నిధులతో బిసిరోడ్డు నిర్మాణం, గ్రామంలో కాంపౌండ్‌వాల్ నిర్మాణం, నూతన సచివాలయానికి మట్టి ఫిల్లింగ్ కార్యక్రమాలను ఎంఎల్సీ చేతులమీదుగా ప్రారంభం జరిగింది. పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇఇ ఎన్.వెంకటరావు, ఆర్డబ్ల్యుఎస్ డిఇ పి.ఢిల్లీశ్వరరావు, ఎంపిడిఒ. దొణ శ్రీనాథులతో పాటు గ్రామ సర్పంచ్ లోలుగుమహేశ్వరరావు, మాజీ సర్పంచ్ బూరాడ తేజేశ్వరరావు, ఎం.సింహపురం సర్పంచ్ రణస్థలం రాంబాబు, పాలకొండ పిఏసిఎస్ అధ్యక్షులు లోలుగు నారాయణరావు, సీనియర్ వైసిపి నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

పాలకొండ, అక్టోబర్ 13 ప్రభాతవార్త



పాలకొండ నియోజకవర్గంలోని టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, కొత్త ఓటర్లను నమోదు చేయించాలని, బూత్‌లెవెల్ ఏజెంట్ల జాబితాను తయారు చేసి సంబంధిత ఎలక్షన్ అధికారులకు అందజేయాలని నియోజకవర్గ ఇన్చార్జి నిమ్మక జయకృష్ణ పార్టీ శ్రేణులకు సూచించారు. గురువారం పాలకొండ పార్టీ కార్యాలయంలో యూనిట్ ఇంచార్జ్‌లు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రానున్న పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికలకు టిడిపి పార్టీ బలం చూపాలన్నారు. అర్హులైన పట్టభద్రులకు ఓటు హక్కు కల్పించేలా చూడాలన్నారు. అలాగే జనవరి 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కలిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మండల అధ్యక్షుడు గండి రామినాయుడు, ప్రధాన కార్యదర్శి కోడి శ్రీరాం, తెలుగుయువత అధ్యక్షుడు, టిఎన్ఎస్ఎఫ్ నివర్తి, శశి, మాజీ సర్పంచ్ కోట నంగం నాయుడు, మండల యువత, ఎస్సి సెల్ అధ్యక్షులు సిరిపురపు జగదీష్, సువన్న, సుందరరావు, మీసాల శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఆర్‌డిఒకు ఘనంగా వీడ్కోలు

పాలకొండ, అక్టోబర్ 13 ప్రభాతవార్త



పాలకొండ రెవెన్యూ డివిజనల్ అధికారిణిగా పనిచేసి పార్వతీపురం మన్యం జిల్లాకు బదిలీ అయిన కె.హేమలతకు పాలకొండ రెవెన్యూ అసోసియేషన్, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన ఈ సత్కార కార్యక్రమంలో ఆమెను పుష్పగుచ్ఛాలతో, దుశ్శాలువలతో సన్మానించి జ్ఞాపికలను బహూకరించారు. అతి తక్కువ కాలంలో పాలకొండ అధికా రులు, ప్రజల మన్ననలు పొందిన ఆర్డీఓ హేమలతకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ సావిత్రి, సీతంపేట తహశీల్దార్ నరసింహమూర్తి, ఎన్జీఓ సంఘ గౌరవాధ్యక్షులు లిల్లిపుష్పనాధం, డిప్యూటీ తహశీల్దార్ బి.బుచ్చిబాబు, వీఆర్వోలు బలివాడ శ్రీనివాసరావు, రమేష్, వీరఘట్టం ఆర్ఐ ప్రసాదరావు, జూనియర్ అసిస్టెంట్ నరసింహరావు, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల్లో చైతన్యం రావాలి

పాలకొండ, అక్టోబర్ 13 ప్రభాతవార్త



పాలకొండ నియోజకవర్గ నాయకులు గర్భాన సత్తిబాబు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ అక్కడి మహిళలతో మమేకమై జనసేన పార్టీ సిద్ధాంతాలు, ప్రయోజనాలను వివరిస్తున్నారు. గురువారం మండలంలోని వీరిరాముడిపేటలో పల్లెపల్లెకు జనసేన కార్యక్రమం ఆరోజున నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భాన సత్తిబాబు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం, ప్రతి పక్ష ప్రభుత్వాలు ఓటర్లను ప్రలోభపెట్టే పథకాలు ప్రవేశపెడుతూ ప్రజల నుండే పన్నుల రూపంలో వసూలు చేస్తున్నాయన్నారు. ఈ పరిస్థితిపై మహిళల్లో చైతన్యం వచ్చినపుడే సమాజం మంచి పరిపాలన సాగుతుందని, అది ఒక్క జనసేన పార్టీతోనే సాధ్యమని తెలిపారు. అయితే గ్రామాల్లో విశేష స్పందన వస్తున్నట్లు గర్భాన తెలిపారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీకు మద్దతు అందివ్వాలని పల్లెపల్లెల్లో పిలుపునిస్తున్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు జనసేన నాయకులు మిడితాన ప్రదీప్, గర్భాపు నరేంద్ర, ఎం.యోగేష్, ఎన్.సూర్యకిరణ్, నారాయణరావు, నరసింహ, గణేష్ తదితరులున్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన సదస్సు

పాతపట్నం, అక్టోబర్ 13 ప్రభాతవార్త

పాతపట్నం మండలం తుంబూరు గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న మూడు పంచాయతీల సర్పంచ్‌లతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓటు నమోదు గూర్చి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఓటర్ నమోదు కార్యక్రమంలో మండల పట్టభద్రుల ఓటర్లు పర్యవేక్షకులు కొండాల అర్జునరావు, ఎంపిపి ప్రతినిధి రిటైర్డ్ ఉపాధ్యాయులు గజ్జల భాస్కరరావు, ఏనుగుతల సూర్యం పాల్గొని ఆ సచివాలయ పరిధిలో సర్పంచ్‌లైన వెంకటరమణ, ఉమామహేశ్వరరావు, అన్నాజీరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌తో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.

## అల్లి గిరిజన గ్రామ పంచాయతీలో గ్రామసభ

కొత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని మారుమూల గిరిజన గ్రామ పంచాయతీ అల్లిలో గురువారం గ్రామ నిర్వహించ డమైంది. గ్రామ సభకు అధ్యక్షులుగా అల్లి సర్పంచ్ సవర ఎలెశ్వని వహించగా సచివాలయ కార్యదర్శి కె.సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగినట్లు కార్యదర్శి తెలిపారు. ప్రధానంగా పంచాయతీ పరిధిలో ఇంత వరకు జరిగిన అభివృద్ధి పనులు వివిధ ప్రభుత్వ పథకాలు సమస్యలు గురించి చర్చి ంచినట్లు ఆయన తెలిపారు. వార్షిక ఆదాయ వ్యయాలు చదివి వినిపించడమైందని తెలిపారు. అలాగే ఉపాధి హామీ పథకంలో భాగంగా రానున్న కాలంలో చేయాల్సిన కొత్త పనులు గురించి ప్రజలతో సమీక్షించి గుర్తించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా భూమి అభివృద్ధి పనులు స్లైడింగ్స్ స్మశానం వద్ద చదును చేయడం, వ్యవసాయ భూములు చదును చేయడం వంటి పనులు గుర్తించినట్లు తెలిపారు. దీంతోపాటు కురిగాం పంచాయతీ పరిధిలో జరిగిన మరో గ్రామసభ కార్యక్రమానికి కురిగాం సర్పంచ్ సీపాన అశోక్‌కుమార్ అధ్యక్షత వహించగా కార్యదర్శి కె.సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎస్.ఎలెశ్వని, ఎస్.అశోక్‌కుమార్‌లతో పాటు సచివాలయ సిబ్బంది, బ్రెడ్స్ ఎన్‌జిఓ ప్రతినిధి ఆర్.హేమలత, వెలుగు ప్రతినిధి ఎ.చిరంజీవి, ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టైప్2 మధుమేహానికి లోబెగ్లిటజోన్‌ను ఆవిష్కరించిన తొలి ఔషధ సంస్థగా గ్లెన్‌మార్క్

బలగ, అక్టోబర్ 13 ప్రభాతవార్త

పెద్దల్లో అనియంత్రిత థియాజోలిడైన్‌డియోన్ లోబెగ్లిటజోన్ (లోబెగ్లిటజోన్) మందును తొలి ఔషధ సంస్థగా సృజనాత్మకత ఆధారిత అంతర్జాతీయ ఔషధ సంస్థ గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (గ్లెన్‌మార్క్) నిలిచింది. ఎల్‌ఓబిజి అనే బ్రాండు పేరుతో ఈ మధుమేహ నియంత్రణ మందు అమ్మకాలు జరుగుతాయి. ఇందులో లోబెగ్లిటజోన్ (0.5 ఎంజీ) ఉంటుంది. వైద్యుల సూచన మేరకు రోజుకు ఒక టాబ్లెట్ తీసుకోవాలి. దీని వల్ల మధుమేహ రోగుల్లో గ్లైసీమిక్ ఇండెక్స్ నియంత్రణ మెరుగు పడుతుంది. భారతీయుల్లో ఇన్సులిన్ నిరోధకత చాలా ఎక్కువ. దాని వల్ల ఇలాంటి వారిలో అనియంత్రిత టైప్2 మధుమేహ చికిత్సకు జనరల్ ఓబిసి ఒక మంచి చికిత్సా పద్ధతి అవుతుందని గ్లెన్మార్క్ ప్రతినిధి వెల్లడిరారు.

## దీపావళి పండుగ ఆఫర్‌ను ప్రారంభించిన డిహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్ ఇండియా

సరుబుజ్జిలి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

ప్రపంచ అగ్రగామి ఇంటర్నేషనల్ ఎక్స్‌ప్రెస్ సర్వీస్ ప్రొవైడర్ అయిన డిహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్ రిటైల్ కస్టమర్లు 2 కిలోలకు పైబడి ఉండే అంతర్జాతీయ షిప్‌మెంట్స్‌పై 50శాతం లేదా అంతకు మించి తగ్గింపును పొందే అవకాశాన్ని అందిస్తోంది. ఈ దీపావళి ఆఫర్‌తో కస్టమర్లు తమ స్నేహితులు, కుటుంబ సభ్యులతో అనుసంధానం కావాలన్నదే డిహెచ్‌ఎల్ లక్ష్యమని డిహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ (సేల్స్ అండ్ మార్కెటింగ్) సందీప్ జునేజా చెప్పారు. 220 దేశాలు, ప్రాంతాలను కవర్ చేసే డిహెచ్‌ఎల్ యొక్క డోర్ టు డోర్ షిప్పింగ్, ట్రాకింగ్ ఆప్షన్లతో విశ్వసనీయ భాగస్వామిగా ఉండాలన్నదే తమ ఉద్దేశ్యమన్నారు. కస్టమర్లు షిప్‌మెంట్స్ స్టేటస్‌పై ఎస్ఎంఎస్‌లు లేదా ఇమెయిల్స్ ద్వారా అప్‌డేట్స్ పొందగలుగుతారని, ఈ డిస్కౌంట్ 2022 అక్టోబర్ 29 వరకు 650 డిహెచ్‌ఎల్ సర్వీస్ పాయింట్స్ వద్ద లభ్యమవుతుందని చెప్పారు.


## డబ్ల్యుడీబ్లూ ఎస్ఎన్570 పీసీ అప్‌గ్రేడర్‌ల కోసం ఎన్‌విఎంఈ ఎస్ఎస్‌డి ఒక గొప్ప బడ్జెట్

అరసవిల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

వేగవంతమైన డిజిటల్ యుగంలో పిసి పనితీరును అప్‌గ్రేడ్ చేయడానికి, పెంచడానికి చూస్తున్నామని వెస్ట్రన్ డిజిటల్ ప్రతినిధి తెలిపారు. వెస్ట్రన్ డిజిటల్ డబ్ల్యుడీ బ్లూ ఎస్ఎన్ 570 అనేది అప్‌గ్రేడ్ కోసం చూస్తే ఈ కిందివి పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. డబ్ల్యుడీబ్లూ ఎస్ఎన్570 స్లిమ్ ఎం.2 2280 ఫారమ్ ఫ్యాక్టర్‌లో అందుబాటులో ఉందన్నారు. ఇందులో 250 జీబీ, 500 జీబీ, 1 టీబీ, 2 టీబీ ఉన్నాయన్నారు. ఐదేళ్ల వారంటీతో కలదన్నారు. అమెజాన్ ప్రకారం 250 జీబీ ధర రూ.2720తో మొదలవుతుందన్నారు. 2టీబీ రూ.20,999 వరకు ఉంటుందన్నారు. 1టీబీ వెర్షన్ కోసం కంపెనీ గరిష్టంగా 3500 ఎంబిపిఎస్ రీడ్ స్పీడ్, 3000 ఎంబిపిఎస్ రీడ్‌స్పీడ్‌ను అందిస్తుందన్నారు. ఇది బ్రాండ్ అత్యుత్తమ సాటా ఎస్ఎస్‌డిల కంటే మీ సిస్టమ్ 5 రెట్లు వరకు వేగంగా అమలు చేయడంలో సహాయపడుతుందని తెలిపారు.

## ఆర్టీసీ వెనుకభాగం ఢీకొని వ్యక్తి మృతి

పాతపట్నం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



పాతపట్నం మండలం సింగుపురం గ్రామానికి చెందిన చీకటి సంపతిరావు ద్విచక్ర వాహనంపై పాతపట్నం వెళ్తుండగా అదుపు తప్పి ఆర్టీసీ బస్సు వెనుకభాగం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. చీకటి సంపతిరావు తన స్నేహితుడు డేవిడ్‌రాజుతో ద్విచక్ర వాహనంపై పాతపట్నం వెళ్తుండగా సీతారాంపల్లి గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సును తప్పించబోయి బైక్ అదుపు తప్పి ఆర్టీసీ వెనుకభాగాన్ని ఢీకొన్నాడు. సంపతిరావు తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శిథిలావస్థలో ఎంఇఓ కార్యాలయం

సంతకవిటి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల ఎంఆర్‌సిలో ఉన్న ఎంఇఓ కార్యాలయం బాగోలేక పెచ్చులు ఊడిపోతున్నాయని ఎంఇఓ బి.శాంతకుమారి తెలిపారు. ఎంఇఓ కార్యాలయంలో కూర్చుని ఉండగా పెద్ద పెచ్చు వచ్చి ఆమె పక్కన పడిపోయింది. ఆమె ఒక్కసారిగా ఉలిక్కిపడి బయటకు వచ్చేసారు. నాకు అదృష్టం ఉంది లేకపోతే ఆ పెచ్చు నాపై గాని పడి ఉంటే నేను అక్కడికక్కడే చనిపోతానని ఆమె తెలిపారు. ఈ విషయం అధికారులు దృష్టికి తీసుకు వెళ్లారు.



## మొరాయించిన 108

ఆమదాలవలస, అక్టోబర్ 13 ప్రభాతవార్త

అత్యవసర వైద్య సేవల నిమిత్తం రోడ్డుపై ప్రయాణిస్తున్న 108 వాహనం అలికాం-బత్తిలి ఎబి రహదారిపై మండల పరిధిలో మునగవలస జంక్షన్ సమీపంలో గురువారం మొరాయించింది. వైద్య సేవల కోసం కొత్తగా వాహనాలను కొనుగోలు చేసిన ప్రభుత్వం కొద్ది రోజుల్లోనే వాహనాలు మొరాయించడం చోటు చేసుకుంది. గ్రామాల్లో అత్యవసర సేవల కోసం బయలుదేరిన వాహనం ఇలా రోడ్డుపైనే నిలిచిపోవడంతో చాలా మందికి ఇబ్బందులు తప్పేలా లేవని పలువురు చర్చించుకుంటున్నారు. 108 వాహనం ఎప్పటికప్పుడు ఇలా మొరాయింపులు వలన ఇబ్బందులు తప్పవని అంటున్నారు.

## ప్రాణదాతలు జోహార్లు

రాజాం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



రక్తం లేక ఒక్క మరణం కూడా సంభవించకూడదని నైరెడ్ డైరెక్టర్ కె.శశిధర్, రాజాం రెడ్‌క్రాస్ చైర్మన్ కొత్త సాయిప్రశాంత్‌కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్ అన్నారు. గురువారం నైరెడ్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. జిఎంఆర్ సంస్థల ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని అందులో రక్తదానం కూడా విస్తృతంగా చేస్తున్నామని అన్నారు. అదే విధంగా కోవిడ్ కారణంగా రక్తదాన శిబిరాలు జరగక అదే విధంగా ప్రసవ సమయంలో గర్భిణీలకు రక్తం అందక అదే విధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి తలసేమియా, ఎనీమియా, రక్తహీనతతో బాధ పడుతున్న వారికి ప్లేట్లెట్‌తో బాధ పడుతున్నవారికి ప్రతి బ్యాచ్‌లో కూడా రక్తదాతలను ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు. ఇందులో భాగంగా ఎక్కువ మంది గిరిజన యువత రక్తదానానికి ముందుకు రావడం ఎంతో గర్వించదగ్గ విషయమని అందులో వికలాంగ విద్యార్థి గోవిందరావు ముందుకు రావడం హర్షించదగ్గ విషయం. అలాగే గ్రామీణ ప్రాంత యువత స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులు రక్తదానానికి ముందుకు రావాలని డాక్టర్ అశ్విన్ కోరారు. ఇటీవల కాలంలో కళాశాలలో పరీక్షల వల్ల రక్తదాన శిబిరాలు నిర్వహించలేకపోతున్నామని ముఖ్యంగా యువత మరియు స్వచ్ఛంద సంస్థలు విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు కె.సత్యన్నారాయణ, బి.శ్రీధర్, నైరెడ్ సిబ్బంది సి.నాగరాజు, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. రక్తదాతలకు ప్రశంస పత్రాలు అందజేశారు. నైరెడ్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

## క్రీడాకారులకు రూ.5వేలు అందజేసిన పూర్వ విద్యార్థులు

సంతకవిటి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



క్రీడాకారులకు క్రీడాభివృద్ధి కోసం తమ వంతు సహకారాన్ని అందిస్తామని 1994-95 విద్యా సంవత్సరంలో సిరిపురం జెడ్పీ హైస్కూల్‌లో చదివిన పూర్వవిద్యార్థులు రూ.5000లు అందజేశారని పాఠశాల హెచ్‌ఎం వజ్జ వెంకటరావు తెలిపారు. పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ నగదును పూర్వ విద్యార్థులు బూరాడ పెంటన్నాయుడు, శర్మ పాఠశాల హెచ్‌ఎం, పీడీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహాలక్షుమయ్య, ఆదినారాయణ, మన్మధరావు, ప్రకాశరావు స్వామి, వెంకటరమణ, రామమూర్తి, మురళి, రమణమ్మ పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా తక్షణ సహాయం రూ.10వేలు అందజేత

కోటబొమ్మాళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో ఇటీవల మృతి చెందిన దేశిల్ల సీతారాం కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా తక్షణ సహాయం పది వేల రూపాయలు జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, ఎంపిటిసి ప్రతినిధి పంకు రాము, సర్పంచ్ ప్రతినిధి బొమ్మాళి రాము, పంచాయతీ కార్యదర్శి వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా అందజేశారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## నాడు-నేడుతో రూపు మారనున్న కళాశాలలు

వీరఘట్టం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



నాడు నేడులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న పనులు పూర్తయిన తర్వాత ప్రభుత్వ కళాశాలలు రూపురేఖలే మారిపోతాయని జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి జి.మంజులావీణ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేజ్ 2 కింద 61 లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న పనులను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి ఆలోచనతో ప్రవేశపెట్టిన నాడునేడు పనులు నాణ్యతతో జరగాలన్నారు. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోను రాజీ పడవద్దని గట్టిగా నొక్కి వక్కాణించారు. నిర్మాణాలు చూడ ముచ్చటగా, ఎంతో ఆకర్షణీయంగా, ఆధునీకరణతో పనులు జరగాలన్నారు. నాడు నేడు పనులను ప్రిన్సిపాల్‌తో పాటు సిబ్బంది కూడా పర్యవేక్షించాలన్నారు. కళాశాలకు అవతసరమ్యే మౌళిక సదుపాయాలన్నింటిని నిర్మించాలన్నారు. మరుగుదొడ్లు, ప్రహారీగోడ, తాగునీటి సదుపాయం, విద్యుత్ వంటి పది రకాల పనులకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. నిర్మాణాలు త్వరితగతిన చేపట్టి వేగవంతం చేయాలన్నారు. ఈమెతో పాటు ప్రిన్సిపాల్ పి.శంకరరావు, నాడు-నేడు జెఇ వావిలపల్లి రామకృష్ణనాయుడు, అధ్యాపకులు ఎం.కమలకుమారి, సత్యప్రభ, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికలతో ఉత్తమ ఫలితాలు సాధించాలి

వీరఘట్టం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



ఇప్పటి నుంచే మంచి ప్రణాళికలతో విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలను సాధించాలని జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి డి.మంజులావీణ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్పోరేట్ సంస్థల కంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మంచి ఫలితాలు వచ్చేలా ప్రతి అధ్యాపకులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ కళాశాలల పట్ల ఇటు విద్యార్థులకు, అటు తల్లిదండ్రులకు విశ్వాసం కలిగేలా శ్రద్ధకనబర్చాలన్నారు. సకాలంలో సిలబస్‌లు పూర్తి చేసి మంచి ఫలితాలు సాధించి జిల్లాకే ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిపైన ప్రత్యేక శ్రద్ధకనబర్చడంతో పాటు వెనుకబడిన విద్యార్థులను అదనపు తరగతులు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఆమె ముందుగా ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థులు ఎలా చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సూచనలు అందజేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈమెతో పాటు ప్రిన్సిపాల్ పి.శంకరరావు, రవిశంకర్, ఎం.కమలకుమారి, సత్యప్రభ తదితరులు ఉన్నారు.

## పాముకాటుకు వృద్ధురాలు మృతి

సంతబొమ్మాళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం, నౌపడా గ్రామం వైఎస్సార్ కాలనీలో గురువారం నాగుపాము కాటు వేయడంతో పరపటి దమయంతి (65) అనే మహిళ మృతి చెందింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కట్టెల పొయ్యిలో పొయ్యి పొడి తీస్తుండగా దమయంతికి నాగుపాము కాటేసింది. ఏదోకరిచిందని భర్త దండాసికి చెప్పింది. దండాసి పొయ్యిలో చూడగా నాగుపాము కనిపించింది. ఆటో కోసం ఎదురు చూసి రాకపోవడంతో ద్విచక్ర వాహనంపై దమయంతిని నౌపడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వెళ్లారు. అక్కడి నుంచి టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించిందని శ్రీకాకుళం తీసుకెళ్లాలని ఆసుపత్రి వర్గాలు సూచించారు. శ్రీకాకుళం వెళ్లడానికి సిద్ధమవుతుండగా కొద్దిసేపటికి ఆమె భర్తను పట్టుకుని కన్నీరు పెడుతూ మృతి చెందింది. పేరుకే ప్రభుత్వ ఆసుపత్రులు తప్ప సకాలంలో వైద్యం అందకపోవడంతోనే దమయంతి మృతి చెందిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దమయంతికి భర్త, కుమారుడు, ఇద్దరు వివాహిత కుమార్తెలు ఉన్నారు. దీంతో నౌపడ వైఎస్సార్ కాలనీలో విషాద ఛాయలు అలముకున్నారు.

## భావనపాడు సచివాలయం ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ

సంతబొమ్మాళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం భావనపాడు గ్రామంలో సచివాలయాన్ని సంతబొమ్మాళి ఎంపిడిఓ జి.ఉమాసుందరి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా స చివాలయంలో ఉన్న పలు రికార్డులను పరిశీలించి సిబ్బం దితో సచివాలయ పరిధిలో ఉన్న అసంపూర్తిగా భవనాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి అంగన్వాడీ చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు సక్రమంగా పౌష్టికాహారం అందుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. భావనపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో కూడా పరిశీలించి విద్యార్థులతో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం సుచిగా, శుభ్రంగా అందిస్తున్నారా వాళ్ళ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దమర్రిపాడు జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో విద్యావిషయాలు, మధ్యాహ్నం భోజ నంపై అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్కసారి ఏమీ బాగోలేదని, వండట్లేదు, తినలేకపోతున్నామని విద్యార్థులు తెలిపారు. ఈ విషయాన్ని వంట నిర్వాహకులకు మెనూ ప్రకారం శుభ్రంగా వండి పెట్టాలని ఆమె ఆదేశించారు. ఆమెతోపాటు ఈఓపిఆర్‌డి శశిభూషణరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

మెళియాపుట్టి, అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలో 2018 సంవత్సరం ఉత్తరాంధ్రలో ప్రళయం సృష్టించిన తిత్లీ తుపానులో మెళియాపుట్టి మండలంలో సుమారు హెక్టార్ల వరి పంట దెబ్బతింది. అలాగే పది రోజుల వరకు మండలం మొత్తం అంధకారంలో ఉంది. మెళియాపుట్టి మండలాన్ని వరద ప్రభావిత మండలంగా గుర్తించకపోవడంతో మెళియాపుట్టి మండలానికి చెందిన రైతులు రోడ్డెక్కి నిరసన తెలియజేశారు. అప్పటి ప్రభుత్వం రైతులపై కేసులు నమోదు చేయడం జరిగింది. మెళియాపుట్టి మండలంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు రైతులపై నమోదుచేసిన కేసులు ఎత్తి వేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు కేసులు ఎత్తకపోవడంతో ప్రస్తుతం రైతులు కోర్టు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా తమ మీద పెట్టిన కేసులు ఎత్తివేయాలని రైతులు కోరుతున్నారు.

## ఆంధ్రప్రదేశ్ బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శిగా లక్ష్మణరావు

కోటబొమ్మాళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శిగామం డలంలోని చీపుర్లుపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామానికి చెందిన డాక్టర్ హనుమంతు లక్ష్మణరావు నియ మితులయ్యారు. ఈ మేరకు విజయవాడలో నిర్వహించిన బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషుల చేతుల మీదుగా లక్ష్మణరావు నియామక ఉత్తర్వులు అం దుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బిసిల సంపూర్ణ ప్రగతికి కృషి చేస్తానన్నారు. ఈయన నియామకం పట్ల ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ హేమసుందరరాజు, వైసిపి సీనియర్ నాయ కులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, సర్పంచ్ నేతింటి చిన్నమ్ముడు, తదితరులు అభినందించారు.

## వెల్ఫేర్ అసిస్టెంట్‌పై విచారణ

కోటబొమ్మాళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



ఉద్యోగులు తన విధి నిర్వహణలో సర్పంచ్, ఎంపిటిసిలతో అన్ని వర్గాలకు రాజకీయాలకు అతీతంగా కలుపుకుని పనిచేయాలని డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ డివి విద్యాసాగర్ అన్నారు. చిన్నసాన పంచాయతీలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కె.సంధ్యారాణిపై ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం విచారణ చేపట్టారు. ఆ పంచాయతీ సర్పంచ్ పి.పావనికి ప్రభుత్వ పరమైన విషయాలు తెలియజేయకపోవడం, చులకన చూడడం వంటి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్‌కు ఇటీవల ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు పీడీ విచారణ చేపట్టారు. కొందరు మండల స్థాయి అధికారుల సమక్షంలో అందరి దగ్గర నుంచి వ్యక్తిగత అభిప్రాయాలను సేకరించారు. ఈ నివేదికలు జిల్లాకలెక్టర్‌కు అందజేయనున్నారు. ఈ విచారణలో ఎంపిడిఓ కె.ఫణీంద్రకుమార్, బోనెల ఎల్లయ్య, సర్పంచ్ పావని, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారాచంద్రబాబు నాయుడు వారి నివాసంలో జరిగనిన పలాస నియోజకవర్గం సమీక్షసమావేశంలో పాల్గొని నియోజకవర్గం పార్టీ పటిష్టతకపటిష్టతకు తీసుకొంటున్న చర్యలు, పార్టీ పిలుపు మేరకు చేపడుతున్న కార్యక్రమాలు గురించి వివరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజక వర్గ ఇంచార్జ్ శ్రీ గౌతు శిరీష తెలిపారు..

(శ్రీకాకుళం ప్రభాతవార్త)



# షూటింగ్ సిద్ధమవుతున్న సూపర్‌స్టార్...



సూపర్‌స్టార్ మహేష్‌బాబు తన కొత్త చిత్రం ఎస్ఎస్ఎంబి 28 షూటింగ్ నుంచి కొంత విరామం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆయన మాతృమూర్తి మరణంతో షూటింగ్‌కు గ్యాప్ వచ్చింది. ఇపుడు తాజా సమాచారం ప్రకారం రానున్న వారం నుంచి సూపర్‌స్టార్ ఈసినిమాసెట్స్‌లోకి అడుగుపెట్టనున్నారని తెలిసింది.. ఈ తాజా షెడ్యూల్‌లో కుటుంబ సన్నివేశాలను చిత్రీకరించ నున్నారు.. అయతే ఈచిత్రానికి సంబంధించిన టైటిల్‌నుత్వరలోనే రివీల్ చేసే అవకాశం ఉందని తెలిసింది. ఈచిత్రంలో పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ షెడ్యూల్‌లో పూజాకూడ జాయిన్ అయ్యే అవకాశాలున్నాయని సమాచారం.. త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్నన ఈచిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.. మహేష్-త్రివిక్రమ్ కాంబినేషన్ కావటం తో ఈచిత్రంపై అంచనాలు నెలకొన్నాయ.. హారిక అండ్ హాసినిఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈచిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు

# 'ఇండియన్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం




దక్షిణాది స్టార్ హీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తాజాగా వరుసగా అల వైకుంఠపురములో, పుష్ప ది రైజ్ మూవీస్‌తో హీరోగా భారీ సక్సెస్‌ను అందుకున్నారు. అంతేకాదు నటుడిగా దేశవ్యాప్తంగా ఆడియెన్స్ నుంచి మంచిక్రేజ్ సొంతం చేసుకున్నారు.ఇక పుష్ప మూవీలో పుష్పరాజ్ పాత్రలో తన సహజ నటనతోప్రేక్షకాభిమనుల మనసు దోచి నేషనల్ వైడ్ మరింతగా పాపులారిటీని సొంతం చేసుకున్న అల్లు అర్జున్, ఇప్పటికే ఈ పాత్ర ద్వారా సైమా, ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సొంతం చేసుకున్నారు.. ఇయితే తాజాగా ప్రముఖ మీడియా సంస్థ తరపున ఎంటర్‌టైన్‌మెంట్ జ్యూరీ కేటగిరీలో ఇండియా ఆఫ్ ది ఇయర్ 2022ను అవార్డు సొంతం చేసుకున్నారు.. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఈ అవార్డును బన్నీకి మంగళవారంమే అందించారు. కాగా ఈ అవార్డును కోవిడ్ మహమ్మారిపై పోరాటం చేసిన వారియర్స్‌కు ఈచిత్రాన్ని అంకితం చేస్తున్నట్టు అల్లు అర్జున్‌పేర్కొన్నారు.

# 'గాడ్ ఫాదర్'కు అద్భుతమైన కలెక్షన్లు: నిర్మాత ఎన్వీ ప్రసాద్



ఇండియన్ చిత్ర పరిశ్రమలో ఇద్దరు మెగాస్టార్లు చిరంజీవి, సల్మాన్‌ఖాన్ కలిసి నటించి చిత్రం గాడ్ ఫాదర్.. మోహన్ రాజా దర్శకత్వం వహించారు.. తమన్ సంగీతం అందించారు. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్‌గుడ్ ఫిల్స్ బ్యానర్‌పై అర్‌బిచౌదరి, ఎన్వీ ప్రసాద్ ఈచిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు.. ఈనెల 5న విడుదలైన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది.. ఈనేపథ్యంలో నిర్మాత ఎన్వీ ప్రసాద్ మీడియాతో మాట్లాడారు.

**ఈచిత్రం కలెక్షన్లు ఎలా ఉన్నాయి?**

ప్రేక్షకుల నుంచిట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది.. అన్ని చోట్ల అద్భుతమైన కలెక్షన్లు ఉన్నాయి.. సినిమాను ఎవరికీ అమ్మలేదు.. మేం సొంతంగా విడుదల చేశాం.. రెవెన్యూ చాలాస్ట్రాంగ్‌గా ఉంది.

**కలెక్షన్స్‌లో ఇంత భారీ నెంబర్స్ ఊహించారా?**

కలెక్షన్స్ మేం ఊహించిన దానికంటే అద్భుతంగా ఉన్నాయి.. లూసీఫర్‌ను అందరూ చూశారు.. ఆసినిమాను రీమేక్ చేయటం ఒక సాహసం.. అలాంటి సినిమాని మార్పులు చేసి విజయం సాధించటం మామూలు విషయం కాదు.. ఓవర్సీస్‌తోపాటు హిందీ కలెక్షన్లు కూడ బలంగా ఉన్నాయి.. హిందీతో మొదటివారం పదికోట్లు రెవెన్యూ కలెక్ట్ చేయటం చిన్న విషయం కాదు.. తమిళనాడులో పొన్నియన్ సెల్వన్ అద్భుతంగా ఆడుతోంది.. అది వారి కల్చర్ మూవీకి గౌరవం ఇచ్చి అక్కడ గాడ్ ఫాదర్ రిలీజ్‌ను అపుకున్నాం.. అక్టోబర్ 14న గాడ్ ఫాదర్‌ను తమిళనాడులోరిలీజ్ చేస్తున్నాం.

**ఈచిత్రం విజయంపై చిరంజీవిని కలిసినపుడు ఏమన్నారు?**

సక్సెస్‌మీట్‌లో మేమందరం మాట్లాడాం.. సమిష్టి కృషితో సినిమా చేశాం.. చాలా సాహసతో కూడిన సినిమా ఇది.. ప్రేక్షకులకు కావాల్సిన వినోదం ఇచ్చాం... మేం ఊహించిన దానికంటే ఎక్కువ కలెక్షన్లు వస్తున్నాయి.. నిర్మాణ సంస్థగా చాలా ఆనందంగా ఉంది.. ఒక గొప్ప విజయం ఇచ్చిన తృప్తి మాలో ఉంది. గాడ్‌ఫాదర్ విజయం పట్ల మేం చాలా గర్వంగా ఫీలవుతున్నాం.. మా బ్యానర్‌కు మైల్‌స్టోన్ సినిమా.. ఇదే ఉత్తేజంతో రాబోయే రోజుల్లో మరిన్ని చిత్రాలు తీయటానికి ఆక్సిజన్‌లా పనిచేసింది.. యూనిట్ అంతా పడిన కష్టానికి తగినఫలితం ప్రేక్షకులు గొప్ప విజయం రూపంలోఇచ్చారు..

**చిరంజీవి సినిమాలంటే పాటలు, డ్యాన్సులు ఉంటాయి కదా..అవి లేకుండా మూవీ చేయటం రిస్క్ అన్పించలేదా?**

పాటలు, అద్భుతమైన డ్యాన్స్ అని తెలుగు సినిమాకు పరిచయం చేసింది చిరంజీవిగారు.. ఎంతోమంది అయన అడుగుజాడల్లో నడుస్తున్నారు..ఒక కొత్త తరహాలో చిరంజీవిగారిని చూపించాలని ఒక ఛేంజ్ ఓవర్ ఫిల్మ్‌చేశాం... దీనికి ప్రేక్షకులు ఆశీర్వదించారు.. .ఇది పెద్ద మార్పునకు సంకేతం..

**దర్శకుడు మోహన్‌రాజా గురించి?**

మోహన్‌రాజా చాలా హార్డ్ వర్క్ చేసి అద్భుతమైన మార్పులు చేశారు.. తమన్‌కూడ తన అద్భుతమైన సంగీతంతో సినిమాకు ఆరోప్రాణంగా నిలిచారు.

**టిక్కెట్ ధరలు పెంచకపోవటం కూడ కలిసొచ్చిందని భావిస్తున్నారా?**

టికెట్ ధరలు పెంచాలనే ఆలోచన మొదటి నుంచి లేదు.. మన సినిమాలకు మన ఆడియెన్స్‌కి ఈ రేట్లు సరిపోతాయి.. గాడ్ ఫాదర్ ఎగ్జిబిటర్లు ఇందరూ చాలా ఆనందంగా ఉన్నారు. కోవిడ్ నుంచి కూడ ఇండస్ట్రీ దాదాపు బయటపడింది.. ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని వారి అభిరుచికి తగిన కథలు ఎంపిక చేసుకోవాలి.

# మాల్దీవుల నుంచి రాక





రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ చిన్నవటి వెకేషన్ కోసం మాల్దీవులకు వెళ్లారు.. కలిసి వెళ్లకపోయినా కలిసి వెకేషన్‌ను ఎంజాయ్ చేశారంటూవారిసోషల్ మీడియా పిక్స్ వెల్లడించాయి.. గత రాత్రి రష్మిక, విజయ్ దేవరకొండ సెలవుల నుంచి తిరిగి వస్తుండగా,ముంబై విమానాశ్రయం లో విడివిడిగా కన్పించారు.. రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన ట్రిప్ ముగిసింది అన్ని వెల్లడించటానికి ఒక ఫొటోను షేర్ చేయటం జరిగింది.. ఇక సినిమాలు విషయానికొస్తే విజయ్ దేవరకొండ రష్మిక మందన్నా వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంది







# 'కింగ్' నూరవ చిత్రంపై ఆసక్తి

'కింగ్' అక్కినేని నాగార్జున ప్రస్తు తం బిగ్‌బాస్ 6 షూటింగ్‌లో ఉన్నారు. మరోవైపు ఆయన కొత్త చిత్రం ది ఘోస్ట్ ఇటీవలనే దసరా కానుకగా విడుదలైంది.. ఇపుడు ఆందరి చూపు నాగ్ చేయబోయే 100వ చిత్రంపై ఉంది. ఆయితే ఆయన ఇంకా ఏవిధమైన ప్రాజెక్టును ప్రకటించ లేదు.. పైగా దర్శకుని పేరుకూడ ప్రకటించ లేదు. కాగా ఈచిత్రానికి గాడ్ ఫాదర్ ఫేమ్ మోహన్‌రాజా దర్శకత్వం వహించనున్నట్టు తెలుస్తోంది.. అయితే 100వ చిత్రానికి నాగ్ అంతగా తొందర పడటం లేదని తెలుస్తోంది.. మంచి సబ్జెక్టు కోసం వెయిట్ చేసి సినిమాను సెట్స్‌మీదకు తీసుకెళ్లాలని అనుకుంటున్నారని తెలుస్తోంది..



# ఆస్థాయిని నేనేకాదు ఎవరూ అందుకోలేరు....

అతిలోకసుందరి దివంగత శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ తన తల్లి వారసత్వాన్ని కొనసాగిస్తుం దని, అభిమానులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.. అప్పట్లో అమ్మ ఉన్నపుడు జాన్వీ తన తొలిసినిమా ప్రారంభమైంది.. అయితే జాన్వీ సినిమాను వెండి తెరపై చూడకముందే ఆమె తల్లి కన్నుమూశారు. జాన్వీ తొలి సినిమా ఒకింత నిరశ పరిచినా.. వరు సగా సినిమాలు చేస్తూ తల్లికి తగ్గ కూతురుగా అన్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది.. కాగా అమ్మడు సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్ అనే సంగతి తెలియంది కాదు.. నిత్యం షేర్ చేసే హాట్ ఫొటోలు, అవార్డుల వేడుకలకు హాజరయ్యే విధానంగా చూసి అంతా అవాక్కవుతున్నారు.. స్కిన్‌షో విషయంలో తమె హాలీవుడ్‌హీరోయిన్స్ రేంజ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అయితే తాజా ఇంటర్వ్యూలో జాన్వీ తన తల్లి గురించి ప్రస్తావించింది.. అంతేకాదు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.. అమ్మస్టార్ డమ్‌ను ఎవరూ టచ్ చేయలేరు.. ఆమె స్టార్‌డమ్ దగ్గరికి నేను మాత్రమే కాదు ఎవరూ కూడ వెళ్లలేరు..అంటూ జాన్వీ తన తల్లిగొప్పతనం చెప్పింది..

# బన్నీపై ఆసక్తికర కామెంట్స్



అల్లు అర్జున్ తాజా బ్లాక్ బస్టర్ పుష్ప ఎంతటి ఘనవిజయం అందుకుందో తెలిసిందే.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై రూపొందిన ఈచిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిం చింది.. క్రియేటివ్ డైరక్టర్ సుకుమార్ దర్శకత్వంలో రూపొందింది. తాజాగా ఫిల్మ్‌ఫేర్ వేడుకల్లో ఈచిత్రం అవార్డుల పంటను దక్కించుకుంది.. కాగా బన్నీ చిత్రానికి అవార్డులతోపాటు బెస్ట్‌యాక్టర్‌గా ఎంపికైన బన్నీ పట్ల ప్రముఖ హీరోయిన్ మృణాల్ సింగ్ ఠాకూర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ పెట్టారు.. హీరో అల్లు అర్జున్ పుష్ప రాజ్‌గా మూవీలో సూపర్‌గా పెర్ఫార్మ్ చేశారని, ఆయనకు అవార్డు రావటం ఎంతో ఆనందంగా ఉంద న్నారు.. తన స్టైల్‌లో తగ్గేదే..లే అంటూ ఖతర్నాక్‌గా సరదాగా తనఅభిప్రాయాన్ని వ్యక్తం చేశారామె.. మృణాల్ చేసిన కామెంట్స్ వీడియో అల్లు అర్జున్ అభిమాని ఒకరు సోషల్ మీడియా అకౌంట్స్‌తో పోస్ట్ చేశారు. ప్రస్తుతం నెట్‌లో వైరల్‌గా మారింది.

# పదేళ్లకు జనరేషన్ మారుతుంటుంది: అందుకే 'అడవి'ని రిలీజ్ చేస్తున్నాం

పదేళ్లకు ఒకసారి యూత్ జనరేషన్ మారుతూ ఉంటుందని, అందుకే రీ రిలీజ్ సినిమాలకు విశేషమైన స్పందన వస్తోందని ప్రముఖ దర్శక, నిర్మాత రాంగోపాల్‌వర్మ అన్నారు. గతంలోనితిన్, ప్రియాంక కొఠారి జంటగా రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన అడవి సినిమాను విశాఖ టాకీస్ పతాకంపై నిర్మాత నట్టికుమార్ విడుదలచేసిన సంగతి విదితే.. మళ్లీ రీ రిలీజ్ సినిమాలు




ఊపందు కున్న తరుణంలో దాదాపు 12 ఏళ్ల తర్వాత ఆ సినిమా ను ఈనెల 14న రిలీజ్ చేస్తున్నారు.. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆర్జీవి మాట్లా డుతూ, జనరేషన్ మారు తున్న ప్రతిసారి గతంలో వచ్చిన కొన్ని చక్కటి సినిమా లను చూడాలని మారుతున్న యువత కోరుకుంటోందన్నారు. అప్పట్లో ఎలా తీశారు. ఎందుకు తీశారు. ఇంకా టెక్నికల్‌గా ఇపుడు వచ్చిన అప్‌డేట్స్ వంటివి చూడాలని జనరేషన్ ఆశిస్తుంటుం దన్నారు. అడవి సినిమానే తీసుకుంటే ఫారెస్ట్ ఫొటోగ్రఫీ ,సాంగ్స్, సౌండ్, వంటివన్నీ సినిమాకు హైలెట్‌గా ఉంటాయన్నారు.. ఇక తాను గతంలో చేసిన పలు హిట్ చిత్రాలనుకూడ రీరిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నామని వర్మ తెలిపారు. రైట్స్ ఉన్న ఆయా సినిమాల నిర్మాతలతో సంప్రదించి కొన్ని సినిమాలను రీ రిలీజ్ చేయాలని అనుకుంటున్నానని అన్నారు.. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ నట్టి కుమార్‌తో కలిసి కొన్ని సినిమాలను చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం తాను చేస్తున్న కొత్త సినిమాకు ఇంకా టైటిల్ నిర్ణయించ లేదని అన్నారు. అడవి చిత్ర నిర్మాత నట్టికుమార్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని దాదాపు 100 థియేటర్లలో విడుదల చేయనున్నామని తెలిపారు.

# ప్రాజెక్టు కె టైటిల్‌పై ఇంట్రెస్టింగ్ టాక్



పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ హీరోగా చేస్తున్న పలు భారీచిత్రాలు విషయం తెలిసిందే.వీటిల్లో పాన్ వరల్డ్‌స్థాయి సినిమా కూడ ఉంది.. అదే ప్రాజెక్టు కే... యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు నాగ అశ్విన్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. యూనిక్ సైన్స్‌ఫిక్షన్ , ఫాంటసీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది.. భారీ తారాగణం ఈచిత్రం లో కష్టపడి పనిచేస్తున్నా.. కాగా బిగ్‌బి అమితాబ్ బర్త్‌డే ప్రీలుక్ పోస్టర్‌లో కొంచెం కొత్త డిజైన్‌లో ప్రాజెక్ట్ కే అని కన్పించగా, సినిమా టైటిల్‌ఇక ఇదే కావచ్చని అంతా ఫిక్స్ అవుతున్నారు.. అయితే అధికారికంగా ప్రకటిం చాల్సి ఉంది.. పూర్తివివరాలు తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే మరి.

# ఓటిటిలో అనూహ్య స్పందన



యువనటుడు శ్రీవిష్ణు హీరోగా ప్రదీప్ వర్మ దర్శకత్వంలో బెక్కెం వేణుగోపాల్ ప్రతిష్టాత్మకంగా నిర్మించి తాజా చిత్రం అల్లూరి.. కయదు లోహర్ హీరోయిన్‌గా నటించింది.. ఈమూవీ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజ యం అందుకుంది.. నీతినిజాయితీ గల పోలీస్ అదికారిగా ఈ సినిమాలో శ్రీవిష్ణు తన అద్భుత నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఇటీవల ఈ సినిమా ప్రముఖ ఓటిటి మాధ్యమం ఆహా ద్వారా బుల్లితెర ఆడియెన్స్ ముందుకు వచ్చింది.. అయితే ఈ సినిమాకు ప్రస్తుతం ఓటిటి ఆడియెన్స్‌నుంచి భారీ స్పందన లభిస్తోంది.. ఈసినిమా ఇప్పటి వరకు 35 మిలియన్ నిమిషాల వ్యూస్‌ను అందుకుంది.. ఈ మేరకు ఆహా తన సోషల్ మీడియా అకౌంట్స్‌ద్వారా అధికారికంగా ప్రకటించింది.. ఈచిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించారు.

# పెద్దలకు, ప్రేమికులకు అర్థమయ్యేలా..

శ్రీకాంత్ గుర్రం, బుజ్జి (హేమలతారెడ్డి) జంటగా రాబోతున్న చిత్రం 'నిన్ను చూస్తు'.. ఈచిత్రానికి కె.గోవర్ధనరావు దర్శకత్వం వహించారు.. వీరభద్ర క్రియేషన్స్ బ్యానర్‌లో నిర్మితమవుతున్న ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా ఆడియోను ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ విడుదల చేశారు. ఈ పాటలకు మంచి స్పందన వస్తోంది. ఈచిత్రం ఈనెల చివరి వారంలో విడుదలకు సిద్ధమైందని నిర్మాత హేమలతారెడ్డి తెలిపారు. ఈచిత్రం ఆడియోను మణిశర్మగారు విడుదల చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు.. కుటుంబంలో



ఎన్ని సమస్యలున్నా ప్రేమ ఎపుడూ ఓడిపోకూడదు అనే ఆలోచనతో పెద్దలకు ప్రేమికులకు అర్థమయ్యేలా ఈచిత్రం ఉంటుందన్నారు. సీనియర్ నటుడు సుమన్, సుహాసిన్, భానుచందర్, షాయాజీషిండే గార్ల సపోర్ట్ సినిమాకు ప్లస్ అయ్యిందన్నారు. దర్శకుడు చెప్పిన కథ నచ్చటంతో ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. ఇందులో రమణ్ రాథోడ్ అద్భుతమైన సంగీతం అందించార న్నారు. ఈనెల 21న ప్రసాద్ ల్యాబ్స్‌లో గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ జరుగుతుందని చివరి వారంలో విడుదల చేస్తామన్నారు..

# పాఠశాల భోజనం రుచి చూసిన కలెక్టర్

సాలూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త



పట్టణ డబ్బివీధిలో ఉన్న ప్రభుత్వ మున్సి పల్ ఉన్నత పాఠశాలను పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా సాలూరు సుడిగాలి పర్యటనలో భాగంగా పరిశీలించారు. అంతే కాకుండా మధ్యాహ్న భోజనం వంటకాల నాణ్యత ఎలా ఉందని స్వయంగా రుచి చూశారు. కాసేపు విద్యార్థులతో మాట్లాడి బాగా చదువుకోవాలని హితవు పలికారు. అలాగే నాడు-నేడు పాఠశాల పనులలో ఎటువంటి నాణ్యత లోపం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా స్కూల్ మరుగుదొడ్లను పరిశీలన చేశారు. అనంతరం మున్సిపల్ పరిధిలో ఉన్న గుమడాం జగనన్న కాలనీ లేఅవుట్‌ను పరిశీలించి ఇళ్ల నిర్మాణం మౌలిక వసతులు కల్పించి లబ్దిదారుల త్వరితగతిన నిర్మించేటట్టు చూడాలని సంబందిత అధికారులను ఆదేశించారు. పట్టణ తహశీల్దార్ రామస్వామి డిఇఒ ప్రసాద్, ఎంపిడిఒ గొల్లపల్లి పార్వతి పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు మత్తుకు చిత్తు కావొద్దు

శృంగవరపుకోట, అక్టోబర్ 13 ప్రభాతవార్త




ఓయువత మాదకద్రవ్యాల మత్తుకు చిత్తు కావొద్దని నినాదాలతో కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాని స్టేబ్ చిరంజీవి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలను ఎక్కువగా యువత, విద్యార్థులు ఈ మాదక ద్రవ్యాల ప్రభావం పడటం వలన చదువుని, జీవితాన్ని ఆరోగా ్యన్ని పాడు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వాసుదేవరావు, ఎన్.ఎస్.ఎస్ పి.ఒ కుమారి, బి.సంధ్యారాణి, కళాశాల అధ్యాపకులు జయలక్ష్మి, ఈరన్న బాస్కర్, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన పరిహారం అందిస్తాం : ఆర్డీఒ

గజపతినగరం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



గజపతినగరం బైపాస్ రోడ్డు నిర్మాణానికి గాను చేపడుతున్న భూసేకరణలో భూమి కోల్పోయిన రైతులకు మెరుగైన పరిహారం అందేలా కృషి చేస్తామని విజయనగరం ఆర్డీఒ ఎం.వి సూర్యకళ అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో భూసేకరణపై అంతిమ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంకా నిరభ్యంతర పత్రాల ఇవ్వని తొమ్మిది మంది రైతులతో ఆర్డీఒ సూర్యకళ మాట్లాడి, వారి అభ్యంతరాలను తెలుసుకున్నారు. బయట మార్కెట్ రేటుకు, ప్రభుత్వ మార్కెట్ రేటు చెల్లింపునకు చాలా వ్యత్యాసం ఉందని, దీనివలన తాము తీవ్రంగా నష్టపోతామని రైతులు సీతాపతి, యడ్ల నిర్మల తదితరులు ఆర్డీఒ దృష్టికి తీసుకొచ్చారు. మధుపాడ రెవెన్యూ పరిధిలో భూములకు కూడా గజపతినగరం మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లిస్తామని ఈ సందర్భంగా ఆర్డీఒ సూర్యకళ వివరించారు. రైతులకు అనుమానాలు ఉంటే ఆర్బిటేషన్‌కు వెళ్లవచ్చునన్నారు. రైతులందరూ నిరభ్యంతర పత్రాలు అందిస్తే నిర్మాణ పనులు వేగవంతం అవుతాయన్నారు. ఈ రైతులలో పాలకుర్తి గణేష్ అనే రైతు పరిహారం చెల్లింపుపై కోర్టుకు వెళ్ళడంపై ఆమె స్పందిస్తూ, దీనిపై కోర్టు నుంచి ఎటువంటి స్టే రాలేదన్నారు. పరిహారం కోర్టులో జమ చేస్తామన్నారు. తహశీల్దార్ మండాన అరుణకుమారి, ఉప తహశీల్దార్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ఒకరి మృతి

కొత్తవలస, అక్టోబర్ 13 ప్రభాతవార్త

విశాఖ -అరుకు ప్రదాన రహదారి కొత్తవలస రైల్వేస్టేషన్ దగ్గర బుధవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలయ్యాడు. మృతిని బంధువులు, స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తవలస నుంచి మంగళపాలెంకు ద్విచక్ర వాహనంపై తమ సోదరి అన్నపూర్ణతో బైకుపై వెళుతుండగా వెనుక నుంచి లారీ అతివేగంగా డీ కొనటంతో మంగళపాలెం గ్రామానికి చెందిన ఐ.ప్రశాంత్‌కుమార్ (28) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో రాత్రి ట్రాఫిక్ స్తంబించింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. బైకుపై వెనుక కూర్చొన్న అన్నపూర్ణ తీవ్ర గాయాలో బయట పడింది. వెంటనే ఆమెను 108లో విశాఖకు తరలించారు. మృతుడు ప్రశాంత్‌కుమార్ ఓప్రైవేటు బ్యాంకులో పని చేస్తున్నాడు. కొత్తవలస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతిని పోస్టుమార్టం నిమిత్తం ఎస్.కోట సామాజిక ఆసుపత్రికి తరలించారు.

# జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి : ఎంపీపీ అంబళ్ల సుధారాణి

నెల్లిమర్ల, అక్టోబరు 13 ప్రభాతవార్త



జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపిపి అంబళ్ల సుధారాణి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, గ్రామ సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో గురువారం గృహ నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గృహ నిర్మాణాలను డిసెంబరు నాటికి శత శాతం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాల్లోని సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు వలంటీర్ల సహాయంతో లబ్ధిదారులను కలిసి ఈ మేరకు అవగాహన కల్పించాలని అన్నారు. బిల్లుల మంజూరు విషయంలో అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడతానని ఆమె తెలిపారు. లబ్ధిదారుల అభ్యర్థన మేరకు సిమెంటు, ఇసుక అందుబాటులో ఉంచాలని బాధ్యత గృహనిర్మాణ శాఖ అధికారులదేనని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో దక్షిణమధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు, ఇఓపిఆర్‌డి హెచ్.భానోజీరావు, గృహనిర్మాణ శాఖ ఎఇ మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ దృష్టి దినోత్సవం

బాడంగి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



జెడ్పీ ఉన్నత పాఠశాల బాడంగిలో ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని దివ్యాంగుల ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి అక్టోబర్ 2వ గురువారం దృష్టి దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని ఈ ఏడాది కళ్లను ప్రేమించండి అనే నినాదంతో జరుపుతుందని తెలిపారు. ప్రతీ వంద మందిలో 70 మంది ఏదో ఒక దృష్టి సమస్యతో బాధపడుతున్నారని వీటికి కారణం స్మార్ట్ ఫోన్, టి.వి, కంప్యూటర్, ఆన్‌లైన్ పాఠాలు, సరైన పోషకాహారం తీసుకోకపోవడం వలన కంటి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం త్రినాధరావు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ పూర్వం పిల్లలకు అన్నం తినిపించాలంటే చందమామను చూపుతూ కథలు చెబుతూ తినిపిస్తే నేడు స్మార్ట్ ఫోన్ టివి చూపుతూ తినిపిస్తున్నారని ఆరుబయట ఆటలకే ప్రాధాన్యత ఇవ్వాలని సర్వేంద్రియానాం నయనం ప్రధానం అనే నానుడి అందరిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్, రమేష్, ఈశ్వరరావు, చీపురుపల్లి పోస్టల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలకు బానిస కావొద్దు

రామభద్రపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



మత్తుపదార్థాల బానిస కావద్దని ఎస్.ఐ సురేంద్రనాయుడు అన్నారు. గురువారం కొట్టక్కి రాము నాయుడు జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సూచించారు. మాదక ద్రవ్యాల మత్తులో భవిష్యత్ ఎలా నాశనం అవుతుందో ఎస్.ఐ వివరించారు. మాదక ద్రవ్యాల మత్తుకు చిత్తు కావొద్దని అందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

# యువజన ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన ఉప సభాపతి కోలగట్ల

విజయనగరం (ప్రభాతవార్త)



కేంద్ర యువజన వ్యవహారల, క్రీడా మంత్రిత్వశాఖ, నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 22న జరగబోయే యువజన ఉత్సవాల వాల్‌పోస్టర్లును ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. యువజన ఉత్సవాలు, యువతి యువకులకు తమ విభిన్న ప్రతిభను ప్రదర్శించడానికి, సమాజం, సాంఘిక సంక్షేమ అంశాలపై వివిధ సమస్యలపై వారి అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి అవకాశం, మంచి వేదిక అని ఉపసభాపతి కొనియాడారు. అభివృద్ధి ప్రక్రియలో యువత కీలక పాత్ర పోషిస్తున్న నేటి యువత, తమ నేతృత్వంలో జరగాల్సిన అభివృద్ధి ఆవశ్యకతను గుర్తించి, వాటిని సాకారం చేయడానికి సిద్ధంగా ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్వాతంత్ర్య దినోత్సవం రోజున తన ప్రసంగంలో తెలిపారన్నారు. యువజన ఉత్సవాలలో భాగంగా ప్రతిభావంతులైన యువతి, యువకులు విస్తృత శ్రేణి నిమగ్నమై ఉండేలా ఈ సంవత్సరం యువజన ఉత్సవాల్లో ఆరు కార్యక్రమాలు రూపకల్పన చేయబడ్డాయన్నారు. యంగ్ ఆర్టిస్ట్స్ శిబిరం (పెయింటింగ్), యువరచయితల శిబిరం (కవిత), ఫొటోగ్రఫీ వర్క్‌షాప్, వక్తృత్వా ఉపన్యాస పోటీలు, సంస్కృతిక ఉత్సవాలు (గ్రూప్ ఈవెంట్స్), యువజన సమ్మేళనం (యువ సంవాదం : భారతదేశం-2047). యువశక్తి స్ఫూర్తితో ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌ను జరుపుకోవడానికి భారతదేశ స్వాతంత్ర్యం యొక్క 75వ వార్షికోత్సవం సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్య పోరాటం యొక్క ఆదర్శాలు, విలువలను వ్యాప్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలలో విభిన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వం గురించి ప్రశంసలు కలిగించడం, నిపుణుల మార్గదర్శకత్వం కింద దేశం లోని యువ కళాకారులు, రచయితలు, ఫొటోగ్రాఫర్లు, వక్తలకు ఒక వేదిక అందించడం జరుగు తుందన్నారు. యువత యొక్క శక్తి సామర్థ్యాలు జిల్లా, జాతీయ వేదికలపై యువ సమ్మేళనాల ద్వారా వారు కోరుకున్న సామాజిక మార్పుకు యువత నాయకత్వం వహించాలని జిల్లా యువజన అధికారి జి.విక్రమాదిత్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2015-2021 సంవత్సరాల్లో జిల్లా ఎన్‌వైకె నిర్వహించిన దేశభక్తి, దేశ నిర్మాణంపై డిక్లమేషన్ పోటీలో విజేతలు కాని యువకులు మాత్రమే అర్హుల న్నారు. అన్ని ఈవెంట్‌లకు 15-29 సంవత్సరాల వయస్సు గల యువత అర్హులని తెలిపారు. మరిన్ని వివరాకలు ఫోన్.9000930777, 8247605228, ల్యాండ్‌లైన్ 08922-274471 సంప్రదించాలని సూచించారు.

# టీడీపీ విమర్శలు అర్ధం లేనివి

## అభివృద్ధిపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమే! -వైసీపీ జిల్లా అధ్యక్షులు, జెడ్పీ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం (ప్రభాతవార్త)



ఉమ్మడి విజయనగరం జిల్లాలో అభివృద్ధి ఎవరి హయాంలో జరిగిందో చర్చకు సిద్ధంగా ఉన్నామని వైసీపీ జిల్లా అధ్యక్షులు, జెడ్పీ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు సవాల్ విసిరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన ఆరోపణలను గురువారం జెడ్పీ చైర్మన్ ఛాంబర్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మజ్జి శ్రీనివాసరావు తీవ్రంగా తోసిపుచ్చారు. అవగాహన లేక ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులపై పట్టులేని, పసలేని మాటలను, ఆరోపణలను మంత్రి బొత్స సత్యనారాయణపై చేయడం తగదన్నారు. వైసీపీ నాయకులు విజయసాయిరెడ్డి తదితరులపై టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలను ఖండించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో సుదీర్ఘకాలంపాటు మంత్రిగా, శాసనసభ్యునిగా, ప్రస్తుతం క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న అశోక్ గజపతిరాజు మాట్లాడాల్సిన వ్యక్తి అని అయితే టీడీపీ నాయకులు అవగాహన లేకుండా విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. సమయం, తేదీ చెబితే ఈ ప్రాంత అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తనకు రాజకీయాలపై అవగాహన ఉన్ననాటి నుండి ఈ జిల్లాలో మంత్రి బొత్స సత్యనారాయణ సుమారు 23 సంవత్సరాలు ఈ ప్రాంత అభివృద్ధి కోసం స్వర్గీయ రాజశేఖరరెడ్డి, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఉమ్మడి జిల్లాకు తీసుకు వచ్చామన్నారు. మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు 1983 నుంచి సుదీర్ఘకాలం మంత్రిగా పనిచేసారని, అభివృద్ధి జరిగిందీ లేనిది వారిరువురు ఇరు పార్టీల నుండి చర్చలో పాల్గొంటే అర్ధవంతంగా ఉంటుందని, మా తరపునుండి మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొంటారు, ఇందుకు అశోక్ గజపతిరాజు సిద్ధమా అని సవాల్ విసిరారు. అంతేకానీ అవగాహన లేని మాటలు ఎన్ని మాట్లాడినా శూన్యమన్నారు. విద్య, వైద్యం, నీటిపారుదల, అభివృద్ధి రంగాల్లో నియోజకవర్గాల వారీగా చర్చకు సిద్ధమన్నారు. ఈ జిల్లాలో అభివృద్ధిపై మంత్రి బొత్స సత్యనారాయణ తనదైన ముద్రవేసారని, మాజీ కేంద్ర మంత్రి ఏం తెచ్చారో చర్చలో తేల్చుకుందామన్నారు. గణాంకాలతో సహా ప్రజలకు వివరిస్తామన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం ఎల్లలు, ఎన్నికిలోమీటర్లు రోడ్లు ఉన్నాయి, ఎన్ని గ్రామాలు ఉన్నాయి అనేది విమర్శించే టీడీపీ జిల్లా అధ్యక్షునికి తెలుసా అన్నారు. సున్నమేసారా? రంగులేసారా? అని విమర్శలు మానుకోవాలన్నారు. గిరిజన యూనివర్సిటీలు దేశంలో గిరిజన ప్రాంతంలో ఉన్నాయి. అందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సాలూరు నియోజకవర్గంలో మెంటాడ ప్రాంతంలో యూనివర్సిటీ ఏర్పాటుకు భూముల పరిశీలన చేసారని, కేంద్ర బృందం వచ్చిందని, మౌళిక సదుపాయాల ప్రతిపాదనలు కార్యరూపంలో ఉన్నాయని, త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణంలో టీడీపీ నాయకులు ఆరోపణలు ఖండించారు. 2705 ఎకరాలు భూసేకరణ టీడీపీ సమయంలో చేసారని, జిఎంఆర్‌తో అగ్రిమెంట్ కుదిరిందని అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ఎయిర్‌పోర్టు అంశంపై సమీక్షించి 2203 ఎకరాలు ఎయిర్‌పోర్టుకు సరిపోతాయని నిర్ణయించి 547 ఎకరాలు ప్రభుత్వం వెనుకకు తీసుకుందన్నారు. అంతకు మించి ఆనాడు కేంద్ర పౌరవిమానయాన శాఖామంత్రిగా అశోక్ గజపతిరాజు సమక్షంలో జరిగిన అగ్రిమెంట్‌లో కామా, ఫుల్‌స్టాప్‌తో సహా అక్షరం కూడా మార్చలేదని స్పష్టం చేశారు. పైపెచ్చు ఐదు గ్రామాల ప్రజలకు ఆర్ అండ్ ఆర్ అమలు చేస్తు న్నామన్నారు. తోటపల్లికి 125 కోట్లతో అసంపూర్తి పనులు చేపట్టామన్నారు. సారిపల్లిలో రైతులకు తారకరామ తీర్థసాగర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్నవారికి 77 కోట్ల రూపాయల పరిహారాన్ని ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ జూనియన్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు తీసుకు వచ్చామన్నారు. కురుపాంలో ఇంజనీరింగ్ కాలేజీ, విజయనగరంలో మెడికల్ కాలేజీ, జెఎన్‌టియు యూనివర్సిటీ తీసుకువచ్చామన్నారు. ఎన్నికల ముందు శంకుస్థాపనలు చేసే అలవాటు చంద్రబాబు నాయుడుకే ఉందని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత ప్రయోజనాల విషయంలో టీడీపీ నాయకులు భవిష్యత్‌ను పణంగా పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. విశాఖ పరిపాలనా రాజధానిగా చేసేవరకు ఈ ప్రాంత ప్రజల తరపున పోరాడతామన్నారు. ఇందులో ఏకోశాన రాజీపడబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, పార్టీ నాయకులు గొర్లె రవికుమార్ పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు ఆదుకోవాలి

గరివిడి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



మొక్కజొన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున డిమాండ్ చేశారు. మండలంలోని గదబ వలస గ్రామంలో నష్టపోయిన మొక్కజొన్న పంటను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి బాధలను విని చలించి పోయారు. బంగారు ఆభరణాలు తాకట్టుపెట్టి, అప్పులు చేసి మొక్కజొన్న పంట పండించామని, అకాల వర్షాలు ప్రభావంతో ఆరుబయట ఆరబెట్టిన పంట నీటిపాలై, జొన్నలు పాడయ్యాయని రైతాంగం నాగార్జున వద్ద కన్నీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా రైతులను ఆదుకుని వారి బతుక్కి ప్రభుత్వం ఊతమివ్వాలని నాగార్జున కోరారు. పంట పొలంలో జరిగిన నష్టానికే పరిహారం ఇస్తామని అదికారులు పేర్కొంటుండటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలు ఉత్పన్నమైనప్పుడు ఏ దశలో నష్టం జరిగినా ప్రభుత్వం అన్నదాతకు ఆదుకోవాలని ఆయన కోరారు. హుదూద్ తుఫాన్ సంబవించే సమయంలో అన్ని పంటలకు వివిధ దశల్లోను అప్పటి సర్కార్ ఆదుకుందని ఆయన గుర్తు చేశారు. నాగార్జున వెంట మాజీ ఎంపిపి పైలబలరాం, సారేపాక సురేష్, బలగం వెంకటరావు, మీసాల సూరప్పడు, బోర బాస్కర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ నారాయణరావు

నెల్లిమర్ల, అక్టోబరు 13 ప్రభాతవార్త



విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ పి.నారాయణరావు సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి ఆయన నెల్లిమర్లలోని పలు విద్యాసంస్థల్లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు శ్రీచక్ర జూనియర్‌కళాశాల, జరజాపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నారాయణరావు మాట్లాడుతూ మత్తు పదార్ధాలకు, మద్యానికి బానిస అయితే జీవితం నాశనం అవుతుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. బంగారు భవిష్యత్తు కోసం పట్టుదలతో చదువు పూర్తిచేయాలని అన్నారు. మత్తు పదార్థాలను వినియోగించిన వారిపై చట్టపరంగా కేసు నమోదు చేయడంతో పాటు, కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. అనవసర వివాదాలకు కారకులయనా కేసులు నమోదు చేయకతప్పదని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సత్యనారాయణ, ఎఎస్ఐ కనకరాజు, జరజాపుపేట పాఠశాల హెచ్ఎం సిహెచ్.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం వార్త 25 Glorious years

# దేశంలోనే వినూత్న పరిపాలన అందిస్తున్న సిఎం

పాచిపెంట, అక్టోబర్ 13 ప్రభాతవార్త



మనదేశంలోనే వినూత్నమైన పరిపాలనందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చరిత్రకెక్కారని, అనేక పరిపాలన సంస్కరణలు చేపట్టిన ఘనత ఆయనకే దక్కిందని డిప్యుటీ సిఎం రాజన్నదొర అన్నారు. రామరాజ్యమే గ్రామ స్వరాజ్యం సచివాలయం ద్వారా కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమం అభివృద్ధి చేపడుతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజనశాఖ మంత్రి పీడిక రాజన్నదొర తెలిపారు. గురువారం నాడు ఆయన పాచిపెంట మండలం కర్రివలస గ్రామంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా తీసు కుని అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలియజేశారు. భారతదేశంలో 29 రాష్ట్రాల్లో లేని వ్యవస్థను ఏరాప్టఉ చేసి ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి గడపగడపకు జడ్పీటీసీ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సచివాలయం సిబ్బంది, ఎంపిపిలు ఎమ్మెల్యేలు, మంత్రులు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కుటుంబంలో గ్రామంలో సమస్యలు తెలుస్తున్నాయని దానికి పరిష్కారం చేస్తున్నామని పేర్కొన్నారు. గడపగడపకు వెళ్ళడం ద్వారానే పలు రకాల సమస్యలు తెలిశాయని ఆ సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలో అధికారులతో సమావేశమై పరిష్కారం చూపిస్తామని తెలిపారు. కంకణాపల్లి గ్రామంలో ఒక హృదయ విదాకరమైన సమస్య ఎదురైతే వెంటనే ఎంపిడితో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఇలాంటి సమస్యలు ఎన్నో తెలుస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా విలేకర్లకు తెలిపారు. ఒక రైతు పేరిట 395 ఎకరాలు భూమి ఆన్‌లైన్‌లో ఉందని అతడు కనీసం ఒక ఎకరా కూడా లేదని అటువంటి వారికి సమస్య టెక్నికల్ సమస్య సరి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలు సంతోషంగా ఉండాలనేది ముఖ్యమంత్రి ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కర్రివలస పంచాయతీకు సంక్షేమ పథకాలు ద్వారా 45 కోట్ల రూపాయలు లబ్ది చేకూరిందని ఈ సందర్భంగా వెల్లడించారు. అదేవిధంగా బ్యాంకుల్లో లబ్దిదారులు వారి అకౌంట్లకు ఆదార్ నెంబర్, ఫోన్ నెంబర్ అనుసందానం కాకపోవడంతో లబ్దిదారులు బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమైనా బ్యాంకు సిబ్బంది ఇవ్వడం లేదని తెలియజేశారు. మాయ కాదు మర్మంకాదు, మభ్యపెట్టడం లేదు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అసత్య ఆరోపణలు చేస్తున్న టిడిపి నాయకులు మాటలను తిప్పికొట్టాలని డిప్యుటీ సిఎం పీడిక రాజన్నదొర ప్రజలను కోరారు. ఆయనతో పాటు వైసిపి నాయకులు చినబాబు, పాచిపెంట ఎంపిటిసి కొండలరావు, దండి కొండలరావు, హాజరయ్యారు. కంకణాపలిల, చాపరాయివలస, ఇటికివలస గుమ్మడి గుడ్డువలస, అమ్మవలస గడపగడప కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మీకాంత, మండల వైస్ ప్రెసిడెంట్ కె.దనుంజయనాయుడు, కర్రివలస సర్పంచ్ ప్రతినిధి ఉమామహేశ్వరరావు, కోటికి పెంట సర్పంచ్ ఇజ్రాడ అ ప్పలనాయుడు, ఎస్.ఐ మామిడి వెంకటరమణ, వివిధ శాఖలకు చందిన అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జాబ్ మేళాను యువత వినియోగించుకోవాలి

విజయనగరం (ప్రభాతవార్త)



విద్యావంతులైన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహిస్తున్న జాబ్ మేళాలను యువత వినియోగించుకొని మంచి కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు పొందాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి కోరారు. విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ జాబ్ మేళా శుక్రవారం స్థానిక కస్పా మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నేపథ్యంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ సూర్యకుమారి గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విడుదల చేశారు. రిలయన్స్, ఫ్లిప్ కార్ట్, వరుణ్ మోటార్స్, జయభేరి ఆటోమోటివ్, అరబిందో ఫార్మా, హెటేరో లాబ్స్, డెక్కన్ ఫైన్ కెమికల్స్, ఆదిత్య బిర్లా ఇన్సూరెన్స్, అపోలో ఫార్మసీ, డిక్సన్ టెక్నాలజీస్ వంటి 22 సంస్థలు ఇందులో పాల్గొంటున్నాయని, నియోజకవర్గంలోని యువత వినియోగించుకొని ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. పదో తరగతి నుంచి పిజి వరకు విద్యార్హతలు గల యువత ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోవిందరావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి అరుణ్ కుమార్, సిడాప్ అధికారి మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో నీటిపన్ను వసూళ్లను ముమ్మరం చేయాలి


విజయనగరం (ప్రభాతవార్త)



నగరంలో నీటి పన్ను వసూళ్లను ముమ్మరం చేయాలని కార్యదర్శులకు, రెవెన్యూ సిబ్బందికి కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు ఆదేశించారు. ఈమేరకు గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో 25 వేల కుళాయి కనెక్షన్లు ఉన్నాయన్నారు. వీటి ద్వారా ఐదు కోట్ల రూపాయల మేర పన్ను బకాయిలు ఉన్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు కేవలం 85 లక్షలు మాత్రమే నీటి పన్ను వసూలు అయిందన్నారు. నీటి పన్ను బకాయిలు అధిక మొత్తంలో ఉండడంతో నీటి పంపిణీ నిర్వహణ భారంగా మారుతోందన్నారు. అందువల్ల 15 రోజుల్లో నీటి పన్నులను వసూలు ముమ్మరం చేయాలని చెప్పారు. సచివాలయాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని, నీటి వినియోగదారుల్లో అవగాహన కల్పించి, అధిక మొత్తంలో పన్నులు వసూళ్లు చేయాలని చెప్పారు. సహాయ కమిషనర్ ప్రసాదరావు మాట్లాడుతూ మొండి బకాయిదారులకు ముందు నోటీసులు ఇచ్చి, తర్వాత కొళాయి కనెక్షన్లను తొలలగించి వేయాలని చెప్పారు. నీటి పన్నులు వసూలైతేనే నీటి నిర్వహణ చేపట్టగలమనే విషయాన్ని నీటి వినియోగదారులకు వివరంగా తెలియపరచాలన్నారు. ఈఈ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ పైడితల్లమ్మ జాతర సందర్భంగా నగరంలో మంచినీటి సరఫరాను సజావుగా నిర్వహించామన్నారు. అందుకు కృషి చేసిన ఎమినిటీ కార్యదర్శులకు అభినందనలు తెలిపారు. అలాగే జాతరలో భక్తులకు నీటి పంపిణీ నిర్వహణలో ఎమినిటీస్ మంచి సేవలను అందించారని కొనియాడారు. ఈ సమావేశంలో డిఇ అప్పారావు, ఆర్ఐలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న బంగారు వస్తువు అప్పగింత

విజయనగరం (ప్రభాతవార్త)



పట్టణంలోని తోటపాలెంలకు చెందిన చినగం దేవి అనే ఆమె ఈనెల 10న పోగొట్టుకున్న సుమారు 2 తులాల బంగారు నానుని విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఎం.దీపిక సమక్షంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ గొటేటి హిమబిందు బాధితురాలికి అందజేశారు. వివరాల్లోకి వెళితే... తోటపాలెంకు చెందిన చినగం దేవి కోట దగ్గరలో గల ఒక బ్యాంకులో తాకట్టు పెట్టిన సుమారు 2 తులాల బంగారు నానుని ఈనెల 20వ తేదీన ఆమె బ్యాంకుకి వెళ్లి విడిపించుకొని ఆ బంగారు వస్తువుని పరసులో పెట్టుకొని తిరిగి బ్యాంకు నుండి బయలుదేరి కోట జంక్షన్ వద్దకు వెళ్లి కూరగాయలు కొనుకున్న సమయంలో ఆమె బంగారు వస్తువు ఉంచిన పరసు పోగొట్టుకున్నట్లు గుర్తించి వెతుకగా దొకరలేదు. బాధితురాలు కోట జంక్షన్‌లో ఉన్న కూరగాయలు వ్యాపారికి ఆమె ఫోన్ నెంబరు వ్రాసి ఇచ్చి ఎవరికైనా బంగారు వస్తువు దొరికినట్లయితే తెలపమని కోరింది. అదే రోజు విజయనగరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ గొటేటి హిమబిందు కోట జంక్షన్‌లో కూరగాయలు కొనడానికి వచ్చిన సమయంలో బాధితరాలు పోగొట్టుకున్న బంగారు నాను ఉన్న పరసు ఆమెకు దొరికినట్లు సదరు పరసు గురించి ఎంక్వైరీ చేయగా తోటపాలెంకు చెందిన చినగం దేవి అనే ఆమెకు చెందినది అని గుర్తించి బాధితరాలుకి తెలియజేసి బంగారు వస్తువు యొక్క రసీదులను పరిశీలించి ఆమెదని నిర్ధారించారు. పోగొట్టుకున్న సుమారు 2 తులాల బంగారపు వస్తువుని గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక సమక్షంలో హిమబిందు బాధితరాలుకి అందజేశారు. పోగొట్టుకున్న బంగారు వస్తువును బాధితరాలికి అందజేసినందుకు ఎస్పీకి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ గొటేటి హిమబిందుకి బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.

14-10Pg10fBV:Layout 1 10/14/22 12:13 AM Page 1





## ఫైనల్స్‌కు దూసుకువెళ్లిన భారత్ మహిళలజట్టు

**సిల్‌హెట్:** మహిళల ఆసియాకప్‌లో భారత్ ఫైనల్‌కు దూసుకువెళ్లింది. థాయిలాండ్‌పై 74 పరుగుల తేడాతో విజయంసాధించి ఫైనల్‌కు చేరింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన భారత్ 20 ఓవర్లకు ఆరువికెట్లు కోల్పోయి 148 పరుగులుచేసింది. ఓపెనర్ షఫాలివర్మ 28 బంతుల్లో ఒకసిక్స్ ఐదుఫోర్లతో 42పరుగులుచేసింది.

కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ నాలుగుఫోర్లతో 36 పరుగులుచేసింది. జెమీమారోడ్రిగ్స్ 27, పూజావస్త్రాకర్17, స్మృతిమంధాన 13 పరుగులుచేసాడు. థాయిలాండ్ బౌలర్లలో టిప్పోచ్ మూడు వికెట్లు తీయగా బూచతం, ఫన్నిత మాయ, తిపట్సా పుట్టావోంగ్ తలో వికెట్‌తీసారు.

149 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన థాయిలాండ్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 74 పరుగులుమాత్రమే చేసింది. కెప్టెన్ నరుఎమోల్‌చైవాయి 21పరుగులుచేయగా నత్తబూచతం 21 పరుగులుచేసింది.

భారత బౌలర్లలో దీప్తిశర్మ నాలుగు ఓవర్లలో ఏడుపరుగులిచ్చి మూడు వికెట్లు తీసింది. రాజేశ్వరి గైక్వాడ్ రెండు వికెట్లు తీయగా రేణుకసింగ్, రాణా, షఫాలివర్మ తలోవికెట్ తీసారు. భారత్ ఫైనల్‌లో పాకిస్థాన్‌లేదా శ్రీలంకతో తలపడే అవకాశం ఉంది.

దాదా తొలగింపు వెనుక

# ధోనీ హస్తం?






**ముంబయి:** బిసిసిఐ అధ్యక్షపదవినుంచి సౌరభ్ గంగూలీని తప్పించడంలో తెరవెనుక మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ పాత్ర ఉందా? ఎందుకు ధోనీ చేయాల్సి వచ్చిందన్న అంశంపై ఉత్కంఠభరితమైన చర్చ కొనసాగుతోంది. బిజెపి రాజకీయాలకు గంగూలీ బలయ్యాడని టిఎంసి ఎంపిలు ఆరోపిస్తే జైషా వెన్నుపోటువల్లనే బిసిసిఐచీఫ్‌గా తప్పుకున్నాడని దాదా ఫాన్స్ ఆరోపించారు. అలాగే కర్మఫలం అనుభవించక తప్పదని కోహ్లీఫ్యాన్స్ చీర్స్ కొడుతున్నారు. టీమ్ ఎంపికలో అతిజోక్యం, బోర్డులో దాదాగిరి సభ్యులకు నచ్చలేదని దాంతో రెండోసారి బిసిసిఐ అధ్యక్షుడుగా కొనసాగేందుకు నిరాకరించారని ప్రముఖ క్రీడావెబ్‌సైట్లు విశ్లేషిస్తున్నాయి. తాజాగా దాదా తొలగింపు వెనుక ధోనీ హస్తం కూడా ఉందని అంచనా. సిఎస్కే యజమాని మాజీబిసిసిఐ ఛీఫ్ శ్రీనివాసన్‌తో గంగూలీ ధోనికి చెక్‌పెట్టాడని ప్రచారం ఊపందుకుంది. బిసిసిఐకి అధ్యక్షుడిగాపనిచేసిన శ్రీనివాసన్ గంగూలీ పనితనంపై విమర్శలు చేసారట. రోజర్‌బిన్నీని బిసిసిఐచీఫ్‌గా నియమించాలని బిసిసిఐ సమావేశంలో బలంగా వాదనలు వినిపించారనట. సిఎస్కేబాస్ ఏంచేసినా వెనుక మహేంద్రసింగ్‌ధోనీ హస్తం ఉంటుందనన్నది తెలిసిందే. బిసిసిఐచీఫ్‌గా బాధ్యతలుచేపట్టిన వెంటనే గంగూలీ ధోనీకి చెక్‌పెట్టాడు. భవిష్యత్తుకోసం నిర్ణయాలు తప్పవన్నాడు. దీనితోనే ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. భారత జట్టుకు మూడు ఐసిసి టైటిళ్లు అందించినధోనీకి బిసిసిఐ కనీసం వీడ్కోలు మ్యాచ్‌కూడా ఏర్పాటుచేయలేదని కనీసం ప్రయత్నం కూడాచేయలేదని అందువల్లనే ధోనీ అక్కసుతో ఉన్నట్లు ధోనీ ఫ్యాన్స్ వాదన.అయితే రిటైర్మెంట్ తర్వాత టి20 ప్రపంచకప్, 2021 టోర్నీకి మెంటార్‌గా నియమించారు.

రవిశాస్త్రి, కోహ్లీల సామర్థ్యంపై నమ్మకంలేకనే గంగూలీ ఈపనిచేసా డని టీమ్ ఎంపికకూడా ఆతడే చేసాడన్న ప్రచారంజరిగింది. గంగూలీని తప్పించడం వెనుక ధోనీహస్తం ఉన్నట్లు అత్యధికప్రచారం జరుగుతోంది. అయితే ఈఆరోపణలను పట్టించుకోకుండా అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఏరోజయినా, ఎవ్వరయినా తప్పుకోవాల్సిందేనని చెప్పి గంగూలీ హుందాగా వ్యవహరించేందుకు ప్రయత్నిస్తున్నాడు.

## ఎప్పుడైనా ఎవ్వరైనా తప్పుకోవాల్సిందే!

### బిసిసిఐ చీఫ్ సౌరభ్ గంగూలీ

**న్యూఢిల్లీ:** బిసిసిఐ ఛీఫ్‌పదవిలోగంగూలీ శకం ముగిసింది. బిసిసిఐ అధ్యక్షుడుగా మరోసారి కొనసాగేందుకు బోర్డు పెద్దలు అంగీకరించలేదన్న ప్రచారం పెరిగింది. కొత్త అధ్యక్షుడుగా 1983 ప్రపంచకప్ విజేత జట్టు క్రికెటర్ రోజర్‌బిన్నీ బాధ్యతలుచేపడతాడనే చెపుతున్నారు. అధ్యక్షపదవికి బిన్నీ నామినేషన్ దాఖలుచేసాడని సమాచారం. రెండోసారి అధ్యక్షుడుగా దాదాను కొనసాగించేందుకు బోర్డుసభ్యులు అంగీకరించకపోవడంపై చర్చనీయాంశం అయింది. బిజెపి పార్టీలో చేరకపోవడం వల్లనే ఆతనిపై వేటువేసారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపిలు ఆరోపిస్తుంటేమిత్రుడిగా ఉండి జైషా వెన్నుపోటు పొడిచాడని గంగూలీ అభిమానులు చెపుతున్నారు.

కర్మఫలం అనుభవించాల్సిందేనని కోహ్లీఫాన్స్ సంబరాలతో ఉన్నారు. తాజాగా ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న దాదా స్పందించాడు. బంధన్ బ్యాంక్ కార్యక్రమంలో పాల్గొన్న దాదా బిసిసిఐ అధ్యక్ష బాధ్యతలనుంచి తప్పుకుంటున్నట్లు తెలిపాడు. అడ్మినిస్ట్రేటర్‌గా చాలాకాలం పనిచేసిన తాను దానికి మించినపనిని చేపట్టేందుకు సిద్ధం అన్నాడు. అడ్మినిస్ట్రేటర్‌గా జీవితకాలం ఉండటం వీలుపడదని ఏరోజైనా తప్పుకోవాల్సిందేనన్నాడు. భారతకెప్టెన్‌గా సేవలందించానని,క్యాబ్ చీఫ్‌గాను, బిసిసిఐ చీఫ్‌గా కూడా పనిచేసానని ఇపుడు అంతకుమించిన పనులు చేస్తానన్నాడు. ఈరెండుబాధ్యతలునిర్వర్తించడం కూడా గొప్పగా ఉందని చరిత్రను నమ్మనని, ఎవరైనా ఒక్కరోజులో అంబాని, నరేంద్రమోడీలు కాలేరని, ఆస్థాయికి చేరాలంటే నెలలకొద్దీ కష్టపడాల్సి ఉంటుందని దాదా చెప్పాడు.



## ఆసియాకప్‌ఫైనల్స్‌లో భారత్ వర్సెస్ శ్రీలంక

**సిల్హెట్:** మహిళల ఆసియాకప్ ఫైనల్ బెర్త్‌ను పాకిస్థాన్ మహిళలజట్టు తృటిలోకోల్పోయింది. శ్రీలంకతో గురువారం ఉత్కంఠగాసాగిన సెమీ ఫైనల్‌మ్యాచ్‌లో పాకిస్థాన్ ఒక్కపరుగుతేడాతో ఓటమి పాలయింది. సస్పెన్స్ థ్రిల్లర్‌సినిమాను తలపించిన ఈ లోస్కోరింగ్‌గేమ్‌లో విజయంతో శ్రీలంక ఈనెల 15న భారత్‌తోజరిగే ఫైనల్‌తో తలపడుతుంది. గురువారంజరిగిన సెమిఫైనల్‌లో భారత్ 74 పరుగులతో థాయిలాండ్‌పై విజయం సాధించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్ చివరి బంతికి మూడు పరుగులుచేయలేక ఓటమి పాలయింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లకు 122పరుగులుచేసింది. లంకజట్టులో హర్షితా సమరవిక్రమా 41 బంతుల్లో ఫోర్‌తో 35, అనుష్కసంజీవని 26పరుగులతో టాప్‌స్కోరర్లుగా నిలిచారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు. పాక్‌బౌలర్లలో నస్రా సంధు 17 పరుగులిచ్చి మూడు వికెట్లు, నదియా ఇక్బాల్, నిదా దార్, అన్వర్ తలో వికెట్‌తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లుకు 121పరుగులుమాత్రమేచేసి ఓటమి పాలయింది. బిస్మా మరూఫ్ 41 బంతుల్లో 4ఫోర్లతో 42, నిదాధార్ 26 బంతుల్లో 26 పోరాడినా ఫలితంలేకపోయింది. చివరి ఓవర్‌లోపాకిస్థాన్ విజయానికి తొమ్మిది పరుగులు అవసరం కాగా ఆరుపరుగులేవచ్చాయి. చివరి బంతికి మూడు పరుగులు కావాల్సిన సమయంలో చాకచక్యంగా వ్యవహరించిన శ్రీలంక రనౌట్‌చేసి విజయం అందుకుంది.


వార్నర్‌పై నిషేధం ఎత్తివేతకు

# క్రికెట్ ఆస్ట్రేలియా సమీక్ష!



**కాన్‌బెర్రా:** క్రికెట్ ఆస్ట్రేలియా డేవిడ్‌వార్నర్‌పరంగా కీలకనిర్ణయానికి వచ్చింది. ఆతనిపై విధించిన జీవితకాల కెప్టెన్సీ నిషేధాన్ని ఎత్తివేసేందుకు నిర్ణయించింది. నేడుజరిగే క్రికెట్ ఆస్ట్రేలియాబోర్డు సమావేశంలో తొలిస్టెప్‌గా కెప్టెన్సీ బ్యాన్‌కోడ్‌ను సమీక్షించనున్నది. డేవిడ్‌వార్నర్ జీవితకాల నిషేధాన్ని పూర్తిగా ఎత్తివేసే అంశంలో ప్రపంచకప్‌ముందు ఒక నిర్ణయం ప్రకటిస్తుందని అంచనా. 2018లో న్యూలాండ్స్ బాల్ ట్యాంపరింగ్ కుంభకోణంలో డేవిడ్‌వార్నర్ కీలకంగా ఉన్నట్లు నిర్ధాఇంరిచం ఆతడిని ఒకసంవత్సరంపాటు అన్నిరకాల క్రికెట్‌నుంచి సిఎ బ్యాన్‌చేసింది. ఇక తన కెరీర్‌లో ఎప్పోటికీ కెప్టెన్సీ చేపట్టకూడదన్న నిర్ణయంతో వార్నర్‌పై లైఫ్‌టైమ్ బ్యాన్ విధించింది. ఇటీవలే ఆరోన్‌ఫించ్ వన్డేలకు గుడ్‌బై చెప్పడంతో సరైన లీడర్‌కోసం చూస్తున్న ఆసీస్‌మేనేజ్‌మెంట్ వార్నర్‌ను తదుపరి వన్డేకెప్టెన్‌చేసేందుకు ఈ బ్యాన్ ఎత్తివేసే ఆలోచనలో ఉంది. అనేక మంది మాజీలు, క్రికెటర్లనుంచి సూచనలు రావడంతో క్రికెట్ ఆస్ట్రేలియా తక్షణమే స్పందించింది. డేవిడ్‌గ్రౌండ్‌లో చెలరేగిపోతున్నాడని బోర్డు ఛైర్‌పర్సన్ లాచ్లాన్ హెండర్సన్ పేర్కొన్నారు. నిషేధం ఎత్తివేతకు నైతిక నియమావళిని సమీక్షించాలని, ఆంక్షలను సవరించాలా లేక కొత్తగా చేర్చాలా అనేది నిర్ణయిస్తామని బోర్డు సిఇఒ నిక్ హాక్లీ సంకేతాలిచ్చారు. వార్నర్ టెస్ట్ వైస్ కెప్టెన్‌గాకూడా పనిచేసాడు. వార్నర్ ఆస్ట్రేలియాకు కెప్టెన్‌గాపనిచేసేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలిపాడు. ఇక సర్వసభ్యసమావేశంలో క్రికెట్‌ఆస్ట్రేలియా 2021:22 సంవత్సరానికిగాను 5.1 మిలియన్ ఆస్ట్రేలియా డాలర్ల నికరనష్టంప్రకటించింది. మనకరెన్సీలో సుమారు రూ.26 కోట్లకుపైగా ఉంటుంది. అంతర్జాతీయ క్రీడా మీడియాహక్కుల మార్కెట్‌లో తిరోగమనం కారణంగా ఆదాయంలో 3.5శాతం తగ్గిందని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. బిగ్‌బాష్ లీగ్‌కు ఆదరణపెంచే లక్ష్యంతోనే వార్నర్‌కు అలాగే స్టొయినిస్, మాక్స్‌వెల్‌లాంటిప్లేయర్లకు ప్రత్యేక ప్యాకేజిలనుకూడా ఇటీవలేక్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.